సమావేశము - V
వాల్యూం - I
నెం. 4

వెల : రూ. 125-00
18 మార్చి, 2025
మంగళవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1. జీరో అవర్ ... 1

2. వాయిదా ప్రతిపాదనలు ... 23

3. ప్రభుత్వ బిల్లులు: ... 24

1. 2025, తెలంగాణ షెడ్యూల్డ్ కులాల (రిజర్వేషన్‌ల హేతుబద్ధీకరణ) బిల్లు (2025 సం.వు. ఎల్.ఎ. బిల్లు నెం.2) – పరిశీలన మరియు ఆమోదం
2. 2025, తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు ప్రవేశపెట్టుట
3. 2025, తెలంగాణ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు ప్రవేశపెట్టుట
4. 2025, తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు ప్రవేశపెట్టుట
5. 2025, తెలంగాణ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు ప్రవేశపెట్టుట
6. 2025, తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ధర్మాదాయముల (సవరణ బిల్లు) (2025 సం.వు. బిల్లు నెం.5) – పరిశీలన మరియు ఆమోదం

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం – నాలుగవ రోజు)

మంగళవారం, మార్చి 18, 2025

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

MR.SPEAKER:- Now, I will take up Zero Hour.

జీరోఅవర్

శ్రీ గండ్ర సత్యనారాయణరావు:- అధ్యక్షా,వరంగల్ నియోజకవర్గంలో డిబిఎమ్-38 ఉన్నది. 1988లోనందమూరి తారకరామారావుగారు శంకుస్థాపన చేసి 82కిలోమీటర్ల పొడవున ఉన్న డిబిఎమ్- 38 నిర్మించి సుమారు 35 సంవత్సరాలవుతుంది. ఆ కెనాల్ పూర్తి చేసి 82కిలోమీటర్లు పొడవున ఉన్న ఆ కెనాల్‌కు నేటి వరకు నీరు రావడం లేదు. గత ప్రభుత్వాలలో ఎన్నోసార్లు రిపేర్లు చేశారు. 2018-19లో సుమారు 220కోట్ల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో డిబిఎమ్-38 కి ఖర్చు చేసిన నీళ్ల చుక్క మాత్రం ఆ కెనాల్‌కు రావడం లేదు. ఈ సంవత్సరం కూడా 34 లక్షలతో సిల్ట్ తీసినా 5వేల క్యూసెక్కుల వాటర్‌కు బదులు ఆరు వేల క్యూసెక్కులు విడిచిపెట్టినా సుమారు 44470 ఎకరాలు పంటలు పండే పరిస్థితి లేదు. నాలుగు మండలాలకు గోరుకొత్తపల్లి మండలం, రేగుంట మండలం,చిట్యాల మండలం, టేకుమట్ల మండలాలకు నేడు ఫేజ్-2 దేవాదుల నుండి చలివాగుకు వచ్చే లైన్‌కు గోరుకొత్తపల్లి వద్ద లింక్ కలిపితే రూ. 27 కోట్లు ఖర్చు చేస్తే 44470 ఎకరాలకు నాలుగు మండలాలలో సస్యశ్యామలం అవుతుంది. కాకతీయులు నిర్మించిన దేవాదుల రిజర్వాయర్ భీమ్‌ఘన్‌పూర్ కానీ అదేవిధంగా 2450 ఎకరాల ఆయకట్టు ఉన్నది. దాని వెనుక 5వేల ఎకరాలకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో టెండర్ పిలిచి కరెంటు కనెక్షన్ లేకుండా నేడు 5వేల ఎకరాలు పంటలు వేసుకున్నా ఎండిపోయే పరిస్థితి ఉన్నది. కరెంటు కనెక్షన్ ఇస్తే 3వేల ఎకరాలు పండుతుంది. గతంలో ఉన్న కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకొని నోటీసు ఇచ్చి క్యాన్సెల్ చేసి ఆ పని పూర్తి చేస్తే 5వేల ఎకరాలు భీమ్‌ఘన్‌పూర్ చెరువు క్రింద పండుతుంది. భీమ్‌ఘన్‌పూర్ చెరువు నుంచి రామప్ప, రామప్ప నుంచి చలివాగు, చలివాగు నుంచి వచ్చే నీరు బోర్నపల్లి దగ్గర ఒక చెక్ డ్యామ్ నిర్మాణం చేపడితే.. రూ. 130 కోట్లు ఖర్చు చేస్తే సుమారు 58వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. గతంలో 220 కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక ఎకరానికి కూడా నీళ్లు పారే పరిస్థితి లేదు. రూ. 220 కోట్ల మీద సమగ్రమైన విచారణ జరిపి దోషుల మీద కఠినమైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. భీమ్‌ఘన్‌పూర్ చెరువు క్రింద 5వేల ఎకరాలకు టెండర్ పిలిచారు. పని పూర్తి చేయకపోవడం వల్ల ఆ కాంట్రాక్టర్‌కు నోటీసు ఇచ్చి క్యాన్సెల్ చేసి పని పూర్తి చేయించాలని

మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. 58ఎకరాలు సాగులోకి వస్తే రైతులందరూ సంతోషంగా ఉండడమే కాకుండా ఎలాంటి ఇబ్బంది ఉండదని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. గనపురం కాకతీయులు నిర్మించిన గనపసముద్రం చెరువు కానీ భీమ్‌ఘన్‌పూర్ చెరువు కానీ అదేవిధంగా రామప్ప లాంటి చెరువులకు రూ. 103 కోట్లు ..... ఎందుకంటే గత ప్రభుత్వం రూ. 400 కోట్లు ఇస్తే బాగుంటుందని చెప్పి దేవాదుల నుంచి రామప్ప, రామప్ప నుంచి గోరుకొత్తపల్లి దగ్గర లైన్ కలపాలని ఎస్టిమేట్ చేశారు. కాని అది గోరుకొత్తపల్లి నుంచి పైప్‌లైన్ 27కోట్ల రూపాయలతో వేస్తే కేవలం రూ. 103 కోట్లు ఖర్చు పెడితే 58ఎకరాలు పంటలు పండే అవకాశం ఉంది.

మా నియోజవర్గంలో టూరిజం ఉంది. కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి.. భారతదేశ చరిత్రలో ఎక్కడైనా గుట్టల మీద, బోన్ల మీద దేవుడు వెలుస్తాడు. అక్కడ కొడవటంచలో రెండు వేల సంవత్సరాల నుంచి వెలిసిన దేవుడు భూమి మీద వెలిశారు. లక్ష్మీ నరసింహస్వామి భువనేని వెంకటేశ్వర స్వామి అజంతా ఎల్లోరాను మరిపించే విధంగా పాండవుల గుట్టలో గుహలున్నాయి.ఆ గుహలు కూడా టూరిజం ప్రదేశంగా చేసి మైలారం విలేజ్‌లో వైజాగ్‌లోని గుహలను మరిపించే విధంగా రెండు కిలోమీటర్లు పాడవునా ఆ గుహలున్నాయి. నాపాక దేవాలయం ఒకే శిల మీద 5 దేవుళ్లు ఉన్నారు. అదేవిధంగా కోటగుళ్లు రెడ్డిగుడి ఇవన్నీ తిరుక్కుంటూ రామప్ప లక్నవరం పోతే దుబాయ్‌ని మరిపించే విధంగా మంచి టూరిజం స్లేస్ ఉంటుంది. మహారాష్ట్ర నుంచి బిడ్‌జాయ్ గోదావరి మీద వందలాది వేలాదివంది చనిపోతున్నారు. మాది ఎన్‌హెచ్-353క్రింద భూపాల్‌పల్లిలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేస్తే పేదప్రజల ప్రాణాలు కాపాడే విధంగా ఉంటుంది. వేలాది బూడిద లారీలు, ఇసుక లారీలు, బొగ్గు లారీలతో వేలాదిమంది చనిపోవడం జరిగింది. ఎన్‌హెచ్-353 క్రింద చెల్‌పూర్ టూ భూపాల్‌పల్లి, గుడిపాడుకు రూ. 650 కోట్లతో రోడ్డు మంజూరయింది. దానికి బైపాస్‌ను తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రప్రభుత్వానికి లెటర్ పంపించారు. దాన్ని మంజూరు చేయించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. భూపాలపల్లిలో అనేక వందలాది వేలాది మంది చనిపోతున్నారు. తూటాలేని తుపాకి లాగా మెడికల్ కాలేజీ ఇచ్చారు. దానికి బస్సు సౌకర్యం లేదు. అదేవిధంగా ప్లే గ్రౌండ్ లేదు, హాస్టల్ సౌకర్యం లేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- జీరో అవర్‌లో ప్రత్యేక అంశాలను మాత్రమే అడిగితే ప్రభుత్వం నోట్ చేసుకొని వాటికి సమాధానం ఇచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి గౌరవ శాసనసభ్యులు ఈ విషయాన్ని గమనంలోకి తీసుకుంటే బాగుంటుంది.

10.10 ఉ. **మిస్టర్ స్పీకర్**:- సభ్యులందరికీ సూచన. నియోజక వర్గం లేదా రాష్ట్రానికి సంబంధించిన ఒక అంశానికి మాత్రమే పరిమితం కావాలని కోరుతున్నాను. దాంతో అందరికీ మాట్లాడే అవకాశం దొరుకుతుంది. మీరు ఒకటేసారి నాలుగైదు అంశాలు ప్రస్తావిస్తే జవాబు వచ్చేది కూడా కష్టం అవుతుంది. కాబట్టి, దయచేసి దీనిని పాటించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గండ్ర సత్యనారాయణరావు:- అధ్యక్షా, వైద్య శాఖామాత్యులు నా నియోజకవర్గంలో ఉన్నటువంటి ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. అక్కడ న్యూరాలజీ, నెఫ్రాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, కార్డియో డిపార్ట్‌మెంట్స్ అన్నీ ఖాళీలుగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 203 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ఎవరైనా చనిపోతే పోస్ట్‌మార్టమ్ చేయడానికి ఏ.సీ. గదులు లేవు. వెంటిలేటర్ లేదు, సి.టి. స్కానింగ్ లేదు, ఎమ్ఆర్ఐ లేదు. కాబట్టి, ప్రభుత్వం వెంటనే వీటన్నింటికీ మంజూరు ఇప్పించి ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను. మెడికల్ కళాశాలకు కూడా సెక్యూరిటీ, శానిటేషన్‌కు సంబంధించిన 52 పోస్టులు మంజూరు అయ్యాయి. వాటికి కూడా నోటిఫికేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఆరు మండలాలతో కూడుకున్నటువంటి నియోజకవర్గానికి ఒకటే సర్కిల్ ఉంది. దానికి రెండవ సర్కిల్ కావాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. గోరుకొత్త పల్లిలో కూడా పోలీస్ స్టేషన్ కావాలి. వీటన్నింటికీ ప్రభుత్వం మంజూరు ఇప్పించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ తువ్వుల నాగేశ్వర రావు :- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కాలేరు వెంకటేష్ :- అధ్యక్షా, మా అంబర్‌పేట నియోజకవర్గంలో రూ. 400 కోట్ల బడ్జెట్‌తో ఛే నెంబర్ దగ్గర ఫ్లైఓవర్ నిర్మించడం జరిగింది. ఫ్లైఓవర్ నిర్మించిన తరువాత పైన ట్రాఫిక్ వదలడం కూడా జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి సమయం లేక అది ఇనాగురేషన్ కూడా జరగలేదు. అయితే, మేజర్ అంశం ఏమిటంటే, కింద సర్వీస్ రోడ్డు ఇంకా కంప్లీట్ కాలేదు. పైన నుండి వెళ్లే వాళ్లు చాలా సులువుగా వెళ్లగలుగుతున్నారు. అంబర్‌పేట్ లోకల్ ప్రజలకు సర్వీస్ రోడ్డు ఉపయోగంలో లేక అక్కడి ప్రజలు చాలా, చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతాన్ని సంబంధిత మంత్రివర్యులు ఒకసారి సందర్శించి ఆ సమస్యను పరిష్కరిస్తే బాగుంటుందని తమరి ద్వారా విన్నవించుకుంటున్నాను.

మా దగ్గర మూసారాంబాగ్ బ్రిడ్జ్ దగ్గర మా ప్రభుత్వం ఉన్నప్పుడు రూ .50 కోట్లతో ఫ్లైఓవర్ శాంక్షన్ చేయడం జరిగింది. ఆ ఫ్లైఓవర్ నిర్మాణం చాలా నత్తనడకగా, స్లోగా పోతోంది. దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, కొత్తపేట ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు అదొక్కటే బ్రిడ్జి ఉన్నది. ఆ బ్రిడ్జిని టోటల్‌గా మూసివేసి నిర్మాణం చేపడుతున్నారు. ఆ బ్రిడ్జి పనులు ప్రారంభించి దాదాపుగా రెండు సంవత్సరాలు అయింది, 30శాతం పనులు కూడా పూర్తి కాలేదు. కాబట్టి, దానిని తొందరగా పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ గారు.. జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు గెలవనందుకో ఏమో, మామీద చాలా వివక్ష చూపిస్తున్నారు. ఎవరికీ కూడా శాంక్షన్స్ లేవు. గత 12 నెలల నుండి అంబర్‌పేట నియోజకవర్గంలో రోడ్లకు గానీ, డ్రైనేజీల పనులకు గానీ శాంక్షన్స్ ఇవ్వడం లేదు. హైదరాబాద్‌లో ఈరోజు కోతుల బెడద, కుక్కల బెడద, దోమల బెడద, దుర్వాసన.. వీటన్నింటిని పరిష్కరించడంలో చాలా నిర్లక్షం చేస్తున్నారు. ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతామని పదే, పదే చెప్పడం జరుగుతోంది. కానీ, వీటన్నింటినీ నిర్మాణం చేస్తేనే, వీటన్నింటిపై శ్రద్ధ వహిస్తేనే హైదరాబాద్ ఇమేజ్ పెరుగుతుంది. కాబట్టి, తమరి ద్వారా సంబంధిత మంత్రి వర్యులకు రిక్వెస్ట్ చేస్తున్నాను. తమరు కమిషనర్ గారికి డైరెక్షన్ ఇచ్చి వెంటనే ఆయా పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- గౌరవ సభ్యులు తెలియ జేసిన అంశాలను సంబంధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళతాము.

శ్రీ మేడిపల్లి సత్యం:- అధ్యక్షా, ధన్యవాదాలు. గత పది సంవత్సరాలు పరిపాలించినటువంటి సర్కార్ మా చొప్పదండి నియోజకవర్గంలోని సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేసింది. 2014కు ముందు ఆనాడు జలయజ్ఞంలో భాగంగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పనులు 90శాతం పూర్తయి, కేవలం 10 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పదిశాతం పనులు గనుక పూర్తిచేస్తే మా నియోజకవర్గంలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుంది. ఇటీవలి కాలంలో ఇరిగేషన్ మంత్రివర్యులు మా నియోజకవర్గానికి వచ్చి ఈ సాగునీటికి సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేస్తామని చెప్పి హామీ ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్‌కు సంబంధించి.. ఇది చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నారాయణ్‌పూర్ గ్రామంలో ఉంది. ఈ రిజర్వాయర్‌కు సంబంధించిన కుడి మరియు ఎడమ కాలువలకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసినట్లయితే మా నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుంది. కాబట్టి, దయచేసి ఆయా పనులను వెంటనే పూర్తి చేయాలని మీద్వారా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉత్తర తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి కలిగిన పుణ్యక్షేత్రం కొండగట్టు దేవాలయం. ఇది మా నియోజకవర్గంలోనే ఉంది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆ కొండగట్టు పుణ్య క్షేత్రానికి వచ్చి దాని అభివృద్ధికి రూ. 500 కోట్లు శాంక్షన్ చేస్తామని తెలియజేయడం జరిగింది. కానీ, ఒక్క రూపాయి కూడా గత ప్రభుత్వంలో చేయలేదు. మన ప్రభుత్వమైనా ఆ కొండగట్టు పుణ్య క్షేత్రానికి సంబంధించి నిధులు కేటాయించి ఆ ఆలయ అభివృద్ధికి పూనుకోవాలని మీద్వారా సంబంధిత మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే, మా నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల కూడా లేదు. కనీసం ఈ అకాడమిక్ ఇయర్ నుండి అయినా డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తే చాలా సంతోషపడతాము. నా

నియోజకవర్గంలోని ప్రజలు చాలామంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్తుంటారు. వారు అక్కడికి వెళ్లి చాలా ఇబ్బందులకు గురవుతుంటారు. కాబట్టి, నా నియోజకవర్గంలో ఏదైనా పరిశ్రమను స్థాపిస్తే అక్కడి స్థానిక ప్రజలకు చాలామందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. వీటన్నింటి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తారని కోరుకొంటూ మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- నోటెడ్ సార్.

శ్రీ డి. సుధీర్ రెడ్డి:- అధక్షా, మాదగ్గర బి.ఎన్. రెడ్డి కాలనీలో ప్లాట్ల రిజిస్ట్రేషన్స్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేయడానికి గత ప్రభుత్వం జి.ఓ.నెంబర్ 118ని తీసురావడం జరిగింది. అసలు 118 జి.ఓ. ఎందుకు ఇచ్చిందంటే, దాదాపు 44 కాలనీలకు గతంలో 1986లో హుడా అప్రూవ్డ్ లేఅవుట్ ఇవ్వడం వల్ల అందులో స్థానికులు అందరు కూడా ప్లాట్లు కొనుక్కున్నారు. ఇండ్లు కట్టుకొన్నారు. ఇలా అంతా సవ్యంగా జరిగిపోతున్న సందర్భంలో అకస్మాత్తుగా 1997లో ఇది ప్రభుత్వ భూమి అని డిక్లేర్ చేయడం వల్ల ఈ అనుమతులన్నీ ఆపడం జరిగింది. అప్పటి వరకు కూడా యధేచ్ఛగా అనుమతులు ఇవ్వడం జరిగింది. కానీ, 1997లో ఆపేశాక, ఈ క్రయ విక్రయాలు రద్దు చేసి, లేదా ప్రజలకు అవేర్‌నెస్ తీసుకువచ్చి ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేయవద్దని, ఇండ్లు నిర్మించవద్దని హెచ్చరిస్తే బాగుండేది. 1997 నుండి 2008 వరకు కూడా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. అందరు కూడా కొనుగోలు చేసుకుంటున్నారు. పర్మిషన్స్ ఆపడం వల్ల ఇల్లీగల్‌గా నిర్మించుకున్నారు. ఆవిధంగా 2022 వరకు అనేకమంది కొనుక్కోవడం, కట్టుకోవడం జరిగింది. కానీ, హుడా అప్రూవ్డ్ లేఅవుట్ కాబట్టి, మేమందరం కూడా సేఫ్‌గా ఉన్నాము, మాకు అంతా సెక్యూరిటీ ఉందని చెప్పి అప్పట్లో ఈ ప్రజలందరూ అనుకున్నారు. కానీ, ఆరోజు నుండి ఈరోజు వరకు పర్మిషన్స్ లేకపోవడం వల్ల ఆఖరుకు రిజిస్ట్రేషన్స్ కూడా బ్యాన్ చేశారు. దాంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంలో గత ప్రభుత్వంలో కేసీఆర్ గారి నాయకత్వంలో ఇక్కడి ప్రజలందరు కూడా ఆయన దగ్గరకు వెళ్లి విజ్ఞప్తి చేసుకుంటే కేసీఆర్ గారు జి.ఓ. నెం. 118ని తీసుకురావడం జరిగింది. ఆ జి.ఓ. ద్వారా అందరి నుండి గజానికి రూ. 250/- చొప్పున తీసుకుని రెగ్యులరైజేషన్ చేయడం జరిగింది. అలా చాలామంది రూ. 250/- కట్టుకున్నారు. యాభైవేలు, ఎనభై వేలు, లక్ష రూపాయలు, లక్షన్నర ఈవిధంగా అనేక రకాలుగా వారియొక్క ప్లాట్ యొక్క సైజ్‌ను బట్టి డబ్బులు కట్టుకున్నారు. అలా డబ్బులు కట్టుకున్న తరువాత దాదాపు 70 శాతం మందికి Conveyance Deed ఇవ్వడం జరిగింది.

ఇంతలో ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది కాబట్టి, ఎన్నికల తదనంతరం ఇస్తామని చెప్పి అప్పట్లో కలెక్టర్ గారు చెప్పడం జరిగింది. ఎన్నికల తదనంతరం ప్రభుత్వం మారింది. ప్రభుత్వం మారిన తరువాత ఈరోజు వరకు కూడా ఈ 16 నెలల కాలంలో మిగిలిపోయిన Conveyance Deeds ఇవ్వమంటే, ఇవ్వడం లేదు. ఆ Conveyance Deedలో చిన్న, చిన్న స్వల్ప మార్పులు చేయాలి. ఎందుకంటే, గతంలో MRO గారు నోట్ చేసుకున్నప్పుడు అందులో ప్లాట్ నెంబర్స్ తప్పుగా పడ్డాయి. ప్లాట్ యొక్క సైజ్ తప్పు పడ్డది, ప్లాట్‌యొక్క ముందు భాగం రోడ్డు ఉందా, మరేమైనా ఉందా అనేది కూడా తప్పు పడింది. ఇలా అనేక పొరపాట్లు జరగడం వల్ల రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి Conveyance Deedలోని తప్పులను సరిదిద్దుకోవడానికై rectification చేసుకుంటున్న సమయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మళ్లీ డబుల్ ఫీజు కట్టాల్సి వస్తుంది.

కాబట్టి, ఈ జి.ఓ.నెంబర్ 118కి సంబంధించిన Conveyance Deedలను ఆపవద్దని కోరుతున్నాను. అదేవిధంగా అందులో ఏవైన rectifications ఉంటే, rectifications చేయండి. అదేవిధంగా అది ఓపెన్ ల్యాండ్ అని ఈరోజు వస్తుంది. అలాగే ప్రొహిబిషన్‌లో ఉన్నట్లు చూపెడుతుంది. ఎందుకంటే, రూ.250/-లు కట్టిన వాళ్లకు కూడా ఈరోజు ప్రొహిబిషన్‌లో ఉన్నట్లు చూపెడుతుంది. కాబట్టి, 22-A Actను ఎత్తివేసి ప్రొహిబిషన్ నుండి తీసివేసి

open land tax పడకుండా చేసి వారికి Conveyance Deed ఇవ్వాలని కోరుకొంటున్నాను.

10.20 ఉ. 2020 మునిసిపల్ బిల్లులో ఏమి రాశారంటే, హైదరాబాదులో పర్మిషన్‌లు లేని ఇళ్ళకి ఎక్కడా కూడా రిజిస్ట్రేషన్ చేయకూడదని ఆ మునిసిపల్ యాక్ట్‌లో పెట్టడం జరిగింది. కానీ, ఈ 118 జీ.ఓ.లో లబ్ధి పొందిన లబ్ధిదారులకు ఆ చట్టం వలన ఇబ్బంది అవుతుంది కాబట్టి, ఆ చట్టాన్ని తీసేస్తే గవర్నమెంటుకు ఈరోజు రెవిన్యూ వస్తుంది. కొన్ని వేల మంది ఈరోజు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు తయారుగా ఉన్నారు కాబట్టి, హైదరాబాద్ నగరం మొత్తంలో ప్రభుత్వం ఇప్పుడు డబ్బులు లేవని గోల పెడుతోంది కాబట్టి, వాళ్ళకు ఇదొక మంచి ఆదాయవనరు అవుతుంది. మరి ముఖ్యమంత్రి గారు సభలో లేరు కాబట్టి, మీద్వారా రెవిన్యూ మంత్రి గారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుంటూ, 118 జీ.ఓ.లో కొన్ని వేలమంది ఉన్నారు. కాబట్టి, దయచేసి వాళ్ళను కాపాడాలని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు తమరి ద్వారా ఏదైతే చెప్పారో, గతంలో నా నోటీసుకు కూడా తీసుకొచ్చారు. దీనిలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి తప్పకుండా వాటిపై పాజిటివ్‌గా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు:- ధన్యవాదాలు అధ్యక్షా. It is a matter pertaining to Police Department. 2012 సంవత్సరంలో అప్పటి కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ చేసింది. అయితే, 2012 బ్యాచ్‌లో ఎస్సైలుగా మా కాళేశ్వరం జోన్‌లో, అప్పుడు పాత 5వ జోన్ ఉండె. ఎప్పుడైతే కేసీఆర్ ప్రభుత్వం కొత్త జోనల్ వ్యవస్థను తీసుకొచ్చిందో, తరువాత 317 జీ.ఓ. తీసుకొచ్చిందో, ఈ రెండు జీ.ఓ.ల వల్ల ఎస్సైలకు 13 సంవత్సరాలుగా ప్రమోషన్ లేదు అధ్యక్షా. దాంట్లో ఒక నలుగురికి మాత్రమే ప్రమోషన్ వచ్చింది. ఆ నలుగురికి ఇదే బ్యాచ్‌కు చెందిన ఎస్సైలు సెల్యూట్ కొడుతున్నారు. విచిత్రమైన పరిస్థితి.

అధ్యక్షా, 317 జీ.ఓ. వలన మా ప్రాంతానికి వేరే జోన్ నుంచి, 6వ జోన్ నుంచి 66 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు వచ్చారు. దాంతోటి పూర్తిగా సీనియారిటీ లిస్ట్‌లో వాళ్ళు ముందుండి పోయారు, వీళ్ళు వెనకబడ్డారు. 13 సంవత్సరాలుగా వాళ్ళకు ప్రమోషన్ లేదు. సూపర్‌న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేయొచ్చు అధ్యక్షా. ఎందుకంటే, ఇవాళ మహిళా పోలీసు స్టేషన్లు గానివ్వండి, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు గానివ్వండి... కొత్త జిల్లాల్లో ఇంకా అందుబాటులోకి రాలేదు. చాలా ప్రాంతాల్లో ఇంకా కొత్త పోలీసు స్టేషన్లు క్రియేట్ చేసే అవకాశమున్నది. వారి జోన్, మా జోన్ ఒక్కటే. కాళేశ్వరం జోనే. కాబట్టి, కొత్త సూపర్‌న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేసి అయినా, వీరికి ప్రమోషన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను.

ఇంకొటి ఇంపార్టెంట్ పబ్లిక్ ఇష్యూ అధ్యక్షా. పెండింగ్ ఆరోగ్యశ్రీ. గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి గారికి సంబంధించిన అంశమే. పెండింగ్ ఆరోగ్యశ్రీ బిల్స్. ఆరో తారీఖు తెలంగాణ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ వారు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ వారికి ఉత్తరం రాశారు. పెండింగ్ పేమెంట్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు, 17వ తారీఖు నుంచి they have withdrawn cashless facilities. నేను మంత్రిగారి దృష్టికి, డెప్యూటీ సీఎంగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఎందుకంటే, ఆరోగ్యశ్రీ సేవలు ఈ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో నిలిచిపోయాయి. వెంటనే వాటికి పెండింగ్ బిల్స్ రిలీజ్ చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జనవరి 9వ తేదీ నాడు జరిగిన మీటింగులో ప్రభుత్వం వారికి అస్యూరెన్స్ ఇచ్చింది. మంత్లీ పేమెంట్ చేస్తాం, అట్లనే, పెండింగ్ డ్యూస్‌లో 70% క్లియర్ చేస్తామన్నారు. ఇప్పటికి ఈ 3 నెలలో ఒక్క రూపాయి కూడా రాలేదు. Please clear the payments. ఎందుకంటే, ఆరోగ్యశ్రీ అనేది మీ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం. దాన్ని వీకెన్ చేస్తే, ప్రజలకు చాలా ఇబ్బంది కాబట్టి, తప్పకుండా ఈ పెండింగ్ పేమెంట్స్ క్లియర్ చేసి, ఈ క్యాష్‌లెస్ ఫెసిలిటీ విషయంలో తెలంగాణ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ వారి ప్రతినిధులతో మాట్లాడండి. కొంత రిలీజ్ చేయండి. ఈ క్యాష్‌లెస్ ఫెసిలిటీని కంటిన్యూ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ کہ آپ نے مجھے بولنے کا موقع دیا۔ میرا سوال وزیر صحت سے ہے۔ جتنے بستی دواخانے شہر میں چل رہے ہیں خاص طور سے میرے حلقہ میں آج کئی بستی دواخانوں میں ڈاکٹرس موجود نہیں ہیں۔ اگر ڈاکٹرس موجود نہیں ہیں تو آپ اندازہ لگائیے کہ بستی دواخانہ کا مطلب کیا ہے۔ اگر کوئی مریض وہاں جائے تو کس کو بتائے؟ آپ یہ سوچئے صاحب۔ اس لئے بستی دواخانوں میں ڈاکٹرس کا ہونا ضروری ہے۔ ایک اور چیز بنیادی دوائیں ہیں۔ جیسا کہ آج وائرل فیور چل رہا ہے، کھانسی کا مسئلہ چل رہا ہے، ان کے علاج کے لئے بنیادی دوائیں بھی موجود نہیں ہیں۔ اس کے علاوہ بی پی، شوگر، تھائی رائڈ کی جو دوائیں ہوتی ہیں، وہ بھی موجود نہیں ہیں۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ اس پر توجہ دینے کی ضرورت ہے۔ اس کے ساتھ ساتھ بلڈ ٹیسٹ ہوا کرتا تھا۔ یکمپلس حاصل کرتے ہوئے ان کو بھیج کر بلڈ ٹیسٹ کروایا جاتا تھا۔ آج غریب لوگ کتنے پریشان ہیں، آپ خود جان سکتے ہیں۔ اس کے علاوہ ایک اہم مسئلہ یہ ہے کہ ہمارے پاس حلقہ یاقوت پورہ میں ایس آر ٹی کالونی میں ایک پچاس بستروں والا دواخانہ منظور کیا گیا ہے۔ ہم ڈیڑھ سال سے وہاں موجود کھلی زمین کے لئے این او سی کی گزارش کر رہے ہیں۔ ہماری پارٹی کے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے اسی ایوان میں کھڑے ہو کر کہا تھا کہ اگر آپ این او سی دے دیں گے تو وہاں وہ دواخانہ بن جائے گا، جس سے غریبوں کا فائدہ ہوگا۔ مگر جی ایچ ایم سی کے عہدیدار کہتے ہیں کہ ایس آر ٹی کالونی ہاؤزنگ بورڈ کی کالونی تھی جو لے آؤٹ ہوئی تھی۔ کھلی جگہ کو دواخانہ، شاپنگ وغیرہ ہر قسم کی amenities کے لئے رکھا جاتا ہے۔ تو وہاں اس کھلی جگہ کے لئے این او سی دینا ہے۔ چاہے وہ ہاؤزنگ بورڈ ہو یا جی ایچ ایم سی ہو، جہاں تک میرے علم میں ہے، ہاؤزنگ بورڈ نہیں بلکہ جی ایچ ایم سی ہی کو این او سی دینا چاہئے۔ مگر یہ لوگ passing the parcel کیوں کر رہے ہیں، مجھے نہیں معلوم۔ میں آپ کے ذریعہ حکومت سے ایک بار پھر گزارش کرنا چاہتا ہوں کہ آپ این او سی دے دیجئے۔ ہماری پارٹی کے فلور لیڈر نے اس بارے میں کئی مرتبہ کہا اور میں نے بھی خود کئی بار نمائندگی کی کہ آپ این او سی دے دیجئے۔ میں نے باقی جتنے مطالبات کئے ہیں، آپ بستی دواخانوں میں ڈاکٹرس، دوائیں وغیرہ سب فراہم کیجئے۔ آپ کا بہت بہت شکریہ۔

శ్రీ సి. దామోదర రాజనరసింహ:- స్పీకర్ సర్, గౌరవ సభ్యులు చెప్పిన బస్తీ దవాఖానాలు గానీ, బేసిక్ మెడిసిన్స్ గానీ, బ్లడ్ టెస్ట్స్ గానీ, యాకత్‌పురకు సంబంధించిన ఫిఫ్టీ బెడెడ్ హాస్పిటల్ గానీ... ఇవన్నీ నోట్‌డౌన్ చేసుకున్నాం. We will take appropriate action.

శ్రీమతి యశస్వినిరెడ్డి మామిడాల:- నాకు మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు అధ్యక్షా.

మా పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం 2016లో ఏర్పడింది. పేరుకి మండలం అయితే ఏర్పాటు చేశారు గానీ, గవర్నమెంట్ ఆఫీసెస్ అన్నీ కూడా రెంటెడ్ బిల్డింగుల్లోనే ఉన్నాయి. దీనికి దాతలు ముందుకొచ్చి స్థలం ఇవ్వడం కూడా జరిగింది. దాంట్లో ఎమ్మార్వో ఆఫీసుని ఆల్రెడీ ప్రారంభించి, 50 శాతం పనులు కూడా పూర్తయినయి. మిగతా 50 శాతం పనులు ఏవైతే ఉన్నాయో, దానికి ఒక కోటి రూపాయలు ఖర్చు చేస్తే, ఆ బిల్డింగు సంపూర్ణంగా పూర్తవుతుంది. దానికి నిధులివ్వాలని సంబంధిత మంత్రివర్యులని అడుగుతున్నాను.

అట్లానే, అదే స్థలంలో ఎంపిడివో ఆఫీసుని నిర్మించడానికి కూడా ప్లేస్ ఉంది. కాబట్టి, దానికి కూడా శాంక్షన్ ఇవ్వాలి. ఆ నిధులు కూడా ఇవ్వాలి. అక్కడ పోలీస్ స్టేషన్‌కి కూడా స్థలం లేదు. పోలీస్ స్టేషన్ కూడా రెంటెడ్ బిల్డింగులోనే ఉంటుంది. కాబట్టి, పోలీస్ స్టేషన్‌కి కూడా స్థలము మరియు నిధులివ్వాలని ఇన్‌ఛార్జ్ మినిస్టరు గారిని, అట్లానే సంబంధిత మంత్రివర్యులని కూడా కోరుకుంటున్నాను.

మా పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలో బస్‌స్టేషన్ ఉంది. ఆ బస్‌స్టేషన్‌ను ఎవ్వరూ ఇన్నిరోజులూ పట్టించుకున్న నాథుడే లేడు. మొన్న ఒక పెద్ద యాక్సిడెంట్ జరిగింది. బస్సు, లారీ రెండూ కూడా ఢీకొన్నాయి. అక్కడ పాలకుర్తి సెంటర్ అని ఒకటుంటుంది. బస్‌స్టేషన్ అనేది యూజ్ చేయకుండా ప్రయాణీకులందరూ కూడా ఆ సెంటర్‌లోనే బస్సు ఎక్కుతారు. ఎప్పుడూ కూడా అ బస్ స్టేషన్ అనేది యూజ్ చేయలేదు. మన ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక, అక్కడికెళ్ళి అంతా క్లీన్ చేయించి, బస్ స్టేషన్‌ని వాడాలి, రోడ్డుపైనుంటే ప్రమాదాలు జరుగుతాయి అనిచెప్పి, దాన్ని ఏదో అలా నడిపిస్తున్నాం. కానీ, అక్కడ డెవలప్‌మెంట్ అనేది చాలా అవసరం. పరిస్థితి అస్సలు బాలేదు. అది శిథిలావస్థలో ఉన్నట్లుగా ఉన్నది. కానీ, ఇప్పుడు టెంపరరీగా క్లీన్ చేసి, పెయింటింగ్ వేశారు. ఆ బస్ స్టేషన్ డెవలప్‌మెంట్‌కి నిధులివ్వాలని ట్రాన్స్‌పోర్ట్ మినిస్టరు గారినీ, ఇన్‌ఛార్జ్ మినిస్టరు గారిని అడుగుతున్నాను.

అనింటికన్నా ముఖ్యంగా, మా పాలకుర్తి ప్రజల చిరకాల కోరిక..., దేవాదుల క్రింద ఉన్న ఫేజ్-3, ప్యాకేజ్-6 లోని పాలకుర్తి మరియు చెన్నూరు రిజర్వాయర్ల ద్వారా మొత్తం 77,890 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. ఇది గతంలో ఎంత నిర్లక్ష్యానికి గురయ్యిందంటే, గత పదేళ్ళలో ఎప్పుడూ 20%, 30% పనులు కూడా పూర్తికాలేదు.

10.30 ఉ. నేను గతంలో కూడా అడిగాను, అడిగితే మన ఇరిగేషన్ మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. స్పందించి రివైజ్డ్ ఎస్టిమేట్స్ వేయిస్తే, మొత్తం రూ. 1015 కోట్ల దాకా రివైజ్డ్ ఎస్టిమేట్ కూడా వచ్చింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్ళు వస్తాయని చెప్పి, మన ఇరిగేషన్ మినిస్టర్‌గారు కూడా దేవాదులలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఎందుకంటే, ప్రభుత్వం వచ్చినాక, మన ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అదే చేస్తున్నారు, ఎక్కడైనా కానీ. తక్కువ ఖర్చుతోటి ఎక్కువ ఆయకట్టు వస్తుందో, అట్లాంటి ప్రాజెక్టుపైన దృష్టి పెట్టడం జరిగింది. మా పాలకుర్తి, చెన్నూరు ప్రాంతాలకు దేవాదుల ఉంది కాబట్టి దీనికి నిధులు కేటాయించాలని మన ఉప ముఖ్యమంత్రివర్యులను, ముఖ్యమంత్రిగారిని, ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గారిని, ఇరిగేషన్ మినిస్టర్‌గారిని కూడా కోరుతున్నాం. ఎందుకంటే, ఇది మా ప్రజలు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఎప్పటి నుంచో అది పెండింగ్ ఉంది. కాబట్టి ఇది చేయడం వల్ల చాలా వరకు మా ప్రాంతం రైతులకు మేలు చేకూరుతుంది. అందులో 77 వేల ఎకరాలు ఏదైతే ఉందో, అందులో 45 వేల ఎకరాలు మా నియోజకవర్గానికి సంబంధించే ఉంది. తుంగతుర్తిలో 13,277 ఎకరాలు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 9,378 ఎకరాలు, వర్ధన్నపేటలో 10,180 ఎకరాలకు దీని ద్వారా సాగునీరు అందుతుంది. ఇది చాలా important project కాబట్టి దీనికి నిధులు కేటాయించాలని కోరుకుటున్నాం. ధన్యవాదాలు.

శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, తమరిద్వారా గౌరవ సభ్యులాలు, సోదరీమణి అడిగినట్లు ఏవైతే incompleted ఉన్నవో, MRO ఆఫీసు దానికి కంప్లీట్ చేస్తూ, అదే రకంగా, MPDO ఆఫీసు, పోలీస్ స్టేషన్, బస్ స్టాప్‌కు సంబంధించిన అంశాలు కూడా అడిగారు. తప్పకుండా వాటిని పరిశీలించడం జరుగుతుంది. ముఖ్యంగా, ఇరిగేషన్‌కు సంబంధించిన దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలలో పాలకుర్తి నియోజకవర్గం కానీ, పరిసర ప్రాంతాలలో ఉండే మిగతా నియోజకవర్గాలకి గోదావరి పరివాహక ప్రాంతానికి సంబంధించిన నీరు సరిగా రానీ కారణంగా ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం.

ఫేజ్ – 3కి సంబంధించిన దానిలో రేపు ప్రతిష్టాత్మకంగా ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కానీవండి, ఉపముఖ్యమంత్రిగారు అదే రకంగా ఇరిగేషన్ శాఖామంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఫేజ్ – 3 కి సంబంధించిన స్కీమ్‌ని పూర్తి చేసి రేపు ప్రారంభించుకోబోతున్నామని ఈ సభ ద్వారా వరంగల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం అందరికీ తెలియజేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

డా. కల్వకుంట్ల సంజయ్:- ధన్యవాదాలు అధ్యక్షా. కొద్దిగా మీరిటువైపు చూడాలి, చూడట్లేదసలు. ఫైనల్‌గా నాకీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. రెండే ప్రశ్నలు సూటిగా అడుగుతున్నాను. నేను శాసనసభకు వచ్చి 15 నెలలైంది. నాకు రెండు మున్సిపాలిటీలున్నాయి, మెట్‌పల్లి, కోరుట్ల, rural constituency లో రెండు మున్సిపాలిటీలున్న అతి తక్కువ నియోజకవర్గాలలో నాదొక నియోజకవర్గం. రెండు మున్సిపాలిటీలకుTUFIDC లో అంతకుముందు కేసీఆర్‌గారి ప్రభుత్వంలో 15 కోట్ల రూపాయలు శాంక్షన్ రావడం జరిగింది. గత 15 నెలల నుంచి నేను తిరిగి తిరిగి నా చెప్పులు, షూజ్ కూడా అరిగినాయి. ఒక్క రూపాయి కూడా రిలీజ్ కాలేదు. దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే వారే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చూస్తారు కాబట్టి, అదే విధంగా ఉప ముఖ్యమంత్రిగారు కూడా మా నియోజకవర్గం మీద కరుణ చూపెట్టాలి.

రెండవది – ఆరోగ్య శాఖామంత్రిగారిక్కడున్నారు కాబట్టి, వారు ప్రతిసారి సంతకం చేస్తున్నారు. మెట్‌పల్లిలో హాస్పిటల్ పెచ్చులూడుతోంది. వారు సంతకం పెడుతూ ఉన్నారు, కానీ, ఉప ముఖ్యమంత్రిగారు దానికి శాంక్షన్ ఇవ్వడం లేదు. మెట్‌పల్లిలో హాస్పిటల్ చాలా క్లిష్ట పరిస్థితిలో ఉంది.

మూడవది, నిన్నగాక మొన్న ఉపముఖ్యమంత్రిగారు ఏం చేశారంటే, వారు అసెంబ్లీని డిస్ట్రాక్ట్ చేయడానికి గంట సేపు ఋణ మాఫీ గురించే మాట్లాడారు. ఫర్వాలేదు. అయితే ఏం జరిగిందంటే, మా దగ్గర మొగిలిపేట అనే గ్రామం ఉంటుంది. అక్కడ సడన్‌గా రైతులందరికీ ఉప ముఖ్యమంత్రిగారు మొత్తం అంతా ఋణ మాఫీ జరిగినదని చెప్పడం జరిగింది. మా రైతులు ఏంచేశారంటే, మా 350 మంది రైతులు ..ఒక్క గ్రామంలో కూడా ఋణ మాఫీ జరగలేదు, మేమందరం వెళ్ళి ప్రజావాణిలో, నిన్న సోమవారం కదా, ప్రజావాణిలో కలెక్టర్‌గారికి మేము... మొగిలిపేట గ్రామం, బల్లాపూర్ మండల్, కోరుట్ల నియోజకవర్గంలో, వారందరూ మేము ప్రజావాణికి వెళ్ళి, ఒక వినతిపత్రం ఇస్తాము కలెక్టర్‌గారిక్కారు. మిమ్మల్ని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను..అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ఆ గ్రామస్తులందరినీ అరెస్టు చేశారు. దయచేసి మీ ద్వారా రిక్వెస్ట్ ఏమిటంటే, అసెంబ్లీ జరుగుతున్నప్పుడు అరెస్టుల పర్వం ఎక్కువవుతోంది, వారు పాపం కలెక్టర్ దగ్గరకు పోతామన్నారు, ప్రజావాణిలో ఫిర్యాదుచేస్తామన్నారు. ఎందుకంటే, ఉపముఖ్యమంత్రిగారు అందరికీ ఋణమాఫీ జరిగినదని చెప్పారు కాబట్టి వారి దృష్టిలోకి తీసుకువస్తున్నాను.

చివరిగా, ఇరిగేషన్ శాఖామంత్రిగారు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారిని చిన్నది అడుగుతున్నాను. ఒక natural barrier ఉంది. రేగుంట మాటు కాల్వ అంటాము. అక్కడి నుండి నీరు రెండు వేల ఎకరాలకు పోతుంది. అది గ్రాడ్యువల్‌గా destroy అయింది. దానికి మళ్ళీ మీరొక రెండు కోట్లు పెడితే బ్రహ్మాండంగా రెండు వేల ఎకరాలకు నీళ్ళు మా రేగుంటకు, చివరన వేంపల్లి గ్రామానికి కానీ రెండు వేల ఎకరాల ఆయకట్టుకి నీరొస్తుంది కాబట్టి, మిమ్మల్ని కేవలం చిన్న చిన్న పనులే కోరుతున్నాం. దయచేసి ఉపముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గం మీద కరుణ చూపండి. చాలావరకు 15 నెలల నుంచి సగం పనులైనవన్నీ ఆగిపోయి ఉన్నాయి. దయచేసి, మా వర్క్స్ అన్నీ కంప్లీట్ అయేట్లు, వచ్చే బడ్జెట్‌లో అన్నీ పెడతారని ఆశిస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీమతి కొండా సురేఖ: గౌరవ శాసన సభ్యులు నాలుగు విషయాల మీద మాట్లాడడం జరిగింది. TUFIDC ఫండ్స్ గురించి, హాస్పిటల్ డెవలప్‌మెంట్ గురించి, రైతు ఋణ మాఫీ గురించి, ఇరిగేషన్ గురించి, అవన్నీ నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికార్ల నోటీసుకు తీసుకుపోయి, వాటిని పరిష్కరించే దిశగా మేము ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ దానం నాగేందర్:- సార్ ఇవాళ చాలా సమస్యలున్నాయి. చాలామంది చాలా సమస్యలు చెబుతున్నారు కానీ ఇక్కడ apply, apply, no reply అన్నట్లుగా ఉంది. కాబట్టి కొన్ని చెప్పాల్సిన అవసరముంది. నాకు సంబంధించి, నా క్యాంప్ ఆఫీసు గురించి గత 15 నెలల నుంచి రిక్వెస్ట్ చేస్తా ఉన్నాను. ఆశ్చర్యమేమిటంటే మేమడిగిన క్యాంప్ ఆఫీసు గురించి రెవెన్యూ శాఖ దగ్గర సమాచారముండదు, GHMC దగ్గర సమాచారముండదు. మా నియోజకవర్గంలో ఒక ఈద్గా గ్రౌండ్ ఉంది. రోడ్ నెం.10 లో ఉన్న ఈద్గా గ్రౌండ్‌లో CPDCL sub station గురించి లైన్ అలాట్‌మెంట్ ఇచ్చారు. అక్కడిప్పుడు రంజాన్ నెల నడుస్తోంది, ఈద్గా గ్రౌండ్ అది, దాని ప్రక్కకు వేరే ప్రభుత్వ స్థలముంది, ఆ స్థలంలో కొంచెం నాకు క్యాంప్ ఆఫీసుకు స్థలం ఇవ్వమంటే అది వాళ్ళు identify చేయలేకపోయారు. నేను లోకల్ ఎమ్మెల్యే ఉంటే, నా నాలెడ్జ్ లేకుండా, ప్రివిలేజ్ నోటీస్ ఇస్తే కూడా యాక్షన్ తీసుకుంటారో లేదో అని మీకు చెబుతున్నాను. ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం నా fundamental right కాబట్టి నేనివ్వచ్చు, కానీ, నా ప్రమేయం లేకుండా, నా ప్రెసెన్స్ లేకుండా సబ్‌స్టేషన్‌కు ఫౌండేషన్ వేశారు. నేను పోయి నా రెగ్యులర్ స్టైల్‌లో పడగొట్టాను. నాకిక వేరే ఆప్షన్ లేదు కదా, ఆప్షన్ ఉన్నప్పుడు వేరే తీరు చెప్పవచ్చు. భట్టీగారున్నారు, వారు సంబంధిత మంత్రివర్యులు కాబట్టి వారి నోటీసుకు తీసుకువస్తున్నాను.

రెండవది, నేను రీసెంట్లీ ఒక ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళాను. అక్కడున్నటుంటి హెడ్ మాస్టర్, ప్రిన్సిపల్ వచ్చి నాకేమి రిక్వెస్ట్ చేశారంటే, సార్ మాకు గుడ్లు మిడ్ డే మీల్‌లో వస్తుండే, ఇప్పుడు మౌజ్‌లు ఇస్తున్నారని చిన్న పిల్లలు వచ్చి చెప్పారు. నేనన్నాను రోజు ఎన్ని గుడ్లు అవుతాయి చెప్పు నేనే పంపిస్తానని చెప్పాను. ఆ పిల్లలలకు మనం ఇవ్వాలి కదా గుడ్లు. అదొకసారి ఆలోచించండి. రెండవది, ఆ స్కూల్స్‌లో RO plant పెట్టమని చెప్పి, నేను నా బడ్జెట్ కూడా ఇచ్చాను. మరిప్పటి దాకా రెగ్యులర్‌గా వచ్చే బడ్జెట్‌లో ఇచ్చాను. ఒకటేమో NBT

Nagarలో రౌండ్ టేబుల్ స్కూల్ ఉంది, చాలా పెద్దది. సుమారు రెండు వేల మంది విద్యార్థులు చదువుతారు. జూబ్లీహిల్స్‌లో అలాగే ఉంది. అక్కడ కూడా RO plant అడిగారు, అది ఇవ్వలేదు. ఇది చాలా ప్రధానమైన సమస్య కాబట్టి వెంటనే యాక్షన్ తీసుకోవాలి. నోట్ చేసుకోవడమనేది అనేది రెగ్యులర్ ప్రాక్టీస్. నోట్ అంటే మాకు తెలుసు, నేను కూడా మంత్రిగా పని చేశాను. నోట్ చేసుకుంటాం అంటాం, బయటకు పోయిన తరువాత ఆ పేపర్ డస్ట్‌బిన్‌లో వేస్తాం. ఇది రెగ్యులర్ ప్రాక్టీస్, నేను చేశాను కాబట్టి చెబుతున్నాను. నేను ఎవరినీ బ్లేమ్ చేయడం లేదు. నాకెవరూ చెప్పాల్సిన అవసరం లేదు. నేనేమి మాట్లాడాలో నాకు తెలుసు, అందరికంటే సీనియర్ ఎమ్మెల్యేను నేను.

10.40 ఉ. నేను మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేసి ఇ.డబ్ల్యు.ఎస్ కాలనీ కట్టించాను. ఆ ఇ.డబ్ల్యు.ఎస్ కాలనీలో వెంకట్ రెడ్డి అని ఒక వ్యక్తి అక్కడ ఐదారు ఇళ్ళు కట్టుకున్న వాళ్లకు కొంచెం కొంచెం అప్పు ఇచ్చి, ఆ ఇళ్ళు లాక్కుని ఆరు ఫ్లోర్లు వేశారు. నేను జోనల్ కమిషనర్ గారికి ఫోటోలతో, కోర్టు ఆర్డర్‌తో సహా పంపించాను. ఈరోజు వచ్చే ముందు ఎం.ఆర్.ఓ గారికి, తహసీల్దారు గారికి అదేవిధంగా డి.సి గారికి పంపించాను. దానిమీద చర్యలే తీసుకోవడం లేదు. ఇ.డబ్ల్యు.ఎస్ కాలనీ అది, పర్మిషను ఎలా వచ్చింది? ఇక్కడ కిటుకు ఏంటంటే మా దగ్గర టౌన్ ప్లానింగ్‌లో ఉన్న ఎ.సి.పి.. చిన్న చిన్న పేపర్లు పెట్టుకున్నారు. మొన్న ముఖ్యమంత్రిగారికి చెప్పాను. వాళ్ళు ఏమి చేస్తారు, వారే సొంతగా స్క్రీన్ ప్రింటరు దగ్గర ప్రింటు తీసి అక్రమ నిర్మాణాల ఫోటోలు తీసి దీనిమీద చర్యలు తీసుకోమని సి.పికి ఒకటి ఎ.సి.పికి ఒకటి పంపిస్తారు. మళ్ళీ వాళ్ళు వాళ్ళు కాంప్రొమైజ్ అయిపోయి బిల్డింగ్ కట్టేస్తారు. ఇది నడుస్తోంది కాబట్టి దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన బాధ్యత ఉంది కాబట్టి చెపుతున్నాను. మీరు నోట్ చేసుకున్నామని రెగ్యులర్‌గా చెప్తారు కాబట్టి అది మీ ఇష్టం. నేనది చెప్పలేను. కాబట్టి ఇలా ఎవరైతే సోషల్ మీడియాని మిస్‌యూజ్ చేసుకుని అందరినీ ఇలా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. హైదరాబాదు సిటీలో ఇలాంటివి చాలా పెద్ద ఎత్తున నడుస్తున్నాయి. బిల్డర్స్‌ని, అదేవిధంగా డిపార్ట్‌మెంట్‌లో ఉన్న జి.హెచ్.ఎం.సి అధికారులను.. వాళ్తైతే వణికిపోతున్నారు. ఎం.ఎల్.ఎ ఫోన్ చేసినా, మినిస్టరు ఫోను చేసినా భయపడరు కానీ ఆ సోషల్ మీడియా వాళ్లు ఒక్క ఫోను చేస్తే మాత్రం సార్ సార్ యాక్షన్ తీసుకుంటాం అంటారు, ఇద్దరు కూర్చుని లావాదేవీలు జరిగిపోతాయి. ఇవన్నీ జరుగుతున్నాయి. నా క్యాంప్ ఆఫీస్ విషయం కొంచెం సీరియస్‌గా తీసుకోండి. తరువాత ఇ.డబ్ల్యు.ఎస్ కాలనీ ఏదైతే అక్రమంగా కట్టారో అది వెంటనే కూల్చివేయాలి, ఎందుకంటే పబ్లిక్ అంతా వచ్చి నామీద పడుతున్నారు. నేను హైదరాబాదు సిటీలో ఉంటాను కాబట్టి వందల మందితో రోజూ ఇంటరాక్షన్ ఉంటుంది, వారిని కూర్చోపెట్టుకోవడానికి కూడా కొంత ఇబ్బంది ఉంటుంది కాబట్టి నా క్యాంపు ఆఫీసు గురించి కూడా దయచేసి నోట్ చేసుకుంటున్నామని చెపుతున్నారు కాబట్టి మీరొక డైరెక్షన్ ఇవ్వండి. థాంక్యు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- అధ్యక్షా, సభా నియమావళి ప్రకారం జీరో అవర్‌కు సంబంధించి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఎవరు మంత్రులుగా ఉన్నా అదే నిబంధన ప్రకారంగా, ఇది కూడా నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

డా. కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి:- నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో, నాగర్‌కర్నూల్ పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ పట్టణ నడిబొడ్డున ఐదెకరాలలో విస్తరించి వున్న అతి పురాతనమైన కళాశాల అది. 1967వ సంవత్సరంలో నిర్మించబడింది. అది ఎప్పుడు కూలిపోతదో తెలియని పరిస్థితిలో ఉంది అధ్యక్షా. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారికి కూడా లిఖిత పూర్వకంగా ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించి దాన్ని అతి త్వరలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిపార్ట్‌మెంట్‌వారు దాన్ని అతి త్వరలో కట్టించాలని కోరుకుంటున్నాను అధ్యక్షా.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో మా నాగర్‌కర్నూల్ పెద్ద నియోజకవర్గం. అటు అచ్చంపేట నుంచి కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ వరకు ఎక్కడా కూడా టెక్నికల్ కోర్సుకు సంబంధించిన కాలేజీ లేదు. మాకు జె.ఎన్.టి.యు లేకపోతే ఏదైనా టెక్నికల్ కోర్సుకు సంబంధించిన కాలేజీని మా నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి మంజూరు చేయాలని కోరుతున్నాను అధ్యక్షా. ధన్యవాదాలు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీ టి. ప్రకాష్ గౌడ్:- అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదంతో నాలుగు సార్లు నేను ఎం.ఎల్.ఎ గా గెలిచాను అధ్యక్షా. రెండు సార్లు ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండుసార్లు. అక్కడ అన్నానగర్, భూపాల్ నగర్, జలాల్ బహదూర్ నగర్ అనే కాలనీలు ఉన్నాయి. నేను 40 సంవత్సరాలుగా చూస్తున్నాను. ప్రజలు ఆ కాలనీలలో అక్కడ ఇళ్ళు కట్టుకుని ఉన్నారు, గుడిసెలు వేసుకుని ఉన్నారు. అది ఫారెస్టు భూమి. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అడిగాను, కిరణ్ కుమార్ రెడ్డి గారు ఉన్నప్పుడు అడిగాను, రోశయ్య గారు ఉన్నప్పుడు అడిగాను, మొన్న తెలంగాణలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు అడిగాను, ఇప్పుడు ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నాను. ఇన్నిసార్లు అడిగినపుడు మంత్రులను, అధికారులను కూర్చోపెట్టుకుని సమస్యను పరిష్కరించాలి. 40 సంవత్సరాలుగా వాళ్లు ఇళ్ళు కట్టుకుని ఉన్నారు, ఆ ఇళ్లకు పట్టాలు లేవు. మంచి మంచి బిల్డింగులు కట్టుకుని ఉన్నారు.. నేను అక్కడకు రోడ్లు వేయడానికి పోయినా, నీళ్లు ఇవ్వడానికి పోయినా రోడ్లు వేయనీయరు, నీళ్లు ఇవ్వనీయరు. అక్కడ ఇళ్ళ పట్టాల సమస్య ఉన్నది. దీనికి పరిష్కారం చూపాలి అధ్యక్షా. ఎందుకంటే ప్రజలు నన్ను నాలుగుసార్లు గెలిపించినపుడు వారికి నేనేమీ చేయకపోతే నన్ను వాళ్లు ఎట్లా నమ్ముతారు అధ్యక్షా? మేము అక్కడకు పోయినప్పుడల్లా పంచాయితీ జరుగుతుంది. మళ్ళీ ఎలక్షన్లకు పోయినపుడు అందరూ అంటారు. గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు కార్పోరేటు ఎలక్షన్లో 15 రోజులల్లో మీకు ఇళ్లపట్టాలు ఇప్పిస్తాము అని చెప్పారు. ఎలక్షన్లలో మాట ఇచ్చుకుంటాం, అయిపోతది, వాళ్ళని మళ్ళీ మనం మర్చిపోతాము. దీనికి ఒక పరిష్కారం చేయండి. ప్రతీ అసెంబ్లీ సమావేశంలో అన్నీ పార్టీలతో అడిగాము అధ్యక్షా. చివరిగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారు చేస్తారనే నమ్మకం ఉన్నది. ఎందుకంటే గతంలో జీరో అవర్ అంటే ఒక్క నిమిషం కంటే ఎక్కువ మాట్లాడనివ్వకపోయేది. కానీ మీరు మంచిగా వింటున్నారు అధ్యక్షా. చాలా సంతోషం. ఈ పనిని ఏ విధంగానయినా చేసి ఇస్తే చాల సంతోషం అధ్యక్షా. ఎందుకంటే ప్రజలు అడుగుతున్నారు. వాళ్లు నాలుగు సార్లు గెలిపించినా కూడా ఆ ప్రజల సమస్యను నేను పరిష్కారం చేయకపోతే నేను ఎం.ఎల్.ఎగా ఎందుకు ఉండడం? అందుకొరకు దయచేసి ఇప్పుడున్న మంత్రులందరూ కూడా అధికారులను కూర్చోబెట్టి చేసే బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను. థాంక్యు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ:- ధన్యవాదాలు అధ్యక్షా. మా మానకొండూరు నియోజకవర్గాన్ని గురించి మాట్లాడటానికి అవకాశమిచ్చిన స్పీకరు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, గత ప్రభుత్వంలో నా నియోజకవర్గానికి ఇరువైపులా కీలక వ్యక్తులు ఎం.ఎల్.ఎలుగా ఉండె. ఒకవైపేమో సిరిసిల్ల నియోజకవర్గంలో కె.టి.ఆర్ గారు, ఇటువైపేమో హరీష్‌రావు గారు.. ఇద్దరు ఉండె. ఇద్దరి మధ్యన నా నియోజకవర్గం ఉన్నది. కానీ ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. అప్పుడున్నటువంటి ఎం.ఎల్.ఎ ఆటలు, పాటలు, ఉరుకుడు, దుముకుడుకి తప్పితే దేనికీ పనికిరాలేదు. నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధికి కూడా నోచుకోలేదు.

(బీ.ఆర్.ఎస్ సభ్యులచే అంతరాయం)

కూర్చోండి అన్నా, కూర్చోండి. రాజేశ్వర రెడ్డి అన్నా నువ్వు కూర్చో, నీకు తెలుసు కదా! నువ్వు మాట్లాడావు కదా, కూర్చో. ప్రజలందరూ చూస్తున్నారు. ఇగ మీరు కూర్చోండి. ఈరోజు టెన్త్ పేపర్ల్ కేజీ గురించి ప్రజలను ఉసిగొల్పి ఈయన ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇటు కె.టి.ఆర్ గారు, అటు హరీష్ రావు గారు ఉండి నీళ్లు తెప్పియ్యలేక, ల్యాండు అక్విజిషన్ చేయలేక.. 24 ఎకరాల ల్యాండు అక్విజిషన్ చేయకపోతే ఈరోజు పెదలింగాపూర్ అనే గ్రామంలోని రైతులు ధర్నాకు దిగుతున్నారు. కాబట్టి దయచేసి 24 ఎకరాలకు ల్యాండు అక్విజిషన్ చేయాలి. దానికి రూ. 3.13 కోట్ల అవసరముంటది. కాబట్టి తక్షణమే ఆ నిధులను విడుదల చేసి.. ఎందుకంటే నేను గెలిచిన తరువాత రైతులు ఇబ్బందులు పడొద్దని నా సొంత డబ్బులతోని దాచారం గ్రామ రైతులకు కాలువల కొరకు లక్ష రూపాయలు ఇచ్చాను. ఇది అక్షరాలా నిజం. మీరు ఏ రైతుని అడిగినా, ఆ రైతు తన భూమిలోంచి పోనిస్తలేడంటే, ఈ ఒక్క ఫసల్‌కి పోనీయండి,

నెక్స్ట్ టైముకి మీ భూముల్లోకి రాకుండా కాల్వ తీస్తమని చెప్పి సిరిసిల్ల కలెక్టరు గారికి ఈసారి నేను చెప్పిన వెంటనే అస్సైన్డ్ ల్యాండుల నుంచి కాలువ కొట్టి దాచారం గ్రామ రైతులకు నీళ్ళు అందిస్తున్నారు.

అదేవిధంగా గత ప్రభుత్వంలో నీళ్ళు తీసుకొచ్చిన టెన్త్ ప్యాకేజీలో ల్యాండు అక్విజిషన్ చేయక వాళ్ళకు డబ్బులు ఇవ్వక, నీరు అందించక, వాళ్ళు చేసిన దానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యులని వాళ్లని రెచ్చగొడుతూ, వాళ్లతోని నిరాహార దీక్షలు చేయిస్తావున్నారు. ఇది చాలా అవమానకరమైన విషయం. అయినా నేను ప్రభుత్వానికి నా బాధ్యతగా, మానకొండూరు నుంచి నేను రిప్రజెంట్ చేస్తున్నాను కాబట్టి, తప్పకుండా వెంటనే దీనిని మంజూరు చేసి పెదలింగాపూర్ రైతుల యొక్క గోడును పరిష్కరించాలని కోరుతున్నాను.

అదేవిధంగా, హైలెవల్ బ్రిడ్జిలు., నా నియోజకవర్గంలో హైలెవల్ బ్రిడ్జిలు చాలా అవసరమున్నాయి. ఆ విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

10.50 ఉ. శ్రీ కూనంనేని సాంబశివరావు:- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ ఉద్యమకారులకి సంబంధించి తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా ఉద్యమాలలో పాల్గొన్నటువంటి కొన్ని వందలమంది కేసుల కెళ్లారు, జైళ్లకి వెళ్లారు. వాళ్లందరికి తెలంగాణ వచ్చిన తరువాత వారి బ్రతుకుతెరువు బాగుపడేటటువంటి అవకాశం వస్తుందని ఆశించారు. కాని ఏమీ రాలేదు. ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఆనాడు ఉద్యమంలో పాల్గొన్న వాళ్లందరికీ 250 గజాల చొప్పున స్థలం ఇచ్చి, ఇళ్లు ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. అది ఇప్పుడు అందరూ అడుగుతా ఉన్నారు. అందుకని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతాఉన్నాను. రియల్‌గా ఉద్యమంలో పాల్గొని ఇబ్బందులు పడ్డవాళ్లని, అవసరమైతే అధికారుల ద్వారా, గ్రామ సభల ద్వారా నిర్ధారించి, వారికి తగు సహాయం చేస్తే వారు సంతోషపడతారు. మొన్న జరిగిన ఉద్యమంలో, అలాగే అంతకుముందు 1969 ప్రాంతంలో జరిగిన ఉద్యమంలో చాలామంది చనిపోయారు. వాళ్లు నిజంగా పోలీసు కాల్పులకి గురైనవాళ్లు కూడా ఉన్నారు. వారికి ఎటువంటి సహాయం అందలేదు. వారికి సంబంధించి మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను, ఏదైనా సహాయం చేయమని చెప్పి.

ఇక రెండవ అంశం ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించినది. 13.3.2025 అంటే మొన్ననే ఒక జీ.ఓ. ఇష్యూ చేశారు. ఆ జీ.ఓ. ఏమిటంటే.. ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలో విద్యార్థులుగాని, లేకపోతే మరెవరైనా గాని, ఎటువంటి ఆందోళనలు, ధర్నాలు చేయకూడదు. స్లోగన్స్ కూడా ఇవ్వకూడదు. ఇంకా రెండు,మూడు అంశాలు పెట్టారు. ఉస్మానియా కేంద్రం అంటే మనందరికీ తెలుసు. ఆనాడు ఈ తెలంగాణ ఉద్యమానికి ఉద్యమ క్షేత్రంగా, పోరాట క్షేత్రంగా, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉంది. దాంతోపాటు ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రారంభించిన కాలం నుండి దాదాపు 70 సంవత్సరాలు అయింది. అక్కడ నుండి అనేకమంది మేథావులు, వామపక్ష మేథావులు గాని లేదా ప్రగతిశీల మేథావులు గాని చాలామంది తయారయ్యారు. అనేక మంది పోరాటాలకు ఆద్యులుగా అక్కడనుండే తయారయ్యారు. ఆ విధంగా, అంత గొప్ప ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సంబంధించి ఈ నిషేధం విధించడమనేది అప్రజాస్వామికంగా అనిపిస్తుంది. అందువలన అక్కడ ఏదైనా ఇబ్బంది ఉండి, దాని రన్నింగ్‌కి సంబంధించి, విద్యాలయ నిర్వహణకి సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే, సమిష్టిగా విద్యార్థులతోనో, విద్యార్థి నాయకులతోనో, సంఘాలతోనో, లేదా ఫ్యాకల్టీ సభ్యులతోనో, వైస్ ఛాన్స్‌లర్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు కూర్చుని, ఈ అంశాలలో విశ్వ విద్యాలయాన్ని నడపడానికి ఇబ్బందిగా ఉంది. ఇవి చేయవద్దు అని చెప్పాలి తప్పితే, ధర్నాలు చేయకూడదు, స్లోగన్స్ ఇవ్వకూడదు అనేది కరెక్ట్ కాదని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని భావిస్తున్నాను.

అలాగే మరొక అంశం చెప్పి నేను సెలవు తీసుకుంటాను అధ్యక్షా. ఇప్పుడు అసెంబ్లీ నడుస్తా ఉంది. ఈ అసెంబ్లీ నడుస్తున్న తరుణంలో చాలామంది ప్రజా సంఘాల వాళ్లు అందరూ కూడా వాళ్ల, వాళ్ల బాధలు చెప్పుకోవచ్చని అనుకుంటారు. ఇందిరా పార్కు దగ్గర ధర్నాలు నిషేధిస్తే, అక్కడ మళ్లా ధర్నాలు చేసే విధంగా ఆనాడు పోరాటాలు చేసి, తిరిగి కోర్టు నుండి అనుమతి తెచ్చుకుని ధర్నా కేంద్రాన్ని పునరుద్ధరించుకున్నాము. అయితే

ఇప్పుడు ఎటువంటి పర్మిషన్లు ఇవ్వడం లేదు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు వాళ్లు ఏదైనా ఉద్యమం చేసుకుంటే దాని ద్వారా ఇక్కడ ప్రభుత్వానికి ఏదైనా కబురు అందుతుందనే ఆశ. అదేదో అయితుందని కాదు, కాని అదొక ఆశ. అందువలన నేను మీ ద్వారా తెలియజేసేది ఏమిటంటే ఆనాడు తుమ్మల నాగేశ్వర రావుగారు మంత్రిగా ఉన్నప్పుడు రైతు ఉద్యమం కొల్లి నాగేశ్వర రావుగారని చేస్తే, సాక్షాత్తు ప్రభుత్వమే..

(ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

మంచి మాట చెప్పినా వినరా? మీ గురించే చెబుతున్నా. నా మీద ఆవేశం చూపెడితే ఎలా తమ్ముడూ?

మిస్టర్ స్పీకర్:- కౌశిక్‌రెడ్డి గారూ, రన్నింగ్ కామెంట్రి ఆపండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- ఇదే అలవాటండీ వీళ్లకి. మంచి ఏం చెబుతున్నారో తెలవదు, వాళ్లకి వ్యతిరేకంగా ఏం చెబుతున్నారో తెలవదు. అనుకూలంగా ఏం చెబుతున్నారో తెలవదు. మనమేం చేయాలి. నేను మంచి ఆలోచన చెబుతున్నా. అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే 2014 కి పూర్వం ఏ ధర్నాలు చేసుకున్నా, ప్రభుత్వాలే మంత్రులను పంపించి వాళ్లకి ఏదైనా హామీ ఇప్పించేటటువంటి ఒక సాంప్రదాయం ఉండేది. ఇవ్వాళ తెలంగాణలో మరల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లా పాత ఒరవడి రావాలని నేను కోరుతున్నాను. మహిళలు ఉద్యమం చేయాలనుకుంటారు. వాళ్లేమీ తుపాకులు తేరు, లేకపోతే ఇబ్బందులు పెట్టరు. అందువలన మీ ద్వారా నేను కోరేది 2014కి పూర్వం ఎలా ఉందో, ఆ విధంగా ఆయా సంఘాలు వాళ్లకి సంబంధించిన బాధలు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని, పోలీసులు అనుచితంగా, ఇష్టారాజ్యంగా గ్రామాలల్లోనే ఈ అసెంబ్లీ జరిగే టైంలో ఊరేగింపులు అంటే చాలు, అరెస్టులు చేయడం లాంటి పద్ధతులు పోవాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నిటిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పాడి కౌశిక్‌రెడ్డి:- అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఇది Most Urgent and Most Important. మా హుజూరాబాద్ నియోజకవర్గంలో చివరి ఆయకట్టుకి DBM 21,22,23 and 24. చివరి ఆయకట్టున ఉన్న గ్రామాలకి శ్రీరాములపల్లి, అంబాల, శనిగరం, మాదన్నపేట లక్ష్మీపూర్, గోపాల్‌పూర్, భగవన్‌పల్లికి నీళ్లు రావడం లేదు. వేలాది ఎకరాలు ఎండిపోయే ప్రమాదం ఉంది. అనేకసార్లు నేను సి.ఇ.గారితోని, డి.ఇ. గారితోని మాట్లాడుతున్నాను, కాని నీళ్లు ఇస్తాము, ఇస్తాము అని చెబుతున్నారు, కాని ఇవ్వడం లేదు. దయచేసి, దండం పెట్టి చెబుతున్నా. దయచేసి ఆ రైతులకి నీళ్లు ఇచ్చి, వెంటనే ఆ గ్రామాలని ఆదుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా DBM 29 లో కూడా చివరి ఆయకట్టు జమ్మికుంట మండలంలో ఉన్నది. వావిలాల, నాగారం, అలాగే ఇల్లంతకుంట మండలంలో సీతంపేట, పాతర్లపల్లి, మరువాన్‌పల్లి, భోగంపల్లి ప్రాంతాలకు కూడా నీళ్లు అందడం లేదు. దయచేసి రిక్వెస్ట్ చేస్తున్నాను. వెంటనే ఆ రైతులకి నీళ్లు అందించాలని కోరుతున్నాను అధ్యక్షా.

ఇంకొక్క రిక్వెస్ట్ ఏందంటే.. గత అసెంబ్లీలో మా మానకొండూర్ శాసన సభ్యులు అడుగుతారేమో అనుకున్నా. తన నియోజక వర్గంలో కల్వల ప్రాజెక్టు అని వస్తుంది. దాదాపు దాని కింద ఆయకట్టు ఆరేడు వేల ఎకరాలు, మా వీణవంక ప్రాంతం, జమ్మికుంట మండలం క్రిందకు వస్తుంది. దానికి డిపిఆర్ కూడ రెడీ చేసినం. పోయినసారి ఇరిగేషన్ మంత్రిగారికి పర్సనల్‌గా రిప్రజంటేషన్ ఇచ్చాము. దయచేసి ఆ ప్రాజెక్టు కట్టమని కోరుతున్నా. పోయినసారి అసెంబ్లీలో చెప్పినా కూడా, ఇప్పటివరకూ దాని మీద రిప్లై కూడా రాలేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మొన్న ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజక వర్గంలో రుణ మాఫీ చేస్తామన్నారు. నేను ఏమంటున్నానంటే ముఖ్యమంత్రిగారు పదేపదే నన్ను expel చేస్తామంటున్నారు. తప్పు చేస్తే సస్పెండ్ చేస్తామంటున్నారు. నేను ఓపెన్ ఆఫర్ ఇస్తున్నా అధ్యక్షా. 107 గ్రామ పంచాయతీల్లో ఏ ఒక్క గ్రామ పంచాయతీలో నైనా, హుజూరాబాద్ నియోజకవర్గంలో, వంద శాతం రుణ మాఫీ అయితే, రాజీనామా చేసి, నేనే వెళ్లిపోతా. ఇది గ్యారెంటీగా చెబుతున్నా.

మొన్న స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి గారు రూ. 800 కోట్లు ఇచ్చారు. నా హుజూరాబాద్

నియోజకవర్గానికి కూడా వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వాలి. పక్కనున్న రాజేందర్ రెడ్డిగారి హన్మకొండకి, అటుపక్కనున్న కొండా సురేఖ గారికి, ఇటు పక్కనున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి, దాని పక్కన నేనున్నా. మా నియోజకవర్గానికి వెయ్యి కోట్ల రూపాయల చొప్పున ఇవ్వాలని కోరుతున్నా. ఇది కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి ఎమ్మెల్యే మనసులో ఉన్నది చెబుతున్నా. మా బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఎమ్మెల్యే మనసులో ఉన్నది చెబుతున్నా. ప్రతి నియోజక వర్గానికి, ప్రత్యేకంగా నా నియోజక వర్గానికి వెయ్యి కోట్లు ఇవ్వాలని చేతులు జోడించి మరీ కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

శ్రీమతి మట్టా రాగమయి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా సత్తుపల్లి నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు క్రింద గత ఐదు సంవత్సరాల నుండి మూలన పెట్టిన ప్రాజెక్టు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత మా జిల్లా మంత్రివర్యులు, ఇరిగేషన్ మంత్రిగారి సహకారంతో ముందడుగు వేయడం మా రైతులకెంతో ఆనందదాయకంగా ఉంది. అలాగే గతంలో యాతాలకుంట రైతులు ల్యాండ్ అక్విజిషన్ చేసుకుని వాళ్లకి డబ్బులు పెండింగ్ ఉన్నా కూడా మన భట్టి విక్రమార్కగారు ఈ సంవత్సరంలో రూ.15 కోట్లు మంజూరు చేసినందుకు వారికి కూడా కృతజ్ఞతలు. అంతేకాకుండా ఇప్పుడు distributary package 6 క్రింద మాకు శాంక్షన్ చేశారు. దీనికి మాకు మొత్తం 35 డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్ ఉన్నాయి. ఇందులో రైతులకి ల్యాండ్ అక్విజిషన్ 758 ఎకరాల అవసరముంటుంది.

11.00 ఉ. కాకపోతే ఇంతకు ముందే అక్కడ యన్‌టిఆర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఉన్న దాని క్రింద కట్టు కాలువలు, పాత ఫీడర్ ఛానల్స్, డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్ ఉన్నాయి. ఇప్పుడు రైతులు దాని గురించి ఏమంటున్నారంటే ఇంతకు ముందు మేము భూములను యన్‌టిఆర్ కెనాల్ కోసం, గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం ఇచ్చారని, పాత ఛానల్స్, పాత కెనాల్స్ ఉండగా మళ్లీ కొత్త వాటి కోసం భూముల సేకరణ అవసరం లేదని, దయచేసి ఈ ల్యాండ్ అక్విజీషన్ కాకుండా పాతవాటినే యన్‌టిఆర్ కెనాల్స్, ఫీడర్ ఛానల్స్‌ను మరమ్మతులు చేస్తే తక్కువ ఖర్చుతో మా భూములకు కూడా నష్టం జరగకుండా, మా ప్రతి ఎకరాకు నీళ్లు అందుతాయని వాళ్లు మనవి చేస్తున్నారు. మీ ద్వారా ప్రభుత్వానికి నేను విన్నవించుకునేదేమంటే పాతవాటినే రిపేర్లు చేసుకున్నట్లైతే దాదాపు రూ. 200 కోట్ల దాకా మిగులుతాయి. కావున తక్కువ ఖర్చుతో సుమారుగా 38,750 ఎకరాలకు సాగునీటిని ప్రతిఒక్క రైతుకు అందించవచ్చని ప్రభుత్వాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా మా సత్తుపల్లి అంటేనే సింగరేణి. నాకు మొదట అవకాశం వచ్చినప్పుడు కూడా నేను దాని సమస్య గురించే మాట్లాడాను. మొన్న శాసన మండలిలో తాతా మధుగారు సింగరేణి సంస్థ గురించి ఎంతో చక్కగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో చేసినట్లు ఎన్నో అవాస్తవాలను వివరించారు. సత్తుపల్లి ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్ లాగా మారిందని, అక్కడి ప్రజల జీవితం దుర్భరమైందని, కిడ్నీ ఇన్ఫెక్షన్స్, లంగ్స్ ఇన్ఫెక్షన్స్, క్యాన్సర్ లాంటి వ్యాధులన్ని ప్రబలుతున్నాయని, ఇదంతా సింగరేణిలో ఏర్పాటు చేసిన సైలో బంకర్ వల్ల అని ఆయన ఎంతో హృదయవిదారకంగా వివరించారు. అవన్నీ ఎవరు చేసిన తప్పులు అధ్యక్షా? గత 10 సంవత్సరాలు వారి ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా! సైలో బంకర్‌ను వాళ్లు కదా పెట్టించింది? అప్పుడు ప్రజల ప్రాణాలు, ఆరోగ్య పరిస్థితులు గుర్తుకు రాలేదా? అప్పుడు ఉన్న ఎమ్మెల్యే బాధ్యులు కాదా! అంబేద్కర్ కాలనీకి దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో సైలో బంకర్‌ను దాదాపు రెండు సంవత్సరాలు నిర్మించారు. దీనికి మేమందరం అబ్జెక్ట్ కూడా చేసినప్పటికీ వాళ్లు దానిని పట్టించుకోకుండా తోసిరాజని అన్నట్లుగా, వాటర్ ట్యాంక్ అని ప్రజలను మభ్యపెట్టి నిర్మించారు. ఆ సమయంలో సండ్ర వెంకట వీరయ్యగారు ఉన్నారు.

అలాగే వీళ్లు ఏ తప్పు చేయకపోతే అక్కడి ప్రజలు ఇప్పుడు 35రోజులు నిరసన దీక్షలు చేపట్టినప్పటికీ ఒక్క బీఆర్ఎస్ నాయకులు కానీ, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గానీ, ఇప్పుడు మాట్లాడిన తాతా మధుగారు గానీ, బీఆర్ఎస్‌కి చెందిన ఇద్దరు రాజ్య సభ సభ్యులుగాని వెళ్లి ఎవ్వరినీ ఎందుకు పరామర్శించలేదు? ప్రాణాల పట్ల అంత చిత్తశుద్ధి ఉంటే వెళ్లి పరామర్శించి, ఏదన్నా పరిష్కారం కూడా చూపించాలి కదా!

మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అక్కడి స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగాలను భట్టి విక్రమార్కగారు ప్రకటించి, ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఆ పరిసర ప్రాంతాలు

గ్రీనరీతో నిండి ఉండాలని దాదాపు 30 వేల మొక్కలను నాటించడం జరిగింది. సింగరేణి అధికారులతో నిత్యం టచ్‌లో ఉంటూ ప్రజల సమస్యలను వివరిస్తూ, వారి ద్వారా పొల్యూషన్ కంట్రోల్ మెజర్స్‌ను, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నాము.

అంబేద్కర్ కాలనీలో దాదాపు 350 కుటుంబాలవారు నివసిస్తున్న ప్రాంతానికి దాదాపు 90 నుండి 100 కిలోమీటర్ల దూరంలోనే లోడింగ్ పాయింట్‌తో సైలో బంకర్ ఉండడం వల్ల ప్రజలు చాలా రకాల సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కావున, మానవతా దృక్పథంతో ప్రభుత్వం వారు సహకరించి మన మీద గౌరవంతో, మన మీద నమ్మకంతో వారు దీక్ష విరమించుకున్నారు. శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు, భట్టీగారు, పొంగులేటిగారు అందరూ సహకరిస్తున్నారు. సింగరేణి అధికారులతో మాట్లాడి వారికి తగిన విధంగా న్యాయం చేయాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా. గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ రామ్ రావ్ పవార్:- నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. మా దగ్గర ముథోల్ నియోజకవర్గంలో దాదాపు 100 చెరువులు డ్యామేజ్ అయిన ఫోటోలను కూడా చూపిస్తున్నాను. గత రెండు సంవత్సరాల నుండి ఒక్కసారి కూడా టెండర్లు పిలవకుండా పూర్తి చేయలేదు. 100 నుండి 150 ఫీట్లలో నీళ్లు వచ్చే బోర్లు ఇప్పుడు దాదాపు 700 ఫీట్ల లోతు వరకు పోతున్నాయి. ఈ ట్యాంకులు రిపేరు అయినట్లైతే మా నియోజకవర్గంలో వాటర్ లెవల్ పైకి వస్తుంది కాబట్టి, దీనిని మీ ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

అదే విధంగా తాండూర్ మండలంలో ఎక్నాలీ ట్యాంక్, కుభేర్ మండలంలో డోడర్న ట్యాంక్‌కి ఎస్టిమేట్ కాస్ట్ 2012-2024లో శాంక్షన్ చేశారు. ఈ ఫైనాన్స్ కొరకు తిరిగి, తిరిగి నా చెప్పులు కూడా అరిగిపోతున్నాయి. ఆర్థిక శాఖ దగ్గరికీ పోకుండా మంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారి దగ్గరికి కూడా వెళుతున్నప్పటికీ ఎవ్వరూ స్పందించడం లేదు, టెండర్లు వేయడం లేదు. దాదాపు రూ. 60, 90 లక్షలతో రెండు టెండర్లు వేసుకున్నట్లైతే ప్రక్కనే ఉన్న పర్యాటక ప్రాంతాలైన 400 ఎకరాల ఆయకట్టు వస్తుందని మరొకసారి మనవి చేసుకుంటున్నాను. ఇప్పటి వరకు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుండి క్లియరెన్స్ రాకుండా ఈ ట్యాంక్ పెండింగ్‌లో ఉందని, వాటిని క్లియర్ చేసి ట్యాంకులకు మరమత్తులు చేయించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఇరిగేషన్ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా మా ముథోల్ మండలంలో ఏడ్‌మీడు గ్రామంలో 100 కిలోమీటర్ల పంచాయితీరాజ్ రోడ్డును అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు మూడు ఫీట్లు త్రవ్వి లెవల్ చేస్తామన్నారు. ఈ విషయాన్ని నేను ఎన్నోసార్లు E.E, S.E., D.E గార్లకు చెప్పినప్పటికీ ఎవ్వరూ కూడా స్పందించడం లేదు. మేమే పని చేస్తాము, మేమే లెవల్ చేస్తామని ఇష్టారాజ్యంగా చేస్తున్న విషయాలను మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విన్నవించు కుంటున్నాను. నిన్న పంచాయతీ శాఖా మంత్రి గారైన సీతక్క గారికి కూడా తెలియజేసాను. ఇది ప్రభుత్వం సొమ్ము. దీనిని ఖరాబు చేస్తే మన ఆస్తులు నష్టపోతాయని తెలియజేస్తున్నాను.

అదే విధంగా దక్షిణ భారతదేశంలో జ్ఞానసరస్వతి మాతా దేవాలయం ఒకటే ఒకటుంది. గత టీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ. 42 కోట్లు శాంక్షన్ చేసిన తరువాత ఎస్‌డిఎఫ్‌లో రిటర్న్ వెళ్లిపోయింది. ఒకవేళ మీరు ఆర్థికపరమైన ఇబ్బందులతో పనులు చేపట్టకపోతే ఎంతో మంది డోనర్స్ ఎమౌంటు ఇవ్వడానికి ముందుకు వస్తున్న సంగతిని మీదృష్టికి తీసుకొస్తున్నాను. గోదావరి తీరాన ఈ దేవాలయం ఉన్నందున పుష్కరాలు వస్తున్నందున, గోదావరి రివర్‌లో మొన్న వసంత పంచమి రోజు దాదాపు రెండు లక్షల మంది భక్తులు వచ్చి స్నానాలు ఆచరించారు. అక్కడ అంతా మట్టితో కూరుకుపోయి, సరైన మౌలిక వసతులు లేనందున దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని, కూడా మీ ద్వారా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- గౌరవ సభ్యులు తెలిపిన వివరాలను నోట్ చేసుకోవడం జరిగింది.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں پچھلے پندرہ دن سے مختلف علاقوں میں پینے کے پانی میں آلودگی کی شکایت ہے۔ شہر حیدرآباد کو جو پانی آتا ہے وہ کرشنا مرحلہ سوم کا پانی ہے جس پر ہمارا انحصار ہے۔ پچھلے کئی سال پہلے شہر حیدرآباد کو حمایت ساگر، عثمان ساگر اور مانجرہ وغیرہ کا پانی سربراہ کیا جاتا تھا اور جو بھی مسئلہ پیش آتا تھا اس کو حل کیا جاتا تھا۔ مگر پچھلے کئی سالوں سے ہم شہر حیدرآباد میں کرشنا تیسرے مرحلے کے پانی پر منحصر ہیں۔ اگر کبھی اتفاقاً کرشنا تیسرے مرحلہ کی پائپ لائن خراب ہو جاتی ہے تو میں سمجھتا ہوں کہ چار پانچ دن تک شہر حیدرآباد کو پانی سربراہ نہیں کیا جا سکے گا۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بھی بتانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں چاہے وہ میرے حلقہ کاروان کا شیخ پیٹ ریزروائر ہو یا ہیدرگدہ ریزروائر ہو یا اللہ بنڈہ ریزروائر ہو یا میر عالم ریزروائر ہو یا سنتوش نگر ریزروائر ہو یا شہر کے دیگر ریزروائرس ہوں، ان میں کرشنا تیسرے مرحلہ کا پانی آتا ہے۔ میں سمجھتا ہوں کہ میرے حلقہ کاروان میں اللہ بنڈہ یا ہیدرگدہ یا شیخ پیٹ ہائی لیول میں 2200 تا 2500 جن کا فلورائیڈنگ آتا ہے، اگر وہ آئے تو میں سمجھتا ہوں کہ لو پریشر کی جو شکایت ہے وہ دور ہو سکتی ہے۔ مگر پچھلے پندرہ تا بیس دن سے ہمارے ریزروائرس میں 1200-1500 فلورائیڈنگ آنے کی وجہ سے لو پریشر کی شکایت ہے اور کئی بستیوں میں پانی کے عدم سربراہی کی شکایت آ رہی ہے۔ آپ دیکھ رہے ہوں گے کہ فی الحال رمضان کا آدھا مہینہ ہو چکا ہے، ہم محکمہ واٹر ورکس سے روزانہ شکایت کر رہے ہیں مگر ان کی جانب سے کوئی ایکشن نہیں لیا جا رہا ہے۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ ایسے کئی علاقے ہیں جہاں پر آلودگی کی وجہ سے انہیں منظوری بھی حاصل نہیں ہو رہی ہے۔ پانی کی آلودہ لائن کو ری ماڈلنگ کرنے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔ اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بھی بتانا چاہتا ہوں کہ پچھلے کئی مہینوں سے شہر حیدرآباد میں مچھروں کی کثرت ہو چکی ہے، جس کی وجہ سے ملیریا اور ڈینگو کے علاج کے لئے خانگی اسپتالس بھر چکے ہیں۔ یہ مسئلہ جی ایچ ایم سی کا انٹومالوجی ڈپارٹمنٹ دیکھتا ہے۔ ان کی لاپرواہی کی وجہ سے شہر میں کئی دنوں سے مچھروں کی کثرت ہو چکی ہے۔ جیسا کہ میرے علاقہ میں شاہ حاتم تالاب ہو یا گولکنڈہ کا کوہ نور خوض ہو یا انگر خوض کا پارک ہو یا موتی ندی ہو یا فیاض گوڑہ کمیلہ ہو، ان کی وجہ سے مچھروں کی کثرت ہو چکی ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

శ్రీమతి కొండా సురేఖ:- గౌరవ సభ్యులు తెలిపిన వివరాలను నోట్ చేసుకోవడం జరిగింది.

11.10 ఉ. శ్రీమతి కోవా లక్ష్మి :- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. మా ఆసిఫాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన అంశాలు గతంలో ముఖ్యమంత్రివర్యులకు కూడా మేము లెటర్ ద్వారా ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, గత ప్రభుత్వంలో నేనే ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గుండి బ్రిడ్జ్ కొరకు రూ. 8 కోట్ల 50 లక్షలు శాంక్షన్ చేయడం జరిగింది. అయితే, గుండి బ్రిడ్జ్ కాంట్రాక్టర్ త్వరగా పూర్తి చేయకపోవడంతో, ప్రతి సంవత్సరం రేట్ పెరగడం, కొమురం భీం ప్రాజెక్ట్ క్రింద పెద్ద వాగు క్రిందే నీటిని వదిలేస్తారు కాబట్టి, ఆ బ్రిడ్జ్ లెంగ్త్, హైట్ కూడా పెంచడం జరిగింది. ఆ బ్రిడ్జ్ పనులు పూర్తవడం కొరకు అదనంగా మరో రూ. 14 కోట్ల 40 లక్షలు అవసరమైతాయని అధికారులు అంచనా వేయడం జరిగింది. మా జిల్లా మంత్రి గారు సీతక్క కూడా గుండి విలేజ్‌కి రావడం జరిగింది. ఆ రోజు వారు రావడమే కాకుండా వాగులో నుండి నడిచి రావడం జరిగింది. అక్కడ నేను కూడా ఉన్నాను. రూ. 14 కోట్ల 40 లక్షలు రీఎస్టిమేట్ వేసి ముఖ్యమంత్రి గారికే ఇవ్వడం జరిగింది. ఈ వర్షాకాలంలోపు త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని, ఈ నిధులను త్వరగా శాంక్షన్ చేయించాలని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

గత ప్రభుత్వంలో శాంక్షన్ చేసిన లక్మాపూర్ బ్రిడ్జ్ పనులు పిల్లర్ లెవల్ వరకు పూర్తయ్యాయి. బ్రిడ్జ్ కూడా రెండు స్లాబ్‌లు ఆగి ఉంది. ఈ బ్రిడ్జ్‌ని కూడా పూర్తి చేయవలసిన అవసరం ఉందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వట్టివాగు ప్రాజెక్టుకు కెనాల్స్ లేకపోవడంతో ప్రతి సంవత్సరం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. మేము, కెనాల్స్ కోసం రూ. 27 కోట్ల 76 లక్షలు కావాలని ఇరిగేషన్ అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది. ఈ నిధులను త్వరగా మంజూరు చేసి, వట్టివాగు ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరుతున్నాను.

ఆసిఫాబాద్ నుండి ఆదిలాబాద్ రోడ్డు హస్నాపూర్ వరకు, ఆసిఫాబాద్ నుండి అయితే ఆర్ అండ్ బి రోడ్డు.. ఇది చాలా అధ్వాన్నంగా ఉంది. ఆసిఫాబాద్ నియోజకవర్గానికి మంత్రి గారు ఎక్కువగా అదే రోడ్డు నుండి వస్తుంటారు. వారు ఆదిలాబాద్ రోడ్డు హస్నాపూర్ వరకు పూర్తిగా రీబిడ్ చేయవలసిందిగా

కోరుతున్నాము. అదే రోడ్డులో కెరిమెరి ఘాట్ ఉంది. ఆ ఘాట్‌కు సంబంధించి ప్రతి సంవత్సరం మేము అసెంబ్లీలో చెబుతున్నాము కాని, దీనిని చేయడం లేదు. హస్నాపూర్ నుండి ఆసిఫాబాద్ రోడ్డుకి ఘాట్ సెక్షన్ కెరిమెరి దగ్గర ఇది 6 కిలోమీటర్ల రోడ్డు ఉంది. అక్కడ ప్రతి రోజు యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. లారీలు గాని, బస్సులు గాని, టూ వీలర్లకు చాలా ఇబ్బంది కలుగుతోంది కాబట్టి, ఈ 6 కిలోమీటర్లు ఫారెస్ట్ క్లియరెన్స్ చేస్తే బాగుంటుంది. మంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు. ఈ 6 కిలోమీటర్లు వరకు శాంక్షన్ ఇస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఎందుకంటే ఆదిలాబాద్ నుండి ఆసిఫాబాద్, మంచిర్యాల అన్ని జిల్లాలకు సంబంధించిన పెద్ద రోడ్డు అక్క కాబట్టి, అక్కడ ఫారెస్ట్ కూడా పెద్దగా ఏమి లేదు. ఉన్న పాత రోడ్డును కొద్దిగా వెడల్పు చేసి 6 కిలోమీటర్లు శాంక్షన్ చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, సభ్యురాలు తెలిపిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

డా. చిట్టెం పర్ణికారెడ్డి:- జీరో అవర్‌లో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ముఖ్యంగా నిన్న జరిగిన ఇన్సిడెంట్‌ను తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. కోయల్‌కొండ మండలంలో Gurukula BC Welfare School ఉంటుంది. School and Junior College run అవుతోంది. ఉన్న strengthకు ఆ బిల్డింగ్ సరిపోవడం లేదు. 1964లో ఆ బిల్డింగ్‌ను కట్టడం జరిగింది. almost dilapidated state లో ఉంది. రాత్రి చూసినట్లైతే, పాములు వచ్చే విధంగా ఆ బిల్డింగ్ ఉంది. అక్కడి నుండి స్టూడెంట్స్‌ను షిఫ్ట్ చేయాల్సి వస్తుంది. దానికి permanent solution ఇచ్చే విధంగా ఇక్కడున్న ఇన్‌ఛార్జీ మంత్రివర్యులను, మన ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. దానితోపాటు ఇంతకుముందు దన్వాడ మండలానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ శాంక్షన్ చేయడం జరిగింది. జూనియర్ కాలేజీతోపాటు షిఫ్ట్ బేసిస్ మీద నడుపడం జరిగింది. దానిని మొన్న నేను వెళ్ళినప్పుడు temporary solution ఇచ్చి షిఫ్ట్ చేయడం జరిగింది. దన్వాడ డిగ్రీ కాలేజ్‌కి permanent building ఇవ్వాలని రిక్వేస్టు చేస్తున్నాను. All most final stageలో ఉన్నట్లుంది. దీనిని వెంటనే శాంక్షన్ చేయాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా మరికెల్ మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొత్త Academic Year నుండి ప్రారంభిస్తే బాగుంటుందని తమ ద్వారా మంత్రివర్యులను, ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

నారాయణ్‌పేట టౌన్‌లో 60years back Government practicing school ఉండేది. అప్పుడు చిన్న బిల్డింగ్ ఉండేది. కొంతమంది పిల్లలు మాత్రమే ఉండేవారు కాబట్టి, ఆ బిల్డింగ్ సరిపోయేది. కాని, ఆ స్కూల్ ఇప్పుడు 3 different buildings లో నడుస్తోంది. దీనికి కూడా రిక్వెస్ట్ పెట్టడం జరిగింది. దీనిని కూడా త్వరలో శాంక్షన్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. దీనితోపాటు మైనారిటీలు ఎక్కువగా ఉన్న నారాయణ్‌పేటలో ఉన్న Minority School and College రెంటెడ్ బిల్డింగ్‌లో నడుస్తోంది. వారికి permanent building allot చేయాలని కోరుతున్నాను. దీనితోపాటు టౌన్‌లో ఉన్న నారాయణ్‌పేట Junior College dilapidated state లో ఉంది. దీనికి కొత్త బిల్డింగ్ నిర్మించాలని కోరుకుంటూ ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, సభ్యురాలు తెలిపిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

11.20 ఉ. **శ్రీ పాయం వెంకటేశ్వర్లు**:- మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. నాది పినపాక నియోజకవర్గం. పూర్తిగా ఏజన్సీ ప్రాంతం. మా నియోజకవర్గంలో ఏడు మండలాలుంటే అందులో బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, పినపాక నాలుగు మండలాలు గోదావరి పరివాహక ప్రాంతాలు. ఇవి గోదావరి వరద ముంపుకు.., పినపాక నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో వందలాది కుటుంబాలు ప్రతి సంవత్సరం కూడా ఈ గోదావరి వరద ముంపుకు గురై ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, పంటల నష్టం కూడా జరుగుతోంది. మరి గోదావరికి సంబంధించి 1974లో 74 అడుగులు, 1984లో 76 అడుగులు, 2006లో 75 అడుగులు, 2022లో 76 అడుగుల వరద వచ్చినప్పుడు భారీ వర్షాలకు గోదావరి వరద పొంగి పరివాహక ప్రాంతంలోని నాలుగు మండలాల్లో ఉన్న అనేక గ్రామాల్లో వందల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయారు.

ప్రాణనష్టం జరిగింది. అదే విధంగా పంటల నష్టం కూడా జరిగి ప్రతి సంవత్సరం ఇబ్బందులకు గురవుతున్నారు. 2022లో భారీ వర్షాలప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసీఆర్ గారు జూలై 17వ తారీఖున భద్రాచలం వచ్చిన సందర్భంలో ప్రెస్‌మీట్‌లో ప్రకటన చేశారు. గోదావరి కరకట్ట కడతాము, మెరక ప్రాంతాల్లో ఇంటి స్థాలాలిస్తామని, ఇళ్ళు కూడా కట్టిస్తామని చెప్పి రూ. 1000 కోట్లు ప్రకటన చేశారు. ప్రకటన ప్రకటనగానే మిగిలింది తప్ప సమస్య పరిష్కారం కాలేదు. గ్రామాలకు వెళ్ళినప్పుడు ఎన్నికల ముందు అడిగారు, గ్రామాలకు వెళ్ళినప్పుడు ఈ గోదావరి పరిహాహక ప్రాంతాల ప్రజలు నన్ను అడుగుతున్నారు. మెరక ప్రాంతాలకు మమ్మల్ని తరలించండి, ఇంటి స్థలాలివ్వండి, ఇళ్ళు కట్టించమని, వారికి శాశ్వత పరిష్కారం కావాలని వారు కోరుకుంటున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రతి సంవత్సరం వచ్చే వరదలకు ఎవరైతే వందల కుటుంబాలు గోదావరి బారిన పడి నష్టపోతున్నారో, వారందరికీ కూడా మెరక ప్రాంతాల్లో ఇంటి స్థలాలు చూపించాలి, ఇందిరమ్మ ఇళ్ళు కూడా కట్టించాలని నేను కోరుతున్నాను.

దానితోపాటు కరకట్ట నిర్మాణానికి సంబంధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు మా బూర్గంపహాడ్, పినపాక ప్రాంతానికి కరకట్ట కట్టించడానికి రూ.100కోట్లు మంజూరు చేయించారు. తరువాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఆ నిధులు కూడా వెనక్కి తిరిగిపోయాయి. తప్పని సరిగా పినపాక ప్రాంతాన్ని గోదావరి వరద ముంపు నుంచి కాపాడడానికి ఖచ్చితంగా మెరక ప్రాంతంలో ఇళ్ళ స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని, కరకట్ట కట్టడానికి నిధులు మంజూరు చేయాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, ఒక్కసారి తమరు గమినించాలి. ఈ రోజు సభలో జీరో అవర్‌లో ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్యేలందరూ కూడా సాగునీటి ఇబ్బంది, త్రాగునీటి ఇబ్బంది, మా రైతుల పంట పొలాలు ఎండి పోతున్నాయి అని చెప్పి ఈ రోజు తమరి ముందు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. గత పది సంవత్సరాల్లో కేసీఆర్ గారి ప్రభుత్వంలో ఏ రోజు ఇలాంటి క్వశ్చన్ రాలేదు. కాబట్టి ఈ రోజు మా కరీంనగర్‌లో... (మైక్ కట్ చేయబడింది)

(తమ సభ్యునికి మైక్ ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు)

అధ్యక్షా, కాకతీయ కెనాల్ ద్వారా ఇప్పుడు కరీంనగర్ జిల్లాకు వచ్చే నీళ్ళు ఎల్ఎండికి వస్తాయి. ఆ క్రాస్ చెక్ 116 దగ్గర డి-83, డి-86, డి-89 ఈ మూడు డిస్ట్రిబ్యూటర్లకు నీళ్ళు అందాలి అధ్యక్షా. అధికారుల సమన్వయ లోపంతో ఒక వైపు డి-86, డి-83 పంటలు పండుతున్నాయి. మా నియోజకవర్గం డి-89లో పంటలు ఎండిపోతున్నాయి. దయచేసి ప్రభుత్వం వెనువెంటనే ఎండిపోయిన పొలాలకు నీళ్ళు ఇస్తే లాభం లేదు అధ్యక్షా, ఈ రోజు ఒక రెండు తడుల నీళ్ళు ఇచ్చేది, కాబట్టి తమరి ద్వారా ప్రభుత్వం వెంటనే స్పందించి, అధికారులను సమన్వయం చేసుకొని తెలంగాణ రైతులందరికీ కూడా ఆ 84,94 కెనాల్ డిస్ట్రిబ్యూటర్‌లో ఉన్న పంటలు ఎండుతున్నాయి కాబట్టి, వెనువెంటనే నీళ్ళిచ్చి ఆ పంటలను ఆదుకోవాలని, తమరు ప్రభుత్వాన్ని ఆదేశించాలని తమరి ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ:- అధ్యక్షా, నా నియోజకవర్గ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి అవకాశమిచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా గత పదకొండు సంవత్సరాల పరిపాలనలో, అంటే తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో, ఒకటిన్నర సంవత్సరం కాంగ్రెస్ పరిపాలనలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కానీ, ఇందిరమ్మ ఇండ్లు కానీ ఒకటి కూడా రాలేదు అధ్యక్షా. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం సుమారు 55,000 అప్లికేషన్లు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాక ముందు ఒక్క సంవత్సరం ముందు 396 ఇండ్లు పూర్తి చేసుకొని అవి ఎందుకు డిస్ట్రిబ్యూషన్ చేయలేదో మాకు తెలియదు అధ్యక్షా. అదే విధంగా 252 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు 80% పూర్తి చేసుకొని, 20% పూర్తి చేసుకోవడానికి రెడీగా ఉన్నాయి. ఇది హౌసింగ్ మినిస్టర్

పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు నిజమాబాద్ కలెక్టరేట్‌కు వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఏదైతే 396 ఇండ్లు 1 కోటి 25లక్షల రూపాయలు శాంక్షన్ చేసి దసరాకు మేము లబ్ధిదారులకు అందిస్తామని చెప్పడం జరిగింది. కానీ దసరా వెళ్ళి నాలుగు నెలలు అయింది. 1 కోటి 25లక్షల రూపాయలు కాకుండా 4కోట్ల ఫండ్ రిలీజ్ చేస్తే సుమారు 650 ఇండ్లు లబ్ధిదారులకు అందుతాయని తమరి ద్వారా తెలయజేస్తున్నాను.

అదే విధంగా, అర్బన్‌లో స్థలం ఉండే వాళ్ళు చాలా తక్కువ మంది ఉంటారు. అక్కడ ల్యాండ్స్ ఎక్కువ రేటు ఉంటాయి. అక్కడ ఏదైతే మీరు మొదటి దఫా 3,500 ఇళ్ళు ఇస్తామని చెప్పారో, అక్కడ మీ సర్వే ప్రకారం 2,650 మందికే జాగాలున్నాయి. మిగతా మీరు 850 ఇండ్లకు స్థలం చూపించి మొదటి దఫా 3,500 ఇండ్లను శాంక్షన్ చేయవల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, తెలంగాణ రాష్ట్రం పేరు మీద ఏర్పడ్డ తెలంగాణ యూనివర్శిటీలో 800 మంది మహిళా విద్యార్థులకు ఒకే హాస్టల్ ఉంది అధ్యక్షా. ఒక్కొక్క రూమ్‌లో దాదాపు 12 మంది ఉంటారు. కనుక ఇంకొక హాస్టల్ నిర్మించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, తెలంగాణలోని అన్ని యూనివర్శీటిల్లో ఇంజనీరింగ్ కాలేజీ ఉంది. కేవలం తెలంగాణ యూనివర్శీటిలోనే ఇంజనీరింగ్ కాలేజీ లేదు. అక్కడ ఇంజనీరింగ్ కాలేజీని ప్రారంభించాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

నిజామాబాద్ జిల్లా పెద్ద కేంద్రంలో బస్‌స్టాండ్ పరిస్థితి దారుణంగా ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక సర్వే చేసి స్టేషన్ పక్కన ఉన్న ల్యాండ్, ఐడియల్‌గా ఉన్న ఆర్ అండ్ బి ల్యాండును సెలెక్ట్ చేశారు. అది అందరికీ అనుకూలంగా ఉంటుంది. అక్కడ కొత్త బస్‌స్టాండ్ నిర్మిస్తే ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. అన్ని వసతులతో చేయగలుగుతారు. కాబట్టి కొత్త బస్‌స్టాండ్ నిర్మాణం కోసం మీరు సర్వే చేసి నిర్మాణం చేపట్టవల్సిందిగా కోరుతున్నాను. అలాగే ఇప్పుడున్న పాత బస్‌స్టాండ్ శిథిలావస్థకు చేరుతోంది. వాటికి నేను వెయిటింగ్ ఏరియా, పార్కింగ్, సిసిటీవి, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, బయోడిజిటల్ వంటి వాటికి ఫండ్స్ రిలీజ్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, నిజామాబాద్‌లో ఐటి హబ్ ఏలా ఉందంటే అసెంబ్లీ ఎన్నికల ముందు ఆగస్టు 9, 2023న మాజీ ఐటి మంత్రి కేటీఆర్ గారి చేతుల మీదిగా ఐటి హబ్‌ను ప్రారంభించినప్పటికీ అది కేవలం పబ్లిసిటి స్టంట్ గానే మిగిలిపోయింది. 600 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పి ఇప్పుడు కేవలం తొమ్మిది కంపెనీలే అక్కడ పని చేస్తున్నాయి. దానికి కారణం బీఆర్ఎస్ హయాంలో మోసం, కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యం అధ్యక్షా. నేను ఐటి మంత్రి గారికి గతంలో రెండుమూడు సార్లు చెప్పడం జరిగింది. దాని పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టి మా నిజామబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఉద్యోగవకాశాలు కల్పించవల్సిందిగా తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పద్నాలుగు నెలలు కంప్లీట్ అయి 15వ నెలలోకి వచ్చాము అధ్యక్షా. సిడిఎఫ్ ఫండ్ (మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్:- మీరు ఒక్క ప్రశ్నకు పరిమితమయితే బాగుంటుంది. నాలుగైదు డిపార్టుమెంట్లకు సంబంధించిన అంశాలు అడిగితే జవాబు రావడానికి కష్టమవుతుంది. మరలా హరీష్ రావు మా వెంటబడి క్వశ్చన్ ఆన్సర్ రావడం లేదని అంటారు.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులు ఐదారు అంశాలు అడగడం జరిగింది. సంబంధిత శాఖ వారికి ఆ ఆంశాలన్నీ తెలియజేస్తూ, ముఖ్యంగా డబుల్ బెడ్రూం ఇండ్లకు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అంశాన్ని గౌరవ సభ్యులు అడిగారు. నేను నిజామాబాద్ వెళ్ళినప్పుడు గౌరవ సభ్యులు నాకు లిఖిత పూర్వకంగా ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వంలో కొన్ని ఇళ్ళు కట్టి బెనిఫిషియర్స్‌ని ఫైనలైజ్ చేయకుండా, కొన్ని అసంపూర్తిగా కంప్లీట్ చేయనివి కూడా ఉన్నాయని చెప్పారు. వాటికి సంబంధించిన నిధులు కేటాయించాము. ఏవైతే డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టి అసంపూర్తిగా ఉన్నాయో వాటన్నింటిని రాబోయో కొద్ది రోజుల్లోనే బెనిఫిషియరీస్‌ని పూరెస్ట్ ఆఫ్ ది పూర్‌ను ఫైనల్ చేస్తూ, కంప్లీట్ అయినవి కూడా పూరెస్ట్ ఆఫ్ ది పూర్‌కి ఇచ్చే కార్యక్రమాన్ని ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో చేపట్టడం జరుగుతుంది. అదే రకంగా నిజామాబాద్ అర్బన్‌కు సంబంధించి 3,500 ఇళ్ళు ఏవైతే ఉన్నాయో, ప్రతి

నియోజకవర్గానికి తక్కువలో తక్కువ మినిమం 3,500 ఇందిరమ్మ ఇళ్ళిచ్చే కార్యక్రమాన్ని వారి నియోజకవర్గానికి సంబంధించిన దాన్ని కూడా పూర్తిగా ఇవ్వడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

11.30 ఉ. శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి :- అధ్యక్షా, నేను ఎన్నికైన పదిహేను నెలల తరువాత ఈ సభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, పెద్దలు జానారెడ్డి గారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, డిప్యూటి సీఎం గారు ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు సేవ చేసే విధంగా నాకు అవకాశం కల్పించిన పెద్దలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా మిర్యాలగూడ నియోజక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మరియు బీఎల్ఆర్ బ్రదర్స్ అందరూ కలిసి నాకు ఈ అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపించి మిర్యాలగూడ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించి, నియోజకవర్గ డెవలప్‌మెంట్ చేయడం కోసం నన్ను ఎన్నుకున్నందుకు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక పాదాభివందనాలు తెలియజేస్తున్నాను.

మా మిర్యాలగూడ ఏరియా అనుపత్రి 80శాతం బిల్డింగ్ పూర్తయ్యింది. దాని 20శాతం పనులు పూర్తి చేసి ఇంకా దానికి కావలసిన మౌళిక వసతులు కల్పించాలని తమరి ద్వారా హెల్త్ మినిస్టర్ గారికి తెలియజేస్తున్నాను.

మిర్యాలగూడ మున్సిపాలిటీ గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఉంది. దాన్ని స్పెషల్ గ్రేడ్ చేయాల్సిన బాధ్యత ఉంది. ఎందుకంటే ఇదివరకు 80, 90వేల జనాభా ఉండే. ఇప్పుడు లక్షా యాభైవేల జనాభా ఉంది. దానికి తోడు కమర్షియల్ ఏరియా, పూర్తిగా రైస్‌మిల్స్ ఉన్నాయి కాబట్టి దాన్ని స్పెషల్ గ్రేడ్‌గా చేయాల్సిందిగా కోరుతూ, అదేవిధంగా రైస్‌మిల్స్ ఎక్కువగా ఉన్నాయి కాబట్టి కరెంటు సమస్య పొద్దుగూకులు వస్తోంది. తమరి ద్వారా మన డెప్యూటీ సీం గారికి మరియు హెల్త్ మినిస్టర్ గారికి కరెంటు పోకుండా, కరెంటుకు సంబంధించిన అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవల్సిందిగా కోరుతున్నాను.

మా శ్రీనివాస్‌రెడ్డి గారిని కోరేదేమంటే.. దామరచర్ల దగ్గర ,అడవిదేవరపల్లి కలిపి దగ్గర దగ్గర గిరిజనులు 37 వేల మంది ఉన్నారు. వారికి ప్రత్యేక ఇందిరమ్మ ఇళ్లు ప్రత్యేక ప్యాకేజీలో ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా రైతులకు నీళ్ల సమస్య ఉంటుంది ఏప్రిల్ 15వతారీఖు వరకు. ఆ సమస్య పరిష్కారం కోసం గౌరవ ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

అలాగే దామరచర్ల, అడవిదేవరపల్లిలోగత పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అంటే రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో హూడా భూములకు, గవర్నమెంట్ భూములకు, అసైన్డ్ భూములకు పట్టాలిచ్చారు తప్ప రెగ్యులరైజేషన్ కాలేదు. గత ప్రభుత్వంలో ఉన్న వారు ధరణిలో పెట్టుకొని వారి పార్టీ వాళ్లకు ఇచ్చుకున్నారు తప్ప అందరికి ఇవ్వలేదు. కనీసం ఇప్పుడు భూమాత వస్తోంది కాబట్టి సంబంధిత మినిస్టరు గారికి తెలియజేసి అడవిదేవరపల్లి, దామరచర్లలో ఉన్న ల్యాండ్స్ అన్ని రెగ్యులరైజేషన్ చేయాల్సిందిగా కోరుతూ, అదేవిధంగా దామరచర్ల, అడవిదేవరపల్లిలో మాకు కృష్ణానదీ పక్కనే ఉన్నా కానీ నీళ్ల సమస్య ఎక్కువగానే ఉంది దీన్ని కూడా సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మాకు దేవస్థానం అంటే వాడపల్లి. ఇది పెద్ద పుణ్యక్షేత్రం. ఆ దేవాలయానికి ప్రతి ఒక్కరూ వచ్చి అక్కడ తల్లి దండ్రులు చనిపోయిన వారు అక్కడికి వచ్చి కర్మకాండలు చేసుకుంటారు. అది చాలా మంచి పుణ్యకేత్రం. రెండు తెలుగు రాష్ట్రాలకు ఉపయోగపడుతుంది కాబట్టి ఆ దేవస్థానం డెవలప్‌మెంట్ గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

గిరిజన తండాలకు గానీ, మా మిర్యాలగూడ నియోజకవర్గానికి లింక్ రోడ్లు ఎక్కడా కూడ లేవు. గత ప్రభుత్వ పాలకులు కేవలం తమ స్వలాభాల కోసం మాత్రమే చేశారు. లింగ్ రోడ్లు గానీ ఇతర రోడ్లు గానీ ఏమి చేయకుండా కేవలం వారి స్వలాభం కోసం మాత్రమే పనులు చేసుకున్నారు. కనీసం తమరి ద్వారా ఈ ప్రభుత్వంలోనైనా రోడ్లకు సంబంధించిన పనులు చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

అదేవిధంగా వాడపల్లి, గణేష్‌వాడకు మధ్య గతంలో బ్రిడ్జ్ ఇస్తామన్నారు, అది కూడ ఇవ్వలేదు. కనీసం ఆ బ్రిడ్జ్ అయినా

ఇస్తే అవతలికి ఇవతలికి పోవడానికి వీలుండి ఆవాడపల్లి దేవస్థానం డెవలప్‌మెంట్ అవుతుంది. గత ప్రభుత్వంలో యాదాద్రీ ప్లవర్‌ప్లాంట్ ఏదైతే సాంక్షన్ చేశారో మేము వచ్చిన తరువాత గత ప్రభుత్వంలో ఉన్న వారు దాన్ని అశ్రద్ధతో ఆపేసినా గానీ మా ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ పబ్లిక్ హియరింగ్ పెట్టించి ఉద్యోగ అవకాశాలు కోల్పోయి, ఆర్‌అండ్ ఆర్ వారు గానీ, ల్యాండ్ లూజర్స్‌కి గానీ, మన ఫారెస్ట్ భూములు పోగొట్టుకున్న వారికి గానీ ఎవరికీ కూడ ఉద్యోగ అవకాశాలు ఇంతవరకు రాలేదు. కాబట్టి డిప్యూటీ సీఎం గారిని కలిసాము. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వాళ్లకు ముందు ఇస్తామని చెప్పారు. అలాగే ల్యాండ్ లూజర్స్‌కు కూడా ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఏది ఏమైనా గానీ మా మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డెవలప్ చేయాలని కోరుతున్నాను. నాకు ఈ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు థ్యాంక్యూ.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి :- అధ్యక్షా తమరి ద్వారా గౌరవ శాసనసభ్యులు ఏవైతే ఆరు, ఏడు శాఖలకు సంబంధించి అంశాలను అడుగడం జరిగింది తప్పకుండా సంబంధిత మంత్రివర్యులకు , మరియు అధికారులకు తెలియజేయడం జరుగుతుంది. ముఖ్యంగా నా శాఖకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన దాంట్లో ఇందిరమ్మ ఇళ్లు కావాలని అడగడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన నియోజక వర్గాలు, ఎస్సీ నియోజకవర్గాలకు సంబంధించి అన్ని నియోజకవర్గాలకు రెగ్యులర్‌గా ఇచ్చే దానికంటే ఎక్కువ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు, క్యాబినెట్ సభ్యులు నిర్ణయం తీసుకోవడం జరిగింది తప్పకుండా గౌరవ సభ్యులు అడిగిన దాని ప్రకారం గిరిజన ప్రాంతాలలో ఉన్న వాటికి ఎక్కువగా ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా కొన్ని దశాబ్దాలుగా, గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు వారి పొసెషన్‌లో ఉన్నాయి. వారికి పట్టాలు కావాలని అడగడం జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తిరుమలగిరి మండలాన్నీ ఒక మోడల్ పైలట్ ప్రాజెక్టుగా అక్కడ 18 గ్రావాలను సేకరించి వాజీ మంత్రివర్యులు పెద్దలు జానారెడ్డి సూచనల మేరకు, అక్కడి శాసనసభ్యులు కోరిక మేరకు టేకౌట్ చేసి ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన ఒక మోడల్ గా తిరుమలగిరి మండలంలో 18 గ్రామాలను చేయడం అవుతుంది. అదే పద్ధతిలో భవిష్యత్తులో ఒక మిర్యాలగూడ నియోజకవర్గంలోనే కాదు ఎక్కడైతే రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులున్న గ్రామాలన్నింటి పై కూడ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వుల్‌రెడ్డి రంగారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, ఇబ్రహీంపట్నంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో గడిచిన ప్రభుత్వంలో మహిళలను కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ల కోసం కింద నేల మీద పడుకోబెట్టి ఆపరేషన్‌లు చేసినటువంటి దుస్థితి ఉండేది. నేను మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాను. ఈ పరిస్థితిని మార్చకపోతే చాలా ఇబ్బందిగా ఉంది. మనమే ఇప్పుడు ఉన్నాము. గత ప్రభుత్వం చేయలేదు కాబట్టి చేయాలని మంత్రిగారికి చెప్పినప్పుడు నిధులు ఉన్నాయో లేవో కొంత సమయం పడుతుందని చెప్పారు. ఇప్పటి ముఖ్యమంత్రి అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఆరోజు వారిని పరామర్శించడానికి వచ్చారు. ఆరోజే చెప్పాము. మాది రంగారెడ్డి జిల్లా. ఉమ్మడి జిల్లాలో మీరు మంత్రిగా ఉన్నారు కానీ ఉన్న డబ్బులన్నీ మన దగ్గరే ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా భూములన్నీ ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పినారు. అందులో మీకొక ఉదాహరణ చెబుతాను. సర్వే నంబర్ -300, కొంగరకలాన్, కరెక్టుగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు రెండున్నర సంవత్సరాల క్రితం ఒక ప్రైవేట్ వ్యక్తికి, అందులో ఉండే ఉన్న ఒక శాసనసభ్యుడికి సంబంధించి సర్వే నంబర్ -300లో దాదాపు 95 ఎకరాలు, దాదాపు రెండు వేల కోట్ల రూపాయలను ధారాదత్తంచేశారు. కానీ రంగారెడ్డి జిల్లా దీపం కింద చీకటి లాగా, వచ్చే డబ్బంతా రంగారెడ్డి జిల్లా నుండి వస్తుంది కానీ రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుంది.

11.40 ఉ. అధ్యక్షా, ఆరోజు ఉన్న మంత్రులు మాట్లాడ లేదు. ఆరోజు ముగ్గురు మంత్రులున్నారు. ఒక్కరోజు కూడా మాట్లాడకుండా జిల్లా భూములు అమ్ముతుంటే అడగలేదు. జిల్లాలో ఉన్నటువంటి అభివృద్ధిని అడగలేదు. కానీ, మీరు ఈరోజు అక్కడ అధ్యక్ష స్థానంలో ఉన్నారు. మేము ఈ శాసనసభ్యులుగా ఉన్నాము. ఇల్లీగల్‌గా ఇచ్చినటువంటి భూములు ఏవైతే ఉన్నాయో, వాటి లిస్ట్ పంపిస్తాను. వాటిద్వారా రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి భూములను కబ్జా పెట్టినటువంటి, అమ్ముకున్నటువంటి, ప్రభుత్వ భూములను ధారాదత్తం చేసినటువంటి భూములన్నీ తీసుకోండి. మీకు

తెలుసు అధ్యక్షా. తాండూరులో, ఇబ్రహీం పట్నంలో, మీ నియోజకవర్గంలో అదేవిధంగా పరిగిలో ఎంత అధ్వానంగా ఈరోజు పేదరికం ఉందో గమనించాలి. కానీ, మన జిల్లాల్లో ఉన్నటువంటి సంపదతో కనీసం మనల్ని అభివృద్ధి చేయడానికైనా నోచుకోలేదు. ఇప్పుడైనా సరే మీరు, రెవెన్యూ మంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు. నేను చాలా సందర్భాల్లో చెబుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో అన్యాక్రాంతమైన భూములన్నింటినీ, సర్వే నెంబర్ 22/A లో ఏమేమి ఉండెనో వాటన్నింటినీ రెవ్యూ చేయాలని రెవెన్యూ మంత్రివర్యులను కోరుతున్నాను. రెవ్యూ చేసి రంగారెడ్డి జిల్లాలో అన్యాక్రాంతమైన భూముల ద్వారా రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి చేస్తూనే మిగతా భూములకు కూడా అభివృద్ధి చేస్తే మాకు ఏమీ అభ్యంతరం లేదు.

ఎందుకంటే, ఉన్న డబ్బులన్నీ రంగారెడ్డి నుండి తీసుకువెళ్లి గతంలో ఇతర నియోజకవర్గాల్లో పెట్టుకున్నారు. మారుమూల గ్రామాల్లో పెట్టారు. కానీ, రంగారెడ్డి జిల్లాలో మాత్రం పెట్టలేదు. ఈరోజు వచ్చే ఆదాయం ఎక్కడినుండి వస్తుందని అంటే, రంగారెడ్డి జిల్లా నుండి వస్తుంది. మీరేమో అక్కడ కూర్చోని అడగలేని పరిస్థితుల్లో ఉన్నారు. మేము అడగాలంటే మాకు మీరు అవకాశం ఇవ్వడం లేదు. ఈరోజు ఇచ్చారు అధ్యక్షా, ధన్యవాదాలు. ఎందుకంటే, జిల్లాలో ఉన్నటువంటి సమస్యలు చాలా ఉన్నాయి. కాబట్టి, అభివృద్ధికి మారుపేరుగా రంగారెడ్డి జిల్లా అయినాకనే మిగతా జిల్లాలకు డబ్బులు ఇస్తే మేము సంతోషపడతాము. కానీ, మా డబ్బులన్నీ తీసుకొనిపోయి కరీంనగర్‌లోనో, లేకపోతే అప్పుడు మంత్రులున్న జాగల్లో పెట్టుకున్నారు. ఇప్పుడు కూడా అది జరగవద్దు. ఎందుకంటే ఇక్కడ మంత్రే లేడు, ఎవరు అడగే పరిస్థితి లేదు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

కొంత వెయిట్ చేయండి, వస్తది అది కూడా. రంగారెడ్డికి వచ్చినాకా అవి కూడా బయటకు వస్తాయి.

మిస్టర్ స్పీకర్ :- రంగా రెడ్డి గారు క్లోజ్ చేయండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- అధ్యక్షా, నేను అడిగేది ఏమంటే, అన్యాయం చేస్తే ప్రజలు అర్థం చేసుకుంటారు. మనం ఏదో అనుకుంటున్నాము గానీ, మీరు అక్కడ కూర్చున్నారు. నేను ఇక్కడ కూర్చున్నాను. కానీ, ఇంతమంచి అవకాశం మేము ఇచ్చి పంపిస్తే మా గురించి మాట్లాడకుండా కబ్జా పెట్టినవి తీయకుండా ఎందుకు ఊరుకుంటున్నారని ప్రజలు మమ్మల్ని అడుగుతున్నారు అధ్యక్షా.

అందుకోసం మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రంగారెడ్డి జిల్లాకు ఉన్నటువంటి అన్నింటినీ కూడా మీరు రెవ్యూ చేయండి. ఎవరు ఎక్కడెక్కడ తీసకున్నా, ప్రభుత్వ భూములను ఎక్కడ ఖబ్జా చేసినా, అన్నింటినీ రెవ్యూ చేయాలి. భూములు ఉంటే ప్రభుత్వం దగ్గర ఉండాలి లేదా ప్రజలకు పంచిపెట్టాలి. కానీ, మధ్యలో ఉండేటువంటి దళారులు తీసుకొని రియల్ ఎస్టేట్ చేసిన వ్యాపారుల దగ్గర నుండి తప్పకుండా తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే రంగారెడ్డి జిల్లాలో ఒక పెద్ద ఉద్యమం వస్తుంది. మీరు అర్థం చేసుకోవాల్సినటువంటి అవసరం ఉంది. కాబట్టి, ఎవరు తీసకున్నా తప్పే, ఎవరు చేసినా తప్పే.

నేను ఒకటే అడుగుతున్నాను. మొన్న చాలా క్లియర్‌గా ప్రభుత్వం చెప్పింది. మన ఉప ముఖ్యమంత్రి గారు ఆరోజు పాదయాత్ర చేస్తున్నప్పుడు ఆ విషయాలన్నీ వారికి చెప్పారు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- రంగా రెడ్డి గారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి :- సార్ మాకు అవకాశమే రాలేదు. వచ్చినప్పుడు జిల్లా గురించి చెబుతున్నాను. నా నియోజకవర్గమే కాదు, జిల్లా మొత్తం గురించి తెలియజేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి చేసి, రంగారెడ్డి జిల్లాలో ఉండేటువంటి ఒక్కొక్క సర్వే నెంబర్‌ను పక్కకు పెట్టుకొని అన్యాక్రాంతమైన భూములను మీరు రెవ్యూ చేపించాలని కోరుతున్నాను. రెవ్యూ చేసి అక్కడ జరిగినటువంటి అన్యాయాన్ని అరికట్టమని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే, మాదగ్గర తుర్కయాంజాల్ చెరువు దాదాపు 600 ఎకరాల్లో ఉంది. దాని మధ్యల నుండి రోడ్డు వేశారు. నేను మొన్న హైడ్రా వారికి కూడా తెలియజేయడం జరిగింది. అలా చెరువు మధ్యల నుండి రోడ్డు వేస్తుంటే ఆరోజు ఉన్నటువంటి ప్రభుత్వం, మంత్రులు ఏమి చేయలేకపోయారు. అది తప్పు కదా అధ్యక్షా. అందుకే, ఇప్పుడైనా సరే మన రెవెన్యూ మంత్రివర్యులు చొరవ తీసుకొని వేల లారీల మట్టితో చెరువు మధ్యలో వేసినటువంటి రోడ్డును ఎన్ని రోజుల్లో తొలగిస్తారో చెప్పాలని మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా, తమరిద్వారా గౌరవ సభ్యులు కొన్ని అంశాలను లేవనెత్తారు. నా శాఖకు సంబంధించిన దానిలో ప్రభుత్వ స్థలాలు గత ప్రభుత్వంలో అన్యాక్రాంతమైన విషయంలో, అదేవిధంగా చెరువుల్లో మట్టిపోసి ఇల్లీగల్‌గా ఒక రోడ్డు ఫార్మేషన్ చేశారని, కొన్ని అంశాలు చెప్పడం జరిగింది. తప్పకుండా ఏ సర్వే నంబరులో అయితే అన్యాక్రాంతం అయ్యాయని చెప్తున్నారో, వాటన్నింటినీ పునఃపరిశీలించి, ప్రభుత్వ స్థలాలు ఏవైతే ఉన్నాయో, వాటిని తప్పకుండా ప్రభుత్వం టేకోవర్ చేయడం జరుగుతుందని, వాటితోపాటు ఏదైతే చెరువులో మట్టిపోశారంటున్నారో, దానికి సంబంధించిన విషయాల్లో కూడా తప్పకుండా పూర్తి వివరాలు సేకరించి, అది ఇల్లీగల్‌గా జరిగుంటే మటుకు దానిమీద కూడా యాక్షన్ జరుగుతుంది. అదేరకంగా ఇవి కాకుండా మిగిలిన కొన్ని అంశాలు గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. సంబంధిత సహచర మంత్రివర్యులకు, అధికారులకు కూడా వాటిని కమ్యూనికేట్ చేయడం జరుగుతుందని తమరిద్వారా సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ దొంతి మాధవరెడ్డి:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో మూడు సమస్యలున్నాయి. మంచినీళ్ళకు సంబంధించి మిషన్ భగీరథ నీళ్ళు సరిపోను ఇస్తామని ఆరోజు ఆయొక్క పథకాన్ని అమలు చేసిన నేపథ్యంలో నీళ్ళు అందడం లేదు. నా నియోజకవర్గంలో డీఫ్లోరైడ్ స్కీమ్‌లో ఒక రిజర్వాయర్ నిర్మాణం చేసినాము. దానిని 2005-06లో ప్రారంభించాము. ఈ మిషన్ భగీరథ వచ్చిన తరువాత దాన్ని నిలుపుదల చేశారు. మా పట్టణానికి, నర్సంపేట మండలానికి సంబంధించి, సుమారు 60 నుండి 70 వేల మంది జనసాంద్రత ఉంది. ఆ ఆవాస ఇళ్ళకి రెండు సంవత్సరాలకు సరిపడా నీటి సామర్థ్యముంది. దానికి ప్రతిపాదనలు పంపించాము. డెప్యూటీ సీఎం గారు దానిని ఆమోదించినారు. పంచాయతీరాజ్ శాఖ దగ్గర మూడు మాసాల నుంచి అది పెండింగ్‌లో ఉంది. ఎందుకంటే, వేసవికాలంలో నీళ్ళు ఇవ్వడానికి వెసులుబాటు ఉంది కాబట్టి, వెంటనే అది ఆమోదించి, ఆ పనులు జరిపించి, ఆ నీటి ఎద్దడిని నివారించాలని కోరుతున్నాను. ఇది మొదటి సమస్య.

రెండవ సమస్య – నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళపైన కరెంటు వైర్లున్నాయి. ఆరు మండలాలలో 600 ఇళ్ళకి ముగ్గులు పోశాము. ఒక 30, 40 ఇళ్ళపైన వైర్లు వచ్చాయి. ఆ వైర్లను తొలగించడానికి ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో నిధులు లేవు అంటున్నారు. కాబట్టి, నియోజకవర్గ పరిధి శాసనసభ నిధుల నుంచి గానీ, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నుంచి గానీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏదైతే మా రెవిన్యూ మినిస్టరు గారు, వారి యొక్క నియోజకవర్గంలో సుమారు రూ.8 కోట్లు ఖర్చుపెట్టి, వాటన్నింటినీ కూడా తొలగించి, ఆ సౌకర్యాన్ని వాళ్ళు చేసుకున్నారు. అదే తరహాలో మా దగ్గర కూడా అవి తొలగించి, ఆ పథకాన్ని అమలు చేసుకునేందుకు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నాను.

మంచినీళ్ళు, ఎలక్ట్రిసిటీతో పాటు, చివరిగా సాగునీరు. మా దగ్గర ఉన్నటువంటి పాకాల చెరువు ద్వారా సుమారు 30 వేల ఎకరాలకి నీళ్ళందుతున్నాయి. గత 30 సంవత్సరాల నుంచి ఖరీఫ్ అండ్ రబీ రెండు పంటలు పండుతున్నాయి. చివరి ఆయకట్టుకి నీళ్ళు పోయేందుకు కాల్వల మరమ్మత్తుకి అంచనాలు తయారుచేసి పంపించాము. ఇరిగేషన్ శాఖ దగ్గర పెండింగు ఉంది. ఎందుకంటే, ఇది సీజన్.

ఎందుకంటే, రెండు తూముల నుంచి 3, 4 వేల ఎకరాలకు సాగునీరు అందించే నీరు వృధా అయిపోతోంది కాబట్టి, వేసవికాలంలో మంజూరు ఇచ్చినట్లైతే, వేసవి కాలంలో ఆ తూములని మరమ్మత్తు చేయించి, చివరి ఆయకట్టుకి నీళ్ళందించే అవకాశం కల్పించాలని కోరుతూ, ఈ మూడు సమస్యలని పరిష్కరించాలని తమరి ద్వారా సంబంధిత శాఖామంత్రులకి మనవి చేస్తున్నాను. థ్యాంక్యూ, నమస్కారం.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులు లేవనెత్తిన మూడు అంశాలను తప్పకుండా సంబంధిత మంత్రివర్యులకీ, అధికారులకీ కమ్యూనికేట్ చేయడం జరుగుతుంది. ఇళ్ళమీద హైటెన్షన్ వైర్లు, అది 11 కె..వి. కానివ్వండి, 33 కె.వి. లైన్స్ కానివ్వండి అవి ఏవైతే ఉన్నాయో, ఆ లైన్స్ వేసే నాడు అక్కడ డెవలప్‌మెంట్ రాకుండా ఉన్న ప్రాంతం. ఇప్పుడు ఆ గ్రామం డెవలప్ కావడమో, ఆ టౌన్ డెవలప్ కావడమో జరిగినప్పుడు అక్కడిదాకా స్ప్రెడ్ అయ్యింది. గౌరవ సభ్యులు తమరి ద్వారా ఏదైతే అడిగారో, దాన్ని పరిశీలించి సంబంధిత మంత్రివర్యులకి కమ్యూనికేట్ చేయడం జరుగుతుంది.

11.50 ఉ. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**:- అధ్యక్షా, చాలా ముఖ్యమైనది. మీ అందరికీ తెలుసు. ముందే మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ వాటర్ ఉండే ప్రాంతం. వరల్డ్‌లో హయ్యస్ట్ ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం. మన తెలంగాణ కాదు, ఆంధ్రప్రదేశ్ కాదు, దేశంలో కాదు, ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం, మునుగోడు నియోజకవర్గం. అందులో ఈ సమ్మర్‌లో సడెన్‌గా వాటర్ టేబుల్ పడిపోవడం వల్ల యాదాద్రి, నల్లగొండ జిల్లాల్లోని, చౌటుప్పల్ నారాయణ్‌పూర్ మండలాల్లో సడెన్‌గా విపరీతంగా డౌన్ అయిపోయి, పంటలెండిపోతున్నాయి, రైతులకు నీళ్ళ ప్రాబ్లమ్ ఉంది. మొన్న కలెక్టర్లతో కూడా మాట్లాడాను, రైతులతోపాటు త్రాగేటందుకు కూడా నీళ్ళకు ప్రాబ్లమ్ ఉంది.

గత ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికీ నల్లా అనిచెప్పి, రూ.50 వేల కోట్లు అప్పు తీసుకొచ్చి, మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చారు. ఆ మిషన్ భగీరథ పథకానికి రాష్ట్రానికి సంబంధించిన పెద్ద పైలాన్‌ను చౌటుప్పల్ పట్టణంలో కట్టారు. దురదృష్టమేందంటే, పైలాన్‌ను కట్టిన పట్టణంలోనే మంచినీళ్ళు లేవు. చౌటుప్పల్‌లోనే కాదు, మీరు ఎక్కడైనా సరే, ఏ డిపార్ట్‌మెంటునైనా సరే ఎంక్వైరీ చేయండి..., చౌటుప్పల్‌లో ఎంతమంది నివసిస్తున్నారు, ఎన్ని గంటలు మంచినీళ్ళు వస్తున్నాయి, మరి ఈ మిషన్ భగీరథ పథకం ద్వారా పేదలకుగానీ, మధ్యతరగతి వాళ్ళకు గానీ నిజంగా ఇళ్ళలోకి నీళ్ళు వస్తున్నాయా, లేదా తెలుసుకోండి. దురదృష్టమేందంటే, వేల కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చిన ధనం కాంట్రాక్టర్ల చేతికీ, పైపుల కాంట్రాక్టర్ల చేతికి పోయినయి గానీ, నిజంగా మిషన్ భగీరథ వర్సస్ మాత్రం ప్రాక్టికల్‌గా మనకు అందలేదు.

అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని, సంబంధిత మంత్రి గారిని నేను కోరేదేమంటే, సమ్మర్ కాలం, చౌటుప్పల్ అనేది మీకు తెలుసుకదా అధ్యక్షా. విజయవాడ నేషనల్ హైవే మీద, ఔటర్ రింగ్ రోడ్డు దగ్గరున్నది. దాని ప్రక్కనే ఇండస్ట్రియల్ పార్క్ ఉంది. బాధాకరం ఎందుకంటే, అక్కడ ఇండస్ట్రీస్ వాళ్ళు అనాథరైజ్డ్‌గా వాడుకుంటున్నారు. ఇంకా బాధాకరమైన విషయం ఏమంటే, 2011 సెన్సెస్ ప్రకారంగా ఉన్న పాపులేషన్‌ని కన్సిడరేషన్‌లోకి తీసుకొని, వాటర్ సప్లైకి ప్రణాళికలు చేశారు, వాటర్ శాంక్షన్ చేశారు. చౌటుప్పల్ పట్టణంలో కనీసం లక్షమంది నివాసం ఉంటున్నారు. కానీ, 2011 లెక్కల ప్రకారం, పదివేల మందో, ఇరవై వేలమందో జనాభా లెక్కలు కట్టేసి, అంతే ఉన్నారంటున్నారు గానీ, because of industries, there are so many people living. అందుకే, వెంటనే సంబంధిత మినిస్టరు గారు తక్షణమే, ఎమర్జెన్సీ క్రింద టేకప్ చేసి, చౌటుప్పల్‌తోపాటు మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ కాబట్టి, ఎక్కడైతే సఫీషియంట్ డ్రింకింగ్ వాటర్ రావడంలేదో, వెంటనే అధికారులకు చెప్పి, ప్రణాళికలు వేసి, వాటర్ సమస్య తీరేటట్లు తమరిద్వారా మంత్రిగారికి ఆదేశాలివ్వాలని నేను కోరుకుంటున్నాను. థ్యాంక్యూ అధ్యక్షా.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదైతే ఈ సభలో ప్రస్తావించారో, ఆ మునుగోడు నియోజకవర్గానికి, ఎక్కడైతే మిషన్ భగీరథ పైలాన్ కట్టిన పట్టణంలోనే మంచినీళ్ళు లేవని చెప్పారో, రాష్ట్రవ్యాప్తంగా ఈ వేసవికాలంలో మంచినీటి సమస్యని ఉత్పన్నం కాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని జిల్లాల కలెక్టర్లకి ఆదేశాలివ్వడంతోపాటు, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు, ఫైనాన్స్ మినిస్టరు గారు కొన్ని నిధులు కూడా ఇవ్వడం జరిగింది. తాగునీటికి ఈ వేసవి కాలంలో రాష్ట్రంలో ఎక్కడా ఎద్దడి లేకుండా, ఇబ్బంది లేకుండా ఉండేవిధంగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంది. గౌరవ సభ్యులు చెప్పిన దానిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER:- Zero Hour is over. ఇప్పుడు వాయిదా ప్రతిపాదనలు.

వాయిదా ప్రతిపాదనలు

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి – విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

శ్రీ కూనంనేని సాంబశివరావు – రాష్ట్రంలో సాగునీరు అందక ఎండిపోయిన రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని మరియు భూగర్భజలాలు పెంచడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

Now, the House is adjourned for Tea break for 15 minutes.

(Then, the House adjourned for Tea break for 15 minutes at 11.55 a.m.)

* * *

12.40 మ.

(The House re-assembled at 12.40 P.M with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: Now, we will take up Government Bills.

GOVERNMENT BILLS

THE TELANGANA SCHEDULED CASTES (RATIONALISATION OF RESERVATIONS) BILL, 2025.

MR.SPEAKER:- I request the Minister for Health Medical & Family Welfare on behalf of the Chief Minister to move the Motion for taking into consideration of the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025.

SRI DAMODAR RAJANARASIMHA:- **(MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY) (DEPUTIZING THE CHIEF MINISTER)**:- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the salient features of the Bill.

SRI DAMODAR RAJANARASIMHA (HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE, SCIENCE AND TECHNOLOGY):- Sir, today is a historic day.

(బీజేపీ సభ్యులు వారికి మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ సభకు అంతరాయం కలిగించారు)

మీ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది చారిత్రక దినం. దయచేసి...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్‌బాబుగారు ఉండండి దయచేసి..

శ్రీ సి.దామోదర రాజనరసింహ (గౌరవ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామాత్యులు):- Today is a historic day. ఈరోజు రాష్ట్రప్రజలు, మనమందరం బాబా సాహెబ్ అంబేద్కర్‌ను, బాబు జగ్జీవన్‌రామ్‌ను గుర్తు చేసుకోవాలి. ఈ ఐకాన్స్ సమాజానికి, యువతకు, సోషల్ జస్టిస్‌కు ఒక inspiration. బాబా సాహెబ్‌గారి ఒకకోట్ చెబుతాను.. "We must remove all the barriers to the social and economic upliftment of the Scheduled Castes, if we are to progress as a nation. A society that does not care for the oppressed is a society that is destined to fail." ఎంతో గొప్పగా వారు కోట్ చేశారు. ఇంతకు ముందు చెప్పినట్లు, ఈరోజు చారిత్రక దినం. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. వారి నిబద్ధత, కమిట్‌మెంట్‌తో ఒక ప్రతిఫలం రావడం, ఉపముఖ్యమంత్రిగారికి, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి మరియు గౌరవ సబ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు. గతంలో ఈ సభలో మనం February 4th as a day of social justice అనుకున్నాం. On the Floor of the House, Hon'ble Chief Minister has announced February 4th as day of Social Justice. ఎందుకంటే, బీసీ కులగణనకు సంబంధించి, వర్గీకరణకు సంబంధించిన అంశాల మీద ప్రస్తావించింది ఆరోజే. అదే రకంగా, రాజకీయాలలో సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ it always stood for social justice. కొన్ని ఉదాహరణలు చెబుతాను. 1955 – Civil Rights Act గానీ, 1989 - SC, ST Prevention of Atrocities Act గానీ, Land Reforms గానీ, Land Ceiling Act గానీ, Right to Education గానీ, Sub plan గానీ, చివరికి తెలంగాణ కానీ.. ఆ తరువాత మళ్ళీ ఒక హిస్టారిక్ నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నదంటే అది వర్గీకరణ అధ్యక్షా.

(హర్షధ్వానాలు)

వందల సంవత్సరాల చరిత్ర. ప్రపంచ సాంఘిక చరిత్ర, the history of society in the world. ఏప్పుడూ, ఏదోక రకమైన వివక్ష. Racial discrimination గానీ, gender discrimination గానీ, Class discrimination గానీ, slavery గానీ, ప్రపంచంలో ఉంటే, మన దేశంలో, మన సమాజంలో ఆనాడు కులవ్యవస్థ ఉండేది. మహాత్మాగాంధీగారు చెప్పేవారు.. "the caste system is a social evil that has divided and weakened the Indian society". It was mainly divided on caste. ఈ కులవ్యవస్థను మనము

చతుర్వర్ణ వ్యవస్థ అనేవాళ్లం. కానీ, ఈ కులవ్యవస్థ రానురాను దిగజారుకుంటూ, పంచవర్ణ వ్యవస్థగా మారింది. ఎవరీ ఐదవ వర్ణము అంటే అస్పృశ్యతకు గురైనవారు. వాళ్ళ వృత్తులేమిటి? సఫాయి కర్మాచారులు, చర్మకారులు, పారిశుధ్య పనులు చేసేవారు, సమాధుల తవ్వకము,యాచక వృత్తి, వ్యవసాయ కూలీలు, లేతు పనివారు, పూజార్లు, జోస్యం చెప్పేవారు, ఇలాంటి వృత్తులలో తరతరాలు మునిగిపోయారు. దీనికి ప్రతిస్పందననే ఆనాడు సామాజిక ఉద్యమాలు. ఎన్నో సామాజిక ఉద్యమాలు నడిచాయి ఈ దేశంలో, అందులో ప్రధానంగా డిప్రెస్డ్ క్లాస్ మూవ్‌మెంట్.. మహాత్మా జోతీరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్.. సమానత్వం, ఆత్మగౌరవం, సమాజంలో మా హక్కు, మా గుర్తింపు మాకు రావాలనేది ఈ డిప్రెస్డ్ క్లాస్ మూవ్‌మెంట్ యొక్క ముఖ్య ఉద్దేశం. దీని ప్రతిఫలమే ఆనాడు Poona Pact. 1931లో మొదటిసారి కులగణన... ఆనాటి బ్రిటీష్ రాజ్యంలో Dr.J.H.Hutton, Census Commission of India has framed a list of depressed classes. Government of India Act 1935, the depressed classes were recognized as Scheduled Castes. ఆ తరువాత 1936లో they were grouped and listed as Scheduled Castes. ఇది చరిత్ర.

After independence, మనకొచ్చిన Constitutional Orders with regard to SCs and STs, particularly SCs, 1950 notified Scheduled Caste based on 1996 order.. మన ప్రాంతంలో 1950లో మద్రాస్ స్టేట్‌లో 87 కులాలు, హైదరాబాదు రాష్ట్రంలో 32 కులాలు, మళ్ళీ 1956లో Re-organisation of States, formation of new States based on linguism, ఆనాడు 60 కులాలు. కామన్‌గా 4 కులాలు 3 ప్రాంతాలకు, 28 కులాలు తెలంగాణకు, 28 కులాలు ఆంధ్రకు. 1976లో 59 కులాలు. 2002లో మళ్ళీ సవరణ. పంబాడా, పంబాలా, మోజి బిత్, కొప్పులవాండ్లు...తరువాత తెలంగాణ రాష్ట్రం ఆనాడు బొడుగల్లి కమ్యూనిటీ మనం ప్రాంతంలో, మన రాష్ట్రంలో లేదు కనుక దానిని తొలగించడం జరిగింది. ప్రధానంగా, what is the concept of social justice? అని మనమందరం ఒకసారి ఆలోచన చేయాలి. ఈ సోషల్ జస్టిస్ మీద అందరూ మాట్లాడుతారు. What is the basic definition of social justice? The concept of creating a fair and equal society where everyone has equal rights. సమాన హక్కులు.. opportunities - అవకాశాలు, and access to resources - వనరుల లభ్యత and justice - న్యాయం. దీనిని సంపూర్ణంగా విశ్వసించింది బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధీ, పూలేగారు, జగ్జీవన్‌రామ్‌గారు అలాంటి గొప్ప నాయకులు they always believed in social justice. Baba Saheb Ambedkar dedicated his life for the elimination of caste and upliftment of marginalised communities. His visionary efforts played a very crucial role in getting the fundamental rights, reservations.

(హర్షధ్వానాలు)

రిజర్వేషన్‌లు – విద్యలో, ఉపాధిలో, రాజకీయంగా...ఈ మూడింటిలో అన్నింటిలో ముఖ్యమైనది విద్య.

12.50 మ. సహనము విద్యలో ఉంది, విద్యావంతుడు కావాలి, అది ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని తెస్తుంది, అకౌంటబులిటీ వస్తది, కల్చరల్ ఛేంజ్ వస్తుంది and democracy becomes more vibrant. This is a basic tool the Indian society needs. అణగారిన కులాలు. ఈ వర్గాలకు, మోస్ట్ బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీలకు కావలసింది, అన్నిటిలో మూలం ఏమిటి అంటే అన్నిటిలో మొట్టమొదటిది ప్రమాణాలతో కూడిన విద్య దానితో సహా నైపుణ్యం అధ్యక్షా.

The employment of the reservation ఒకటిఉంది, political reservation ఒకటి ఉంది మనకు. కేటగిరైజేషన్ చరిత్ర. 1950వ సంవత్సరం, 1965వ సంవత్సరం. 1965వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వం the Government of India has constituted a Committee called Lokur Committee. The purpose of this Lokur Committee was the revision of list of SCs and STs, to study the results of reservation in the last 15 years. ఆ రిజర్వేషన్ యొక్క ప్రతిఫలాలు ఈ పదిహేను సంవత్సరాలలో ఏ రకంగా ఉందో దాన్ని కూడా స్టడీ చేయమని చెప్పింది అధ్యక్షా. వారి అబ్జర్వేషన్లు major and politically organized SC Communities, which are politically organized were receiving a major share of the benefits. Marginalised SC Communities were being left behind. ఆ రకంగా నష్టం జరిగింది. వారి

రికమండేషన్లు to ensure fair and equitable distribution, సమాన ప్రయోజనాలు, సమాన పంపిణీ among all the Scheduled Castes, the Committee recommended for Sub-classification in 1965. ఆ తరువాత ఏ రాష్ట్రంలో మొదటగా కేటగిరైజేషన్ జరిగిందో అది పంజాబ్ రాష్ట్రం, ఆ తరువాత హర్యానా, ఆ తర్వాత తమిళనాడు.

ఈ అసమానతలు పెరగడం వల్ల అణగారిన వర్గాలు, కులాలలో అభద్రత, ఆందోళన చోటుచేసుకుంది. మా హక్కులు మాకు కావాలి, మా వాటా మాకు కావాలి, మా గుర్తింపు మాకు కావాలి అనే ఉద్యమం మొదలైంది అధ్యక్షా. కొన్ని రాష్ట్రాలలో ప్రధానంగా ఈ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. ఇది మనందరికీ తెలిసిన విషయమే. దీనిపైన ఆరోజు ప్రభుత్వం స్పందించి జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. The then Government constituted Ramachandra Raju Commission to study the demand for four categorization. What are the recommendations? Justice Ramachandra Raju has recommended for categorization of the entire Dalit Groups into four categories Viz., A, B.C and D. What was the basis? No.1 Interstate Backwardness, Historical background, కులాల మధ్య వెనుకబాటుతనం, హిస్టారికల్ బ్యాక్ గ్రౌండ్, జనాభా ఈ నాలుగైదు అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆనాడు కమిషన్ రికమెండ్ చేసింది అధ్యక్షా. 1981వ సంవత్సరం సెన్సెస్ ప్రకారం ఆనాటి జనాభా 77 లక్షలు. 1996 -97వ సంవత్సరంలో రిపోర్టు సబ్మిట్ చేసినా the then Commission was not taken up 1991 census, but it has taken up 1981 census. What is the major reason? The Registrar of census Government of India did not have information regarding the latest caste census. కుక 1991 జనాభా లెక్కలను తీసుకుని దానికి అనుకూలంగా, దాని ఆధారంగా ఈ వర్గీకరణ, కేటగిరైజేషన్ జరిగింది అధ్యక్షా. ఆనాడు నాలుగు వర్గాలు SC-A Relli Sub Communities, SC-B Madiga and Sub Communities, SC-C Mala and Sub Communities, SC-D Adi Andhra and Sub Communities. What is the reservation? Group A 1 percent, Group B 7%, Group- C 6%, Group-D 1% total 15%. ఇందులో ప్రధానంగా ఒక ప్రిన్సిపుల్‌ని అడాప్ట్ చేశారు. what is that principle, preferential treatment? ఆ ప్రిఫరెన్షియల్ ట్రీట్మెంటుతోనే in Group - 1, the Relli and other communities, which was the lowest in social profession was given one percent. Even though the proportion is 0.25% of the reservation, yet they were given additional reservation of 0.75%. Point seven five percent is the preferential treatment, which is nothing but recognizing the backwardness of those communities.

అధ్యక్షా గ్రూప్ డి లో మూడు కమ్యూనిటీలు, వారికి ఒక్క పర్సెంట్ రిజర్వేషన్ ఉన్నది. 2004వ సంవత్సరంలో ఆనాడు సుప్రీంకోర్టు ఈ క్లాసిఫికేషన్, కేటగిరైజేషన్ చెల్లదు అని ఒక తీర్పు ఇచ్చింది. ఆ తరువాత 2004వ సంవత్సరంలో ఇదే అసెంబ్లీలో ఓ తీర్మానం requesting the Central Government to take favourable measures for classification. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఉషా మెహ్రా కమిషన్‌ని అపాయింట్ చేసింది. ఉషామెహ్రా కమిషన్ what are the observations of Usha Mehra Commission? All the sections got justice in SC Classification, therefore, again SC classification categorisation is necessary. It recommended Amendment to the Article 341. ఇది చరిత్ర అధ్యక్షా. ఆ తరువాత దావేందర్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్. ఇది చాలా పాత కేసు అధ్యక్షా. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటిది అధ్యక్షా. సుప్రీంకోర్టులో సీనియర్ అడ్వకేట్లన్ను, కౌన్సిల్‌ని నియమించడం, డెలిగేషన్ రూపంలో మా గౌరవ శాసన సభ్యులు మేమందరం కూడా కలిసి పోవడం.. రాష్ట్ర ప్రభుత్వం ఒక స్టాండ్ తీసుకున్నది అధ్యక్షా. We are for categorisation. వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాము. వర్గీకరణ వాదనను సుప్రీంకోర్టులో వినిపియ్యాలి. తెది.01.08.2024, ఆగస్టు ఒకటవ తారీఖు it's a land mark judgment. ----- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఇమీడియెట్‌గా ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారి అధ్యక్షతన ఒక సబ్‌కమిటీని వేయడం, నేను కో-ఛైర్మన్‌గా గౌరవ మంత్రి వర్యులు అందరం కలిసి ఉన్న ఈ సబ్‌కమిటీ ఒక నాలుగైదు సిట్టింగుల తరువాత సిఫారసు చేసింది అధ్యక్షా. The One Man Dedicated Commission should be appointed. అక్టోబరు 10వ తేదీన One Man Commission was appointed, headed by retired justice Shameem Akhtar.

1.00 మ. The entire process after the pronouncement of judgment was completed within 6 months. Terms of Reference were provided to the Dedicated Commission. The Commission has interacted with more than 8000 individuals. The Commission has received about 8693 Representations. The Commission submitted the Report consisting of 199 pages. The entire Committee recommendations were based on the essence of the Hon'ble Supreme Court's judgment and the Government in toto has accepted except one recommendation called the Creamy Layer. It is very important to note that the observations of the Commission are with regard to the judgment of the Hon'ble Supreme Court. The Hon'ble Apex Court considered socio-economic, realities faced by different groups and specified communities within the Scheduled Castes and acknowledged that these realities warrant differential treatment. These most backward communities which have been at a disadvantageous position need differential treatment. The Hon'ble Supreme Court has greatly emphasized that "one size fits all" approach to reservations often result in inequitable distribution of benefits. Hon'ble Supreme Court has defined this. It has also worded a note of caution that any misuse of the process can be subjected to judicial review which acts as a robust check against political manipulations. ఎలాంటి రాజకీయ నిర్ణయాలు తీసుకోకుండా, సుప్రీం కోర్టుకి అథారిటీ ఉన్నది. మీరే నిర్ణయం తీసుకున్నా, we have the power to go for a judicial review. What is the definition of preferential treatment? Preferential treatment is nothing but aim at ensuring social justice and equitable distribution of benefits among all the Groups.

ప్రధానంగా సుప్రీం కోర్టు అన్న విషయాలు, కమిషన్ చెబుతున్నది. Scheduled Castes are not homogenous. They are heterogeneous. The sub-classification within the Scheduled Castes does not violate Article 14 and Article 341. The Court emphasized that the States can implement sub-classification. Cate-gorization must be based on empirical data. Entire categorization process should be based on empirical data. What is the empirical data? What is the definition of empirical data? Population, Literacy, professions, jobs, financial conditions and social conditions. So mainly categorization or classification is based on empirical data and preferential treatment which means protecting and giving more leverage to the most backward communities among the dalits; among the Scheduled Castes. The major recommendations of the Commission is based on 2011 population census. The SC population as per 2011 census is 52,17,768 with 59 Communities.

One question arises here. Why not 2 groups? Why not 4 Groups? Why 3 Groups? The Commission has said that it is not practical to classify Scheduled Castes into 2 Groups due to socio-economic conditions and historical background. Dividing Scheduled Communities into 2 groups will again result in "developed" and "under developed" which lead to imbalances and inequalities. According to empirical data, there are no differences among the Scheduled Castes at the level of Group IV. At the level of Group IV not much empirical data is available to divide SCs into 4 groups. Therefore, the Commission recommended 3 Group classification - Group 1, Group 2 and Group 3. This will achieve equitable resource distribution and social justice.

Hon'ble Speaker Sir, 3 Groups were created. Group-I consists of 15 most socially economically and educationally disadvantageous and overlooked communities / castes with a population of 1,71,625 and 1% reservation. The original reservation to this community should be 0.45% to 0.5% proportionate to the population. But the reservation has been given to the tune of 1% means 0.5% additional reservation has been given to Group –I that is preferential treatment is given to this Group with a larger scope to grow. Most backward communities are included in this Group Sir.

Group –II is moderately benefitted caste consisting of 18 communities with a population of 32,74,377 with 9% reservation.

Group –III మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలు 66 with a population of 17,71,766 and 5% reservation.

Recruitment - Preferential approach: Vacancy notified and unfilled in Group I should

be filled by Group II. Vacancy unfilled in Group II should be filled with Group III. Roaster points fixed for Scheduled Castes communities. Creamy Layer recommended. On 04.02.2022 Cabinet approved recommendations related to classification, categorization into 3 groups. Cabinet rejected the Creamy Layer.

Hon'ble Speaker Sir, Telangana has 59 SC communities with a population of 52,17,768 but the categorization has effected only 1,78,914. The categorization has effected not the entire SC communities or 59 communities not the 52,17,768 population. It has effected only 1,78,914 among the SCs, the percentage of which is 3.43% and the Group is with 24 old with 2 new communities Yatala and Valluvan which were added in 2002. సో, ఈ వర్గీకరణ అనేది ఎంత జనాభాకి ఎఫెక్ట్ అయింది అంటే 52 లక్షలు కాదు, 1,78,914, ఎంత పర్సెంట్‌జి? 3.43 పర్సెంట్.

మనకొక ఆలోచన వస్తది. ఆనాడు జస్టిస్ రామచంద్రరాజు గారి గ్రూప్‌లో రెల్లి మరియు ఇతర కమ్యూనిటీలు ఆనాటి జనాభా కమ్యూనిటీది A Group లో లక్షా, ముప్పైమూడు వేలుంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2011 సెన్సెస్ తీసుకుంటే వారి జనాభా , ఆ 12 కులాల జనాభా కేవలం 13 వేలు. అదే విధంగా B Group తీసుకుంటే ఆనాటి జనాభా 7 లక్షల, 13 వేలుంటే, ఈనాడు వారి జనాభా, తెలంగాణ రాష్ట్రంలో 6,716. ఎక్కడ 7 లక్షల 13 వేలు, ఎక్కడ 6,716? ఆనాడు A Group లో లక్షా వదమూడు వేలుంటే, రెల్లీ గ్రూపులో, ఈనాడు 13 వేలుంది. So Categorization of Group - I was based on social backwardness. What are the principals adopted? Based on the social backwardness సామాజిక వెనుకబాటుతనం. Preferential treatment. అదనపు ప్రయోజనం.

1.10 మ. Particularly these communities are into the profession of sanitation work, begging and nomadic activity. Among these communities, the lowest literacy rate is of Budgajangalu. Their population in Telangana as per 2011 census is 1,11,000 approximately. The least literate communities are Budagajangalu. This Group – I community's profession as I have already mentioned is pitiable. Therefore, a preferential treatment should be given to them. Therefore, instead of 0.5%, 1% reservation, that means an additional 0.5% reservation has been given to Group – I.

Group - II consists of 18 castes with an overall 9% of reservation. Their population is 34,06,708 and Group C population is 17,71,682 with 26 castes and 5% reservation. They fall under కొద్దిగంత మెరుగైన ప్రయోజనాలు, 5% reservation proportionate to the population.

Hon'ble Speaker Sir, categorization is not the ultimate solution. It is one of the instruments for betterment of these communities. It also needs financial assistance. It also needs skill development like Sub Plan. They also need an industrial policy. They need house sites; they need quality education and skill development.

అధ్యక్షా, వర్గీకరణ అనేది , ఈ రకంగా అధ్యక్షా, ఇందులో ప్రధానంగా మనం అర్థం చేసుకున్నది. మనకు కొన్ని రెండు, మూడు అనుమానులున్నాయి. ఆనాడు A గ్రూపులో ఉన్నవి ఈనాడు B గ్రూపులోకి ఎందుకు వచ్చాయి. లేదా B గ్రూపులో ఉన్నవి A గ్రూపులోకి ఎందుకు పోయాయి. D గ్రూపులో ఉన్నవి ఈరోజు Aలోకో, Bలోకో, Cలోకో ఎందుకు వచ్చాయి? అని ఆనాడు జస్టిస్ రామచంద్రరాజు గారు చేసిన సిఫార్సులు, అమలు తరువాత డెడికేటెడ్ కమిషన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌గారు రికమెండ్ చేసిన వాటిని కూడా మనం ఒక్కసారి అధ్యయనం చేయాలి. ఆనాడు రెల్లి గ్రూప్‌లో 12 కులాలు ఉండగా, ఈరోజు 4 కులాలు గ్రూప్ 1 లో ఉన్నాయి. కారణమేమిటంటే ఇంకా డెవలప్‌మెంట్ కాలేదు. They need additional preferential treatment.

గతంలో A గ్రూపులో ఉన్న 4 కులాలు బావురి, చచాటి, మెహతర్, సప్రు, Total population is 7269. They are continued to be in Group I. What are the communities which got shifted from Group B to Group A for preferential treatment. What are those communities? B గ్రూపు నుండి దళిత్, బేడా (బుడగ జంగం), దక్కలి, జగ్గలి, కొలుపుల్యాండ్లు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, మన్నె, ముండాల, సంబన్, మస్తి ఈ 7 కులాలు B గ్రూపు నుండి వచ్చాయి. C గ్రూపు నుండి 3 కులాలు D నుండి 1 కులం. All these 15 communities need preferential treatment based on empirical data.

గ్రూప్ B లో A నుండి 3 కులాలు వచ్చాయి. చండాల, దండాసి, డోమ్, డొంబర, పైడి, పానో. Total population is 2127. B లో కొనసాగే కులాలు బైండ్ల, అరంధతీయ, చమర్, మోచి, ముచి, చమర్-రవిదాస్, చమర్ -రోహిదాస్, చంబర్, గోదారి, జాంబువులు, మాదిగ, మాదిగదాసు, మస్తీన్, సమగర మరియు సింధోల్లు, These are the communities related to Madigas. Their population is 32,71,000 as a percentage coming to 99.91% of the population. 3వది ఎల్లమలవార్ from C Group. D నుండిపంచము. Their population is only 63. కొత్తగా వచ్చిన రెండు గ్రూపులు వల్లువన్, యాటల, మొత్తం జనాభా 255. So, the B Group with a total population of 32,74,000. అందులో మాదిగ ఉపకులాలన్ని కలిపి 32 లక్షల 71 వేల with a reservation of 99.91%. Similarly, Cగ్రూపు A నుండి మూడు వచ్చాయి. ఘసి,హడ్డి, రెల్లి, పాకి, మోటి, తోటి , B నుండి 1 వచ్చింది. ధోర్ with a total population of 2146.

మిగిలినవన్ని C లో కొనసాగాయి. D నుండి ఆది ఆంధ్ర వారి జనాభా 22059, మిత అయ్యల్వార్ వారి జనాభా 3000. ఇవన్ని కలిసి 17 లక్షలు. ఇందులో మనము ఎక్కడా కన్ఫూజ్ కాకుండా ఒక విషయం గురించి అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. గ్రూప్ 1 నిర్వచనం ఏమిటి? Most socially, economically and educationally disadvantaged Groups. So, ultimately, categorization is concerned with 1,78,000 population effecting 26 communities. These communities have been recognized and most of them that is 15 communities have been recognized as the most disadvantaged communities. ఈ కులాలకు preferential treatment ఇచ్చాము. Moderately benefitted ఒక మోస్తరు, మెరుగు ఈ రకంగా మూడు వర్గాలుగా చేసి ఈ వర్గీకరణను ప్రభుత్వం చేపట్టింది.

అధ్యక్షా, Before, I conclude, మరొక్కసారి బాబాసాహెబ్‌ను కోట్ చేశారు. "It is disgraceful to live at the cost of one's self respect. Self respect is the most vital factor in life". ఆత్మ గౌరవానికి మించింది ఏది లేదు అధ్యక్షా. ఈరోజు 30 సంవత్సరాల కల, 40 సంవత్సరాల కల. మా వాటా, మా వెనుకబాటుతనం, మా ఆత్మగౌరవం, మాకు గుర్తింపు. Categorization is not against any community. Categorization as Baba Saheb has always believed, Jagjivan Ram has always believed is social justice – absolutely social justice and Congress always believes in social justice.

01.08.2024 నాడు జడ్జిమెంట్ వచ్చిన గంటన్నర లోపల I went and informed our Hon'ble Chief Minster సార్ ఇలా జడ్జిమెంట్ వచ్చింది. మీ కృషి, మీరు నియమించిన సీనియర్ అడ్వికేట్, మీ ప్రయత్నం, మీ కమిట్‌మెంట్‌కు ఈరోజు ఆ కమిట్‌మెంట్ సఫలీకృతమైనది. We requested him to give a Statement. He never hesistated. With in a span of 1 to 1½ hour, he prepared a Statement. On the Floor of the House, within 1½ hour he made a Statement stating that this Government is committed for categorization. This Government will stand by the downtrodden, the most disadvantaged groups వారికి మేము బాసటగా మేము ఉంటామని చెప్పి .....

1.20 మ. సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇచ్చిందో దానికి అనుగుణంగా the entire Commission's Report is based on the essence of the Supreme Court and this Government under Revanth Reddy garu has never diverted. We have not replaced a single word or a point percentage in the Commission's Report. It is totally clear. ఆనాటి కమిట్‌మెంట్ తరువాత 40 రోజుల్లో ఒక సబ్ కమిటీ.., ఆ సబ్ కమిటీ రెండు నెలల్లో ఒక డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని రికమండేషన్ ఇవ్వడం జరిగింది. మా ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చారు కాబట్టి, ఎలాంటి కాంట్రావర్సీలు రాకూడదని ఆలోచించి ఆచీ, తూచీ ముందడుగు వేయడం జరిగింది. తెలంగాణ సమాజంలో ఈ జాతులకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఆలోచించి వెంటనే One-Man Judicial Commissionకి retired Justice Shameem Akhter గారిని నియమిస్తే, వారు 83 రోజులలో రిపోర్టు ఇవ్వగా, ఆ రిపోర్టు వచ్చిన వెనువెంటనే మంత్రులందరితో చర్చించడం జరిగింది. No, we should not delay it. We should not delay it because we are committed to do it. Delay will send a wrong message. Cabinetలో ఆమోదించడం, మధ్యాహ్నం అసెంబ్లీలో

ప్రవేశపెట్టడం, it shows the commitment of the Government and the Leader, Revanth Reddy garu. నేను అనేదేమంటే, a leader should have vision, a leader should have commitment and a leader should have the human touch. So, this is a historic day. ముఖ్యమంత్రి గారు ఇందులో నాకు అవకాశం ఇవ్వడం అనేది ఒక విధంగా అదృష్టంగా భావిస్తున్నాను. ఆనాడు కిరణ్‌కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో సబ్‌ప్లాన్ చేయడం, తెలంగాణ ప్రాంతం నుండి దేశాన్ని నడిపించే కోర్ కమిటీకి తెలంగాణ వాదనను వినిపించడం, తరువాత మా నాయకుడైన రేవంత్ రెడ్డి గారు 3వ సారి సువర్ణావకాశం ఇవ్వడం అనేది నేను అదృష్టంగా భావిస్తున్నాను. దీనికన్నా ముఖ్యమైనది ఏమిటంటే, ఏ కాన్‌సెప్ట్‌లో అయితే మా ప్రభుత్వం పని చేస్తున్నదో take care of the disadvantaged people. Those communities, they need preferential treatment అధ్యక్షా, ఆ సిద్ధాంతం, ఆ ప్రిన్సిపుల్ పైనే మా ప్రభుత్వం పనిచేస్తున్నది. ఇందులో ఎటువంటి భేషజాలు లేవు, animosity లేదు. వర్గీకరణ అనేది ఈ రోజు సుప్రీంకోర్టు ఎంత నీటిగా చెప్పిందంటే, it should be based on empirical data and states of the powers ఇంకొక కామెంట్ కూడా చేసింది. Even if you don't have complete empirical data, yet the State has the responsibility to implement social justice. In to Supreme Court judgment, essence of the judgment, One Man Commission and Dedicated Commission recommendations, except the creamy layer entire recommendations of the Commission have been brought in the form of a Bill. దీనిపై చర్చ జరిపినందుకు మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సభ ఆమెదిస్తున్నదని విశ్వసిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభులు బల్లలు చరిచారు.)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి(గౌరవ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి, ఆహార మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు):- అధ్యక్షా, ఈ రోజు శాసనసభకు is a historic day. కొన్ని దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గాని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గాని ఎస్సీ వర్గీకరణకు ఈ సభలో, బయట అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాలు యూనానిమస్‌గా సపోర్ట్ చేసినా it did not become in reality. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎస్సీ వర్గీకరణపై మేము చిత్తశుద్ధితో ముందుకెళ్ళాము. అనేక విషయాలు దామోదర రాజనరసింహ గారు తెలిపారు. మళ్ళీ అవన్నీ రిపీట్ చేయకుండా ముఖ్యమైన అంశాలను మాత్రమే ప్రస్తావిస్తాను. I will keep it very short. I deem it my good fortune, ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇంత చారిత్రాత్మకమైన చట్టం తీసుకురావడంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఎస్సీ వర్గీకరణ వంటి అన్ని అంశాలను పరిశీలించి సుప్రీంకోర్టు తీర్పు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ముందుకు పోవడానికి the way forward determine చేయడానికి నేను, దామోదర రాజనర్సింహ గారు, శ్రీధర్ బాబు గారు, సీతక్క గారు, పొన్నం ప్రభాకర్ గారు, వుల్లు రవి గారు ఒక క్యాబినెట్ సబ్‌కమిటీగా చేయబడి ఎస్సీ వర్గీకరణను ఏ విధంగా ముందుకు తీసుకుపోయే అవకాశం రావడం మా అదృష్టంగా భావిస్తున్నాను. నేను శాసనసభ్యున్ని అయినప్పటి నుండి 1999 నుండి ఇప్పటి వరకు ప్రతి శాసనసభలో, పార్లమెంట్‌లో కూడా ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్ని పార్టీలు అంటూ ఉంటాయి, అన్ని ప్రభుత్వాలు అంటూ ఉంటాయి, అన్ని వర్గాలు కూడా అంటూ ఉంటాయి. కానీ, ఈ రోజు పకడ్బంది ప్రణాళికతో, పకడ్బంది చట్టంతో ముందుకు వచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిస్సందేహంగా తమ ద్వారా తెలుపుతున్నాను. వ్యక్తిగతంగా తమరికి కూడా తెలుసు అధ్యక్షా. ఈ విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ శాసనసభలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఈ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న మాటను గుర్తుచేస్తున్నాను. సపరేట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిందని మనవిచేస్తున్నాను. 2018 ఎన్నికల్లో మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ గారు తెలంగాణలో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ప్రచారం చేసినప్పుడు కూడా ఎస్సీ వర్గీకరణపై ఒక నిష్పష్టమైన హామీ ఇస్తూ మందకృష్ణమాదిగతో, ఇతరులతో కలిసి ఒకే వేదికపై ప్రచారం చేసి we are committed to SC categorization అనే మాట చెప్పడం జరిగింది. ఈ ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు కూడా

ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా మా ముఖ్యమంత్రి గారు, క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి we have gone forward ఆ తరువాత మన దేశంలో పంజాబ్‌లో, హర్యానాలో, తమిళనాడు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలౌతోంది. ఏ విధంగా అమలౌతుందనే విషయాన్ని పరిశీలించి రాష్ట్రంలో అన్ని ఎస్సీ వర్గాల నుండి వేలాది రిప్రజంటేషన్లు తీసుకున్న తరువాత Dr. Shameem Akther గారి నేతృత్వంలో One-Man Judicial Commissionగా ఏర్పాటు చేసి How to categorize ఏ సబ్ క్యాస్ట్‌ను ఏ గ్రూప్‌లో పెట్టాలి how to determine inter-state backwardness అనే విషయం వారికి అప్పజెప్పడం జరిగింది. ఈ Dedicated One-Man Commission దీనికి అన్ని విధాలుగా ఎంప్లాయిమెంట్ డేటా ఇవ్వడం జరిగింది. The Dedicated Commission was supplied the information concerning population, literacy, employment, admissions in higher educational institutions, recruitment, financial assistance and political representations pertaining to 59 Scheduled Castes prevailing in the State of Telangana from the Government Departments, Organizations, Grant-in-Aid Institutions and Public Sector Undertakings. ఈ One-Man Judicial Commission వారికి ఈ 59 ఉపకులాల్లో ఏ విధంగా to determine the inter-state backwardness, how to categorize with different groups మేము అన్ని విధాలుగా ఎంప్లాయిమెంట్ డేటా ఇవ్వడం జరిగింది.

1.30 మ. ఆ తరువాత దామోదర్ రాజనర్సింహ గారు చెప్పినట్లుగా ఎనభైనాలుగు రోజులు ప్రక్రియ చేసిన తరువాత వన్‌మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్ గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 గా కేటగిరైజ్ చేసి వారు రిపోర్టు ఇచ్చారు. In Group-1.. most socially, economically and educationally disadvantaged so overlooked Scheduled Castes Communities, In Group-2 moderately benefitted Scheduled Caste Communities. Group-3 significantly benefitted Scheduled Caste Communities అని కేటగిరైజ్ చేసి, అదే విధంగా గ్రూప్-1 కి 1% రిజర్వేషను, గ్రూప్-2 కి 9% రిజర్వేషను, గ్రూప్-3 కి 5% రిజర్వేషను మొత్తం 59 ఉపకులాలకు 15% రిజర్వేషన్‌ను డివైడ్ చేయడం జరిగింది. This is really a historic report. ఈ రిపోర్టు మేము కేబినెట్ సబ్ కమిటీలో పెట్టి, అప్రూవ్ చేసిన తరువాత శాసనసభలో కూడా ప్రవేశపెట్టి ఆమోదం పొందడం జరిగింది. నేను ఈ రిపోర్టు యాక్సెప్ట్ చేసిన తరువాత కూడా మా ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా, అకౌంటబుల్‌గా ఉండాలనే ఉద్దేశంతో, ఆ తరువాత కూడా కొందరు ఎస్సీ ఉపకులాలు వచ్చి రిప్రజెంట్ చేస్తే, ఈ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సమయం నెల రోజులు పొడిగించి, మొదటి రిపోర్టు ఇచ్చిన తరువాత ఉన్న grievancesను, మళ్ళీ వచ్చిన grievancesను కూడా ఆ కమిషన్‌కు సబ్‌మిట్ చేసి, అవన్నీ పరిశీలించిన తరువాత ఫైనల్ రిపోర్టు ఆధారంగా ఈ చట్టాన్ని ఈ రోజు శాసనసభలో ప్రవేశపెట్టడం జరుగుతోంది.

ఇంకొక విషయం ఏంటంటే, చాలా మంది ఎస్సీ ఉపకులాల్లోని పెద్దలు.. మీరు 15% రిజర్వేషన్‌నే ఎందుకు చేస్తున్నారు, ఎస్సీ జనాభా ఎక్కువుంది కాబట్టి రాజ్యాంగం ప్రకారం, వారి రైట్ ప్రకారం మనం ఇంకా ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి అనే ఒక డిమాండ్ ఉన్నది. మా కేబినెట్ సబ్ కమిటీ రికమండేషన్ మేరకు మా కేబినెట్ ఆమోదం తెలిపి, 2011 సెన్సెస్‌లో ఉన్న ఎస్సీల పర్సంటేజ్ తీసుకొని ఇప్పుడు 15 శాతానికి ఫిక్స్ చేయడం జరుగుతుంది. అన్ని సంకేతాల మేరకు as per all indicators available now, it is probably increased to 17.5% 2026 వచ్చిన సెన్సెస్‌ను వెనువెంటనే ఎస్సీల జనాభా పర్సెంటేజ్ ఎంత పెరిగితే అంత, ఆ పర్సంటేజ్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అమలుచేయబోతున్నాము అనే విషయం కూడా మా కేబినెట్ ఆమోదం చేసి ఆ రిపోర్టులో పొందుపరిచిన విషయాన్ని మనవి చేస్తున్నాను.

అదే విధంగా, మేము ఈ చట్టం విషయంలో కానీ, ఈ కమిషన్ విషయంలో కానీ, ఈ ప్రభుత్వం కానీ, ఈ కేబినెట్ కానీ ఎంత జాగ్రత్తగా ముందుకువెళ్ళిందని మీకు తెలియజేస్తున్నాను. వన్‌మేన్ జ్యుడిషియల్ కమిషన్ క్రీమీలేయర్ గురించి ప్రస్తావించినప్పుడు, ఈ ఎస్సీ రిజర్వేషన్స్‌లో క్రీమీలేయర్ అమలుచేయాలన్నప్పుడు మా కేబినెట్ సబ్‌కమిటి రిజక్ట్ చేసి, క్రిమీలేయర్ ప్రస్తావన మేము తీసుకురాము, క్రిమీలేయర్ ఉండదని, అందరి ఎస్సీలకు ఈ ఎస్సీ కేటగిరైజేషన్ అమలుచేయడంలో ముందుకువెళ్ళిన విషయాన్ని కూడా మీకు, మీ ద్వారా తెలంగాణ ప్రజలకు మనవిచేస్తున్నాను. ఈ మూడు అంశాలు నేను హైలైట్ చేస్తూ ముగిస్తున్నాను.

అధ్యక్షా, ఎన్నో జనరేషన్స్ నుంచి, ఎన్నో దశాబ్దాల నుంచి, ఎన్నో తరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఎదురుచూస్తున్న ఎస్సీ కేటగిరైజేషన్‌ను ఈ రోజు మన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చట్టం తీసుకువస్తున్న విషయాన్ని, ఎడ్యుకేషన్ అండ్ ఎంప్లాయిమెంట్‌లో తు.చ తప్పకుండా అమలు చేయబోతున్నామని మనవి చేస్తున్నాను. అదే విధంగా జ్యుడీషియల్ కమిషన్ క్రీమీలేయర్‌ని రికమండ్ చేసినా మేము అమలు చేయడం లేదు అనే విషయాన్ని కూడా హైలైట్ చేస్తూ, ఎస్సీల జనాభా పెరిగిన దానికి అనుగుణంగా 2026 సెన్సెస్ తరువాత enhanced higher percentage reservation అమలుచేస్తామని చెప్పి మనవిచేస్తూ ముగిస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (గవర్నమెంట్ విప్):- అధ్యక్షా, శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులతో, మా ధర్మపురి నియోజకవర్గ ప్రజల దయతో మా రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ గారి భిక్షతో, ఇలాంటి గొప్ప సందర్భంలో భావితరాలకు దిక్సూచిగా ఉండే ఈ చర్చలో పాల్గొనడానికి నాకు అవకాశమిచ్చినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఈ రోజు ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టే అంశంలో మా గౌరవ ముఖ్యమంత్రివర్యులు, ప్రజాపాలనకు అనుగుణంగా వారి మంత్రివర్గం, గౌరవ శాసనమండలి సభ్యులందరి సహకారంతో చర్చిస్తున్న ఈ ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు, మన రాష్ట్రంలోని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే కీలకమైన అంశం. చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయే అంశమిది.

చరిత్రలో మాకు జరిగిన అన్యాయం గురించి చెప్పాలంటే..1950 నుంచి ఎస్సీలకు కల్పించిన రిజర్వేషన్ కొన్ని కులాలకు మాత్రమే ఉపయోగపడ్డాయి. మాదిగలు మరియు వారి ఉపకులాలు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాల్లో వెనకబడ్డాము అధ్యక్షా. ఈ వెనకబాటు సరిదిద్దుకోలేము. 1994లో మా మాదిగ జాతి సంఘాలు పార్టీలకతీతంగా మా వాటా కోసం, ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాన్ని చేపట్టాము. ఈ ఉద్యమంలో రాష్ట్రవ్యాప్తంగా కాకుండా, దేశ వ్యాప్తంగా కూడా పెద్దఎత్తున అలజడి సృష్టించాము. అలజడి సృష్టించామనేది జగమెరిగిన సత్యం. ఈ ఎస్సీ వర్గీకరణ ఆందోళన ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జస్టిస్ పి. రామచంద్రరాజు, రిటైర్డ్ జడ్జి అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫారసు చేయడం, ఏకసభ్య విచారణ కమిషన్‌ను నియమించడం జరిగింది. ఈ కమిషన్ ఎస్సీలను నాలుగు గ్రూపులుగా అంటే ఏ,బి,సి,డి లుగా వర్గీకరణను సిఫారసు చేసింది. దీని ప్రకారం అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డు కులాలను వర్గీకరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 1997లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టి వేయడం జరిగింది. 1999లో తిరిగి ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణను అమలుచేయడం జరిగింది. 2000 నుంచి 2004 వరకు అప్పుడు ఉన్న ప్రభుత్వం వర్గీకరణ అమలుచేసిన సందర్భంలో నాలుగు కేటగిరిలుగా ఏ,బి,సి,డిగా చేసి కేటగిరి (ఏ) 1%, (బి) 7%, (సి) 6% (డి) 1% గా వర్గీకరణను అమలు చేసింది. 1952 నుంచి 2000 సంవత్సరం వరకు అంటే 42 సంవత్సరాల్లో మా మాదిగలకు 18,000 ఉద్యోగాలు మాత్రమే రావడం జరిగింది. వర్గీకరణ జరిగిన తరువాత 2004 నుంచి 4 సంవత్సరాల్లో 22,500 మంది మాదిగ ఉపకులాలకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. వర్గీకరణ జరిగిన నాలుగు సంవత్సరాల్లో మాకు 22,500 ఉద్యోగాలు రావడం జరిగింది. అదే 42 సంవత్సరాల్లో 18,000 ఉద్యోగాలు మాత్రమే మా మాదిగ వర్గానికి రావడం జరిగింది. విద్య, ఉద్యోగ పరంగా మా మాదిగలకు రావాల్సిన విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

1.40 మ. సుప్రీంకోర్టుకు వారు అప్పీలు దాఖలు చేసుకున్నారు. ఈ విషయంపై 2004 లో సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తులు న్యాయస్థానం ధర్మాసనంలో తీర్పు ఇచ్చింది. ఏమనంటే ఎస్సీలు ఒకే రకమైన సమూహం, ఇది homogenous కాబట్టి ఆర్టికల్ 340 ప్రకారం చెల్లదు. మరియు ఆర్టికల్ 14 యొక్క ఉల్లంఘన జరిగింది కాబట్టి ఇది చెల్లదని తీర్పు ఇచ్చింది. ultra vires అన్నారు. ultra vires అంటే అధికార పరిధికి మించి అర్థం అంటే చట్టపరంగా కేంద్రప్రభుత్వమే చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేయాలని తీర్పు ఇవ్వడం జరిగింది. 2005లో ఆంధ్రప్రదేశ్‌లో మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు అప్పుడున్న శాసనసభలో ఈ వర్గీకరణ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించడం జరిగింది. దీని ప్రకారం

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు రిటైర్డ్ జస్టిస్ ఉషామెహ్రా నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా మా అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ నాయకులు సభ్యులు రాహుల్ గాంధీగారు 15.08.2018 లో ఆరోజు మా పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఎన్నికలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఎస్సీ వర్గీకరణలో ఒక ప్రకటన చేశారు. ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సుప్రీంకోర్టు పరంగాగానీ, ప్రభుత్వం అన్ని విధాలా సహకరించే విధంగా ముందుకు వెళుతుంది. వర్గీకరణకు కట్టుబడి ఉంటామని 15.08.2018న రాహుల్‌గాంధీగారు ప్రకటించిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌కు సంబంధించి .. మా అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లిఖార్జునఖర్గే గారు ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది, రేపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టు విషయంలో ఖచ్చితమైన నిర్ణయం జరుగుతుందనే విషయాన్ని వారు ఆ డిక్లరేషన్‌లో ప్రకటించిన విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. వీరి చిత్తశుద్ధిని నమ్మి మా నాయకుడు రేవంత్‌రెడ్డి గారిపై నమ్మకంతో ప్రజలు ఆశీర్వదించినందుకు ప్రజాపాలన తెచ్చుకున్నాము. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం మాది కాబట్టి ఎస్సీ వర్గీకరణపై గౌరవ సుప్రీంకోర్టులో హియరింగ్ ఉందని జనవరిలో గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి గౌరవ దామోదర రాజ నర్సింహ, నేను నా సహచర సభ్యులు వీరేశం గారు సామేలు గారు, లక్ష్మీకాంతం గారు, యాదయ్య గారు మేమందరం కలిసి ముఖ్యమంత్రి గారిని కలిశాము. సార్, ఫిబ్రవరి మొదటి వారంలో సుప్రీంకోర్టులో వాదనలున్నాయి. మన రాష్ట్రప్రభుత్వం ద్వారా మన వాదనలు వినిపించాలంటే వారు ఒక్కటే మాట చెప్పారు. ఆ వర్గానికి చెందిన శాసనసభ్యులున్నారు, మంత్రి దామోదర రాజనర్సింహ గారికి కూడా చెబుతున్నాను, దేశంలో ఉన్నటువంటి అత్యంత గొప్ప సీనియర్ అడ్వకేట్ ఎవరైనా ఉంటే వారిని ఏర్పాటు చేయండి. ఇప్పుడే నేను అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారితో మాట్లాడుతా అని చెప్పి మా అందరి ముందే అడ్వకేట్ జనరల్‌గారితో మాట్లాడడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వర్గీకరణకు సంబంధించిన మెటీరియల్ ఏదైతే ఉందో పేపర్ పరంగా తయారు చేసి సీనియర్ అడ్వకేట్‌ను ఏర్పాటు చేసేవిధంగా నేను ఆదేశాలు ఇస్తానని ముఖ్యమంత్రిగా వారు ఆదేశించడం జరిగింది. దానిలో భాగంగా మేము మా పెద్దలు మా దామోదర్‌రాజనర్సింహగారి నేతృత్వంలో డిల్లీకి నేను కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, లక్ష్మీకాంతం, సామేలు గారు, యాదన్న గారు ఫిబ్రవరి 6,7,8 తేదీలలో వెళ్లాము. మూడు రోజులు రాష్ట్రప్రభుత్వం ద్వారా అదేవిధంగా పంజాబ్‌కు సంబంధించిన అడ్వకేట్స్ కానీ, సిద్ధార్థ్ లూథ్రా సీనియర్ సుప్రీంకోర్టు అడ్వకేట్ ముఖ్య మంత్రి ఆదేశాలనుసారం ఫిబ్రవరి మొదటివారం 6,7,8 మూడు రోజులు మన వాదనలు వినిపించడం జరిగింది. వర్గీకరణకు సంబంధించి 1950 నుండి, 2000 వరకు 2000 నుండి 2004 వరకు మాదిగ వర్గానికి జరిగిన అన్యాయానికి , ఉషా మెహ్రాకు సంబంధించి వారి దగ్గర ఉన్న కమిషన్ రిపోర్టు గానీ పూర్తిగా మన అడ్వకేట్ గారు అక్కడ వాదనలు వినిపించడం జరిగింది.

మనమందరం, పెద్దలు, ముఖ్యమంత్రి వర్యులు గౌరవ మంత్రివర్గం, గౌరవ శాసనసభ్యులందరం ఆ వర్గీకరణలో వాదన మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఖచ్చితంగా వర్గీకరణ జరగాలని, ఈ వర్గానికి అన్ని విధాల నష్టం జరిగిందనే విషయాన్ని కూడా మన అడ్వకేట్ జనరల్‌గారు చెప్పడం జరిగింది. దీనిలో భాగంగా బహుశా మీఅందరికి తెలుసు. ఆగస్టు ఒకటవ తారీఖున దేశంలోనే అత్యున్నత న్యాయ స్థానం Chief Justice of India D.Y. Chandrachud, Justice B.R. Gavai, Justice Vikram Nath, Justice B.M. Trivedi, Justice Pankaj Mithal, Justice Manoj Misra, Justice S.C. Sharma, ఈ ఏడుగురు ధర్మాసనం జడ్జ్‌మెంట్ ఇచ్చింది.1.08. 2024 రిజర్వేషన్ ఉపకులాల ఎస్సీ వర్గీకరణలపై in the State of Punjab and others case, గౌరవ సుప్రీకోర్టు ఇచ్చిన ఏడుగురు సభ్యుల యొక్క గౌరవ రాజ్యాంగ ధర్మాసనం సివిల్ అప్పీల్ నంబరు 2315/2011 కేసును 2024 ఆగస్టు ఒకటవ తేదీన తుది తీర్పు ఇచ్చింది. గౌరవ ముఖ్యమంత్రివర్యులు తీర్పు వచ్చిన గంటలోనే శాసనసభ సాక్షిగా యావత్ తెలంగాణ జాతికి ఏదైతే ప్రకటన వచ్చిన వెంటనే వర్గీకరణపై పూర్తి అధ్యయనం చేసే విధంగా మా గౌరవ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి , కో-చైర్మన్ దామోదర రాజనర్సింహా గారు , గౌరవ మంత్రి దుద్దిళ్ల

శ్రీధర బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, సీతక్క గారు, మల్లు రవి గార్లను సభ్యులుగా చేసి పూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏవిధంగా ముందుకు పోవాలనే విషయాన్ని అధ్యయనం చేయడం జరిగింది. ముఖ్యంగా దీనికి సంబంధించి మా శాసనసభ్యుల మందరం కూడా టూరిజం ప్లాజా దగ్గర ప్రత్యేకంగా మీటింగ్ మా దామోదరన్న ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నలుమూలల దళిత సంఘం నాయకులు, ఏ నాయకులైనా గానీ వినతిపత్రాలు ఇవ్వడానికి రండీ, మేము ఓరల్‌గా చెప్పినా గానీ, మీ వ్రాత రూపంలో మీ యొక్క విషయాన్ని ప్రభుత్వం సబ్‌కమిటీ దృష్టికి తీసుకువెళుతుందనే చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఇంకొక ముఖ్యమైన విషయం దీని తరువాత 11.10.2024 ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 11.10.2024 న అందుబాటులో ఉన్న రికార్డులు వివిధ రాష్ట్రాల యొక్క ఉప కులాల వర్గీకరణ పరిశీలించి తరువాత కమిటీ ఈ అంశం పై తెలంగాణ అడ్వకేట్ జనరల్‌తో చర్చించి కమిషన్ నియమించాలని రాష్ట్రప్రభుత్వానికి సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన తెలంగాణ హైకోర్టు మాజీ జడ్జి డా. షమీమ్ అక్తర్ కమిషన్ గడువు 11.01.2025 వరకే ఉంది. అయితే మరో నెల రోజులు అంటే ఫిబ్రవరి పది వరకు అడిషనల్‌గా పెంచింది. జస్టిస్ షమీమ్ అక్తర్ 11.10.2024లో బాధ్యతలు చేపట్టే విధంగా Under Rule 4 of the Commission of Inquiry rules కింద రాష్ట్రప్రభుత్వం notification release చేయడం జరిగింది. కమిషన్ 04.12.2024 న, 2025 జనవరి 03న రంగారెడ్డి, సంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, హనుమకొండ, హైద్రాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో పర్యటించి విజ్ఞప్తులు స్వీకరించడం జరిగింది. వీటిని స్వీకరిస్తూ కమిషన్ పర్యటనలో భాగంగా ఈమెయిల్స్ ద్వారా, వ్యక్తి గతంగా గానీ మొత్తం సుమారు 8,681 వినతీ పత్రాలు స్వీకరించడం జరిగింది. ఎంటైరికల్ డాటా జనాభా, అక్షరాస్యత, ఉద్యోగాలు, విద్యాసంస్థలు, ప్రవేశాలు, నియామకాలు, ఆర్థిక సహాయాలు, 59 ఎస్టీ కులాలకు సంబంధించి ప్రభుత్వ శాఖలకు సంబంధించి అధికారులుగానీ, మాదిగ కులాలు గానీ, ఇంటలెక్చువల్స్ గానీ, అడ్వకేట్స్ గానీ, పూర్తి వినతిపత్రాలు కమీషన్ ముందు వారి అభిప్రాయాలు కూడా వర్గీకరణలో ముందు పెట్టడం జరిగింది.

1.50 మ. అంటే రాష్ట్ర ప్రభుత్వం గానీ, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు గానీ, మంత్రివర్యులు గానీ, ట్రాన్సపరెన్సీగా ఎవరికీ వ్యతిరేకం కాకుండా, ఎవరి మనసు నొప్పించకుండా జరగాల్సిన ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏకసభ్య కమిషన్ ద్వారా ఇవన్నీ విషయాలు సేకరించిన తరువాత, కమీషన్ 59 కులాలను మూడు గ్రూపులుగా విభజించిన విషయాన్ని గుర్తు చేస్తూ నేను ఒక మాట చెప్పదలచుకున్నాను. ఆ వర్గం నుండి వచ్చిన వాడిగా, ఎన్నో ఇబ్బందులు, కష్టాలు పడిన వాడిగా ఒక్కమాట చెప్పదలచుకున్నాను.

మా తండ్రిగారు పెద్దపల్లిలోని హరిజన వాడలో పుట్టారు. అప్పుడు మాది పూరి గుడిసె. సింగరేణి కాలరీస్‌లో ఉద్యోగ రీత్యా గోదావరిఖనికి వెళ్లడం జరిగింది. మేము ఆరుగురం అన్నదమ్ములం. మేము అనేక ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేసుకున్నప్పటికీ రిజర్వేషన్స్‌కి సంబంధించి దామాషా ప్రకారం రీచ్ కాలేకపోయాం. ఇంత గొప్ప నిర్ణయాన్ని చరిత్ర పుటల్లో ఉండేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈరోజు ఎంతో చారిత్రాత్మకమైన రోజు.

ఈ మహా ఘట్టం చరిత్ర పుటల్లో నిలిచిపోయే విధంగా తీసుకున్న ఈ నిర్ణయానికి ఉప ముఖ్యమంత్రి గారికి, సబ్‌కమిటీ మంత్రివర్యులకు, శాసనసభ్యులకు, శాసన పరిషత్తు సభ్యులకు వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లు పెట్టే అంశంలో నాకు మాట్లాడే అవకాశం కలగడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. మీరు నమ్ముతారో నమ్మరో గానీ, ఆరోజు ఎన్నికలకు సంవత్సరం ముందు నేను జిల్లా అధ్యక్షునిగా ఉన్నాను. నేను అప్పుడు పిసిసి అధ్యక్షుడి దగ్గరకు వెళ్లి అడిగాను. అన్నా, మా ప్రాంతానికి సంబంధించి అక్కడ మంత్రి గారు ఉన్నారు. నేను ఆయనతో కొట్లాడటానికి అన్నివిధాల, ఆర్థికంగా ఇబ్బంది ఉంటుందని చెప్పాను. అప్పుడు వారు ఒకటే మాట అన్నారు. లక్ష్మణ్‌కుమార్ నీకు నేను ఉన్నాను. ప్రజలలో నీకు మంచి పేరు ఉంటే తప్పకుండా నీవు గెలిచి తీరుతావు అని చెప్పి నాకు అండగా ఉన్నటువంటి నాయకుడు రేవంత్ రెడ్డి గారు.

ఆరోజు ఒక మంత్రిపై గెలిచి ఈ శాసనసభలోకి వచ్చి ఇంత గొప్ప అంశంపై ఈ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రముఖ్యమంత్రి వర్యులకు, మా నాయకుడు రాహుల్ గాంధీ గారికి, మల్లికార్జున ఖర్గే గారికి, మంత్రి వర్గానికి, మా మాదిగ జాతి మరియు మాదిగ జాతి ఉపకులాలకు జీవితాంతం ఋణపడి ఉంటానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. అలాగే మాదిగ వర్గీకరణ పోరాటంలో చనిపోయిన అమరవీరులకు కూడా అండగా ఉండేవిధంగా మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహా గారు, శాసనసభ్యులం అందరం కూడా వారి కుటుంబాలను కలవడం జరిగింది. ఆ కుటుంబాలకు అండగా ఉండాలని మీద్వారా మా ముఖ్యమంత్రి వర్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను.

ఆరోజు తెలంగాణ రాకముందు వేము కూడా అనుకున్నాము. డప్పు కొట్టేది మేము, ధర్నా చేసేది మేము, ఏ రాజకీయ పార్టీ పిలుపునిచ్చినా మాదిగ దళిత వర్గాలే ముందు ఉంటాయి. మా దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిన ప్రతిపక్ష నాయకుడు వచ్చి అక్కడ కూర్చుంటాడని నేను అనుకున్నాను. ఇంత పెద్ద నిర్ణయం జరుగుతున్నప్పుడు మెజారిటీ శాసన సభ్యులైనా కూర్చుంటారని అనుకున్నాను. హరీష్ రావు, కెటిఆర్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి అంతా ఉంటారని అనుకున్నాను.

(ఈ సందర్భంగా డా. పల్లా రాజేశ్వర్ రెడి.. ఇక్కడ నేను ఉన్నాను కదా! అని అన్నారు)

ఆ ఉన్నవా, చాలా సంతోషం. నీవు ఒక్కడివే ఉన్నావు కదా. మేము ఏమని అనుకున్నాము అంటే అధ్యక్షా. రాజ్యంగా నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారు మాకందరికీ దేవుడి లాంటి వారు. ఆ గొప్ప దేవుడి నిర్ణయం ప్రకారం, దామాషా ప్రకారం సమానంగా హక్కు రావాలని మాట్లాడుతున్నాము. జనాభా లెక్కల ప్రకారం వేలు జరగాలనే ఒక ఆలోచనతోని మాట్లాడుతున్నాను.

ఆరోజు ఏ మీటింగ్‌లోనైనా కెసిఆర్ గారు ఒకటే మాట మాట్లాడేవారు. తెలంగాణ రాష్ట్రతొలి ముఖ్యమంత్రి ఎవరంటే, దళితుడే అని మాట్లాడేవారు. మేము చాలా సంతోషపడ్డాము అధ్యక్షా. ఎంత సంతోషపడ్డామంటే, జీవితంలో ఎప్పుడూ ఊహించలేదు. ఎందుకంటే, శభాష్ అంటే మాకు మేము ఎంతో గొప్పగా ఊహించుకుంటుంది మా వర్గం. అలాంటిది మొదటి ముఖ్యమంత్రిగా చేస్తామన్న సందర్భంలో ఇంతపెద్ద చర్చ జరుగుతున్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి గారు మరియు వారికి సంబంధించిన మాజీ ముఖ్యమంత్రులు ఇక్కడికి వచ్చి కూర్చుంటారని అనుకున్నాం. కానీ, ఎవ్వరికీ ఇక్కడ కూర్చునే సమయం లేదు. ఎందుకంటే, వాళ్లు కరివేపాకును ఎలా ఉపయోగించుకుంటారో అలా ఉపయోగించుకోవడానికే మేము పనిచేస్తాము. కానీ, ఈరోజు రాష్ట్రంలో యావత్తు దళిత వర్గానికి అంతా కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అమ్మ శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే అలాగే మన నాయకుడు శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంపై పూర్తి నమ్మకం, విశ్వాసం ఉంది. కాబట్టి, ప్రజలు మన పక్షానా ఉన్నారని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

ఈ గొప్ప నిర్ణయం రోజు, జీవితకాలం గుర్తుండే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్యులకు, శాసనసభ్యులకు, శాసన పరిషత్తు సభ్యులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ నేను ముగిస్తున్నాను.

శ్రీ జి. వివేక్ వెంకటస్వామి (చెన్నూరు) :- అధ్యక్షా, ఈ Rationalisation of SC Bill పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్ష, 1970 నుండి చూసుకుంటే, అప్పుడు స్వర్గీయ ఇందిరాగాంధీ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు. వారు ఎస్సీల గురించి గరీభీ హటావో అనే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దానిద్వారా 20 point implementationలో ఎస్సీలందరికీ కూడా అసైన్డ్ ల్యాండ్స్ ఇవ్వడం, పక్కా ఇండ్లు కట్టించడం వంటి కార్యక్రమాలు ఆరోజుల్లో ఇందిరాగాంధీ గారే తీసుకోవడం జరిగింది. అప్పుడు ఎస్సీలు అందరు ఇందిరాగాంధీ వైపు చూడడం జరిగింది. ఎస్సీలు అందరూ కాంగ్రెప్ పార్టీకి ఓట్లు వేస్తు వచ్చేవారు. కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడైతే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిందో అప్పుడు రాజకీయంగా ఎస్సీ వర్గంలో ఒక వర్గం మాకు కూడా సపోర్ట్ చేయాలని వారు కూడా అనేకమైన ప్రయత్నాలు చేయడం జరిగింది.

డా. బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని వ్రాసినప్పుడు వారు ప్రత్యేకంగా homogenous గురించి ఇంతకుముందు ఎవరైతే మాట్లాడారో వారు కూడా ఇదే చెప్పినారు. ఎస్సీలది

homogenous ఉన్నప్పుడే చాలా పొలిటికల్ పార్టీలు మరియు ఇతర వ్యక్తులు కూడా దీనిని divisive politics చేసి, ఎస్సీలను విడదీసి, divide చేసి పరిపాలిస్తారని చెప్పి అప్పుడే అంబేద్కర్ గారు అందరినీ కూడా caution చేయడం జరిగింది.

కానీ, ఈ వ్యవస్థ నడుచుకుంటూ వచ్చింది. మీరందరు చూశారు. ఇందిరాగాంధీ గారి వైపు, కాంగ్రెస్ పార్టీ వైపే ఎస్సీలందరు చూస్తున్నారు. మొన్న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మనందరికీ తెలిసిన విషయమే. ఆ తీర్పులో వెలువరించిన కొన్ని అంశాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉంది.

ఏదైతే Indra Sawhney judgment ఉందో, దాంట్లో ప్రత్యేకంగా ఇదే చెప్పినారు. ఎస్సీల వెనకబాటు తనం గురించి చర్చిస్తున్నప్పుడు, ఈ వెనకబాటు తనాన్ని కేవలం ఎకనామిక్ డేటాపైన చేయాలని చెప్పి ఆ జడ్జిమెంట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ, ఎస్సీలకు ఇది వర్తించదు. ఎందుకంటే, 3000 సంవత్సరాల నుండీ కుల వివక్ష ఉన్నందు వలన ఎస్సీలకు Economic data చూసుకోకుండా మనం చేయాలని చెప్పి అప్పుడు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది.

జస్టిస్ జీవన్ రెడ్డి గారు ఆ జడ్జిమెంట్‌లో మాట్లాడుతూ, ప్రత్యేకంగా ఇదే చెప్పినారు. Justice Jeevan Reddy observed that class for meriting reservations must be both backward and inadequately represented in the Services under the State. In the case of Nagaraj (supra), this Court held that backwardness must be based on objective standards whereas "inadequacy of representation" must factually exists. The Court held that the State must submit quantifiable data to prove backwardness and inadequacy of representation. In Indra Sawhney case, again the Court held that the requirement of social and educational backwardness cannot be applied to Scheduled Castes and Scheduled Tribes. Because you are already been affected by the Caste discrimination.

2.00 మ. Another observation in which Indra Swahani Vs Union of India - 1992 judgment made was the observations do not exempt the State from having to justify the decision of sub-classifying within the Scheduled Caste and Scheduled Tribes for the purposes of reservations. The basis of classification is that few of the castes or groups within the castes are more backward. Thus, though the State is not required to collect quantifiable data to prove backwardness of the entire classes Scheduled Castes and Scheduled Tribes it is required to collect data to prove *inter se* backwardness within the class, where it seems to make a sub-classification within the class.

సుప్రీమ్ కోర్టు డెసిషన్ చాలా క్లియర్‌గా చెప్పింది that the quantifiable data to prove interdependence is very important. ఇప్పుడు మనకు ఇంతకుముందు మంత్రిగారు కూడా మాట్లాడేటప్పుడు *inter se* backwardness గురించి మాట్లాడడం జరిగింది. చాలామంది బయట కూడా ఈ వర్గీకరణ గురించి మాట్లాడేటప్పుడు మాలలపైన చాలా అపోహలు సృష్టించారు. నేను కూడా కొద్దిగా empirical data ను 2016 నుంచి 2024 వరకు తీసుకున్నాను. మా ఒపీనియన్‌లో empirical data in jobs, education admissions, Government beneficiaries ఎంతమందున్నారు? ఏంది? అని ఆ డేటాను చెప్పడం జరిగింది. కొందరు బయటకు పోయి తప్పుడు ప్రచారాలు చేశారు. మాలలే అన్ని రిజర్వేషన్లు తీసుకున్నారు. మాలలే అన్ని ఉద్యోగాలు తీసుకున్నారనిచెప్పి తప్పుడు ప్రచారాలు చేశారు. అందరికీ తెలిసివున్న విషయమే. 2011 సెన్సస్ తీసుకోవడం జరిగింది. కానీ, ఆ రోజులలో దీని గురించే తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఆరోజులలో ఎందుకొచ్చిందంటే, తెలంగాణలో చాలా తక్కువమందికి ఉద్యోగాలొచ్చాయి. తెలంగాణ వాళ్ళే నష్టపోయారనిచెప్పి అప్పుడందరూ ఉద్యోగాల గురించి ఉద్యమం చేయడం జరిగింది. రిజర్వేషన్స్ కూడా అదే పరిస్థితి ఉండేది. ఆరోజులలో తెలంగాణ మాలలకు కూడా, ఏదైతే బయట ప్రచారం చేశారో, ఆవిధంగా జరగలేదు. It is to get to the notice of the House. ఎందుకంటే, తప్పుడు ప్రచారాలు చేసేటప్పుడు దాన్ని తిప్పికొట్టేందుకు అవసరముందనిచెప్పి తమరి ద్వారా ఈ ఇస్యూని చెప్పడం జరుగుతోంది.

అంతేకాక, 2016 నుంచి 2024 వరకు మేము సేకరించిన డేటా ప్రకారం, జాబ్స్‌లో మాదిగలకు 66,522 ఉద్యోగాలు వస్తే, మాలలకు కేవలం 48,388 ఉద్యోగాలు వచ్చాయి. 64,351

డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు మాదిగలకు వస్తే, కేవలం 41,413 మాలలకు రావడం జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బెనిఫిట్స్/నిధులు కూడా 10,776 మాదిగలకుంటే 3,759 మాలలకు రావడం జరిగింది. ఏమని చెప్తున్నామంటే, ఉద్యోగాలలో కూడా చాలామంది చూశారు. బ్యాక్‌లాగ్స్ ఉన్నాయంటే, ఎస్సీలలో తక్కువ మందికి ఉద్యోగాలు వచ్చినాయని బ్యాక్‌లాగ్స్ ఉండేవి అధ్యక్షా. కాబట్టి, మాలలు ఎక్కువ ఉద్యోగాలు తీసుకున్నారు, వారికి ఎక్కువ బెనిఫిట్స్ వచ్చినాయనిచెప్పి చెప్పిన దానిని, ఏదైతే మేథావులు అప్పుడు మాట్లాడారో, దానిగురించి అదంతా తప్పుడు ప్రచారమని చెప్పడం జరుగుతోంది.

ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు చాలా మంచి విషయం చెప్పారు. ఏమని చెప్పారు? మేము కూడా కట్టుబడి ఉన్నాము. మేము మొన్న చేసిన కులగణన ప్రకారం 18 శాతం ఏదైతే ఎస్సీ పాపులేషన్ ఉందో, దాని ప్రకారంగా చేస్తామని వారు చెప్పడం జరిగింది. మేము ఇంతకుముందు కూడా మాట్లాడినప్పుడు ఒక్కటే కోరాం అధ్యక్షా. తమిళనాడు, హర్యానా, పంజాబ్. ఇక్కడ కూడా కేటగిరైజేషన్ చేసినప్పుడు, అక్కడ రిజర్వేషన్స్ పెంచిన తరువాత అక్కడ కేటగిరైజేషన్ చేయడం జరిగింది. తమిళనాడులో 3% ఎక్స్‌ట్రా రిజర్వేషన్స్ ఇచ్చారు. హర్యానాలో కూడా 20% ఎక్కువ రిజర్వేషన్స్ ఇచ్చారు. పంజాబ్‌లో 25% రిజర్వేషన్స్ ఇచ్చారు.

కాబట్టి, ఈ సబ్-కేటగిరైజేషన్ వలన ఇంతకుముందు ఏదైతే, మాల-మాదిగ చిచ్చులున్నారో, ఇది పోవాలనుకుంటే, సబ్-కేటగిరైజేషన్ వలన పోవాలనుకుంటే ఈ చిచ్చులన్నీ కూడా పోవాలి అధ్యక్షా. సరైన డేటా తీసుకొని మనం ఇది చేస్తే, రేపు కోర్టులు కూడా మధ్యలో వచ్చేదుండదు. కానీ, ఫ్యూచర్‌లో ఏమవుతుందంటే, మాల మాదిగలు కూడా కలిసుంటారు, వారికి కూడా బెనిఫిట్ రావాలంటే డెఫినెట్లీ మీరు 18% రిజర్వేషన్లు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని మొన్న కూడా కోరడం జరిగింది. మళ్ళీ ఒకసారి మీరు దాన్ని తొందరగా తీసుకొస్తే బాగుంటుందని కోరుతున్నాను.

రేపు ఉప ముఖ్యమంత్రి గారు బడ్జెట్ పెడుతున్నారు. ఇంతకు ముందు కూడా నేను అప్పీల్ చేయడం జరిగింది. జనాభా ప్రకారం మాకు 18% బడ్జెట్‌లో పెట్టాలని మేము కోరుతున్నాం. ఈ బడ్జెట్ ద్వారానే ప్రత్యేకంగా..., ఒక లిడ్‌క్యాప్ కార్పొరేషన్ స్థాపించి, దానికి నిధులు , దాంతోపాటు మాల కార్పొరేషన్‌కి నిధులు, నేతగాని కార్పొరేషన్.., మీరు మొన్న మాటిచ్చారు. మీరు ఈ బడ్జెట్‌లో అనౌన్స్ చేస్తే చాలా బాగుంటుందని కోరుతున్నాను.

దాంతోబాటు, నా రిక్వెస్ట్ ఏంటంటే, మీరు బడ్జెట్ 18% పెట్టనప్పుడు దీంట్లో ప్రత్యేకంగా రూ. 100 కోట్లు కార్పస్ ఫండ్ పెట్టి, ఎస్సీ ఎంటర్‌ప్రెన్యూర్స్ బ్యాంకులకు లోన్ కావాలని వెళ్ళినప్పుడు, మీకు కొల్లేటరల్ లేదనిచెప్పి చాలాసార్లు వాళ్ళ లోన్లను బ్యాంకులు రిజెక్ట్ చేస్తున్నాయి. మీరు ఈ కార్పస్ ఫండ్ పెట్టి, దాన్ని కొల్లేటరల్ ఇచ్చి, వారికి లోన్స్ వచ్చే ఏర్పాటు చేయాలని నేను తమరిని కోరుతున్నాను.

అంతేకాక, ప్రభుత్వంలో రూ. 10 కోట్ల వరకు ఉన్న కాంట్రాక్టుల్లో సుమారు 18% నుండి 20% వరకు ఎస్సీ కాంట్రాక్టర్లకి ఈ కాంట్రాక్టులు ఇవ్వాలని నేను కోరుతున్నాను. ఇంకో విషయం , ప్రత్యేకంగా నామినేటెడ్ పోస్టుల్లో కూడా 15% ఎస్సీలకు ఇస్తే బాగుంటుంది. మీరు ఇంతకుముందు మొన్న మీటింగులో చెప్పారు. పాలిటిక్స్‌లో సబ్‌కేటగిరైజేషన్‌ను కేంద్రంలో కూడా చేయాల్సిన అవసరముంది. కేంద్రంలో కూడా 14 లక్షల పబ్లిక్ సెక్టార్ జాబ్స్ ఉన్నాయి. ఈ సుప్రీం కోర్టు డెసిషన్‌ను కేంద్రం అక్కడ పార్లమెంటులో కూడా పాస్ చేస్తే, అన్ని రాష్ట్రాల్లో కూడా వర్తిస్తుంది అధ్యక్షా. కాబట్టి, నేను అప్పీల్ చేస్తున్నాను.

ఎన్నికల ముందు మోడీ గారు ఇక్కడికి వచ్చినప్పుడు వారే ప్రత్యేకంగా మాటిచ్చారు. మేము ఎస్సీ వర్గీకరణ చేస్తామని వారు మాటివ్వడం జరిగింది. వారు చెప్పిన ప్రకారంగానే జడ్జ్‌మెంట్ కూడా అట్లనే వచ్చింది. నేను ఇంతకుముందు కూడా చెప్పాను. నాకనిపించింది, చంద్రచూడ్ గారు ఏదైతే జడ్జ్‌మెంట్ ఇచ్చారో, కోరేగావ్‌లో దళితులు పేష్వాల్స్ మీద అటాక్ చేయడం జరిగిందో, ఒక కక్షగా ఈ జడ్జ్‌మెంట్ కూడా... ఎందుకంటే జడ్జ్‌మెంట్ నేను చదివినప్పుడు, కేవలం ఎట్లా రిజర్వేషన్లిస్తే ఇన్‌ఎఫిషియన్సీ ఉంటుందని చెప్పి ఆ జడ్జ్‌మెంట్‌లో ఉంది అధ్యక్షా. ఎక్కడా కూడా అంబేద్కర్ గారు, ఈ కుల వివక్ష గురించి, ఎంత ఎస్సీలు నష్టపోయినారని చెప్పి ఎక్కడా కూడా జడ్జ్‌మెంట్‌లో లేదు. మేము ఇదే కోరుతున్నాం. సుప్రీమ్ కోర్టు

వారు జడ్జ్‌మెంట్ ఇచ్చినారు. ముఖ్యమంత్రి గారు ఎంపైరికల్ డేటా సరిగ్గా తీసుకొని చేస్తామని చెప్పి వారు చెప్తున్నారు. కానీ, ఫిగర్స్ కూడా మళ్ళీ ఒకసారి చూసుకోవాలి. ఎందుకంటే, ఈ డేటా సరిగ్గా లేకుండె.

మేము కూడా ముఖ్యమంత్రి గారికి అప్పీల్ చేశాం, మాకు కూడా షమీమ్ అక్తర్ గారి రిపోర్టు ఇస్తే, మేము కూడా చదువుకుంటాం. ఎందుకంటే, కొన్ని అపోహలున్నాయి. మాకు కూడా అర్థమవడం లేదు. నిజంగా ఏమి డేటా ఉంది? ఏమి తీసుకున్నారు? ఎట్ల చేస్తున్నారనిచెప్పి మాకు అపోహలున్నాయి. కాబట్టి, మాకు ఒక కాపీ ఇస్తే, నిన్న కూడా అడిగినప్పుడు ఇవ్వలేదు ముఖ్యమంత్రి గారూ మీరు చెప్పిన తరువాత కూడా. నేను సెక్రటరీ గారికి కూడా ఫోన్ చేశాను. శ్రీధర్‌గారు ఇక్కడనే ఉన్నారు. కానీ, రెస్పాన్స్ ఇవ్వలేదు. మాకు ఎందుకు రిపోర్టు ఇవ్వలేదో మాకు అర్థం కావడం లేదు. ఈరోజున్నా కొద్దిగా రిపోర్టు ఇస్తే బాగుంటుందని కోరుతూ, మళ్ళీ ఒకసారి అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కోరుతూ, ప్రత్యేకంగా రేపు బడ్జెట్ ప్రెజెంటేషన్‌లో 18% బడ్జెట్ ఎస్సీలకు కేటాయించాలి, ఈ కార్పొరేషన్‌లను కూడా అనౌన్స్ చేయాలని నేను కోరుతున్నాను. థ్యాంక్యూ.

2.10 మ. **శ్రీ సి.దామోదర రాజనరసింహ**:- అధ్యక్షా, గౌరవసభ్యులు డెడికేటెడ్ కమిషన్ బూసాని వెంకటేశ్వరరావుగారి రిపోర్ట్ అడిగారు. అందరు ఫ్లోర్ లీడర్స్‌కి ఇచ్చాము. గౌరవసభ్యులకు కూడా ఒక కాపీ అందిస్తాం.

శ్రీ కె.మాణిక్‌రావు (జహీరాబాద్):- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై నాకు మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. ఈ వర్గీకరణ అనేది ఎన్నో సంవత్సరాల కల. ఈరోజు ఈ రకంగా వర్గీకరణ చేయడం చాలా సంతోషం. అట్లాగే, ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీకూడా మద్దతు తెలుపుతా ఉన్నది. మాజీ ముఖ్యమంత్రిగారు ఉద్యమం సమయంలో కూడా దీనికి మద్దతు తెలుపడం జరిగింది. ఇది ఇంచుమించు 30 సంవత్సరాల కల. 1994 నుండి 2024 వరకు ఈ యొక్కపోరాటంలో భాగంగా ఎన్నో ఒడుదొడుకులు, ఎన్నో మలుపులు, ఎన్నో కమిషన్లు వేయడం జరిగింది. ఈ రోజు దానికి నాంది పలకడం సంతోషకరం. 2014లో ముఖ్యమంత్రిగారు ఉద్యమ సమయంలో ఏదైతే మాటిచ్చారో, దానిని మళ్ళీ ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత 29.11.2014లో ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీకి ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అంతేకాకుండా, అప్పుడు పదే పదే ఎన్నోసార్లు స్వయాన ముఖ్యమంత్రిగారు ఒక తీర్మాన కాపీని అప్పుడున్న ప్రధాన మంత్రికి కూడా ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఎస్సీ వర్గీకరణ అంశంలో భాగంగా అప్పుడున్న బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు కూడా వర్గీకరణ చేయాలని పోరాటం చేశారు. కానీ, అది ఎక్కడా కూడా ముందుకు సాగలేదు.

వర్గీకరణ అనేది మాదిగల న్యాయమైన డిమాండ్ అంటూ పలుమార్లు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. కేంద్రానికి కూడా పంపించడం జరిగింది. ఏదైతే ప్రతిష్టాత్మకంగా సుప్రీం కోర్టు తీర్పు రావడం చాలా సంతోషం. ఇన్ని సంవత్సరాల తరువాత ఈ తీర్పు వలన ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తామని, దానిని అమలవుతున్న దానికిసంతోషం. ముఖ్యమంత్రిగారికి, సబ్‌కమిటీ ఛైర్మన్‌గారికి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గారికి నా చిన్న విన్నపం, ఏదైతే వర్గీకరణ చేస్తున్నారో, చట్టం అయిన తరువాతనే ఈ రిక్రూట్‌మెంట్‌గానీ, జాబులు వంటివి ఇవ్వవలసిందిగా కోరుతా ఉన్నాను. అలాగే, ఏదైతే చట్టం ముఖ్యమంత్రిగారు చేశారో, చాలా సంతోషం. అదే విధంగా, 2011 సెన్సస్ ప్రకారం, మాదిగల జనాభా ఇంచుమించు 32,33,642 ఉంది. నా యొక్క చిన్న విన్నపం ముఖ్యమంత్రిగారు గానీ, సబ్ కమిటీ ఛైర్మన్‌గానీ, సబ్ కమిటీ వైస్ ఛైర్మన్‌గానీ, గ్రూప్-2లో 9 శాతం అన్నారు, కొంచెం అవకాశముంటే దానికి పెంచి, ఎందుకంటే, ఈ సమస్య పుట్టిందే మాదిగలతో కాబట్టి, ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించి, అందరికీ మేలు జరిగేట్లు చేసి, కొంచెం పెంచితే బాగుంటుందని తెలియజేస్తూ, ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్):-అధ్యక్షా, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ బిల్లుపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా హృదయపూర్వకమైన ధన్యవాదాలు. రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం, ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నది. దీనికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులందరి పక్షాన హృదయపూర్వకంగా

అభినందనలు తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారు గత 30 సంవత్సరాలుగా షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు సంబంధించి జరుగుతున్న ఉద్యమానికి మద్దతివ్వడమే కాకుండా, సుప్రీం కోర్టు తీర్పు వెల్లువడిన మరుక్షణం నుండే ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్గీకరణ అమలు చేయాలనే చిత్తశుద్ధితో, నిబద్ధతతో వారు పని చేస్తున్నారు. వారి సంకల్పానికి కూడా నేనీ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ఈ నిర్ణయం, దేశానికే ఆదర్శం కాబోతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు సంబంధించి సీయం రేవంత్ రెడ్డిగారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడని చెప్పడంలో నాకెలాంటి సందేహం లేదు. నేనీ సందర్భంగా బీజేపీ మిత్రులందరికీ ఒక చిన్న సూచన చేయాలనుకుంటున్నాను. సుప్రీం కోర్టు ముందుకు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ అంశం వచ్చినప్పుడు, గౌరవనీయులు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు కూడా Government of India తరఫున షెడ్యూల్డ్‌కులాల వర్గీకరణకు అనుకూలంగా అఫిడవిట్ వేయించారు. అదే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు అనుకూలంగా అఫిడవిట్ ఫైల్ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు అనుకూలంగా అఫిడవిట్‌లు ఫైల్ చేయడం వలన సుప్రీం కోర్టు కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడానికి మార్గం సుగమమైంది. సెంట్రల్ సర్వీసెస్‌లో కూడా షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కూడా సుప్రీం కోర్టు తీర్పును అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని నేనీ సందర్భంగా బీజేపీ పార్టీని కోరుతున్నాను. ఒక అపెక్స్ కోర్ట్ 7 Judges Constitutional Bench ఒక తీర్పు ఇచ్చిన తరువాత that becomes a Law of the land. కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు కానీ తూచా తప్పకుండా సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయవలసిన బాధ్యత ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం ఒకడుగు ముందుకు వేసి, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను సుప్రీం కోర్టు తీర్పుకులోబడి అమలు చేస్తున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం కూడా సెంట్రల్ సర్వీసెస్‌లో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ అమలు చేసే ప్రక్రియను చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ మేరకు ఆదేశాలు ఇవ్వాలని చెప్పి మీ ద్వారా నేను భారతీయ జనతా పార్టీ మిత్రులను కోరుతున్నాను.

చాలా మంది చాలా విషయాలు ప్రస్తావించారు, judgmentsని కూడా ప్రస్తావించారు. కానీ, సుప్రీం కోర్టులో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు సంబంధించిన ఆర్గుమెంట్స్ జరుగుతున్నప్పుడు, అక్కడ కూర్చున్న న్యాయమూర్తులు గానీ, ఆర్గుమెంట్స్‌లో పాల్గొన్న న్యాయవాదులు కానీ అన్ని రకాలైన judgmentsను న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. చట్టాలు కావచ్చు, రాజ్యాంగంలో ఉన్న నిబంధనలు కావచ్చు, షెడ్యూల్డ్ కులాల పరిరక్షణకు సంబంధించిన అంశాలు కావచ్చు, ఆర్టికల్స్ కావచ్చు, అన్నింటినీ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అవన్నీ విన్న తరువాతనే, అవన్నీ పరిగణనలోకి తీసుకున్న తరువాతనే సుప్రీంకోర్టు ఈ చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. సుప్రీం కోర్టులో ఉన్న న్యాయమూర్తుల కంటే మనం గొప్ప న్యాయకోవిదులం కాము.

2.20 మ. కాన్‌స్టిట్యూషనల్ బెంచ్ అది. Seven Judges Bench అంటే, it is a Constitutional Bench. ఆ బెంచ్ ఇచ్చిన తీర్పును కూడా మనం సభల్లో చర్చించడం అంటే అది సరైనది కాదు అని నా ఉద్దేశ్యం. అది మనందరికీ కూడా శిరోధార్యం. దానిలో ఏదో లొసుగులు వెతకడానికి ప్రయత్నం చేయడం సరైనది కాదు. మనం అంత న్యాయ నిపుణులం కాము. అంత గొప్ప మేధావులం కూడా మనం కాదని నేనీ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మరొక మారు చెప్పాలంటే డా. బి.ఆర్.అంబేద్కర్ గారు షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు బేసింగ్ ఆన్ సోషల్ బ్యాక్‌వార్డ్‌నెస్ ఆ రిజర్వేషన్లు కల్పించారో, ఆ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందరికీ సమపాళ్లలో అందినపుడే, అందరు కూడా సరైన పద్ధతిలో ఎదగడానికి అవకాశం ఉంటుందని వారు చెప్పారు. ఒక్క మాటలో చెప్పాలంటే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ అనేది డా బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తికి అనుగుణంగా ఉందని చెప్పడంలో నాకెలాంటి సందేహం లేదు.

ఒక మాటలో చెప్పాలి అంటే ఈనాటి ఈ వర్గీకరణ అన్ని సామాజిక, న్యాయ, రాజ్యాంగ సూత్రాలకు లోబడి జరుగుతున్నది. దీనిపై ఎవరికి ఏ రకమైన అనుమానం ఉండాల్సిన అవసరం లేదు. అన్ని ప్రభుత్వాలు.. గతంలో ఉన్న తెలుగుదేశం, ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ తర్వాత వచ్చిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మళ్ళీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. అన్ని ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా సంఘాలు, ఒక్కమాటలో చెప్పాలంటే దండోరా ఉద్యమానికి, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు సమాజం మొత్తం మద్దతు ఉన్నది, ఆమోదం ఉన్నదని చెప్పడంలో నాకెలాంటి సందేహం లేదు.

అధ్యక్షా, దానితోపాటుగా అనేక కమిషన్ల గురించి మాట్లాడుతున్నాం. మీకు తెలియంది కాదు. లోకూర్ కమిటీ రిపోర్టులో ఏముంది? రామచంద్రరాజు కమిషన్ రిపోర్టులో ఏముంది? ఉషామెహ్రా కమిషన్ రిపోర్టులో ఎముంది? సెవెన్ జెడ్జెస్ కానిస్టూషనల్ బెంచ్ తీర్పు ఏ రకంగా ఉంది? మొన్నటికి మొన్న జస్టిస్ షమీమ్ అక్తర్ గారిచ్చిన కమిషన్ రిపోర్టు ఏ రకంగా ఉంది? దాదాపు ఇప్పుడు నేను పేర్కొన్న అన్ని రిపోర్టులు, అన్ని కమిషన్ల రిపోర్టు, సుప్రీంకోర్టు తీర్పు అన్ని కూడా షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు అనుకూలంగా ఉన్నప్పుడు ఇంక దీని గురించి మాట్లాడుకోవడం, చర్చోపచర్చలు చేయడం, దీన్ని కాలయాపన చేసే ప్రయత్నం చేయడం అంటే ఇది ఒక రకంగా మాదిగలకు, మాదిగ ఉప కులాలకు మొత్తం దళిత జాతికి అన్యాయం చేసినట్లుగానే భావించవలసి వస్తదని నేనీ సందర్భంగా సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలను పరిగణన లోనికి తీసుకుని షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను ఎ,బి,సి మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసింది. ఈ మూడు గ్రూపుల వర్గీకరణను కూడా మేము సమర్థిస్తూ సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్‌లో పొందుపరచిన క్రీమీలేయర్ అంశాన్ని కేబినెట్ ఆమోదించకపోవడాన్ని మేము స్వాగతిస్తున్నాము.

దానితోపాటుగా ఒక విజ్ఞప్తి మాత్రం చేయాలనుకుంటున్నాను. వాస్తవంగా ఈరోజు రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల జనాభా 17.05 శాతంగా ఉంది. రేపటి రోజున అది 18 శాతం కూడా కావచ్చు. నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని మీద్వారా అభ్యర్థిస్తున్నాను. మీరు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చేసి ఒక అడుగు ముందుకు వేసి దళితుల జీవితాలలో కొత్త వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నారు. దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారు. రేపు జనాభా ప్రాతిపదికన షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్‌ని 18 శాతానికి పెంచి దేశానికి ఆదర్శంగా మన ప్రభుత్వం, మన రేవంత్ రెడ్డి గారు నిలబడాలని నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

దళితులందరం కూడా రేవంత్ రెడ్డిగారి వెనుక ఉన్నాం. కాంగ్రెస్ పార్టీ వెనుక ఉన్నాం. చాలా రోజుల తర్వాత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఈరోజు కల సాకారం కాబోతున్నది. 1994వ సంవత్సరంలో ఈ ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమం ప్రారంభమైన రోజున నేనీ శాసనసభలో మంత్రిగా ఉన్నాను. అదేవిధంగా ఇవ్వాళ దీనికి చట్టబద్ధత కల్పించే రోజున కూడా నేనీ శాసనసభలో ఉన్నాను. 30 సంవత్సరాల ఈ సుదీర్ఘ దండోరా ఉద్యమంలో, ఎం.ఆర్.పి.ఎస్ ఉద్యమంలో నేనొక కార్యకర్తగా పనిచేశాను. ఒక నాయకునిగా పనిచేశాను. అన్ని రకాల ఉద్యమాలకీ నేను సహకారాన్ని అందించాను. ఇన్ని రోజుల తరువాత, అనేక మంది బిడ్డలు ప్రాణాలు కోల్పోయిన తర్వాత, అనేక మంది అనేక రకాలుగా నష్టపోయిన తర్వాత ఈరోజు షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు ఒక పరిష్కారం లభించడం, అది చట్ట రూపం దాల్చబోవడం చాలా సంతోషం.

ఈ కార్యక్రమాన్ని, ఇంత చక్కటి నిర్ణయాన్ని, ఇంతటి విప్లవాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వర్గీకరణ చేపట్టే విధంగా ముందడుగు వేస్తున్నందుకు వారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, అదే పద్ధతిలో రేపటి బడ్జెట్‌లో కూడా 18 శాతం దళితుల యొక్క జనాభాను పరిగణన లోనికి తీసుకుని దానికి అనుగుణంగా బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని మీద్వారా అభ్యర్థిస్తూ, నాకీ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాయల్ శంకర్(ఆదిలాబాద్):- ధన్యవాదాలు అధ్యక్షా. ఎస్.సి వర్గీకరణ బిల్లులో నాకు మాట్లాడే అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఈ కల సాకారానికి

పూర్తిగా సహకరించినటువంటి దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి ఈ శాసనసభ నుంచి ప్రత్యేకంగా ధన్యవాదాలు.

అధ్యక్షా, ఎన్నో సంవత్సరాల పోరాటం తరువాత ఈనాటి కల సాకారం అయింది. తేది. 05.10.2004 నాడు, ఆరోజు సుప్రీంకోర్టులో వచ్చినటువంటి జడ్జ్‌మెంట్ తర్వాత ఒక ఆందోళనకరమైన వాతావరణంలో ఉండే. మళ్ళీ మాకు అవకాశం రాదేమో, సుప్రీంకోర్టులో మా కేసు కొట్టేయబడింది, ఒక రకమైనటువంటి ఆందోళనలో ఉన్న ఆ పరిస్థితులలో దాదాపు 19 సంవత్సరాల న్యాయపోరాటం తరువాత ఈ సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది.

అధ్యక్షా, ఉద్యమం బలం తగ్గాక ఆ ఉద్యమంలో న్యాయమైన కోరికలు ఉంటే అన్ని రాజకీయ పార్టీలకు తప్పనిసరిగా మద్ధతు ఇవ్వాల్సి వస్తుంది. ఈదేశంలో మన రాష్ట్రంలో ఆ రకమైన ఉద్యమాలు రెండు జరిగాయి. ఒకటి ఎం.ఆర్.పి.ఎస్ ఉద్యమం ఇంకొకటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమం. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అటు, ఇటు ఉన్నటువంటి రాజకీయ పార్టీలు కూడా ఉద్యమ ఒత్తిడి కావచ్చు, ఆ ఉద్యమంలో ఉన్నటువంటి న్యాయమైన ఆకాంక్ష కావచ్చు, దాన్ని చూసిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు ఆ ఉద్యమానికి మద్ధతు ఇచ్చాయి. అదేరకంగా ఈ వర్గీకరణ విషయంలో కూడా అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్ధతు ప్రకటించాయి.

అధ్యక్షా, ఈ సందర్భంగా అవునన్నా, కాదన్నా మంద కృష్ణ మాదిగ గారి పోరాటం గురించి రెండు నిమిషాలు మాట్లాడుకోవాలి. ఎన్ని రాజకీయ పార్టీలు ప్రలోభాలు పెట్టే ప్రయత్నం చేసినా, పదవుల ఆశ చూపినా ఏ రోజూ, ఏ రాజకీయ పార్టీకి కూడా తలవంచకుండా ఆయన చేసిన పోరాట ఫలితం, ఆయన పటిమను ప్రతి ఒక్కరూ కూడా కొంత చర్చ చేయాల్సిన అవసరముంది.

2.30 మ. అధ్యక్షా, ఇది నిన్న, మొన్నటిది కాదు. మొట్టమొదటగా 1983లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు ఆరోజు మొదటగా ఈ విషయం మీద మాట్లాడినప్పుడు చాలామంది అవహేళన చేసే విధంగా మాట్లాడారు. కాని వెంకయ్యనాయుడు గారు ఒక మాట చెప్పారు. ఎప్పుడూ ఒకే తీరు ఉండదు, మంచి రోజులొస్తాయి, వాస్తవాలు గ్రహించే రోజులొస్తాయని ఆరోజు వారు చెప్పడం జరిగింది. బంగారు లక్ష్మణ్‌గారు, భారతీయ జనతా పార్టీ నాయకులు, వారు ఈరోజున ఉంటే చాలా సంతోషపడేవారు. సుప్రీం కోర్టులో పోరాటం ఒక పక్కన జరిగితే, మరో పక్క ఈ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీగారు MRPS ఉద్యమాన్ని గుర్తించి వాస్తవికంగా వాళ్లకు ఉన్న ఇబ్బందులను కూడా అర్థం చేసుకుని ఒక సామాజిక కుల సమావేశానికి దేశ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీగారు హాజరై మీకు నేను అండగా ఉన్నా, ఈ దేశంలో ఏ వర్గానికి అన్యాయం జరిగినా, అండగా ఉంటామనే విధంగా గొప్ప సంకేతమిచ్చారు. వారికి ఈ తెలంగాణ శాసన సభ నుండి అనేకమంది కాంగ్రెస్ సభ్యులు మాట్లాడారు. సంతోషం. మన పార్టీ ఒక విషయం మీద సమర్థతో లేదా అనుకూలంగా మంచి పనులు చేస్తున్నప్పుడు పార్టీ ప్రస్తావన లేదా మన నాయకుల ప్రస్తావన కూడా తీసుకురావాలి. ఈ శాసనసభ నాలుగుసార్లు ఈ బిల్లు మీద ఏకగ్రీవ తీర్మానం చేసింది.

సహజంగా శాసన సభలో ఎన్నో తీర్మానాలు జరుగుతాయి. కాని ఈ శాసన సభలో నాలుగు సార్లు తీర్మానం జరిగినప్పుడు అది 2004 నుండి ఈ రోజు వరకు, ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా వ్యతిరేకించలేదు. ఏ ఒక్క సభ్యుడు కూడా వ్యతిరేకించలేదు. బహుశా ఇటువంటి బిల్లులు అరుదుగా శాసన సభలో కనిపిస్తాయేమోనని నాకు అనిపిస్తుంది. కోర్టులల్లో ఎప్పుడైనాగాని అది రాష్ట్ర ప్రభుత్వం కావచ్చు లేదా కేంద్ర ప్రభుత్వం కావచ్చు. ఉన్నటువంటి వాస్తవాలను, ఆయా వర్గాలకు సంబంధించినటువంటి నష్టాలను సరి అయిన రీతిలో, ఆధారాలతో సహా అఫిడవిట్లు సమర్పిస్తేనే న్యాయంగా రావలసిన తీర్పులు వచ్చేటటువంటి అవకాశం ఉంటుంది. దానికి సుప్రీం కోర్టులో, భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వం వేసినటువంటి అఫిడవిట్టే దీనికి సంబంధించిన తీర్పు రావడానికి ఉదాహరణ.

చాలామందికి కొన్ని అపోహలున్నాయి. వీటిని మనం దూరం చేయవలసిన అవసరం ఉంది. ఆయా వర్గాలలో ఈ వర్గీకరణ జరిగిన తరువాత, A,B,C,D లుగా వర్గీకరించాలని పోరాటాలు చేశారు. చివరికి సుప్రీం కోర్టులో వాదనలు జరిగినప్పుడు A,B,C,D లుగా వర్గీకరించాలని వాదనలు జరిగినాయి. కాని ప్రభుత్వం ఇక్కడ చేసిన ఒక విషయం

ఏమిటంటే 1,2, 3 గ్రూపులుగా విభజించింది. ఈ 1,2,3లుగా విభజించినటువంటి ఆయా సామాజిక వర్గాలలో కొన్ని విషయాల్లో సవరించమని అనేక సందర్భాలలో కొన్ని వినతిపత్రాలు కూడా వచ్చినాయి. ఆ వినతి పత్రాలు వచ్చినటువంటి కారణంగా కమిషన్ గడువును కూడా ఒక నెల పొడిగించారు. కమిషన్ గడువును పొడిగించిన తరువాత ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన మంద కృష్ణ మాదిగగారు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి, కొన్ని మార్పులను గురించి వినతి పత్రం ఇచ్చారు. సబ్ కమిటీ ఛైర్మన్ అయినటువంటి ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారికి కూడా వినతి పత్రం ఇచ్చారు. కమిషన్ ఛైర్మన్ గారికి కూడా వినతి పత్రం ఇచ్చారు. కమిషన్ గడువు నెల పెంచిన తరువాత, ఆ యొక్క కమిషన్ ఏమి నివేదిక ఇచ్చిందో, రెండవ సారి అనేది సభలో ఉన్న సభ్యులందరికీ, అదే విధంగా పోరాటం చేసినటువంటి ఆ నాయకులకు, ఆయా వర్గాలకు, ఆందోళన వ్యక్తం చేస్తున్న వాళ్లందరితో కూడా ఒక సమావేశం ఏర్పాటుచేసి, కమిషన్ గడువు నెల పెంచిన తరువాత ఈ రకమైనటువంటి నివేదికను ఇచ్చింది, దీని మీద మీ అభిప్రాయం చెప్పమని అడిగితే కొంత బాగుంటుండె అధ్యక్షా. ఆ విషయంలో ప్రభుత్వం కొంత దృష్టి పెడితే బాగుండేది అధ్యక్షా. ఇది వాళ్లందరి కోరిక. సహజంగా బీసీల్లో A,B,C, లు ఉన్నాయి. కాని ఈ వర్గీకరణలో గ్రూప్ వన్, గ్రూప్ టు, గ్రూప్ త్రీ అనే అంశాన్ని మనం తెరమీదకు తీసుకువచ్చాం. సుప్రీం కోర్టులో వాదనలు కూడా A,B,C, లు గానే జరిగాయి. వాదనలు A,B,C, లుగానే జరిగాయి కాబట్టి ఆయా వర్గాలకు సంబంధించి నాయకులు వినతి పత్రాలు ఏమని ఇచ్చారంటే మాకు ఈ గ్రూపు 1,2,3 అని కాకుండా A,B,C లుగా ఉంటేనే బాగుంటుంది, రేపు సెలెక్షన్‌లో, రోస్టర్ పాయింట్లలో A,B,C కి బదులు, 1,2,3 అని పెడితే అధికారులు కొంత తప్పు చేసే అవకాశముంటది కాబట్టి దాన్ని గ్రూప్ 1,2,3 లు కాకుండా, సుప్రీం కోర్టు తీర్పుకి అనుగుణంగా A,B,C లుగానే సవరించాలని ఆ ఉద్యమానికి నాయకత్వం వహించినటువంటి చాలామంది వినతి పత్రాలు ఇచ్చారు. ఆ విషయాన్ని, వాళ్ల ఆలోచనా విధానాన్ని ప్రభుత్వానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నాను.

సహజంగా ఏదైనా పనిచేసేటప్పుడు కొంత అటు, ఇటు ఉంటది. నూటికి నూరు శాతం అందరినీ సంతృప్తి పరచలేం. అది ఎవరైనా కావచ్చు. కాని వర్గీకరణ జరిగినటువంటి ఈ మూడు గ్రూపులల్లో ఉన్నటువంటి వాళ్లు దాదాపు ఒక వంద విజ్ఞాపన పత్రాలు ఇచ్చారు. గ్రూప్ వన్‌లో ఉన్నవాళ్లు, గ్రూప్ టూ లో ఉన్న వాళ్లు, గ్రూప్ త్రీ లో ఉన్న వాళ్లు కూడా కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మరి అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నప్పుడు ఆయా వర్గాలను, దీని కంటే ముందు ఒకసారి ప్రభుత్వం పిలిచి వారికి ఉన్నటువంటి అభ్యంతరాల మీద చర్చించితే బాగుంటుంది అధ్యక్షా. ఈ వర్గీకరణ ద్వారా అందరికీ న్యాయం జరగాలనే ఆలోచనతోనే ముందుకు సాగింది. ఇది వ్యక్తిగతంగా నేను చెబుతున్న విషయం కాదు. గ్రూప్ వన్‌లో ఉన్నటువంటి అత్యంత వెనుకబడిన వాళ్లు అని అందులో మెన్షన్ చేశారు. వాళ్లు ఏమంటున్నారంటే అంతకుముందు మెరుగైన ఫలితాలు పొందిన వాళ్లని అత్యంత వెనుకబడిన వాళ్లతో కలపడం వలన గ్రూప్ వన్‌లో ఉన్న వాళ్లు మళ్లీ మాకు అన్యాయం జరుగుతదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అదే విధంగా రెండవ గ్రూప్. మధ్యస్తంగా లబ్ధిపొందినటువంటి షెడ్యూల్డ్ కులాలు 18. వీళ్ల వాదన అధ్యక్షా, మా వెనుకబాటుతనం చూడలేదు, మా జనాభా చూడలేదు, ఆ విషయాల మీద దృష్టి పెట్టాలి. దీనిలో జరిగిందేంటి? అత్యంత వెనుకబడిన వాళ్లకు 1,71,620 జనాభా ఉంటే, వాళ్లకు ఒక శాతం ఇచ్చారు. మరి అదే విధంగా మెరుగైన ప్రయోజనాలు పొందిన వాళ్లకు 3,54,000 మంది ఉంటే, వాళ్లకు ఒక శాతం ఇచ్చారు. మధ్యస్తంగా వెనుకబడిన వాళ్లను మూడు గ్రూపులుగా విభజించి, వాళ్లని సరాసరి మూడు లక్షల మంది అనుకున్నా కూడా, వారికి 12 శాతం వస్తుంది. ఈ విషయం మీద ప్రభుత్వం మాతో చర్చ చేస్తే బాగుండేదని వాళ్ల వాదన. కాని మనం ఇస్తున్నది ఈ రోజు 9 శాతం కాబట్టి, మాకు సంతృప్తిగా లేదు అనే విధంగా గ్రూప్ వన్‌లో MRPS కి సంబంధించిన వాళ్లు కావచ్చు, మిగతా వాళ్లు కావచ్చు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. వాళ్లతోని కొంత చర్చిస్తే బాగుంటుందని నా ఆలోచన అధ్యక్షా. అలాగే వర్గీకరణ అయిపోతే అంతా జరిగిపోలే అధ్యక్షా. ఆర్థికంగా కూడా వాళ్లంతా బలపడాలి. కేవలం కాగితాలు వాళ్ల చేతుల్లో పెడితే, వాళ్ల జీవితాల్లో మార్పు రాదు.

2.40 మ. ఈ సమాజంలో ఇప్పుడు ఏం చెయ్యాలన్నా ఆర్థిక విషయాలతో ముడిపడి ఉన్నాయి. చర్చ వర్గీకరణకు సంబంధించినదైనప్పటికీ రిలేటడ్ సబ్జెక్ట్ కాబట్టి చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల విషయానికి వస్తే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడైనా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతైనా ప్రభుత్వాలు ఏమైనా రావచ్చు, ముఖ్యమంత్రులు ఎవరైనా ఉండొచ్చు, చట్టాలు తయారు చేసిన తరువాత ఆ చట్టంలో పొందుపరిచినట్లుగానే తప్పు చేసిన వారికి శిక్షలు కూడా ఆ రకంగానే ఖరారు కావాలి, లేదంటే చట్టాలకు విలువ ఉండదు. సబ్ ప్లాన్ నిధులకు సంబంధించి చట్టాలు తయారు చేసేటప్పుడు కేటాయించిన నిధులు సరైన సమయంలో ఖర్చు చేయకపోతే సంబంధిత అధికారుల మీద కూడా చర్యలు చేపడతామనే విధంగా చాలా స్పష్టంగా, ఎంతో గొప్పగా పొందుపరిచారు. వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు కానీ, వందల కోట్లు కూడా ఖర్చు పెట్టకుండా, క్యారీ ఫార్వార్డ్ అంటారు. వేల కోట్ల రూపాయలు కేటాయించి వందల కోట్లు కూడా ఖర్చు కాకపోతే, ఆ సామాజిక వర్గాలు ఏ విధంగా బాగుపడతాయి అన్న విషయం గురించి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆలోచించవలసిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా దీనిలో ఇంకొక విచిత్రం ఏమిటంటే వాళ్ల వ్యక్తిగత అభివృద్ధికోసం ఉపయోగించవలసిన కొన్ని నిధులను ఒక గ్రామం నుండి ఇంకో గ్రామానికి సి.సి. రోడ్లు, లింక్డ్ రోడ్లు వేసి, వీటిని ఎస్సీ కంపోనెంట్‌లో నిధులు ఇస్తున్నట్లు మంజూరులొస్తున్నాయి. అంటే కేవలం ఎస్సీలు మాత్రమే ఆ రోడ్డు మీద ప్రయాణం చేస్తారా? ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ విషయంపై దృష్టి పెట్టాలని అదే విధంగా వాళ్ల మధ్యనున్న కొన్ని అపోహలను తొలగించే బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకోవాలన్న వాస్తవాన్ని తెలియజేస్తున్నాను అధ్యక్షా. మాకు అన్యాయం జరుగుతున్నదని కొన్ని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పుడు ప్రభుత్వంలోని పెద్దలు నిర్ణయం తీసుకుంటున్న సందర్భంలో, వారందరికీ జరుగుతున్నటువంటి వాస్తవ విషయాలను ఎప్పటికప్పుడు చర్చ చేసే విధంగా ప్రయత్నం చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత.., ఎందుకు ఈ మాట చెప్పే ప్రయత్నం చేస్తున్నానంటే వర్గీకరణలో వారి కోరికలేమిటి? ప్రభుత్వ ఉద్యోగాలలో మా వాటా మాకు వస్తుందని, ఆ రకమైన వాటా రావాలన్న ఆలోచనతో వాళ్లంతా కేసులు, పోరాటాలు, రకరకాల వ్యవహారాలు జరిగాయి. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత ఆరోజు ఆఘమేఘాల మీద ఒక ప్రక్క ఈపార్టీ, మరొక ప్రక్క ఆ పార్టీ మేము చేశామంటే మేము చేశామని, మా వల్ల వచ్చిందంటే మా వల్లే అని అనడం నేను చూసాను. అందరి వల్ల వచ్చింది సంతోషం.

కానీ, సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ, ఇంతకు ముందు ఇచ్చిన నోటిఫికేషన్లను ఈ తీర్పుతోనే భర్తీ చేస్తామని ప్రభుత్వం తరఫున ఒక మాట చెప్పారు. నేను ఈ మాట ఎందుకు గుర్తు చేసే ప్రయత్నం చేస్తున్నానంటే పెడతామంటే ఆశ ఉంటది, ఆశ చూపిన తరువాత పెట్టకుంటే బాధ అనిపిస్తుంది. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటన విన్న తరువాత ఆయా వర్గాలలో చాలా గొప్ప ఆనందకరమైన వాతావరణంలో వాళ్లు ఉన్నారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లలో కూడా మాకు రావలసిన వాటా మాకు వస్తుందని అంతా అనుకున్నారు. సరే మిగిలిన నోటిఫికేషన్లు ఎందుకు అమలు చేయలేదు? దానికి గల కారణాలు ఏం ఉన్నాయో నాకు తెల్వదు గానీ, ఆ యొక్క నోటిఫికేషన్లలలో కూడా ఈ సుప్రీంకోర్టు తీర్పుకు ఆధారంగా వాళ్లకి న్యాయం జరిగి ఉంటే ఇంకా బాగుండేదని నా యొక్క అభిప్రాయం.

ఈ సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ముందుకు పోతున్న తరుణంలో, దీనిలో బీజేపి వారి పాత్ర ఎంత ఉందన్న విషయం గురించి ఇక్కడున్నటువంటి సభ్యులందరికీ తెలుసు. సహజంగా పదే పదే కాంగ్రెస్ నాయకులు వాళ్ల నాయకుల పేర్లు ప్రస్తావించడం, వాళ్ల ప్రభుత్వాలు మంచి గురించి చేస్తున్నప్పుడు చెప్పకోవాలి, తప్పులేదని నేననుకున్నాను. అదే రకంగా ఈబిల్లులో ఈ గొప్ప కల సాకారం కావడానికి కారణమైన మిగిలిన వారి గురించి కూడా కొంత చెబితే బాగుంటుంది. 2004 -2014 వరకు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఈరోజు నరేంద్రమోదీగారు దేశ ప్రధానమంత్రి వారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేయడం జరిగినట్లుగా, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ రకమైన అఫిడవిట్‌ను వేయవలసింది. సరే ఏ కారణం చేతనో వెయ్యలేదు, తీర్పు అనుకూలంగా రాలేదు సరే జరిగిపోయింది ఏదో జరిగిపోయింది. కానీ, ఇంత గొప్ప కల సాకారం కావడానికి అంత గొప్పగా ఈ బిల్లుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీగారి గురించి మిగతా సభ్యులు మాట్లాడితే బాగుంటుందని నాకు అనిపించింది.

అదే విధంగా రాష్ట్రమా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు, బండి సంజయ్ గారు, డా. లక్ష్మణ్ గార్లు .. మంద కృష్ణ మాదిగ గారు ఏ రిప్రజెంటేషన్ ఇచ్చినా ఎప్పటికప్పుడు దానిని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీగారి దృష్టికి తీసుకువెళ్లే విధంగా అనుసంధానం చేస్తూ, ఈ బిల్లు విషయంలో ఏ రకమైన పాత్ర వహించారో మీకందరికీ తెలుసన్న విషయాన్ని తెలియజేస్తూ, భారతీయ జనతా పార్టీ మరొక్కసారి ఈ బిల్లుకు పూర్తిగా సంపూర్ణ మద్ధతును ప్రకటిస్తుందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

SRI MOHAMMED MAJID HUSSAIN (NAMPALLY):- Hon'ble Speaker Sir, I take the opportunity to speak on 'The Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025'. Though the genesis of this issue dates back to the mid 1980s, it was in 1994 that the demand was raised for the first time in the United Andhra Pradesh. However, there was no progress and the issue remained alive after the bifurcation of Andhra Pradesh and formation of the Telangana State in June 2014. Despite attempts by both Andhra Pradesh and Telangana Governments to seek Central intervention in enacting a law for categorization of SC reservation in both the States over the last one decade, no progress could be made due to the Supreme Court verdict on the issue.

Hon'ble Speaker Sir, things began to change when the Supreme Court in August 2024 delivered its judgement in Civil Appeal No. 2317/ 2011 in the case of State of Punjab and Others vs. Davinder Singh and Others on sub-classification of SCs paving the way for the implementation of sub-categorization of the SC reservation across the country.

As pointed out by the Hon'ble Chief Minister Sri Revanth Reddy saheb, the Telangana Government promptly appointed a Cabinet Sub-Committee chaired by Janab Uttam Kumar Reddy saheb to make recommendation on the way forward in the matter. Subsequently, in October, 2024, the Government appointed a One Man Commission headed by Justice Shameem Akther to make its recommendations on the implementation of categorization / sub-classification of SCs into different Groups.

The Commission submitted its report on 3rd February, 2025. The Commission made 4 major recommendations including categorization of SC Groups into 3 Groups namely Group I, Group II and Group III. The Commission recommended inclusion of 15 SC communities with SC population of 3.29% in Group I with 1% reservation, 18 SC communities with SC population of 62.75% in Group II with 9% reservation and 26 SC communities with SC population of 33.96% in Group III with 5% reservation. The total quantum of reservation has reached 15% for the 59 SC communities in the State. The Commission relied on the SC population data from the 2011 Census though it was expected that the data would be called from the caste survey taken up by the Telangana Government.

I may recall that the Congress Party in its Chevella SC & ST Declaration had promised to implement SC categorization and to raise the quantum of reservation to 18% for the Scheduled Castes proportionate to their share in the State population. The Chevella Declaration has promised that the categorization will be implemented in categories A,B,C and D.

However, the State Government promptly accepted 3 of the 4 major recommendations of Justice Shameem Akther Commission including reservation ceiling of 15% and classification of sub castes into 3 Groups. I may recall that the Congress has promised 18% reservation and a four-way categorization in its Party Manifesto. It will be worthwhile to rely on the data from the caste survey and to rework the classification into 4 categories before implementing the reservation for SCs and sub categories.

In this back drop, I would request the Government to introduce an Official Amendment to 'The Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025' for raising the quantum of reservation to 18% and for reorganizing these reservations into 4 Groups and appropriating 18% among these 4 Groups instead of 15% among the 3 Groups.

Hon'ble Speaker Sir, once again on behalf of the MIM Party I support 'The Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025' and urge the Government to bring in the Official Amendment before the passage of the Bill. I would request the Hon'ble Chief Minister saheb to spell out the time frame as well for implementing the SC Categorization for the State. I thank the Hon'ble Speaker Sir for giving me this opportunity. Thank you Sir.

2.50 మ. | శ్రీ కూనంనేని సాంబశివ రావు (కొత్తగూడెం):- ధన్యవాదాలు అధ్యక్షా. దాదాపు నాలుగు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన పోరాటానికి అంతిమంగా శుభం కార్డు పడటం జరిగింది. ఈ వర్గీకరణకు సంబంధించి అనేక విషయాల గురించి ఇంతకుముందు అనేక మంది పెద్దలు చెప్పడం జరిగింది. బహుశా భారతదేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత తీసుకురావడంలో మనది నాలుగవ రాష్ట్రం. సుప్రీంకోర్టిచ్చిన తీర్పు నేపథ్యంలోనే ఫిబ్రవరి 4న మన అసెంబ్లీలో దీనికి సంబంధించిన నివేదిక ప్రవేశపెట్టడం, చట్టబద్ధత చేయడమనేది సంతోషంగా భావిస్తూ, ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నాను.

ఈ సందర్భంగా కొన్ని అపోహలున్నాయి. ఆయా వర్గాల వారు కొంతమంది మాకు సరైన ప్రాతినిథ్యం లేదని చెబుతున్నారు. ఒక నెల గడువు కూడా ఇచ్చారు. ఆ గడువు ప్రకారం మరల జస్టిస్ షమీమ్ అక్తర్ కమిటీ ప్రకారం చర్చించి మార్పులేమి లేవని దీనిలో పొందుపరిచి ఇప్పుడు ఈ బిల్లులో ప్రస్తావించడం జరిగింది. సహజంగా ఎంత చేసినప్పటికీ, ఎప్పుడూ కూడా వందశాతం సంతృప్తి జరగదు. కాని, ఈ వర్గీకరణ అనేది పెద్ద ముందడుగు. దీనికి ముందు ఆమోదం తెలుపుతూ, రానున్న రోజుల్లో కష్టనష్టాలు వచ్చినా, ఇబ్బందులు వచ్చినా, ఇంకేమైనా సమస్యలు వచ్చినా గ్రాడ్యువల్‌గా ఒక అనుభవం తరువాత వాటిని ఇంక్లూడ్ చేసే ప్రయత్నం చేయడానికి సజావుగా ఉంటుందనే అభిప్రాయమని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. దీనిని ప్రాతిపదికగా చేసుకొని ఆ విధంగా ఆమోదించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుంది. రెండు కులాల మధ్య వైరుధ్యం వంటివి ఈ మధ్య చూశాము. ఇలాంటి వైరుధ్యాలు అవసరం లేదనే నా అభిప్రాయాన్ని తెలుపుతున్నాను. రెండు కులాలకు సంబంధించిన ఇబ్బందులేవైనా ఉంటే, మాల కమ్యూనిటీ లేదా మాల కమ్యూనిటీకి సంబంధించిన ఉపకులాల వారితో చర్చించి, వారిని ఎలా సంతృప్తి పరచాలో వేరే మార్గం ద్వారా చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఎస్టీలకు 6 శాతం, ఎస్సీలకు 16 శాతం రిజర్వేషన్‌ను ఆనాడు రాజ్యాంగపరంగా ఆమోదించబడింది. I am not sure about the figure. రాజ్యాంగాన్ని ఫ్రేమ్ చేసినప్పుడు రెండు కులాలకు సంబంధించిన రిజర్వేషన్‌ను ఈ విధంగా పొందుపరచడం జరిగింది. ఇప్పుడు 2011 సెన్సస్ బేస్ చేసుకొని 15 శాతమని చెబుతున్నారు. ఇంతకు ముందు దామోదర రాజనరసింహ గారు మాట్లాడుతూ చెప్పారు. 2026లో కొత్తగా సెన్సస్ వచ్చిన తరువాత యథాతథంగా ఎలా ఉంటే, ఆ విధంగా చేస్తారని, అప్పుడున్న 16 శాతం ఇప్పుడు 15 శాతానికి వచ్చింది. జనాభా ప్రాతిపదికన వచ్చినా సరే, ఎక్కడైనా గ్యాప్‌ను లేకుండా చూడాలని, అదేవిధంగా ప్రాక్టికల్‌గా ఎంత మంది ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్నారో ఆ జనాభా ప్రకారంగా రిజర్వేషన్ చేయాలన్నదే రాజ్యాంగం ఆబ్జెక్టివ్. ఆ విధంగా ఇప్పుడు కూడా 18 శాతం ఇవ్వడానికి అభ్యంతరం ఉంటుందని నేను అనుకోను. కాకపోతే, ఒక ప్రాతిపదిక కావాలి కాబట్టి, 2011సెన్సస్ తీసుకున్నారని నేను భావిస్తున్నాను. ఏదేమైనా ఈ అంశంపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుంటే మంచిదనే అభిప్రాయాన్ని తమ ద్వారా తెలుపుతున్నాను. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసింది. ఆ అఫిడవిట్ వేసిన తరువాత కేంద్ర ప్రభుత్వం మీద బాధ్యత ఉంది. ఈ ఎస్సీ వర్గీకరణ దేశ వ్యాప్తంగా అమలయ్యే విధంగా చూడాలి. అక్కడ కూడా మన రాష్ట్రంలోలాగా ఒక చట్టం చేయడం చాలా అవసరం. ఈ విధంగా చట్టం చేస్తే దేశవ్యాప్తంగా వైరుధ్యాలు, విభేదాలు వంటి సమస్యలు లేకుండా పరిష్కారం లభిస్తుందని నేను ఆశిస్తున్నాను.

అదేవిధంగా వీటికి సంబంధించి నా దృష్టికి వచ్చిన రెండు మూడు అంశాలను తమ ద్వారా తెలుపుతున్నాను. కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మీరు సభలో ప్రస్తావించాలని, మందకృష్ణ మాదిగ గారు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. ఈ అంశంపై లోతుగా వెళ్ళను కాని, ఇంకా అటువంటివి ఏమైనా ఉంటే వారి అభిప్రాయం తీసుకొని, వారికి సరైన రీతిలో వివరిస్తూ,

సంతృప్తి పరచవలసిన బాధ్యత ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలుపుతున్నాను. ప్రధానంగా కులానికి సంబంధించి చాలామంది అభ్యంతరం తెలియజేస్తున్నారు. రెల్లి అంటే it's a nothing but scavengers. స్కావెంజర్స్ అంటే ఆ కులంలో ఒక మాల అయినా, మాదిగ అయినా అంతకంటే అన్యాయంగా పనిచేసే వారు ఇంకెవరూ ఉండరు. రెల్లి అంటే సఫాయి కార్మికుల వారు. చాలా అన్యాయమైన పని వారే చేస్తారు. రెల్లి కులాలను గ్రూప్-3లో, Mehtarలను గ్రూప్-1 పొందుపరిచారు. Mehtarలు కూడా అదేరకమైన పనిచేస్తారు. ఇంతకుముందు దామోదర రాజనరసింహ గారు చెప్పారు. దానికి సంబంధించి నాకింకా క్లారిటీ రాలేదు. ఏం చెప్పినా సరే, రెల్లి అనే వారిని గ్రూప్-3లో పెట్టడం న్యాయం కాదనేది నా అభిప్రాయం. దీనిపై మీరు పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా మాంగ్ అనే కులాల వారు కన్ఫ్యూజన్‌లో ఉన్నారు. కరెక్ట్‌గా వారు ఏ కేటగిరిలో వస్తారనేది వారికి తెలియదు. కొంతమంది మాదిగ పేరుతో సర్టిఫికేట్ తీసుకున్నారు. వారు సర్టిఫికేట్ తీసుకోవడానికి ఆర్డీఓ ఆఫీస్‌కి వెళ్ళాలి. ఎమ్మార్వోలు వారికి పర్మిషన్ లేదని అంటున్నారు. సర్టిఫికేట్ ఇష్యూను ఎమ్మార్వో లేవల్‌కి తీసుకొచ్చేలా చూడాలని, వారిని ఇప్పుడు గ్రూప్-1లో తీసుకురావాలి. ఆ కుల పెద్దలను పిలిచి దీనిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని తమ ద్వారా ప్రభుత్వాన్ని తెలుపుతున్నాను. ఈ విధంగా అసంతృప్తితో ఉన్న ఇంకా కొన్ని కులాల పెద్దమనుషులను పిలిచి వారి బాధలు, అభ్యంతరాలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తే మరింత సముచితంగా ఉంటుందని తమ ద్వారా తెలుపుతున్నాను.

చివరగా కులం అనేది భారతదేశంలోనే ఉన్నటువంటి పెద్ద జాడ్యం. ప్రపంచంలో కులం అనేది ఎక్కడా లేదు. ఆనాడు వారు చేసే పనులను బట్టి వచ్చిన కులం పెద్ద మహమ్మారిగా తయారైంది. ఈ కులానికి సంబంధించి ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, వ్యక్తి కుటుంబాల పరంగా కులం అనే బారియర్స్ తగ్గిపోయాయి. మాల కమ్యూనిటీ వాళ్ళు మాదిగ వారిని పెళ్ళి చేసుకుంటున్నారు. మాదిగ వారు మాల వారిని, మాల, మాదిగ కులాల వారు ఓసీ వాళ్ళని చేసుకుంటున్నారు, కమ్మ రెడ్డి వారిని, రెడ్డి కమ్మ వారిని పెళ్ళి చేసుకుంటున్నారు. ఇక్కడ ఎటువంటి ద్వేషాలు లేవు. ఆ విధంగా సామాజికంగా మార్పు వచ్చింది.

3.00 సా.

కానీ రాజకీయాలకు వచ్చే సరికి మాత్రం ఇద్దరు ఒక్కరు ఆ కులమంటారు, ఇంకొకరు ఈ కులమంటారు. రాజకీయాలకు వచ్చే సరికి మాత్రం ఆ కులం, ఈ కులం అంటారు. రాజకీయ ఓట్ల కోసం కులం అనే వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్న పరిస్థితిని చూస్తున్నాము. వ్యక్తిగతంగా మాత్రం వాళ్ళు బాగానే ఉంటున్నారు, కలిసే ఉంటున్నారు. ఇది అర్థం కానటువంటి ప్రశ్న. దీని నుంచి పరిష్కారం రావాలి. పరిష్కారం రావాలంటే రాజకీయ పార్టీలు కూడా కులం అనే దానిని ఆ అంశం వరకే పరిమితం చేయాలి తప్పితే, కులాన్ని ప్రాతిపదికగా తీసుకొని పూర్తిగా రాజకీయాలు చేసే ఆ దురదృష్టకరమైన వ్యవస్థ మారకపోతే మనం ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ఉపయోగం ఉండదు.

ఈ రోజు ఈ కులాలకు సంబంధించి మనందరికీ తెలుసు. మేధస్సు, తెలివితేటలు, చొరవ, ధైర్యం, కష్టం చేసే శక్తి అందరికీ అవకాశాన్ని బట్టి వస్తాయి. నాకు తెలిసి ఎక్కువగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలలో ఉన్న వాళ్ళకే ఉంటుందనేది నా అభిప్రాయం. ఇప్పుడు మన దగ్గర తీసుకొండి, అంబేద్కర్ గారిది ఏ కులం. ఆయన దళితుడు. ఆ రోజుల్లో హరిజనులు అనేవాళ్ళు. హరిజనులంటే ఇప్పుడు చట్ట విరుద్ధం. హరిజనులంటే కేసులు పెడ్తారు. దళితులే అనాలి. అంటే ఆ రోజుల్లో కడు పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ ఆయన మేధస్సుకు అనుగుణంగా రాజ్యాంగం, రాజ్యాంగానికి అనుగుణంగా పరిణామాలు జరుగుతున్నాయి.

రష్యాను ఏకచత్రాధిపత్యంగా పరిపాలించిన కమ్యూనిస్టు నేత స్టాలిన్ చెప్పులు కుట్టుకునే కుటుంబంలో పుట్టాడు. అమెరికాలో అబ్రహాం లింకన్ చెప్పులు కుట్టుకునే కుటుంబంలో పుట్టాడు. అదే విధంగా మన దేశంలో కూడా దామోదరం సంజీవయ్య గారు, జగ్జీవన్ రామ్ గారు ఇంకా అనేకానేక మంది, అంత ఎందుకు మన పేదవాళ్ళు దళిత కుటుంబంలో..., రాజనర్సింహ గారు మహా మేధావి. అలాగే కడియం శ్రీహరి గారిని చూస్తున్నాం. ఇంకా కత్తి పద్మారావు గారు మాకు లెక్చరర్‌గా చేసేవాళ్ళు. ఇలా తెలివితేటలకు, మేధస్సుకు, వీటికి సంబంధం లేదు. మనం అవకాశాలు కల్పించాలి. అవకాశాలు కల్పించాలంటే ఈ వర్గీకరణ ఎంతవరకు ఉపయోగపడుతుందో మనం ఆలోచన చేయాలి. దానికి పరిష్కారం లభించింది. కానీ వర్గీకరణతోనే

అన్ని సమస్యలు పరిష్కారం కావనేది నా పాయింట్. అవకాశం వారికి అందే విధంగా చేయాలంటే విద్య, వైద్యం, ఉండడానికి ఇల్లు, చేసుకోవడానికి పని ఈ నాలుగు రావాలి. ఈ నాలుగు రావాలంటే ఏమి చేయాలో చూడండి. నేను అనేది ఏంటంటే, ముఖ్యంగా దళిత పిల్లలు బడికి వెళ్ళేటప్పుడు వాళ్ళకి ఎన్ని బట్టలు ఉన్నాయి. హాస్టళ్ళలో ఉన్న వాళ్ళు ఎలా ఉంటున్నారు. ఆ హాస్టల్స్ ఏలా ఉంటున్నాయి, అందులో ఉన్న వారు ఆత్మగౌరవంతో, ఆత్మ నిర్భరతతో ఎలా పెరగాలి అనేది చూడాలి. ముందు సోషల్‌గా మార్పు వచ్చే విధంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

అదే విధంగా చాలీ చాలని బట్టలతో, కొంత మంది ఖరీదైన బట్టలు వేసుకొని వెళ్తే, ఈ పేదవాళ్ళు అతుకులు బొతుకులతో కూడిన బట్టలు, నీరు కారేటటువంటి బట్టలు వేసుకుంటారు. ఆ పరిస్థితి ఎక్కడ ఉందో చూసి అవసరమైతే వాడికి రెండు జతలు బట్టలు అదనంగా తీసుకోవాలి. అది పెద్ద ఖర్చు కాదు. ఇది సైకలాజికల్‌గా ఆ పిల్లలపైన మేము ఎవరి కంటే తక్కువ కాదని చూపెట్టే గొప్ప చర్య అవుతుందని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

విద్యనే కాకుండా, వైద్యం తీసుకుంటే, దళితులు, ఎస్టీలు వంటి వారికి ఆరోగ్యశ్రీ, ఐదు లక్షలు, పది లక్షలు అని కాకుండా పూర్తిస్థాయి వైద్యం అందాలి. ఎక్కువగా జబ్బులు పడుతున్న వాళ్ళు వాళ్ళే అధ్యక్షా. జబ్బులు పడే వాళ్ళు డబ్బులు చాలక అంటే ఆరోగ్య శ్రీ లిమిట్ చాలక మధ్యలోనే తిరిగి వచ్చేస్తున్నారు. అటువంటి దళిత కుటుంబాలన్నింటికీ పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం శాచ్యురేషన్ స్థాయికి అందించాలి. అదే విధంగా, శాచ్యురేషన్ స్థాయికి చదువు చెప్పించాలి. అది హౌజ్ టూ హౌజ్ అంటే ప్రతి ఇంటిలో ఉన్న దళితులకు, ఎస్టీలకు పూర్తి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అలా కాకపోతే ఈ వర్గీకరణ ద్వారా వర్గీకరణ వర్గీకరణే ఉంటుంది, వాళ్ళ జీవితాల్లో ఏమి మార్పురాదు.

అదే విధంగా, దళితులకు మూడు ఎకరాలు, పది లక్షలు ఇస్తామన్నారు. అది సక్సెస్ కాలేదు. ఇప్పుడైనా ఎట్లా సక్సెస్ అవుతుంది. నిన్నతై 50వేల నుంచి 4లక్షల రూపాయల వరకు అన్నారు. తక్కువ డబ్బుతో ఎక్కువ డబ్బు వచ్చే విధంగా ప్లాన్ చేయండి. మీ సెలెక్టెడ్‌గా, పాయింటెడ్‌గా ప్రతి ఇంటికి న్యాయం జరిగే విధంగా చేయాలి తప్పితే కేవలం మేము వర్గీకరణ చేసేశాము, విధానం చేశాము అంటే కాదు. ఆ విధానం whether it is reaching to the every household or not, it needs to be checked up from time to time ఆ విధంగా చేస్తేనే వీటికి ఫలితం ఉంటుందని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టారు. అది చాలా చక్కటి సబ్‌ప్లాన్. అప్పుడు దామోదర్ రాజనర్సింహ గారు కూడా ఉన్నారు. అప్పుడు మేమందరం కూడా ఉన్నాము. అది చాలా, చాలా ఉపయోగదాయకరమైనది. కానీ దాన్ని అష్టవంకర్లు తిప్పారు. అష్టవంకర్లు తిప్పి దాని క్రింద కేటాయింపులన్నీ ట్యాంక్ బండ్ ఖర్చు పెట్టిన డబ్బులు దాని క్రింద చూపించేవారు, గ్రామాల్లో రోడ్లు దాని క్రింద చూపించేవాళ్ళు అట్లా మొత్తం మీద దాన్ని డైల్యూట్ చేసేశారు. తిరిగి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ప్రకారంగా వాళ్ళకు రావాల్సిన డబ్బులు ఎంత వస్తాయో చూసి వాటిని ఇంతకు ముందు నేను చెప్పిన వైద్యం వంటి చేస్తే అందరికీ వస్తాయి.

అది కాకుండా పాయింటెడ్‌గా ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా సరైన విధంగా ప్లాన్ చేస్తే దాదాపు 15% జనాభా ఫ్రీ అవుతుంది. 15% జనాభా ఏ బాధలు లేని పద్ధతిలో ముందుకు వెళ్ళే అవకాశముంటుంది. నిన్న బీసీలకు సంబంధించిన బిల్లు చేశాము. దాన్ని కూడా అదే పద్ధతిలో వర్గీకరణ చేసుకోవాలి. ఆ విధంగా ఒక ప్లాన్‌గా, ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో ప్రభుత్వం ముందుకు వెళ్తే త్వరితగతిన అసమానతలు లేని మంచి వ్యవస్థ రావడానికి అవకాశముంటుంది. అందువల్ల వర్గీకరణకు నేను పూర్తిస్థాయిలో సపోర్టు చేస్తూనే ఈ అంశాలపైన కూడా బాగా శ్రద్ధ పెట్టి ఆ వైపుగా అసమానతలు లేని, ఆత్మగౌరవంతో నిలబడేటటువంటి, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళేటటువంటి, ఎవరు ఎవరి కంటే తక్కువ కాదు, మేము ఎవరి కంటే తక్కువ కాదని మరింత ఆత్మవిశ్వాసం ఆ పేదవర్గాల్లో కనిపించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలని నేను కోరుకుంటూ మాట్లాడడానికి అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ వేముల వీరేశం (నకిరేకల్):- ధన్యవాదాలు అధ్యక్షా, ఒక హిస్టారికల్ బిల్లు మీద ఈ రోజు మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి, తమరి ద్వారా మా ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు యావత్తు దళిత జాతి ఇప్పుడొక అరుదైన సందర్భం ముందు ఎదురు చూస్తుంది. ఈ అరుదైన సందర్భం దశాబ్దాల కల. దశాబ్దాల తరబడి ఈ వర్గాలకు జరుగుతున్న వివక్షత, అసమానతల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, అనేక పోరాటాలు చేయడం జరిగింది. ఈ అన్నింటికి ఒక పరిష్కార వేదికను, ఒక పరిష్కార మార్గాన్ని చూపిస్తుంది ఈరోజు కాంగ్రెస్ పార్టీ, ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం మా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అధ్యక్షా.

ఆనాడు పిసిసి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు, ఎన్నికల సందర్భంలో ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చి, ఈ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడిన తరువాత కేటగిరైజేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, చేస్తుందని హామినిచ్చి, ఇచ్చిన హామిని వెనువెంటనే అమలు చేసే ప్రక్రియను ప్రారంభించింది మా ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి గారని గర్వంగా చెబుతున్నాను.

అధ్యక్షా, ఒక నాయకుడికి కావాల్సింది నిబద్ధత. ఒక నాయకుడికి కావాల్సింది చిత్తశుద్ధి. చిత్తశుద్ధి, నిబద్ధత, విశ్వసనీయతతో ముఖ్యమంత్రి గారు ఈ ప్రక్రియ ప్రారంభం నుంచి నేటివరకు ముందుకు వెళ్ళగలిగారు కాబట్టే కేటగిరైజేషన్ ప్రక్రియ ఈ రోజు ఒక చట్ట రూపం దాల్చుతుందని సగర్వంగా నేను తెలియజేస్తున్నాను. ఈ రోజు తెలంగాణలో ఉండే మాదిగ, మాదిగ ఉపకులాలు మొత్తం గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ జాతుల పట్ల, ఈ జాతుల సమస్యల పట్ల ఒక పరిష్కార మార్గాన్ని చూపిస్తున్న ఒక పెద్దన్నగా రేవంత్ అన్నను భావిస్తున్నారని నేను సగర్వంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు రిజర్వేషన్ ఫలితాలు అణగారిన వర్గాలకు అందాలి.

3.10 సా. ఈ రిజర్వేషన్ సాధన కోసం జరుగుతున్నటువంటి అనేక ఉద్యమాలల్లో అనేక వేదికలలో ఆనాడు పిసిసి ప్రెసిడెంట్‌గా, అంతకుముందు చట్టసభలో ప్రతినిధిగా ఎంపీ గా ఉన్నప్పుడు అనేక సందర్భాలలో ఆ వేదికలలో పాలు పంచుకున్న వ్యక్తిగా, పాల్గొన్న వ్యక్తిగా ఈ సమస్య తెలిసిన వ్యక్తిగా, ఈరోజు తనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మా దామన్న నాయకత్వంలో శాసనసభ్యులందరిని పిలుచుకొని మాట్లాడి సుప్రీంకోర్టులో దామన్న నాయకత్వంలో ఒక అడ్వకేట్‌ను పెట్టించి వేగంగా ఈ జడ్జ్‌మెంట్ రావడానికి కృషి చేసి ప్రయత్నం చేసి ఈ రోజు మనముందు చట్ట రూపం దాల్చడానికి కారకుడైనాడనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇంతకుముందు ఒక సభ్యులు మాట్లాడారు. ఆనాడు 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దేశంలో గడచిన పది సంవత్సర కాలంలో బీజేపి అధికారంలో ఉంది. ఎందుకు వర్గీకరణ కోసం ప్రయత్నం చేయలేదని ఈ సందర్భంగా అడుగుతున్నాను. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, నిజంగా వర్గీకరణ చేయాలనే ఆలోచన ఉంటే పది సంవత్సరాలు ఎందుకు ఆలస్యం చేశారు. ఈనాడు కూడా ఈ సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ , గౌరవనీయులు రేవంత్‌రెడ్డి గారు ప్రయత్నం చేయడమనేది కొంతమందికి కంటగింపుగా లేదనేది నాకున్నటువంటి అభిప్రాయం. దీన్ని రాజకీయంగా వాడుకోవాలనుకున్న వారు, రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్నటువంటి వారు ఈరోజు నిజంగా చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు తీర్పును పార్లమెంటులో చట్టం చేసి దేశ వ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేసేవారు కానీ రాష్ట్రాలకు వదిలేసి చేతులు దులుపుకున్నటువంటి వారు ఈ రోజు మాట్లాడడం కరెక్ట్ కాదని నాకు ఉన్నటువంటి బలమైన అభిప్రాయం.

మా దామన్న చెప్పారు గ్రూప్1, గ్రూప్2, గ్రూప్ 3 గా ఎందుకు కేటగిరైజేషన్ చేయాల్సి వచ్చింది దాని ఆవశ్యకత ఏందని చాలా స్పష్టంగా చెప్పారు. ఎబిసిడి అనేటటువంటిది ఉన్నప్పుడు దీన్ని మీద కోర్టుకు పోయి 2000 సంవత్సరం నుండి 2004 వరకు ఇంప్లిమెంట్ అయినప్పుడు మా వర్గాల నుండి మాదిగ, మాదిగ ఉప కులాల నుండి 23వేల కుటుంబాలు లబ్ధి పొందారు. ఈ 23 వేల కుటుంబాలలో ఆర్థిక పురోగతి కనిపించింది. సుప్రీంకోర్టుకు పోయి ఈ ప్రక్రియ ఆగిపోయిన తరువాత మళ్లీ ఆ గ్రామీణ ప్రాంతాలలో ఎదుగుదల ఆగిపోయింది. మా ఎదుగుదలకు అడ్డు కట్ట సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్ అయ్యింది. కానీ ఈ రోజు డి గ్రూప్‌లో ఉన్న సంఖ్యను దామన్న చాలా స్పష్టంగా చెప్పారు ఆసంఖ్య ఎన్ని వేలు అనే విషయం కూడా

చెప్పారు, ఉన్నటువంటి సంఖ్యను, ఉన్నటువంటి పరిస్థితిని ఇక్కడున్నటువంటి మంత్రివర్గ సబ్ కమిటి అన్ని విధాలుగా చర్చించి, పరిశీలించి, అధ్యయనం చేసి ఈరోజు మూడు గ్రూప్‌లుగా వివరించారని చాలా స్పష్టంగా చెప్పారు. దాంట్లో లీగల్ ఒపీనియన్ కూడా తీసుకున్నాము. ఇందులో ఎలాంటి వివక్షత, ఎటువంటి సమస్య లేదని చెప్పడం జరిగింది. ఇక్కడ రెండు విషయాలు గమనించాలి. షమీమ్ అక్తర్ గారి ఏకసభ్య కమిషన్ ఈ రాష్ట్రంలో అనేక జిల్లాలు పర్యటించి పదివేల పైచిలుకు దరఖాస్తులు స్వీకరించి , వేలాదిమందితో చర్చించి అన్ని సంఘాల అభిప్రాయాలు తీసుకొని అన్ని కోణాల నుండి పరిశీలించిన తరువాత ఈ మూడు గ్రూపులుగా విభజించింది అనే సత్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ మూడు గ్రూపులుగా విభజించిన దాంట్లో కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మాదామన్న గారు, గానీ ఇక్కడున్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు గానీ చాలా స్పష్టంగా దీంట్లో ఒకహిస్టారికల్‌గా ఆర్థికపరమైన అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవడం హిస్టారికల్‌గా భావిస్తున్నాను. సామాజిక వెనుకబాటుతనమే కాకుండా విద్య, ఉద్యోగ అవకాశాలే కాకుండా ఆర్థికపరమైన అంశాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ గ్రూపులుగా విభజించడమనేది మా వర్గాలకు దక్కిన గొప్ప అవకాశం, న్యాయంగా మేము భావిస్తున్నాము.

ఈ సమస్య పరిష్కారం అనేది ఏజాతికి వ్యతిరేకం కాదు. ఎవరికి, ఏ వ్యక్తులకు, ఏ రాజకీయపార్టీలకు వ్యతిరేకమైన అంశం కాదు ఎవరు వాటాను ఎవరో గుంజుకునే అంశం కాదు. కేవలం ఈ వర్గాలల్లో ఉండే జనాభా ప్రాతిపదికన జరిగినటువంటి పంపిణీ మాత్రమే జనాభా ప్రాతిపదిక మీద పంచుకునే అంశం మాత్రమే, జనాభా ఎక్కువ ఉంది. ఎక్కువ ఉన్న జనాభాకు అవకాశాలు తక్కువ ఉన్నాయనే విషయం కోసమే ఉద్యమాలు జరిగినవి. అవకాశాలు తక్కువ ఉన్నాయి కాబట్టి దశాబ్దాల తరబడి కొట్లాడారు. దశాబ్దాల తరబడి కొట్లాడినారు కాబట్టి ఈ ఉద్యమానికి అన్ని రాజకీయాల, అన్ని కులాల, అన్ని వర్గాల, అన్ని మతాల, అన్ని పార్టీల మద్ధతు ఉంది కాబట్టి ఈ రోజు సజీవంగా మన ముందు ఉందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా నిబద్ధతతో, చాలా చిత్తశుద్ధితో ఈ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి నిత్యం ఈ ప్రక్రియను పూర్తి చేసే విషయంలో ఒక కమిట్‌మెంట్‌గా, ఒక డైనమిక్‌గా పని చేశారని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . ఈ జాతుల విముక్తి కోసం, ఈ జాతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి గారు చేసినటువంటి ప్రయత్నం, మాకు అందించినటువంటి తోడ్పాటు ఇది చారిత్రాత్మకం. మా జాతుల గుండెల్లో చిరస్థాయిగా రేవంత్‌రెడ్డి గారు పేరు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాహుల్ గాంధీ గారు, సోనియాగాంధీ గారు 2018 ఎన్నికల్లో క్యాటగిరైజేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఆనాడు చెప్పారు. ఈనాటికి ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి వెన్నుదన్నుగా ఉంటూ, ఈ ప్రక్రియ పూర్తి చేసినందుకు రాహుల్ గాంధీ గారికి కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ ప్రక్రియను ఆనాడు మల్లికార్జున ఖర్గే గారు చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించి దాదాపు 50 శాతం పూర్తి చేశారు. దేశానికి ఒక ఆదర్శంగా చేవెళ్ల డిక్లరేషన్ ఉంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తూ సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్ వచ్చిన వెనువెంటనే అసెంబ్లీలో ప్రకటన చేయడంతోబాటు తన చిత్తశుద్ధిని కూడా చాటుకొని ఈరోజు షమీమ్ అక్తర్ గారు కమిషన్ రిపోర్టు రాగానే చట్ట రూపం దాల్చడానికి మా జాతులకు కొద్ది రోజుల్లోనే ఒక విజయ ఉత్సవాన్ని అందిస్తున్న మా ముఖ్యమంత్రిగారికి మా యావత్ మాదిగ, మాదిగ ఉప కులాల తరపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి (బాల్కొండ):- ఆలస్యంగా నైనా సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం ఆయా రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడుతున్నందున ఈ బిల్లుకు మా బీఆర్ఎస్ పార్టీ పక్షాన సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నాను. న్యాయమైన ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి సంపూర్ణ మద్ధతు తెలుపుతూనే ఉంది. మాదిగల సామాజిక, ఆర్థిక పరిస్థితులను క్షుణంగా తెలిసినటువంటి మా నాయకుడు కేసిఆర్ గారు ఎప్పుడూ కూడా ఈ వర్గీకరణ అంశానికి మద్ధతుగానే ఉన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుండి పుట్టిన పార్టీ.

3.20 సా. అట్లాగే కెసిఆర్ గారు ఒక అస్థిత్వ ఉద్యమ నాయకుడిగా, ఈ ఎస్సీ వర్గీకరణ అంశం కోసం పోరాడినటువంటి మంద కృష్ణ మాదిగ గారు కావచ్చు, ఇతర సంస్థలు, వ్యవస్థలు, వ్యక్తులు, మేథావులు... వీళ్ళందరి యొక్క పోరాటాన్ని, ఆ ఉద్యమాన్ని అర్థం చేసుకొని, వారియొక్క కార్యాచరణకు ఎప్పటికప్పుడు కేసీఆర్ గారు అండగా ఉంటున్న విషయం మనందరికీ తెలుసు.

ఎప్పుడూ కూడా టీఆర్ఎస్ పార్టీ కావచ్చు, కేసీఆర్ గారు కావచ్చు, మాదిగలను కేవలం ఒక ఓటు బ్యాంకుగా చూడకుండా, ఉద్యమం మొదలైనప్పటి నుండి ఒక్కటే స్టాండ్ తీసుకున్నాం అధ్యక్షా. ఎస్సీ వర్గీకరణ జరగాలి, అది అధికారంలో ఉన్నప్పుడు కావచ్చు, అధికారంలో లేనప్పుడు కావచ్చు, ఇప్పుడు కావచ్చు, గత 25 సంవత్సరాలుగా ఈ అంశం మీద ఒక్కటే స్టాండ్ తీసుకున్నాం అధ్యక్షా. తీసుకుని, మా పార్టీ వైపు నుంచి మద్దతుని కొనసాగిస్తున్నాం అధ్యక్షా.

అట్లాగే, ఇంతకుముందు కూడా, అధికారంలోకి వచ్చినంక కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి, టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 29.11.2014లోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపించినం కూడా. అందుకు ఈ సభ సాక్ష్యం అధ్యక్షా. అంతేకాకుండా, ఆరోజున్నటువంటి ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి దగ్గరకు స్వయంగా కేసీఆర్ గారు వెళ్ళి, ఈ సభ చేసినటువంటి తీర్మానాన్ని స్వయంగా వారికి అందజేసి, రాజ్యాంగ సవరణ చేయండి అని స్వయంగా వారు ఆరోజు ప్రధానమంత్రి గారిని కోరడం జరిగింది. అయినప్పటికీ, ఆరోజున్న కేంద్ర ప్రభుత్వం నాన్చివేత ధోరణికి నిరసనగా అనేకసార్లు పార్లమెంటులో మా పార్టీ తరపున మా ఎంపీలు రాజ్యాంగ సవరణ చేపట్టండి అని పోరాటాలు చేశారు, డిమాండ్స్ చేశారు. అది కూడా సాక్ష్యమే అధ్యక్షా.

తదనంతర పరిణామాల క్రమంగా, ఈ అంశం సుప్రీమ్ కోర్టు పరిధిలో పడింది. అప్పుడు కూడా సుప్రీమ్ కోర్టులో ప్రభుత్వం తరపున ఇంప్లీడ్ అయి, మంచి అడ్వకేట్స్‌ని పెట్టి, ఈ ఎస్సీ వర్గీకరణ అంశానికి అనుకూలంగా వాదనలు వినిపించిన సంగతిని కూడా నేను ఒకసారి గుర్తుచేస్తున్నాను అధ్యక్షా. చివరకు, ఆగష్టు 1, 2024న సుప్రీమ్ కోర్టు వారు ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు ఆయా రాష్ట్రాలకే ఉన్నది, చేసుకోవచ్చు అని తీర్పు ఇస్తే, వెంటనే ఆ తీర్పుని బీఆర్ఎస్ పార్టీ స్వాగతించింది, సమర్థించింది కూడా అని తమరికి మనవి చేస్తున్నాను.

ఇప్పుడు కూడా ఎస్సీ వర్గీకరణ కోసం ఎలాంటి అనుకూల కార్యాచరణ, ఏది మీరు తీసుకున్నా, ఈ ప్రభుత్వం తీసుకున్నా, డెఫినెట్‌గా బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తుందని నేను మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ అంశంలో ఎవరికి తోచినంత వారు చేసినారు. అయితే, విచిత్రంగా నాకంటే ముందు మాట్లాడిన ఇటువైపు బీజేపీ వాళ్ళు కావచ్చు, కాంగ్రెస్ పార్టీ నుంచి కావచ్చు..., అసలు ఎవరేమీ చేయలేదు, మేమే చేసినామని వీళ్ళు, మేమే చేసినమని వాళ్ళు చెప్పుకోవడం కూడా ఇవాళ మనం చూశాం. అయితే, సత్యాలేవీ కూడా తుడిపేయ్యలేము, దాచలేము అధ్యక్షా. డెఫినెట్‌గా 2004 నుంచి 2014 వరకు యు.పి.ఏ. గవర్నమెంట్ ఉన్నది. వారే ఉషామెహ్రా కమిషన్‌ను వేసినారు. ఉషామెహ్రా కమిషన్ రాజ్యాంగ సవరణ చేయాలి, ఎస్సీ వర్గీకరణ చేయాలి అని సిఫారసు చేసింది. కానీ, అది ఏమి కారణమో, ఏమో ఆ పది సంవత్సరాలు మాత్రం కార్యరూపంలోకి దాల్చలేదు. ఇది సత్యం. ఇక్కడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది, అక్కడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది.

అధ్యక్షా అట్లానే, ఈ వర్గీకరణ కోసం మాకు మద్దతు రావడం లేదు మాకు రావలసినంత, చట్టసభల నుంచి అని కావచ్చు, అనిచెప్పి మాదిగ సోదరులు ఆ పది పదిహేను సంవత్సరాలు చాలా ఉధృతంగా ఉద్యమాలు చేశారు. ఆ సందర్భంలో కొంతమంది మాదిగ సోదరులు అమరులు కూడా అయ్యారు. అప్పుడు గాంధీభవన్ దగ్గర కూడా ఒక సంఘటన జరిగింది. అప్పుడు కూడా మేము టీఆర్ఎస్ పార్టీగా వారిని గుర్తించాం. అమరుల త్యాగాలని గుర్తించాం. వారి కుటుంబాలకు కేసీఆర్ గారు సహాయం చేశారు. నేను చెప్పే ఉద్దేశం ఏమంటే, మాకు ఈ అంశం పట్ల మొదల్నుంచి కూడా మాకొక కన్‌సర్న్ ఉన్నదని చెప్పడానికి నేను చెప్తున్నాను తప్పితే, వేరే వాళ్ళని విమర్శించడానికి కాదు.

అయితే అధ్యక్షా, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ వాళ్ళు, 2014 నుంచి 2024 వరకు బీజేపీ వాళ్ళు, వారు కూడా మరి పది సంవత్సరాలు..., పార్లమెంటులో వాళ్ళకి సంపూర్ణ మెజారిటీ ఉన్నది, అబ్సల్యూట్ మెజారిటీ, అయినా సరే, వాళ్ళు

రాజ్యాంగ సవరణ చేయలేదు. ఆరోజు ఇక్కడి నుంచి మనం తీర్మానం చేసి పంపించినాం, మన ఎంపీలు అడిగినారు, అయినా సరే ఆరోజు పార్లమెంటులో బీజేపీ వాళ్ళు కూడా రాజ్యాంగ సవరణ చేయడానికి ముందుకు రాలేదు అధ్యక్షా. ఒకవేళ నిజంగనే మన తెలంగాణ వచ్చిన తరువాత, ఈ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పుడు, కేంద్రం దాన్ని చొరవ తీసుకొని రాజ్యాంగ సవరణ చేసి ఎస్సీ వర్గీకరణ కార్యాచరణకు అనుకూలమైన మార్గం చేసి, ఇది అయ్యుంటే, ఈ పది సంవత్సరాల్లో ఈ ఫలాలు ఆ మాదిగ బిడ్డలకు దక్కేవి కదా! అనేది నా భావన.

అధ్యక్షా, ఆగష్టు 1, 2024న వచ్చిన ఈ సుప్రీమ్ కోర్టు తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు ఇదే అసెంబ్లీలో చెప్పారు, సంతోషం. మేము ఎస్సీవర్గీకరణ వెంటనే చేపడతాం. వెంటనే చేపట్టి, తదుపరి ఏ ఉద్యోగాలు వచ్చినా, ఏ విద్యావకాశాలు వచ్చినా ఈ వర్గీకరణకు లోబడి ఆ వర్గాలకు ఫలాలు అందేవిధంగా మేము చర్యలు తీసుకుంటామనే మాట మాట్లాడారు. కానీ, ఈ 6 నెలల కాలంలో కొన్ని, విద్య, ఉద్యోగ అవకాశాలు వచ్చినయి. మరి అవి దీనికి సంబంధం లేకుండానే జరిగిపోయాయి. నేను ఈ ప్రభుత్వాన్ని మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను. ఇప్పటి నుంచి అయినా వచ్చే విద్య, ఉద్యోగావకాశాలు, ఈ వర్గీకరణ అంశం తొందరగనే చేపట్టి, ఆ వర్గీకరణ ద్వారా భవిష్యత్తులో వచ్చే విద్య, ఉద్యోగావకాశాలు వాళ్ళకు అందేటట్లు చూడాలని మా పార్టీ పక్షాన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

అట్లనే అధ్యక్షా, ఈ ఎస్సీ వర్గీకరణ పూర్తయిపోతే, స్థానిక సంస్థల్లో కూడా మాదిగ సోదరులకు అవకాశాలు పెరుగుతాయి. కాబట్టి, ఈ ఎస్సీ వర్గీకరణను తొందరగానే అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి, తద్వారా ఆ వర్గాలకు లాభం జరిగే విధంగా ఈ ప్రభుత్వం చేయాలని ఇంకో డిమాండుని మా పార్టీ పక్షాన ఈ ప్రభుత్వానికి చేస్తున్నాం.

ఏది ఏమైనా, ఈ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు, మా నాయకుడు కేసీఆర్ గారి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతుని తెలుపుతున్నదని తెలియజేస్తూ, ఈ బిల్లుని ప్రవేశపెట్టినటువంటి మంత్రివర్యులు దామోదర రాజనరసింహ గారికి నా అభినందనలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

3.30 సా. **శ్రీ కె. ఆర్. నాగరాజు. కె (వర్ధన్నపేట):-** ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా మన గౌరవ ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అలాగే సబ్‌కమిటీ ద్వారా ఒక టీమ్‌ను ఫామ్ చేసి, దానికి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు పూర్తి బాధ్యతను తీసుకుని, ఎలాంటి అరమరికలు లేకుండా గౌరవ దామోదర రాజనరసింహగారి ద్వారా ఈ బిల్లుని ప్రవేశపెట్టడం జరిగినందుకు వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

భారతదేశంలోని 29 రాష్ట్రాలలో సుప్రీమ్ కోర్టు జడ్జ్‌మెంట్ వచ్చిన తరువాత మొదటిసారిగా చేసిన ఘనత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వస్తుందని నేను భావిస్తున్నాను. అలాగే, అంబేద్కర్ వారసులమైన మేము రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా దీనిని మనస్ఫూర్తిగా, మనస్సాక్షిగా అభినందిస్తున్నాను.

గత 30 సంవత్సరాలుగా ఒక రావణకాష్టంలాగా ఈ రెండు జాతుల మధ్య మాకు మాకు తగవులు ఏర్పడి, ఈరోజు దీనికి పూర్తిగా ఫుల్‌స్టాప్ పడుతుందనే నేను భావిస్తున్నాను. అనాదిగా మా జాతులు ఊరికి చివరనో, లేకుంటే ఊరికి మొదలునో ఉండేవి. పెద్దవుతున్న కొద్దీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి ఆశీర్వాదం వల్ల చదువుకున్న తరువాత జ్ఞానం తెలిసినకొద్దీ.., ఒకసారి నేను మా తల్లిదండ్రులని అడిగాను, ఏంది? మనం ఊరికిటున్నాం, లేదంటే ఊరికి అవతలున్నామనంటే, గాలొచ్చినా గత్తరొచ్చినా, ఏదొచ్చినా కూడా అది దళితులమీదకెల్లే పోవాలనే ఉంటరు బిడ్డా అని చెప్పింది సార్. అలాంటి ఒక అజ్ఞానం నుండి, ఎన్నో అవమానాల నుండి ఈరోజు ఇలా ఈ నిండు సభలోకి వచ్చినానంటే, అది అంబేద్కర్ గారి యొక్కపుణ్యమని చెప్తూ, వారు చేసిన సేవలను మనమెంతో గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది అధ్యక్షా.

మా ఎస్సీ నియోజకవర్గాలలో దళితులను అరేయ్, ఒరేయ్ అనే సంబోధనతోనే మొదలవుతుంది అధ్యక్షా. నేను ఇంకా కూడా చూస్తున్నాను. ఏ గ్రామాలకెళ్ళినా ఎక్కడికెళ్ళినా కూడా అరే మల్లయ్యా, అరే సాయన్న, అరే నాగరాజు, అరే... అంటే ఇంకా ఈ వివక్షత పోవడంలేదు అధ్యక్షా. దురదృష్టం. ఇవన్నీ చూసినంక,

సుప్రీమ్ కోర్టు జడ్జ్‌మెంట్ వచ్చాక, ఇంకా మాల జాతిలో కొంతమంది దీనికి వ్యతిరేక పోరాటం అని ఇంకా చేస్తే, వ్యతిరేకం కాదు, గత ముప్పై సంవత్సరాల నుంచి ఒక అపనింద, అంటే, దోచుకున్నారు దోచుకున్నారు అనే ఒక అపనింద మోస్తున్నం కాబట్టి, దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని ఒక ఆత్మగౌరవ సభ గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో పెట్టుకోవడం జరిగింది. అందులో ఎవరినీ కూడా దూషించే విధంగా గానీ, ఎవరినీ కూడా అవమాన పరిచే విధంగా గానీ మాట్లాడలేదు. మన నాయకుడు రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలో ఏదైతే డిమాండ్‌తో, నేషనల్ లెవల్ కులగణన చేయాలని చేపట్టిండో, అలాగే చేవెళ్ళలో నిండు సభలో చేసిన ప్రామీసులు ఈరోజు పూర్తికాబోతున్నందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు.

అలాగే, వర్గీకరణ కోసం రిటైర్డ్ జడ్జ్‌గారు షమీమ్ అక్తర్ గారి ద్వారా దీన్ని పూర్తి చేసి ముందుకు వెళుతున్న తరుణంలో, దీనికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా, ముఖ్యమైన న్యాయపరమైన అంశాలన్నింటినీ కూడా గౌరవ మంత్రిగారు రాజనరసింహ గారు విడదీసి చెప్పారు. గౌరవ మంత్రిగారు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు కూడా సెన్సెస్ అయిన తరువాత తప్పనిసరిగా ఆ ప్రాతిపదిక మీద ఎంత పర్సెంటేజ్ పెరిగితే అంతిస్తామని మాటిచ్చారు. కానీ, ముందుగనే పెంచుంటే బాగుండేదేమో అని నా అప్పీల్. ఎందుకంటే, 2011 సెన్సెస్ తీసుకున్నారు కాబట్టి, ఇప్పుడు నాకున్న నాలెడ్జ్ ప్రకారంగా దళితులు 22% వరకు పెరిగారనేది నాకున్న సమాచారం అధ్యక్షా. భారతదేశంలో కూడా ఆల్ మోస్ట్ ఆల్ ఇంతే పెరిగింది కాబట్టి, తప్పనిసరిగా ఈ పెరుగుదలని దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా ఈ పర్సెంటేజ్ పెంచాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మేము అంబేద్కర్ వారసుల్లాగా ఉంటూ, అందరికీ సమ న్యాయం జరగాలనీ, కులమూ మతమూ అనేది లేకుండా ఎవ్వరికైనా సరే న్యాయం జరగాలనే కోరుకునే జాతి అధ్యక్షా. కానీ, మీ ద్వారా గౌరవ మంత్రివర్యులు రాజనరసింహ గారికి ఒక అప్పీల్, అన్నగారూ, మా ఉపకులంలో ఉన్న మా పూజారులు... పంబాలైన, జంగమైన, నేతగానైనా... వాళ్ళందరూ కూడా మా సబ్‌క్యాస్ట్ కాబట్టి, నేను అంత్రోపాలజికల్లీ గానీ, సోషలాజికల్లీ గానీ చాలామందితో మాట్లాడడం జరిగింది. దీనిలో ఒకసారి విచారించి, ఈ బిల్లు ప్రవేశపెట్టే ముందు మరొక్కసారి ఆలోచించి, వారిని విడదీయకుండా మా గ్రూపులోనే వేసి, ఎందుకంటే, కవలలను విడదీసినట్టు అయిపోతుంది. కవలలను విడదీస్తే ఎలా బాధ ఉంటుందో మీ అందరికీ తెలుసు. మనం చూస్తుంటాం. వీణ-వాణి ఇద్దరూ తలలు ఎలా కలిసున్నాయో ఇప్పటికీ చూస్తున్నాం. అలాంటి బంధం మాది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో కూడా, మీరు మరొక్కసారి పునర్విచారించి దానిపైన మరొక్కసారి తప్పనిసరిగా విచారిస్తారని నేననుకుంటున్నాను.

అధ్యక్షా, అలాగే, కులతత్వం మతతత్వ శక్తులతో పోయేవారికి లోబడి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ భయపడదు. కాంగ్రెస్ అంటేనే దళితులు, దళితులంటేనే కాంగ్రెస్. కాబట్టి, తప్పనిసరిగా ఎవరైతే మా జాతికి మతోన్మాదులని ఒక నింద వేస్తున్నారో, వారికి ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. మేము మతాలకు గానీ, కులాలకు గానీ ఎప్పుడూ కూడా తల ఒగ్గం. ఖచ్చితంగా అంబేద్కరిస్టులం. అంబేద్కర్ వాదనలతో వెళ్ళేవాళ్ళం. కాబట్టి, ఇది గమనిస్తూ, మాపైన పడ్డ నిందనలు గౌరవ మంత్రివర్యులైన రాజనరసింహ గారు..., మా జాతి వాళ్ళకు కొన్ని అపోహలున్నాయి. వాటిని తీర్చాలి. ఎందుకంటే, దొబ్బి తిన్నరు, అడ్డుకున్నారని, దోచుకున్నారనే ఒక అపవాదు వేశారు. గతంలో ఏమి జరిగిందో తెలియదుగానీ ఇప్పుడు పూర్తిగా ఈ బిల్లుకు లీగల్‌గా ఎలాంటి ఆటంకాలు రాకుండా ముందుండి, కొట్లాడే ముందు వరుసలో ఉంటామని మీకు తెలియజేస్తున్నాను.

ఒక్కసారి గౌరవ మంత్రివర్యులను ఉషామెహ్రా కమిషన్ రిపోర్టులో కూడా, if I am not wrong, item No.07 Page No. 54 of the Usha Mehra Report, Madigas are better than Malas in Telangana అని రిపోర్టులో ఉంది. ఒకసారి అదికూడా దృష్టిలోకి తీసుకొని, ఎందుకంటే మాలలకు ఎలాంటి వృత్తులు లేవు. ఇంతకుముందు మా పెద్దలు వివేక్ గారు కొన్ని అంశాలు మీ దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగాల్లో కానివ్వండి, ప్రభుత్వ ఫలాలు కానివ్వండి, మరి ఏవైనా కూడా మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ అపవాదును మీరు తొలగిస్తారని భావిస్తున్నాను. (జిన్ కా ఉత్‌నా ఆబాదీ ఉన్‌కో ఉత్‌నా హిస్సాదారీ) విధంగా మీరు ఈ బిల్లుని ముందుకు తీసుకెళ్ళి, పూర్తి బాధ్యతలు తీసుకున్నారు కాబట్టి, ఎన్నో రోజులుగా ఉన్న ఈ సమస్య పరిష్కారం పూర్తయ్యి, తిరిగి ఒక మంచి

సోదరభావంతో అందరూ, గ్రామాలలో ఇప్పటికే ఒకరి మధ్యన ఒకరికి చాలా అపోహలు, వ్యత్యాసాలు వచ్చినాయి కాబట్టి, వీటన్నింటినీ నివృత్తి చేయవలసిన బాధ్యత మనపైన ఉంది కాబట్టి, అధ్యక్షా, తమరిద్వారా నేను మంత్రిగారికి విన్నవించుకుంటున్నా. నాకు సమయమిచ్చినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అధ్యక్షా. థ్యాంక్యూ.

3.40 సా. & 3.50 సా.

SRI THOTA LAXMI KANTHA RAO (JUKKAL) :- Hon'ble Speaker Sir, I extend my heartfelt gratitude for granting me the opportunity to address this august Assembly on this momentous occasion. Today, we stand at the threshold of history, poised to make a landmark decision – the sub-categorization of Scheduled Castes (SCs) in Telangana. This Bill is not merely a policy change; it is a decisive step toward achieving real social justice by addressing inequities that have persisted for generations.

The Scheduled Caste Sub-Categorization Bill represents a significant legislative initiative aimed at ensuring a more equitable distribution of benefits under affirmative action policies within the SC community. Acknowledging the internal stratification within this diverse group, the bill seeks to create subcategories to better implement reservation policies across education, employment, political representation, and other critical areas.

India's Dalit population, comprising over 200 million individuals and approximately 16.6% of the nation's population, has long grappled with unequal access to opportunities. While some groups have progressed, others remain trapped in cycles of deprivation. Under the dynamic leadership of our Chief Minister Sri A. Revanth Reddy garu, Telangana now leads the nation in pioneering a model of affirmative action that promotes fairness and inclusivity within reservations, thereby making justice more meaningful.

By taking this bold step, we reaffirm our commitment to the constitutional ideals of equality and social justice. This initiative resonates deeply with Dr. B.R. Ambedkar's vision of an inclusive democracy, where every individual – regardless of caste or birth – has an equal opportunity to thrive.

Today, this Assembly has the honor of shaping history and setting a transformative precedent for our nation.

2. The Social History of Caste and Untouchability:

To grasp the significance of this moment, it is essential to understand the historical context that made these measures necessary. For centuries, India's caste system rigidly divided society into a hierarchical structure.

At the very bottom of this hierarchy were us "untouchables," who were entirely excluded from the four varnas and relegated to the status of outcasts. We were often referred to as the "Panchamas" – the fifth varna – effectively placing us outside the caste system altogether.

3. Philosophical and Theoretical Foundations:

Our resolve today is drive not only by the weight of history but also by the enduring principles of social justice.

Political philosopher, John Rawls taught us that justice is fairness – a society must structure inequalities in ways that benefit its least advantaged members. The sub-categorization of Scheduled Castes reflects Rawls's Difference Principles, ensuring that the most disadvantaged among Dalits receive greater support. This approach makes equality of opportunity more substantive and impactful for those who need it most.

Similarly, theorist Nancy Fraser reminds us that true justice demands both the redistribution of resources and the recognition of marginalized identities. Injustices, she argues, are "two-dimensional," encompassing economic deprivation and cultural disrespect.

Hon'ble Speaker Sir,

The sub-categorization policy is a crucial step toward realizing Dr. Ambedkar's ideal of social democracy. By uplifting Dalit sub-groups that have yet to fully experience the benefits of freedom, we move close to the vision of a society where every individual holds equal value. This

initiative reaffirms the principle that equity - not merely formal equality – is the essence of justice.

4. Historical Evolution of Reservations:

The concept of reservations – affirmative action for historically oppressed communities – did not emerge overnight. It has a long and rich history, shaped by visionary reformers and the hard-fought political struggles of the past 150 years.

In the late 19th century, social reformers like Jyotirao Phule in Maharashtra spearheaded efforts to challenge the caste hierarchy. Phule emphasized education and empowerment for the lower castes, laying the groundwork for transformative social change. By the early 20th century, these ideas began to take shape in policy, championed by progressive leaders and princely rulers. Among them, ChhatrapatiShahu Maharaj of Kolhapur stood out as a pioneer. In 1902, he introduced a landmark reservation policy, allocating 50% of government jobs in his state to non-Brahmins and other backward classes, including untouchables.

5.Reservations have undoubtedly opened doors for Dalits:

Hon'ble Speaker Sir, While reservations have undoubtedly opened doors for Dalits as a whole, over the decades, a concerning pattern has emerged within the Scheduled Castes (SCs). Not all SC communities have benefited equally from these quotas. Certain relatively better-off or more populous sub-castes have secured a bigger share of reserved opportunities – in jobs, education, and political representation – while others, often those more marginalized socially or geographically, have continued to languish with minimal benefits.

These observations are not based on mere speculation but are firmly supported by data. Since the 1960s, communities like the Madigas have voiced concerns about their lack of equitable access to reservations. Despite comprising 62% of the total SC population, we have consistently been underrepresented in proportion to our numbers.

In 1965, the B.N. Lokur Committee recognized this disparity and recommended the removal of certain socially advanced SC groups from the list, identifying the Madigas as among the most severely disadvantaged. Later, in united Andhra Pradesh, the Justice P. Ramachandra Raju Commission was appointed in 1996 to systematically examine the distribution of benefits among SC sub-castes. The findings were both revealing and unsettling. A couple of sub-castes, have monopolized the majority of SC reservation benefits, far exceeding their proportional representation within the SC population. Conversely, other sub-castes, notably the Madigas and smaller groups like the Relli community, were grossly underrepresented. The most marginalized among the Dalits were being left behind, while those better-positioned within the group accrued the bulk of the benefits. The Commission concluded that this "disproportionate distribution" was undeniable and required urgent correction.

The principle of "rationing justice within the justice" of reservations extends the idea of social justice to its logical conclusion.

Our move today directly addresses this moral and practical challenge by introducing internal classification to ensure NO sub-caste among Dalits remains "untouchable" in the new India's journey toward progress and equality.

6. Legal Battles and Court Verdicts:

In the late 1990s and early 2000s, as movements advocating for SC sub-quotas gained traction in states like Andhra Pradesh, Punjab, and Tamil Nadu, state governments began exercising their discretion to address these demands. Following the Raju Commission's recommendations, Andhra Pradesh issued an order in 2000 dividing the 15% SC reservation into four categories – A, B, C, and D – each allocated to specific sub-castes. Similarly, Punjab had earlier enacted a 1975 notification splitting its SC reservation into two halves: 50% for Balmiki/ Mazhabi Sikhs and 50% for other SC communities.

While these initiatives were well-intentioned, they soon encountered legal obstacles. The matter eventually reached the Supreme Court.

In E.V. Chinnaiah Vs State of Andhra Pradesh (2004), a five-judge Constitution Bench of the Supreme Court struck down Andhra Pradesh's sub-categorization scheme. The Court held that once castes are included in the Presidential SC list, they form a single, homogenous class under the Constitution.

The judgment clarified that the power to identify Scheduled Castes rests solely with Parliament and the President under Article 341, leaving no room for states to legislate sub-classifications. Consequently, the Chinnaiah ruling mandated that reservation benefits be distributed uniformly across the entire SC category. Following this verdict, Punjab's longstanding sub-quota for Balmiki/Mazhabi Sikhs was invalidated by its High Court in 2006, and similar plans in other states were put on hold. This decision posed a significant legal hurdle for sub-categorization proponents, effectively halting progress for over a decade.

However, over the subsequent years, legal and academic discourse evolved, emphasizing that substantive equality often necessitates differentiation within broad categories. This understanding culminated in a landmark judgement on August 1, 2024, when a seven-judge Constitution Bench of the Supreme Court overruled E.V. Chinnaiah and uphold the validity of sub-classifications of SCs and STs for reservation purposes.

In a 6-1 majority verdict, led by Chief Justice D.Y. Chandrachud, the Court affirmed that states have the authority to categorize Scheduled Castes into sub-groups to ensure equitable distribution of reservation benefits. This extraordinary decision, where a larger bench overturned a prior constitutional bench ruling, reaffirmed the principle that equality requires treating differently-situated groups differently to achieve fairness. The Court's new jurisprudence laid down critical guidelines and rationale. It acknowledged that there are "most disadvantaged" sections even within the Scheduled Castes who have historically been excluded from benefiting fully due to internal caste hierarchies. Sub-classification, the Court emphasized, is not a violation of equality but rather a mechanism to "realize the true essence of equality" by ensuring equitable access for all sub-groups.

The verdict further stipulated that sub-quotas must be grounded in sound empirical data reflecting the relative backwardness and underrepresentation of specific sub-castes. Additionally, it imposed an essential safeguard any policy of sub-classification would remain subject to judicial review to prevent its misuse for political purposes.

Today, this Assembly stands at the forefront of this transformative moment. We must feel extremely proud and extend our heartfelt gratitude to our visionary leader Sri A.Revanth Reddy garu as we are among the first in India to seize the opportunity afforded by the Supreme Court's enlightened judgement, crafting a fairer reservation framework in alignment with the principles of equity and the law of the land.

7. The Telangana Model and Revanth Reddy's Leadership:

With the legal green light, Telangana has acted swiftly and decisively to implement Scheduled Caste (SC) sub-categorization under the visionary leadership of our Chief Minister, Sri A. Revanth Reddy. Our state, known for championing progressive social policies, once again leads from the front in the pursuit of equitable justice. The Government constituted a one-member Judicial Commission, headed by retired Justice Shameem Akhtar, to examine disparities among SC communities in Telangana. The Commission was tasked with collecting extensive data and conducting consultations, building on the groundwork laid by earlier studies in Andhra Pradesh, but focusing on Telangana's present demographics and socio-economic realities.

Over the past several months, the Akhtar Commission engaged with stakeholders, received representations from various SC community organizations, and analyzed detailed statistics on education, employment, and socio-economic indicators across all SC sub-castes in the state.

The Commission submitted its comprehensive report on 3rd February 2025, to a Cabinet sub-committee, revealing findings

consistent with patterns observed in other states: certain SC communities in Telangana had benefited more from reservations in jobs and education, while many smaller and more marginalized castes had received negligible representation. Acting on these findings, our Government developed a three-fold sub-categorization model for the 15% SC reservation in Telangana.

On 4th February 2025, during a Special Session of the Telangana Assembly, the Hon'ble Chief Minister tabled the Commission's Report and the proposal for sub-categorization marking a transformative step towards targeted social justice.

The proposed model divides Telangana's 59 SC communities into three Groups – Group A, Group B and Group C for allocation of reservations. Each group is allocated a proportion of 15% SC quota based on their population, share and degree of under-representation as recommended by the Commission. Without dwelling into excessive statistics the broad allocations are: Group-1 gets 1%, Group-2 gets 9% and the Group 3 gets 5% within the 15% quota.

The Bill to amend the Telangana Reservations Act accordingly has been introduced. It incorporates the three group formula and establishes a mechanism for periodic review of the sub-categories to allow for adjustments if any group progresses significantly.

As I conclude, I appeal to all the Members of this House to support this historic initiative with unity and resolve. Let us send a powerful message that Telangana stands united in the cause of social justice. In the years ahead, when Dalit students from the most deprived sub-castes rise to become Doctors, Engineers, Civil Servants and leaders enabled by opportunities created today, they will look back and thank this Assembly and the forward-thinking leadership of Sri A. Revanth Reddy garu for his vision and courage. Thank you Sir.

4.00 సా. **శ్రీ మందుల సామేల్ (తుంగతుర్తి):-** ధన్యవాదాలు అధ్యక్షా. యావత్ తెలంగాణ మాదిగ జాతి పక్షాన, మా పసి గుడ్డుల పక్షాన, మా యువతరం పక్షాన, మా కష్టజీవుల పక్షాన, వేలాది సంవత్సరాలుగా అణగబడి, అణిచివేయబడి, విముక్తి కలిగించిన రాష్ట్రముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డిగారికి మా జాతి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నాను. అదే విధంగా ఈ సబ్ కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న గౌరవనీయులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారికి, గౌరవనీయులు శ్రీధర్‌బాబు గారికి, గౌరవనీయులు దామోదర్ రాజనర్సింహ గారికి, సీతక్కగారికి, పొన్నం ప్రభాకర్‌గారికి, షమీమ్ అక్తర్ గారికి, మరియు ఈ సభలో ఉన్న నా తోటి సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నాను.

ముప్పై సంవత్సరాల పోరాటం కాదిది, అంతకుముందే అగ్ర కులాలు కావచ్చు, ఎవరైనా కావచ్చు, సంస్కరణవాదులు కావచ్చు, మాదిగలు ఈ విధంగా అణచివేయబడుతున్నారు, అస్పృశ్యతకి గురవుతున్నారు కాబట్టి వీళ్లను కూడా సమాజంలో కలపాలని చెప్పి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి గారు, యాదగిరి గుట్టను మాదిగలు ముట్టొదనే ఒక సిస్టం ఉంటే, అందరినీ తీసుకుపోయి ఆ గుళ్లో దేవుడికి మొక్కించిన సందర్భం. నిన్న మనం ఒక గొప్ప నాయకుడి పేరుని తెలుగు విశ్వ విద్యాలయంకి పెట్టుకున్నాం. సురవరం ప్రతాపరెడ్డిగారు. ఆనాడే సురవరం ప్రతాపరెడ్డి గారు మాదిగలని తీసుకుపోయి, ఈనాడున్న రెడ్డి హాస్టల్‌లో మీటింగ్ పెట్టి, ఆనాడు రాజ్‌బహదుర్ వెంకటరమణారెడ్డి గారిని కలుపుకుని, ఆనాడే అరుంధతి మహాసభను పెట్టిన మహనీయులు ఉన్నారు కాబట్టి, వారికి కూడా ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా సామాజిక న్యాయం గురించి ఆలోచింపచేసింది. ఆనాడు బాబు జగ్జీవన్ రాం దేశానికి రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, ఇందిరా గాంధీగారి మంత్రివర్గంలో బ్రహ్మాండమైన అవకాశాలిచ్చారు. అదే విధంగా మొన్న తెలంగాణ ఏర్పడడానికి జగ్‌జీవన్ రాం గారి కుమార్తె మీరాకుమార్ గారికి అవకాశం ఇచ్చారు. అయితే ఇవ్వాళ తెలంగాణలోగాని, ఆంధ్రప్రదేశ్‌లో గాని ఎవరికన్నా మాల, మాదిగలకు భూములున్నాయి, అవకాశాలు ఉన్నాయి అంటే ఒక్క కాంగ్రెస్ పార్టీ చేసింది తప్ప, ఎవరూ చేయలేదు.

అందుకోసమనే ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా, 140 సంవత్సరాల నుండి నిలబడిందంటే, పేదల పక్షాన నిలబడింది కాబట్టే, కాంగ్రెస్ పార్టీ నేటికి నిలబడగలిగింది. అందుకోసమనే ఇవ్వాళ మా మాదిగలు లక్షలాది మంది మాదిగలు ఈ సమాజానికి అండగా ఉన్నారు. 30 సంవత్సరాలకు పైగా ఈ ఉద్యమం కొనసాగుతూ వచ్చిందంటే కారణం మాదిగలు ఈ సమాజానికి అందించిన సేవలే కారణం. సచ్చిన గొడ్డును తీసి, తోలు వలిచి కాలికి చెప్పయిండు, పెళ్లికి డప్పయిండు. కనుక మాదిగ జాతి ఈ సమాజానికి మహోన్నతమైన సేవలందించింది కాబట్టి నేను ఇంకొక మాట కూడా చెబుతున్నాను. ఇవ్వాళ మనమంతా నెత్తికి రంగులేసుకుంటున్నాం. ఆనాడే దొరలకి చెప్పులు కుట్టిన నాడు ఆ చెప్పుల తోలు తెల్లగా ఉంటే దానికి వేసిన రంగు, ఇవ్వాళ మనం నెత్తికి వేసుకుంటున్నాం. ఇంకోటి ఆ తోలు ఊడాలన్నా కూడా ఆ టెక్నిక్ మాదిగలకి తప్ప, ఇంకొకరికి తెలవదు. ఇవ్వాళ చెరువు కట్టకి పోయి, తంగేడు కట్టె, రేగు కట్టె తెచ్చి పనిముట్లుకి ఆ చెక్కతో సమాజానికి మంచిగా సేవలందించిన చరిత్ర కూడా ఉన్నది. అందుకోసమనే ఈ మాదిగ జాతి ఎడ్లకు పట్టెలు కుట్టేది కూడా మాదిగ జాతే.

వ్యవసాయరంగంలో కూడా సేవలందించడమే కాదు, గొండ్లకు, యాదవులకు తిత్తి కుట్టింది మా మాదిగ జాతి వాళ్లే. కనుక అన్ని కులాలతో ఈ మాదిగలకు సంబంధాలున్నాయి. అందుకోసమే అణచబడిన మాదిగను,అస్పృశ్యతకి గురైన మాదిగను 30 సంవత్సరాలు నిలబడగలిగారంటే, అసమానతలు తొలగించి, మా హక్కులు మాకు కావాలి, మా రిజర్వేషన్లు మాది మాకు కావాలి, మా వాటా మాకు కావాలని దాదాపుగా ముప్పై ఏళ్ల నుండి కొట్లాడుతున్నామ‌ు. కాని ఇవ్వాళ మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డిగారు సుప్రీం కోర్టు ఆర్డర్ వచ్చిన వెంటనే మా అందరినీ పిలిచి, దీనికి తప్పకుండా చట్టం తీసుకొస్తామని చెప్పారు. వారు ఈ మాటకు కట్టుబడి, 9 నెలల్లో 30, 40 ఏళ్లుగా జరుగుతూ వస్తున్న పోరాటం ఈ 9 నెలల్లో పూర్తి చేసిన ముఖ్యమంత్రిగారికి , రాష్ట్ర మంత్రివర్గానికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎప్పుడైనా, ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి మేం అండగా ఉంటాం. ఎందుకంటే మేం కళ్లారా చూశాం, ఉద్యమంలో ఏం జరిగిందో మనం చూశాం. మాదిగలకు మేలు ఏ విధంగా జరుగుతుందో ఇప్పుడు మనం చూస్తున్నాం. అందుకనే మొన్న జరిగిన ఎన్నికల్లో మాదిగలు ఏకధాటిగా కాంగ్రెస్ వైపే ఉన్నారు. 2018లో రాహుల్ గాంధీగారి డిక్లరేషన్ కూడా అన్నిటిని పరిగణనలోకి తీసుకుని, కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం చేయాలని చెప్పి, డా.అంబేద్కర్‌గారు రాసిన రాజ్యాంగాన్ని సవరించి, మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయడం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి నేను మా జాతి పక్షాన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇంకొక మాట మా మాల సోదరులకు మనవి చేస్తున్నా. మీరు సహకారం అందించినందుకు మీకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అన్నదమ్ముల్లా కలిసి ఉందాం, ఎందుకు మనకు పంచాయతీ? ఎందుకంటే మీరు కొంత చదువుకున్నారు. మేము నైజాం కింద అణచివేయబడ్డాం. 92 భూస్వాముల వలన అణచివేయబడ్డాం. జాగీర్దారుల కింద అణచివేయబడ్డాం. కాని బ్రిటీష్ వారు ఎవరినైతే దగ్గరకు తీశారో, వారు చదువు నేర్చుకున్నారు. కనుక ఇక్కడ మేము వెనుకబడిపోయాము. ఇప్పుడిప్పుడు కాంగ్రెస్ పార్టీ హాస్టళ్లు పెట్టి, రిజర్వేషన్లు ఇచ్చి, ఆ మాత్రం అవకాశం కల్పించింది కాబట్టి, మేం చదువుకుంటున్నాం. కాబట్టి మేం అసెంబ్లీకి రాగలిగాము. ఆ రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే, అందుకని ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి మాలలు, మాదిగలు, ఉప కులాలు తోడుగా ఉంటారని చెప్పి, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి, ఒక విషయం చెబుతున్నాను. మా తుంగతుర్తి నియోజక వర్గంలో నిన్న రాత్రి ఒక హత్య జరిగింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని, తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ధన్యవాదాలు సార్.

4.10 సా. మిస్టర్ స్పీకర్:- డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారు రెండు నిమిషాలు మాట్లాడాలి.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు):- అధ్యక్షా, అందరు సభ్యులు మాట్లాడిన తరువాత మాట్లాడుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు తప్పకుండా మాట్లాడాలని అందరూ వేచి చూస్తున్నారు. ఇది చాలా చారిత్రకమైన రోజున నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు

మీకు మొట్టమొదట ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, చాలా మంది సభ్యులు చాలా విషయాల గురించి మాట్లాడారు. కానీ, నిజం చెప్పాలంటే ఈ వర్గీకరణ బిల్లుకు అన్ని విధాలా తానై, ఒంటరిగా ఒక్కడై ఈరోజు సభలో ఉండి, అందరినీ కలుపుకొని ఎవ్వరూ ఎదురించినా, ఈ వర్గీకరణ బిల్లును తీసుకొచ్చిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా సబ్ కమిటీలోని ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారికి, దుద్దిళ్ల శ్రీధర్ బాబుగారికి, పొన్నం ప్రభాకర్ గారికి, వుల్లు రవిగారికి, సీతక్క గారికి, ఈ బిల్లును తీసుకొచ్చినవారందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి రాజ్యాంగం ద్వారా నా జాతికిచ్చిన రిజర్వేషన్ ఈరోజు నిజమై అమలుకు శ్రీకారం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలా మంది ఈరోజు చాలా విధాలుగా మాట్లాడుతున్నారు. There is a saying 'success has many friends, failure is an orphan' 2004లో ఈ యొక్క వర్గీకరణ బిల్లును రాష్ట్రం చేయరాదని సుప్రీంకోర్టు కొట్టివేసినప్పుడు ఈ మాదిగల పక్షాన ఏ ఒక్కరు కూడా నిలబడలేదు. They became orphans. ఆరోజు కాంగ్రెస్ పార్టీ చేయాలని ప్రయత్నం చేసినా, 2004-2009 వరకు తెలంగాణలో ఉద్యమం జరుగుతున్నందున, కేంద్రంలో యూపిఏ ప్రభుత్వం ఉన్నా చేయలేకపోయాము. ఈరోజు బీజేపి సభ్యులైన పాయల్ శంకర్‌గారు, టీఆర్ఎస్ నాయకులు మేము కూడా సహకరించామని, మేము కూడా ఈ బిల్లును తీసుకొచ్చామని చెప్పారు. కానీ, ఎవ్వరూ కూడా చేయలేదు. 2014లో ఇక్కడ బీఆర్ఎస్ ప్రభుత్వం, అక్కడ ఎన్డీయే ప్రభుత్వం ఉన్నది. ఇద్దరూ కూడా అలయన్సులోనే ఉన్నారు. ఆరోజు ఈ బిల్లును తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం గానీ,

(అంతరాయం)

వినండి సార్ వినండి. మీరు అలయన్స్‌లో ఉన్నా, లేకపోయినా సోదరులుగా ఉన్నారు కానీ, ఎప్పుడు కూడా తీసుకురాలేదు. పాయల్ శంకర్ గారు అన్న మాట గురించి నేను చెబుతున్నాను. సార్ 2014 నుండి మీరే ఉన్నారు..,

మిస్టర్ స్పీకర్:- సత్యనారాయణ గారు.., సత్యనారాయణ గారు.., ఇటు తిరిగి మాట్లాడండి.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ:- It is much harder to struggle against irrelevance than against exploitation. అందుకే ఆశయాలను అమలులో పెడితే మనిషి మహనీయుడవుతాడని అంబేద్కర్ గారు చెప్పిన మాటకు నిలువుటద్దం మన గౌరవ ముఖ్యమంత్రిగారు. అంబేద్కర్ ఆశయ సాధనలో కాంగ్రెస్ పార్టీ మూల సూత్రాలకు చివరి వ్యక్తి వరకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాహుల్ గాంధీగారి నాయకత్వంలో పని చేస్తున్న మన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిజంగా ఈ చారిత్రాత్మక రోజున నేను మరియు నా జాతి తరఫున ఈ అసెంబ్లీ సమావేశాలను నా జాతులు గత 30 సంవత్సరాల పోరాటంలో విజయం సాధించడంలో కీలక పాత్ర వహించి ఈ రోజు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతున్నందుకు శాసన సభ్యునిగా నేను గర్వపడుతున్నాను. ఈ సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందుతుందంటే నిజంగా భావోద్వేగానికి గురవుతున్నాను, గూస్‌బంప్స్ కూడా వస్తున్నాయి. చాలా మంది ఈ పదాలను వింటుంటే.., ఒక సమాజంలో ప్రజలందరికీ సమాన హక్కులు అందించే విధానమే న్యాయమని నెల్సన్ మండేలాగారు అనేవారు. A system that provides equal rights in a society is justice. అలాగే ఈ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలుపుతున్న నా తెలంగాణలోని వివిధ రాజకీయ పార్టీల శాసన సభ్యులందరికీ పేరు, పేరునా నా జాతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందని పిచ్చికూతలు కూసే వారికి బిల్లు ఒక సమాధానమని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారే తన డైరీలో రాసుకుంటూ ఫిబ్రవరి 4వ తేదీని సోషల్ జస్టిస్ డేగా రాసుకుంటానని స్వయంగా చెప్పారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణమైన విజయం సాధించినందుకు దళిత విక్టరీ డేగా లేదా దళిత విజయ దివస్‌గా ప్రకటించాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా చాలా విషయాల గురించి వివరించాలని ఉంది గానీ, ఇతర కార్యక్రమాలు ఉన్నందున ముఖ్యమంత్రిగారు బయటికి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి, I want to cut my speech.. ఈ దేశ మొట్టమొదటి ప్రధానమంత్రిగారైన జవహర్‌లాల్ నెహ్రూగారు సోషలిస్ట్ భావాలు, సామాజిక న్యాయం కలిగిన మహా మనిషి, కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శి అయిన వారి

మాటల్లో చెప్పాలంటే, మన దేశంలో నిజమైన న్యాయమనేది సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమాన హక్కులు ఇవ్వడమే నిజమైన జస్టిస్ అని చెప్పవచ్చు. True justice in our country is about giving equal rights to all communities in the society. అందుకే దళితులకు వర్గీకరణ చేసిన రోజు చరిత్రలో చారిత్రాత్మకమైన రోజని, ఎందుకంటే 30 సంవత్సరాలుగా, 3 దశాబ్దాలుగా మేము పోరాడుతున్నాము. చరిత్రలోకి వెళితే 75 సంవత్సరాల రాజ్యాంగం అమలు ఈరోజు నుండి నా ప్రజలకు అందబోతుందని, వర్గకరణ కోసం అమరులైన ఎంతో మంది మాదిగ అమర వీరుల ఆత్మకు ఈరోజు శాంతి చేకూరుతుందని నేను తెలియజేస్తున్నాను. వర్గీకరణ ఉద్యమం దేశ చరిత్రలో లెక్కించబడింది. అంబేద్కర్ గారు చెప్పినట్లు నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనం కోసం జీవిస్తే జనం గుండెల్లో నిలిచిపోతావు అన్న మాటల్లో అర్థం ఈరోజు ఇంత త్వరగా మన ముందుంచిన మా ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి పేరు నా తెలంగాణ మాదిగ ప్రజల గుండెల్లో లిఖించబడుతోందని తెలియజేయుటకు నేను గర్వపడుతున్నాను. వర్గీకరణ బిల్లు రూపకల్పన కోసం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన గంటలోపు నిండు అసెంబ్లీ సభలో వర్గీకరణ చేస్తానని మాట మొదలు కొని క్యాబినెట్ సబ్ కమిటి యొక్క పని తీరు, అధికారుల వివిధ రాష్ట్రాల పరిశీలన వన్ మేన్ కమిషన్ ఏర్పాటు, ఈ కమిషన్ పనితీరు, కమిషన్ ఇచ్చిన రిపోర్టులో 24 గంటల్లో సబ్ కమిటీ ఆమోదం, సబ్ కమిటీ ఆమోదమైన 24 గంటల్లో శాసన మండలిలో ఆమోదం తెలిపిన తరువాత, బిల్లుపై అభ్యంతరాలు వస్తే ఆయన సహృదయంతో మళ్లీ కమిషన్‌కు సమయం ఇచ్చి తిరిగి పరిశీలించమని కోరి, నెల రోజుల్లోపే బిల్లును ఆమోదం తెలిపిన గౌరవ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిగారు ఇంటిగ్రిటీ ఉన్న నాయకుడని, ఆయన పడిన కష్టం నా జాతి ఎన్నటికీ మరచిపోదని అతి దగ్గర నుండి చూసిన వాడిగా చెబుతున్నాను. నిజంగా ఈ సభ నుండి గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఈ రాష్ట్ర కాంగ్రెస్ హైకమాండ్‌కు, కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ పాదాభివందనాలు చెప్పాలని ఉంది. వర్గీకరణ ఉద్యమంలో ఎంత న్యాయం ఉందో, ఈ వర్గీకరణ బిల్లును అమలు చేయడంలో న్యాయంగా వ్యవహరించి సంపూర్ణ న్యాయం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మరొక్కసారి నా జాతుల తరఫున, ఈ రాష్ట్రప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

శ్రీ కాలె యాదయ్య(చేవెళ్ళ):- మూడు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణకు సైతం ప్రత్యేకంగా సమావేశమైన శాసనసభ, శాసనమండలి ఆమోదం తెలిపాయి. మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రప్రభుత్వం శాసన సభ, మండలిలో ఒకేరోజు ఆమోదింపజేసింది. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ కమిషన్ నాలుగు సిఫారసులు చేసింది. వాటిలో రాష్ట్రంలోని మొత్తం 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించడం, ఉద్యోగాల భర్తీ విధానం, రోస్టర్ పాయింట్ల విభజన, ప్రతిపాదనలను సర్కార్ ఆమోదించింది. క్రిమిలేయర్ ప్రతిపాదనను తిరస్కరించింది. ఈ నివేదికను మంత్రి మండలి ఆమోదించిన అనంతరం సంబంధిత నివేదికను శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టి ఆమోదించింది. ఫిబ్రవరి 4వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా జరుపుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

4.20 సా. బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మాల, మాదిగలు ఉప కులాల వారు తమకు చెందాల్సిన రిజర్వేషన్లపై దశాబ్దాలుగా పోరాటం చేశారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కార్యాచరణ రూపొందించింది. ఈ రోజు ఆ నివేదికను ఆమోదింపజేసుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన ఫిబ్రవరి 4న ఆయా వర్గాలు తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా జరుపుకోవాలని ఆయన కోరారు.

ఎస్సీ వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ 199 పేజీల నివేదికను అందజేసింది. ఇందులో 59 కులాలపై వివరణాత్మక చర్చను పొందుపరిచింది. 2024 నవంబర్ 11న బాధ్యతలు స్వీకరించిన కమిషన్ 82 రోజుల వ్యవధిలో అధ్యయనం జరిపి ప్రభుత్వానికి ఈ నివేదిక ఇచ్చింది. రాష్ట్రంలోని జిల్లాల్లో బహిరంగ విచారణలు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి, అభిప్రాయాలు తెలుసుకుంది. ప్రజల నుండి నేరుగా అందిన 4,750 వినతులతోపాటు హైదరాబాద్‌లోని

విచారణ కార్యాలయానికి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో వచ్చిన 8,681 విజ్ఞప్తులను పరిశీలించింది. వీటితోపాటు ఎస్సీలోని 59 కులాల జనాభా, అక్షరాస్యత, ఉపాధి, విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆర్థిక సహాయం, రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన డేటాను అధ్యయనం చేసిన కమిషన్ తన నివేదికను రూపొందించింది.

జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం ఆధారంగా అత్యంత వెనకబడిన కులాలను గ్రూప్-1లో, మధ్యస్థ లబ్ధి పొందిన కులాలను గ్రూప్-2లో, మెరుగైన ప్రయోజనాలను పొందిన కులాలను గ్రూప్-3 క్రింద చేర్చి 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఎస్సీ జనాభాలో 61.967 శాతం ఉన్న మాజీ కులాలతోపాటు 18 కులాలను గ్రూప్-2లో చేర్చి 9 శాతం రిజర్వేషన్లను ప్రతిపాదించింది. 29.26శాతం ఉన్న మాల, మాల అయ్యవార్ కులంతో సహా 26 కులాలను గ్రూప్-3లో చేర్చి 5శాతం రిజర్వేషన్లను ఆమోదించింది. ఇక 3.28 శాతం ఉన్న 15 కులాలను గ్రూప్-1లో చేర్చి 1 శాతం రిజర్వేషన్లను పొందుపర్చింది.

అనేక అనుమానాలు, అడ్డంకులు, విమర్శలను అధిగమించి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కులగణనను నిర్వహించి దేశాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. దశాబ్దాలుగా తమకు న్యాయం జరగాలని ఎదురుచూస్తున్న వర్గాలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసింది. వర్గీకరణపై, కులగణనపై అనేక మంది వ్యక్తం చేసిన అనుమానాలను పటాపంచలు చేస్తూ, అసెంబ్లీలో ప్రవేశపెట్టి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ముందుకు నడుస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రి గారికి, సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, ముఖ్యంగా మా జాతి నాయకుడు దామోదర రాజనరసింహ అన్న గారికి, ఈ అవకాశం కల్పించిన తమరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- అధ్యక్షా, తెలంగాణ షెడ్యూల్డు క్యాస్ట్ రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ బిల్లు-2025 ను మంత్రివర్యులు దామోదర రాజనరసింహ గారు ప్రవేశపెట్టి, దీని యొక్కముఖ్య ఉద్దేశాలు, దీని ప్రయోజనాలను సభకు వివరించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాల వర్గీకరణ పట్ల ఉన్న చిత్తశుద్ధిని వారు వివరించడం జరిగింది. దీనికి సంబంధిత మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ గారు, వివేక్ వెంకటస్వామి గారు, మాణిక్ రావు గారు, కడియం శ్రీహరి గారు, పాయల్ శంకర్ గారు, మహమ్మద్ మాజీద్ హుస్సేన్ గారు, కూనంనేని సాంబశివ రావు గారు, వేముల వీరేశం గారు, వేముల ప్రశాంత్ రెడ్డి గారు, కేఆర్ నాగరాజు గారు, తోట లక్ష్మికాంతా రావు గారు, మందుల సామేల్ గారు, డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారు, కాలె యాదయ్య గారు సభ్యులందరూ తమ అభిప్రాయాలను తెలిపి నూటికి నూరు శాతం ఈ సభలో మాట్లాడిన ప్రతి సభ్యుడు ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడి ఈ సభ మొత్తం ఈ వర్గీకరణ విషయంలో అండగా నిలబడినందుకు సభ్యులకందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

పార్టీలకు అతీతంగా రాజకీయాలను ప్రక్కన పెట్టి ఈ సభ పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రక్రియను చేపట్టి, ఆ ప్రక్రియ ద్వారా ఈ రోజు బిల్లు రూపంలో సభ ముందుకు వస్తే, అందురూ దీనికి సంపూర్ణంగా మద్దతు పలికినందుకు తమ ద్వారా సభ్యులకందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నేపథ్యంలో దాదాపుగా 30 సంవత్సరాల నుండి జరుగుతున్న సుదీర్ఘమైన పోరాటం.., ఈ పోరాటం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఎంత సంక్లిష్టంగా ఉండి, చివరికి ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం శ్రీమతి సోనియా గాంధీ నేతృత్వంలో దొరికింది. ఈనాడు ఈ వర్గీకరణ విషయంలో మాదిగ, మాదిగ ఉపకులాల విషయంలో సంక్లిష్టమైన సమస్యగా మారి, తెలంగాణ సమాజం అదేవిధంగా ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో రకరకాల పోరాటాలు ఎదుర్కొని చాలామంది చనిపోయిన వారున్నారు. తెలంగాణ ఉద్యమంతోపాటు ఈ పోరాటంలో ప్రాణాలు అసువులు బాసిన వారు ఎవరైనా ఉన్నారంటే, మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ సందర్భంగా పోరాటంలోనే చాలా మంది చనిపోవడం జరిగింది. వారందరికీ నివాళులు అర్పిస్తూనే ఈ రోజు ఈ సమస్యకు ఈ సభ శాశ్వతమైన పరిష్కారం చూపించడమనేది చారిత్రాత్మకమైన సందర్భమని తెలుపుతున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

వ్యక్తిగతంగా నా మనసుకు చాలా దగ్గరగా ఉన్న అంశం ఇది. నేను ZPTC, MLC, MLA, MPగా ఈనాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వివిధ బాధ్యతలు ప్రజా జీవితంలో నెరవేర్చిన ప్రతి సందర్భంలో ఈ వర్గాలకు అండగా నిలబడి మా ఎదుగుదలలో పూర్తిగా సహకరించి ఈ రోజు ఈ సమస్యకు పరిష్కారం చూపించడానికి నాకొక అవకాశం వచ్చింది. అందుకే ఈ సమస్యను శాశ్వతమైన పరిష్కారం ద్వారా ఈ వర్గాలను ఆదుకోవాలనేదే మా ప్రభుత్వం యొక్క ఆలోచన విధానమని తెలుపుతున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

దీనికి నేపథ్యం.. 2004లో డా.వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ఈ వర్గీకరణ చేపట్టాలి, చట్టం చేయాలని ఇదే సభలో ఆనాడు వారు తీర్మానం ప్రవేశపెట్టి ఈ సభలో తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. అదేవిధంగా ఆ తీర్మాన నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ 2007లో ఉషా మెహ్రా కమిషన్ నియమించి, ఈ కమిషన్ 2008 మే నెలలో తమ నివేదికను కేంద్రానికి అందజేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ -341లో సవరణలు చేయడం ద్వారా రాష్ట్ర అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను పార్లమెంట్‌లో ఆమోదించవచ్చని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. కానీ, వివిధ కారణాల చేత వాయిదా పడుతూనే వచ్చింది, అది అమలు జరగలేదు.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ చరిత్ర మీకు తెలుసు, ఈ దేశ ప్రజలకు కూడా తెలుసు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని రాజ్యాంగ నిర్మాతగా, రాజ్యాంగం రచించడంలో ఛైర్మన్‌గా వారిని నియమించడంతో మొదలు పెట్టిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు మొదటి కేబినెట్‌లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని న్యాయ శాఖా మంత్రిగా నియమించడం జరిగింది. అదే విధంగా దళిత నేత బాబు జగ్జీవన్‌రామ్ గారిని కీలకమైన రక్షణ శాఖ, వ్యవసాయ శాఖ, రైల్వే శాఖా మంత్రులుగా వారిని నియమించడం జరిగింది. అదేవిధంగా ఈ రోజు దేశంలో మొట్టమొదట దామోదర సంజీవయ్య గారిని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, దామోదర సంజీవయ్య గారిని కాంగ్రెస్ పార్టీ 1960 లోనే ఉమ్మడి రాష్ట్రానికి ఒక దళితుడిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉంది అధ్యక్షా. అదేవిధంగా బీహార్ ముఖ్యమంత్రిగా బోలా పాస్వాన్ శాస్త్రిని, రాజస్థాన్ ముఖ్యమంత్రిగా, మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా సుశీల్ కుమార్ షిండే గారిని గవర్నర్‌గా.., అదేవిధంగా ఈ మధ్య కాలంలో పంజాబ్ ముఖ్యమంత్రిగా చరణ్ జిత్ సింగ్‌చెన్నీ నియమించడం.. ఇంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియలో పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఎన్నో ఒడుదొడుకులను, అడ్డంకులను, చాలా గందరగోళాన్ని ఎదుర్కొని తెలంగాణ బిల్లును ఆమోదించిన తెలంగాణ స్పీకర్‌గా శ్రీమతి మీరా కుమారిగారిని కాంగ్రెస్ పార్టీ నియమించింది. వారి నాయకత్వంలోనే బాబు జగ్జీవన్‌రామ్ గారి కుమార్తె మీరా కుమార్‌గారు ఒక దళిత బిడ్డ స్పీకర్ కూర్చీలో కూర్చొని తెలంగాణ రాష్ట్రాన్ని అందించారు. దీనిని కూడా మనం చరిత్రలో గుర్తు చేసుకోవలసిన సందర్భమని తెలుపుతున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూడా మల్లికార్జున ఖర్గే గారు ఒక దళితుడే, ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. అదేవిధంగా ఎస్సీల రిజర్వేషన్ ఉన్నప్పటికీ, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కావాలని, చాలా సంవత్సరాల నుండి వర్గాలలో ఒక డిమాండ్ ఉన్నది. దీని కోసం ఎప్పుడు ఉద్యమాలు జరుగుతునే ఉన్నాయి.

2018 తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ గారు వచ్చినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు స్పష్టంగా హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతుందని చెప్పడం జరిగింది. ఇంతేకాకుండా 2023 ఆగష్టు 26న చేవెళ్ళలో తమరు కూడా సభలో సజీవ సాక్షి. మల్లికార్జున ఖర్గే గారే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో స్పష్టంగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేపడతామని వారు చెప్పారు. వారందరీ నిర్ణయాలు వారందరి ఆలోచన మేరకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు మనం ఈ రోజు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

4.30 సా. అధ్యక్షా, దీనికి సంబంధించి ఒక చరిత్ర ఉన్నది. 1996లో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ నియమించడం, వారు 1997లోని నివేదిక ఆధారంగా వర్గీకరణ చేస్తూ ఏ,బి,సి,డి కేటగిరైజేషన్ క్రింద జీ.ఓ నెం. 68, రోస్టర్ విధానాన్ని అమలు చేస్తూ జీ.ఓ నెం.69లను ఇచ్చారు.

అదే విధంగా, 2000వ సంవత్సరం,ఏప్రిల్ ఒకటో తేదీన ఉమ్మడి ఏ.పిలో వర్గీకరణను అమలు చేయబడింది. దాని తరువాత జరిగిన కోర్టులు, తీర్పులు, సుప్రీం కోర్టు వరకు వెళ్ళడం, అలాగే AP Vs.Chinnaiah కేసులో 2004, నవంబర్ 5వ తేదీన సుప్రీం కోర్టు ఐదుగురి సభ్యుల ధర్మాసనం 3:2 ప్రకారం తీర్పునిచ్చింది. ఎస్సీ వర్గీకరణ కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ 2005, డిసెంబర్ 10న ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానాన్ని కూడా కేంద్రానికి పంపించడం జరిగింది. ఈ ఉషా మెహ్రా కమిషన్ నియామకాలు వంటి అన్నింటి నేపథ్యంలో పంజాబ్ కేసు సుప్రీం కోర్టుకు పోవడం, పంజాబ్ వర్సెస్ అక్కడ ఉండే వాళ్ళ కేసు చాలా సుదీర్ఘ కాలం సుప్రీం కోర్టులో జరిగింది. అప్పుడు అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ప్రతినిధులకు కూడా సుప్రీం కోర్టు నోటీసులిచ్చింది. ఆ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా అభిప్రాయాలను తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఆ నేపథ్యంలోనే సుప్రీం కోర్టులో కూడా మనం ఈ ఏడు మంది జడ్జీల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరువాత, మేము అధికారంలోకి వచ్చిన తరువాత పెద్దలు దామోదర్ రాజనర్సింహా గారి నేతృత్వంలో ఈ శాసన సభలో ఉన్న ఎస్సీ శాసన సభ్యులందరినీ ఒక కమిటీగా ఏర్పాటు చేసి వీళ్ళందరిని ఢిల్లీకి పంపించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సిద్ధార్థ్ లూథ్రా అనే గొప్ప న్యాయవాదిని నియమించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభిప్రాయాలను విస్పష్టంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది, వర్గీకరణ చేయాల్సిందేనని చెప్పి స్పష్టంగా మన వైపు వాదనలను వినిపించడం జరిగింది. ఆ నేపథ్యంలో సుప్రీం కోర్టిచ్చిన తీర్పు ప్రకారం, సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన ఒక్క గంట లోపే, ఆ రోజు కూడా సభ జరుగుతున్నది. సభలో స్పష్టంగా నూటికి నూరు శాతం ఈ వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి ఆ రోజు ప్రకటించాము.

అదే విధంగా, కోర్టు ఆ రోజు ఇచ్చిన కొన్ని విషయాల్లో రాజకీయ కారణాలతో కాకుండా ఎంపరికల్ డేటా ఆధారంగా వర్గీకరణ చేయాలని చెప్పారు. ఎంపరికల్ డేటా క్షేత్రస్థాయిలో అనుభవ పూర్వకంగా సేకరించిన సమాచారం ఒకటి జనాభా, రెండు అక్షరాస్యత శాతం, అనుసరిస్తున్న వృత్తులు, ఉద్యోగాలు, ఆర్థిక పరిస్థితులు వంటి అన్నింటి నేపథ్యాన్ని తీసుకొని ఈ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు మనకు చెప్పడం జరిగింది. వీటన్నింటి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. దానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని చైర్మన్‌గా నియమిస్తూ, సభ్యులుగా శ్రీధర్ బాబు గారిని, దామోదర్ రాజనర్సింహా గారిని, పొన్నం ప్రభాకర్ గారిని, సీతక్క గారిని, పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి గారిని ఈ కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులుగా వేసి, వాళ్లు మొత్తం ఆరు సార్లు సమావేశమై, వాళ్ళిచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకొని వారి సూచన మేరకు One Man Commissionను అపాయింట్ చేశాము. వన్ మ్యాన్ కమిషన్‌లో షమీమ్ అక్తర్ గారిని నియమించి పూర్తిగా సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌లనే కాకుండా, ఉషా మెహ్రా కమిషన్ దగ్గర నుంచి మొదలు పెడితే వివిధ వర్గాలకు సంబంధించి అన్ని రిప్రజెంటేషన్స్‌ను తీసుకున్నారు. వాళ్ళు అందరితో మాట్లాడారు. వారు దాదాపుగా 8,681 రిప్రజెంటేషన్స్‌ను తీసుకున్నారు. జిల్లాల్లో పర్యటన చేయడం కానీ, వారి దగ్గరకు వచ్చి వివరాలు అందించిన అన్నింటిని వారు తీసుకొని స్పష్టంగా పూర్తి స్థాయిలో ఎక్సర్‌సైజ్ చేసి, పారదర్శకంగా..., ఎందుకంటే ఏ ఒక్కరికి కూడా ఇందులో అన్యాయం జరగకూడదు, ఈ కమిషన్ ఇచ్చే నివేదిక పట్ల ఎవరికి అనుమానాలు ఉండకూడదు అని ఒక ప్రత్యేకమైన కార్యాచరణ తీసుకొని అందరి అభిప్రాయాలు విని వారు ఒక స్పష్టమైన సూచనను, నివేదికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది.

ఈరోజు ఈ ఎస్సీ ఉపకులాలలో 59 కులాలున్నాయి. ఈ 59 కులాలకు సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థల్లో వారు చేస్తున్న ఉద్యోగాలు గానీ, విద్యా అవకాశాలుగానీ, రాజకీయ అవకాశాలు గానీ, గ్రాంట్ ఇన్ ఎయిడ్ సంస్థల నుండి కూడా కమిషన్ సమాచారాన్ని సేకరించింది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ తన నివేదికను ఫిబ్రవరి 3, 2025న మా ఈ మంత్రివర్గ ఉపసంఘానికి సమర్పించింది. వెంటనే 4వ తేదీన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసి, వారు ఇచ్చిన కమిషన్ యొక్కసూచనలను తు.చ. తప్పకుండా ఆమోదించడం జరిగింది. ఎక్కడా కూడా మనం కమిషన్ రికమెండేషన్స్‌ను డీవియేట్ చేయలేదు. ఎందుకంటే ఏడుగురు న్యాయమూర్తుల

ధర్మాసనం ఇచ్చిన జడ్జిమెంట్ నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, మంత్రివర్గ ఉపసంఘం ఆరు సార్లు సమావేశాన్ని జరిపి, అధికారులతో, న్యాయనిపుణులతో చర్చించి One Man Commissionను అపాయింట్ చేశాము. One Man Commission వివిధ జిల్లాలు, వివిధ ప్రాంతాలలోని స్టేక్‌హోల్డర్స్ అందరితో మాట్లాడి, వారు ఇచ్చిన నివేదికలు గానీ, 8,681 రిప్రజెంటేషన్స్‌ను కూడా తీసుకొని క్రోడీకరించి చట్ట పరిధిలో వారు చేయగలిగిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని వాళ్లు ఒక నిర్ణయం తీసుకున్నారు. దాని ప్రకారం 59 ఎస్సీ కులాలను 3 గ్రూపులుగా విభజించడం జరిగింది. గ్రూపు -1 క్రింద సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన 15 ఉపకులాలను తీసుకొని వీరికి 1% రిజర్వేషన్‌ను ఇవ్వడం జరిగింది.

అదే విధంగా గ్రూపు -2 క్రింద మధ్యస్థంగా లబ్ధిపొందిన అంటే మోడరేట్ బెనిఫిషరీస్ 18ఎస్సీ కులాలు ఉండగా వీరికి 9% రిజర్వేషన్లను ఇవ్వడం జరిగింది. అదే విధంగా, గ్రూపు -3 క్రింద గణనీయంగా లబ్ధిపొందిన అంటే కొంచెం సిగ్నిఫికెంట్‌గా బెనిఫిట్ పొందిన వర్గాలు 26 కులాలు ఉండగా వీరికి 5% రిజర్వేషన్‌ను ఇవ్వడం జరిగింది.

ఈరోజు రాజ్యాంగం పరిధిలో ఎస్సీలకున్న 15 శాతం రిజర్వేషన్లను గ్రూపు -1 క్రింద 1%, గ్రూపు-2 క్రింద 9%, గ్రూపు -3 క్రింద 5% అంటే 15 శాతం రిజర్వేషన్లను ఈ రకంగా పంచడం జరిగింది.

అధ్యక్షా, ఈరోజు విద్య, ఉపాధి, రాజకీయాలలో, ఇతర అన్ని రకాల రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకొని ఈరోజు ఈ ప్రభుత్వం ఈ నివేదికను తీసుకొని వచ్చి మీ ముందు పెట్టడం జరిగింది. అందుకే ఈరోజు ఈ చారిత్రాత్మకమైన సందర్భంలో ఒక మంచి నిర్ణయం మనం తీసుకున్నప్పుడు ప్రతిపక్షాలన్నీ కూడా ముందుకు వచ్చాయి. ఈరోజు కృష్ణ మాదిగతో మొదలుపెడితే 30,35 సంవత్సరాల నుండి చాలా మంది ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో కూడా చనిపోయారు. ఇంతకుముందు పెద్దలు దామోదర్ రాజనర్సింహగారు చనిపోయిన కుటుంబాల వారి గురించి ఆలోచన చేయాలన్నారు. అవును. తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన వారిని లేదా మాదిగ ఉపకులాల వర్గీకరణకు సంబంధించి ఉద్యమంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారిని ఆదుకునే అవసరం, బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉన్నదని, రేపు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇచ్చే ఇండ్లలో ఈ కుటుంబాల వారికి ఖచ్చితంగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నేను తమరి ద్వారా వారికి మాట ఇస్తున్నాను. ఎందుకంటే చనిపోయిన పిల్లల తల్లిదండ్రుల పరిస్థితి ఏ విధంగా ఉందో తెలియదు, కుటుంబ సభ్యుల పరిస్థితి ఏ విధంగా ఉందో మనకు తెలియదు కాబట్టి, వారికి ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత క్రింద మనం వారి కుటుంబాలను ఆదుకోవడానికి వారికి ఇండ్లు ఇవ్వాలి అధ్యక్షా.

అదే విధంగా రాజీవ్ యువ వికాసం క్రింద నిన్ననే మనం కొన్ని పథకాలను ఇచ్చుకోవడం జరిగింది. ఆ కుటుంబంలో చదువుకున్న యువకులు గానీ, యువతులు గానీ, కుటుంబం అంటే వాళ్ల సోదరులు, సోదరీమణులు ఎవరైనా ఉంటే వారికి రూ. 4 లక్షల వరకు ఉన్న పథకం క్రింద ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇస్తున్న దాని క్రింద వారికి ప్రాధాన్యత ఇస్తూ, ఈ పథకంలో వారికి అవకాశం కల్పించాలని తమరి ద్వారా వారికి మాట ఇస్తున్నాను. ఎందుకంటే ఇది ప్రభుత్వం యొక్క బాధ్యత. ఒక ఉద్యమం జరిగినప్పుడు, ఒక పోరాటం జరిగినపుడు ఎవరైతే ప్రాణాలు కోల్పోయారో ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. అందుకే ఈరోజు ఏ నిర్ణయం తీసుకున్నా 51% ప్రజాస్వామ్యం ఆమోదిస్తే సరిపోతుంది. కానీ ఈ నిర్ణయంలో నూటికి నూరు శాతం అందరూ ముందుకు వచ్చి నిలబడి ఈ వర్గీకరణకు సంపూర్ణంగా మద్దతు పలికారు. ఇకనైనా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఈ చర్చలో పాల్గొనవాళ్లందరికీ బీఆర్ఎస్ కావొచ్చు, బీజేపి కావొచ్చు, ఎంఐఎం కావొచ్చు, సిపిఐ కావొచ్చు, బయట ఉన్న చాలా సంఘాలు కూడా ఈ రోజు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమర్థిస్తున్నారు.

4.40 సా. ఈ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు పలికితే ఇకనైనా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఈ చర్చలో పాల్గొన్న వారందరూ.. బీఆర్ఎస్ కావచ్చు, బీజేపి కావచ్చు, ఎమ్ఐఎమ్ కావచ్చు, సిపిఐ కావచ్చు, బయట ఉన్న చాలా సంఘాలు కూడా ఈ చర్యలను సమర్థిస్తున్నారు. అదేవిధంగా మా మిత్రులు వివేక్ వెంకటస్వామి స్వామిగారు

రిజర్వేషన్ 15శాతం నుండి18 శాతానికి పెంచాలని అన్నారు. దామాషా ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు రిజర్వేషన్‌లు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నది. 2026 జనాభా లెక్కలు పూర్తి కాగానే ఆ పర్సంటేజ్ ప్రకారం రిజర్వేషన్ పెంచడమే కాకుండా దామాషా లెక్కల ప్రకారం గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 కి పంచే బాధ్యతను మన ప్రభుత్వం తీసుకుంటుందని సభావుఖంగా వారికి స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఎందుకంటే రిజర్వేషన్ పెంచాలంటే మన దగ్గర ఉన్న డాటా 2011 యొక్క జనాభా లెక్కలు మాత్రమే అధికారికంగా మన దగ్గర ఉన్నాయి. ఆ తరువాత జనాభా లెక్కలు జరుగలేదు కాబట్టి రిజర్వేషన్ చేయడాని ఒక సహేతుకమైన విధానం ఉండాలి. కేంద్ర ప్రభుత్వం తిరిగి జనాభా లెక్కలు మళ్లీ మొదలు పెడుతుంది. ఆ జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు పెంచుతుంది. ఈ ప్రభుత్వం ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం ఉన్నది. చట్టపరంగా ఎలాంటి చిక్కులు లేకుండా ఎస్సీ, ఎస్టీలకు పెంచాల్సిన రిజర్వేషన్‌లో పెంచడం సహేతుకబద్ధంగా వారికి పంచడం అనేది మా ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ జాతులకు ఈరోజు నేను మాట ఇస్తున్నాను. ఈ ప్రభుత్వంలో, ఇందిరమ్మ రాజ్యంలో మీకు అన్యాయం జరుగదు. అన్యాయం జరిగినా కూడా దాన్ని సరిదిద్ది భవిష్యత్తులో మీకు మేలు జరిగే విధంగా ఈ ప్రభుత్వం కార్యాచరణ తీసుకుంటుంది. అమలు చేసే విధానంలో కూడా పారదర్శకత పాటిస్తాము. ప్రతిపక్షాలనన్నింటిని ఇలాంటి విషయాలలో కలుపుకొని ఎలాంటి భేషజాలకు పోకుండా, అందరిని సంప్రదించి వారి వారి అభిప్రాయాలను తీసుకొని ముందుకు వెళ్లే విధానాన్ని మా ప్రభుత్వం అవలంబిస్తుంది. ఈ బిల్లుకు సహకరించిన ప్రతిపక్షాల అందరికీ, సభలో పాల్గొన్న సభ్యులందరినీ కూడా మరొకసారి అభినందిస్తూ, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించినందుకు తమరికి, ఈ సభలో సభ్యులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహ(గౌరవ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామాత్యులు):- అధ్యక్షా చాలా స్పష్టంగా మా నాయకుడు ఈ బిల్లు యొక్క ప్రాముఖ్యత, అనుబంధం, రాబోయే కాలంలో ఏవిధంగా చర్యలు తీసుకోవాలో చెప్పారు. ప్రధానంగా గౌరవ సభ్యులందరూ కూడా కొన్ని అంశాలను లేవనెత్తారు. గౌరవ ఉత్తమ్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్ గారు, పాయల్‌శంకర్ గారు, ప్రత్యేకంగా వివేక్ గారు 18శాతం రిజర్వేషన్ పెట్టాలని, proportionate to the population ఉండాలని, దానికితోడు ఈ కార్పోరేషన్‌కు డబ్బులు కేటాయించాలని, పెద్దలు కడియం శ్రీహరి గారు, మజ్జీద్ హుస్సేన్‌గారు, సాంబశివరావు గారు, వేముల వీరేశం గారు, నాగరాజుగారు, సామేల్‌గారు, సత్యనారాయణ గారు, ప్రశాంత్‌రెడ్డి గారు, లక్ష్మీకాంత్ గారు, యాదయ్య గారు మాట్లాడారు. ముందు గౌరవ సభ్యులకు, అన్నిపార్టీల సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు. అందరూ ఈబిల్లును స్వాగతించారు. అంటే ప్రాక్టీకల్‌గా ఉన్న కష్టాలు ఇబ్బందులు ఇతరత్రా అన్నీ మీకు అర్థమైనవి. It is a very welcome gesture and it is a sign where everybody should live with self-respect and with given opportunities. నేనొక్కటే చెప్పదల్చుకున్నాను. కులాల మార్పు అనేది ఈ వర్గం, ఆవర్గం ఈ కులం, ఆకులం అనేది కమిషన్ డిసైడ్ చేసింది. The decision was made on empirical data and the entire Commission Report is based on the essence of the Supreme Court judgment 'ఎందుకంటే రేపు పొద్దున ఎవరూ కోర్టుకు పోకుండా మేము నిలదొక్కుకోవాలి. అందుగురించి ఏ ఒక్క చోటా, ఏఒక్క పదమే గానీ, ఒక్క పర్సంటేజ్ గానీ వేరియేషన్ లేకుండా 100శాతం ఉన్నట్లుగా రిపోర్టును ఈ సభకు సబ్‌మిట్ చేయడం జరిగింది.

ఇంకొక అంశం ఏంటంటే.. మనందరం అర్థం చేసుకోవాలి. యాభై రెండులక్షల పైచిలుకు జనాభా ఉంటే 52లక్షల మందిని ఈ కమిషన్ డిస్టర్బ్ చేసిందో లేదో ఏ.లనో,బీ.లనో, సి.లనో కాదు . ఇక్కడ 50లక్షల మంది 33 కులాలు యథావిధిగా ఆ గ్రూప్‌లలోనే కొనసాగుతున్నాయి. రెండవది.. కేవలం లక్షా 78వేల పైచిలుకు కులాలు 24పాత కులాలు , కొత్తగా 2022లో వచ్చిన కొత్త కులాలు యాటల,వలువలు.. ఈ రెండు కలిపితే 26 కులాలకు సంబంధించి ఈ వర్గీకరణ యథార్థంగా జరిగింది. అందులో ప్రిన్సిపుల్ ఏమిందంటే inter-state backwardness అంటే ఎంత వెనకంజలో ఉన్నారో వాళ్లకు preferential ట్రీటుమెంటు ఇవ్వాలి . A తీసుకుంటే టోటల్

జనాభా 15 కులాలు ఉంటే లక్షా 71వెయ్యి మంది ఉంటే వారికి వాస్తవంగా .5శాతం రిజర్వేషన్ రావాలి. కానీ కమిషన్ because of the backwardness additional .5% has been given to that group అంటే దీన్ని బట్టి ఏమి అర్థమవుతుందంటే Supreme Court has said in its judgment that preferential treatment should be given to the most disadvantages groups amongst the Scheduled Castes. This is the basic principle on which Commission has recommended to the Government. In to, the Government has accepted. కనుక మీరందరూ గౌరవ సభ్యులు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు అందరూ కూడా ఇంత చక్కగా ఈ బిల్లుకు సహకరించి ఆదరించి ఆమోదం పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే సభలో మా సహచర శ్రీధర్ బాబు గారు మంత్రిగా ఉండే. ఆనాడు సబ్‌ప్లాన్ వచ్చినపుడు మంత్రిగా తమరు కూడ మా వెంట ఉండే. అదేరకంగా తెలంగాణవాదం కూడా హైకమాండ్‌లో సోనియాగాంధీ గారు, మన్మోహన్ సింగ్ గారికి వినిపించే అవకాశం కల్పించారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు ఒక అవకాశం ఇచ్చారు ఈబిల్లును ప్రవేశపెట్టాలని. దీని పైన కో-ఛైర్మన్‌గా పోస్ట్ ఇచ్చి అధ్యయనం చేయమని చెప్పి, ఆకమిటీ రిపోర్టు ఆధారంగా , అన్ని అవకాశాలతో ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఒక్కటి మాత్రం యధార్థం, వాస్తవం this Bill is meant for social justice, this is not against any community, discriminating any community, belittling any community. We believe in social justice and it is brotherlihood అందరం కలిసి ఉండాలి అందరం బాగుండాలి అందులో మనముండాలి. కానీ ద్వేషాలు ఎక్కడా లేకుండా it's a backwardness; ఒక వాటా బ్యాక్‌వార్డ్ దాని ఆధారంగా లేకుండా సుప్రీంకోర్టు ఒక నిర్ణయం తీసుకుంది. ఆ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి గారు దాన్ని అమలు చేస్తున్నారు. దాన్ని మీ అందరి ద్వారా సభ ఆమోదిస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER:- The question is:

"That the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025," be taken into consideration.

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is considered.

CLAUSES 2 TO 8, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

Those who are for Clauses 2 to 8 , Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

"Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

MR. SPEAKER:- I shall now request the Minister for Health and Medical to move the motion for passing the Bill.

SRI C.DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY): (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025" be passed.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill, 2025" be passed.

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The motion is carried and the Bill is passed.

Now, introduction of the Government Bills.

THE TELANGANA ADVOCATES' WELFARE FUND (AMENDMENT) BILL, 2025.

MR. SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for leave to introduce the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU:-(MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2025".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2025".

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is introduced.

THE TELANGANA ADVOCATES' CLERKS' WELFARE FUND (AMENDMENT) BILL, 2025.

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Motion for leave to introduce the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU: (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2025".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2025".

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is introduced.

THE TELANGANA MUNICIPALITIES (AMENDMENT) BILL, 2025.

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Motion for leave to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2025".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2025".

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is introduced.

THE TELANGANA PANCHAYAT RAJ (AMENDMENT) BILL, 2025.

MR.SPEAKER:- I shall now request the Minister for Panchayat Raj to move the motion for leave to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2025.

SMT. ANASUYA SEETHAKKA DANSARI (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT(INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2025."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2025".

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

MR. SPEAKER:- I request the Minister for Endowments to move the Motion for taking into consideration of the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2025.

SMT.KONDA SUREKHA (MINISTER FOR ENVIRONMENT & FOREST, ENDOWMENTS):- Sir, I beg to move:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2025 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved.I request the Minister to explain the Bill.

4.50 సా. శ్రీమతి కొండా సురేఖ (గౌరవ పర్యావరణం మరియు అడవులు, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు):- అధ్యక్షా, మనం ఇప్పుడు మూవ్ చేసిన బిల్లు ఏదైతే ఉందో అది హిందూ ధార్మిక పరిషత్తుకు సంబంధించినటువంటి బిల్లు. మన రాష్ట్ర విభజన తరువాత ఇప్పటివరకు కూడా ఎటువంటి బిల్లులో గానీ, యాక్ట్‌లో గానీ మార్పు తీసుకురాలేదు. మొట్టమొదటగా ఈయొక్క బిల్లులో గానీ, యాక్ట్‌లో గానీ మార్పు తీసుకురావడానికి మనం ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యంగా 1987లో మెయిన్ యాక్ట్ ఉండేది. ఆ యాక్ట్‌ను మాడిఫై చేస్తూ కొత్త యాక్ట్ తీసుకురావడానికి ఈ బిల్లును ఈరోజు సభలోకి తీసుకురావడం జరిగింది.

ముఖ్యంగా దేవాలయాల విషయానికి వస్తే చిన్న, చిన్న దేవాలయాలు గత పది సంవత్సరాల్లో అభివృద్ధికి నోచుకోలేదనే చెప్పాలి. కాకపోతే కొన్ని దేవాలయాలకి గత 15 నెలలుగా బాగా భక్తులు రావడం మనం చూస్తున్నాము. మేము వచ్చిన తరువాత దేవాలయాల్లో భక్తులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తుంటే పెద్దఎత్తున భక్తుల సంఖ్య పెరగడంతోపాటు ఆదాయం కూడా పెరుగుతున్న విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, పెద్ద మొత్తంలో భక్తులను ఆకర్షించే విధంగా దేవాలయాలను అభివృద్ధి చేయాలని వారు అంటుంటారు. ఆ ఆలోచనతో వారు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. చెప్పాలంటే, ఈయొక్క ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తరువాత ముఖ్యంగా దేవాలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువ అయిందని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెద్దమొత్తంలో మహిళలు ఎక్కడికి వెళ్లాలనుకుంటే అక్కడికి ఈ ఉచిత బస్సు సౌకర్యం ద్వారా వెళ్లి దేవాలయాలను సందర్శించుకోవడం, మొక్కులు మొక్కుకోవడం అదేవిధంగా కానుకలు ఇవ్వడం వలన దేవాలయాల ఇన్‌కమ్ కూడా గణనీయంగా పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అయితే, మేజర్ టెంపుల్స్‌లలో రద్దీ ఎక్కువగా ఉండడం వలన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత మా దేవాదాయ శాఖపై ఉంది. కాబట్టి, మేజర్ టెంపుల్స్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా కూడా వెంటనే పరిష్కరించి భక్తులకు మంచి సౌకర్యాలు కల్పిస్తూ ఈరోజు వాళ్లకి అన్ని ఏర్పాట్లు చేస్తూ ఉన్నాము. అందులో ఒకటి యాదగిరి గుట్ట. మేము వచ్చినప్పుడు యాదగిరి గుట్టలో భక్తులకు నిలబడడానికి నీడ కూడా ఉండేది కాదు. త్రాగడానికి నీరు ఉండేది కాదు, వెళ్లడానికి టాయిలెట్స్ ఉండేటివి కాదు. పడుకోవడానికి ఒక డార్మెంటరీ ఉండేది కాదు. భక్తులు దేవుడి దర్శనానికి వెళ్తున్నప్పుడు బండల మీదనుండే వెళ్లేవారు,

నీడ ఉండేది కాదు. దానివల్ల భక్తులు చాలా ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం అక్కడ కొన్ని కోట్ల రూపాయలతో అక్కడ ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేశాం. ఆ దేవాలయంలో ఇప్పుడు సంవత్సరానికి దాదాపుగా రెండువందల కోట్లకుపైగా ఆదాయం వస్తుంది. ఆయొక్క యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామి దేవాలయానికి టిటిడి స్థాయిలో ఒక పాలక మండలి ఏర్పాటు చేయాలనేటువంటి ఆలోచనతో ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో పాలక మండలి ఏర్పాటు కోసమని చెప్పి ఈ బిల్లులో యాక్ట్‌ను అమెండ్ చేయాలని ఇక్కడ సభలో ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ బిల్లులో అమెండ్‌మెంట్ ఆమోదింప చేసుకున్న తరువాత ఒక ట్రస్టు బోర్డు వేయడం జరుగుతుంది. ఆ ట్రస్టు బోర్డును YTD Trust Board అని పిలవడం జరుగుతుంది. సంవత్సరానికి వంద కోట్ల కంటే ఎక్కువ ఆదాయం కలిగిన దేవాలయాలకు మెరుగైన వనరులను అందించి, సమర్థవంతమైన పరిపాలన నిర్వహణను నిర్ధారించడం ఈ బిల్లు యొక్కముఖ్య లక్షణం. వందకోట్ల ఆదాయ పరిమితిని నిర్ణయించడం ద్వారా దేవాలయాలకు ప్రత్యేక పాలనా విభాగం సృష్టించడం, అది అంకితమైన పాలనా పొందేలాగా చూడడం కూడా ఈ బిల్లు యొక్క లక్షణం.

సమగ్ర అభివృద్ధికి, వనరులను సమర్థవంతంగా సమీకరించగల స్పష్టమైన దృష్టికలిగి ఛైర్మన్ నేతృత్వంలో వివిధ అనుభవజ్ఞులైన, అంకితభావంతో కూడిన ట్రస్టీలను నియమించడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి వీలు కల్పిస్తుంది.

5.00 సా. అధ్యక్షా, యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము ఒక ప్రధాన తీర్థయాత్రాస్థలం. ఆధ్యాత్మిక అనుభూతి మరియు స్వామి వారి అనుగ్రహం కోరుకునే భక్తులు రోజుకు సుమారు 50 వేల మంది వరకు అక్కడకు సందర్శనకు వస్తుంటారు.

అధ్యక్షా, ఈ యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానమునకు 1241 ఎకరాల భూములున్నాయి. ఇప్పుడు, ఈ బిల్లు తరువాత టెంపుల్ సిటీగా ఈ ఏరియా మారబోతోంది. ఇది అటానమస్ పవర్ కలిగి ఉంటుంది. అదేవిధంగా ఈ 1241 ఎకరాలలోని 6 గ్రామాలు, 3 మునిసిపాలిటీలు, 3 గ్రామ పంచాయతీలు ఇందులో విలీనం కాబోతున్నాయి. పంచాయతీరాజ్ యాక్ట్ పరిపాలన విషయంలో ఇక్కడ వీటికి వర్తిస్తుంది. అందువల్ల అక్కడ ఎవ్వరికీ ఇబ్బంది ఉండదు. ఇందులో కలుపుతున్నారు కదా! ఏమైనా జరుగుతుందనే ఆలోచన రావలసిన అవసరం ఎట్టి పరిస్థితుల్లో కూడా లేదు అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ప్రభుత్వం అధికారిక ప్రకటన తరువాత సదరు దేవాలయ పట్టణ ప్రాంతాన్ని తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 యొక్క 5వ సెక్షన్ క్రింద ఇది టౌన్‌షిప్‌గా అనౌన్స్ చేయబడుతుంది.

దేవస్థాన ప్రాముఖ్యత- సమర్థించడానికి ప్రభుత్వం యాదగిరిగుట్టను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. దీనికి టి.టి.డి. మాదిరిగానే వై.టి.డి. అనే పేరుపెట్టి ప్రతిపాదించడం జరిగింది. వార్షిక ఆదాయం రూ.224 కోట్లుంది. ఆలయ పాలనను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సమాజ నాయకులు, సాంకేతిక నిపుణులు మరియు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులతో కూడిన ట్రస్ట్‌బోర్డుని ఏర్పాటు చేయడం ద్వారా దీనిని మనం సాధించవచ్చు అధ్యక్షా.

వై.టి.డి. ట్రస్ట్ బోర్డు- తెలంగాణ ఛారిటబుల్ మరియు హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్ చట్టం-1987 ప్రకారం అవసరమైన సవరణలతో ట్రస్ట్ బోర్డుని ఏర్పాటు చేయడానికి ప్రత్యేక నిబంధనలను రూపొందించాలని ఈ బిల్లులో ప్రతిపాదించడం జరిగింది. పాలన నమూనా తిరుపతి దేవస్థానమును అనుకరిస్తూ పెట్టడం జరిగింది అధ్యక్షా.

ఎండోమెంట్ చట్టం 30/87లోని సెక్షన్-20 ప్రకారం ట్రస్టీ కూడా ఒక వ్యవస్థాపకుడు, ట్రస్టీల బోర్డుకు ఛైర్మన్‌గా ఉంటాడని ఇందులో తెలియజేయడం జరుగుతుంది. అడ్వకేట్ జనరల్ అభిప్రాయం ప్రకారం, సంవత్సరానికి రూ.100 కోట్లు దాటిన సంస్థలకు వ్యవస్థాపకుడు కాకుండా, ఛైర్మన్‌ను ప్రభుత్వం నియమించుకునేలా ఒక నిబంధన చేయబడింది. ఎవరైతే ట్రస్టీగా ఉంటారో, వాళ్ళని అందులో మెంబర్‌గా పెట్టడం జరుగుతుంది. వాళ్ళకు ఓటు హక్కు కూడా కల్పించి, వాళ్ళ కుటుంబం నుంచి ఒకరు కంటిన్యుయేషన్‌గా మెంబరుగా ఉండడం జరుగుతుంది. సమగ్ర అభివృద్ధికి వనరులను సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం ఉన్న ఛైర్మన్‌ను నియమించడానికి ఇది ఉపకరిస్తుంది. ఎందుకంటే, మనం దానిని ఆర్గనైజ్ చేయాలన్నా, అడ్మినిస్ట్రేషన్ పరంగా అభివృద్ధి చేయాలన్నా కూడా ఒక మంచి వ్యక్తిని ఛైర్మన్‌గా

పెట్టినప్పుడు, ఆ ఆలయం అభివృద్ధి చెందడమే కాకుండా, అక్కడికి వచ్చినటువంటి భక్తులకు ఇంకా మంచి సౌకర్యాలను అందించి భక్తుల సంఖ్యను కూడా పెంచడమే కాకుండా, వాళ్ళు ఆధ్యాత్మికంగా మంచి ఆలోచనతో ఇంటికి తిరిగి వెళ్ళే విధంగా చేసే అవకాశముటుంది అధ్యక్షా.

ఆదాయ పరిమితిని పేర్కొంటూ ఎండోమెంట్ చట్టంలోని సెక్షన్-15 కు తగిన సవరణ కూడా ప్రతిపాదించబడింది. దీని ద్వారా ఆదాయం రూ.100 కోట్లకన్నా ఎక్కువున్న దేవాలయాల మరియు సంస్థల పాలనకు ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వడానికి కూడా వీలు కల్పిస్తుంది. అంటే, రూ.100 కోట్లు దాటినవన్నీ కూడా ఆటోమ్యాటిక్‌గా ఈ యాక్ట్ క్రిందకు వచ్చేస్తాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల ధర్మకర్తల పదవీకాలానికి ఒకసంవత్సరం నుండి రెండేళ్ళ వరకు పొడిగిస్తూ, సెక్షన్-17(2) సవరణ కోసం ఒక నిబంధనను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. యాదగిరిగుట్ట దేవస్థానం, వై.టి.డి.కి ప్రత్యేక నిబంధనలు చేస్తూ చట్టంలో కొత్త అధ్యాయం 14 నందు చూపించబడింది అధ్యక్షా.

అధ్యక్షా, టి.టి.డి.కి వై.టి.డి.కి మధ్య పోలికలేమిటనేది తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. బోర్డు ఎట్లా అయ్యిందనేది చెప్తాను.

ముందుగా విభాగం 96, 29 మంది సభ్యులు ఛైర్మన్‌తో టి.టి.డి.లో ఉన్నారు. అందులో ఎమ్మెల్యేలు ముగ్గురు, Four Ex-officio members, Secretary of Government (Revenue), Commissioner of Endowments, Chairman of the Tirupati Urban Development Authority (TUDA), Executive Officer of Tirupati. వీళ్ళు మెంబర్లుగా ఉంటారు. వాళ్లు మొత్తం 29 మంది ఉంటారు.

మన వై.టి.డి. బోర్డులో 18 మంది సభ్యులుంటారు. కమిటీ మెంబర్లు 10 మంది, ఛైర్మన్ ఒకరు, Nine other Members, one Member from the State Legislature i.e. MLA/MLC, one Member from SC, one Member from BC and one Member from women ఉంటారు. ఇందులో వంశపారంపర్యంగా వస్తున్నవాళ్ళు కూడా ఒకరు మెంబరుగా ఉండడం జరుగుతుంది, one founder trustee and four other Members ఉండడం జరుగుతుంది. Ex-officio members.. Principal Secretary of Revenue, In-charge of Endowments, Commissioner of Endowments, Executive Officer of Yadagirigutta, Vice-Chairman of Yadagirigutta Temple Development Authority (YTDA), Stanarcharya of Yadagirigutta and Chief Secretary for an initial period of two years, District Collector for an initial period of five years, and one Founder trustee of Yadagirigutta వీళ్ళందరూ కూడా బోర్డులో మెంబర్లుగా ఉంటారు. గతంలో 14 మంది ఉండేవాళ్ళు, ఇప్పుడు 18 మందికి ఈ సంఖ్య పెరిగింది అధ్యక్షా.

అధికారాలు, విధులు. విభాగం-97 క్రింద టిటిడి యొక్క మొత్తం పరిపాలన ఉంటుంది. ఇక్కడ కూడా విభాగం-99 క్రింద టిటిడి యొక్క మొత్తం పరిపాలన ఉండడం జరుగుతుంది. టిటిడి బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలు. మన వైటిడి పదవీకాలం కూడా రెండు సంవత్సరాలుంటుంది. ఛైర్మన్ మరియు సభ్యులకు జీతం గురించి వచ్చినప్పుడు, టిటిడిలో వీళ్ళకు జీతభత్యాలేమీ ఉండవు. కాకపోతే, వాళ్ళకు టీఏ, డీఏలు మాత్రం ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా మన దగ్గర కూడా సభ్యులకు కేవలం టీఏ, డీఏలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది తప్పితే, వాళ్ళకు ఎటువంటి జీతాలు ఇవ్వడం జరగదు.

పౌర పరిపాలన. టిటిడి బోర్డులో ప్రభుత్వం కాలానుగుణంగా పౌర పరిపాలన కోసం తిరుమల కొండల ప్రాంతంలో పరిమితులను తెలియజేయవచ్చు. కార్యనిర్వాహక అధికారి టిటిడి ప్రాంతంలో నిషేధించవలసిన విషయాలేమంటే, భిక్షాటన, పశువులను తినడం, మత్తు కలిగించే మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించడం, జంతువులను వధించడం, చంపడం, కార్డులు పాచికలతో ఆటలు, లైసెన్సులు లేని వ్యాపారులు/విక్రేతలను అక్కడ టిటిడిలో నిషేధించడం జరిగింది. అదేపద్ధతిలో వైటిడి బోర్డులో కూడా ఇదే విధానాన్ని ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది. ఇంకా ఏదైనా అవసరముంటే, పంచాయతీరాజ్ చట్టం క్రింద అవసరమైన నిబంధనలు రూపొందించబడతాయని ఈ సందర్భంగా మీద్వారా సభకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

విద్యాసంస్థలు- టిటిడి బోర్డు విద్యాసంస్థలను నిర్వహిస్తుంది. అదేవిధంగా వైటిడి బోర్డు కూడా ప్రభుత్వ

ఆదేశాల ప్రకారం విద్యాసంస్థలను స్థాపించవచ్చు, స్వాధీనం చేసుకోవచ్చు మరియు నిర్వహించవచ్చనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకా అవసరమనుకుంటే, మన పిల్లలకు వేద పాఠశాలలు గానీ, ఆధ్యాత్మికానికి సంబంధించిన ఏ ఇన్‌స్టిట్యూషన్ అయినా కూడా మనం అక్కడ పెట్టుకోవచ్చు, వాటిని మెయింటెయిన్ చేయవచ్చు. దానిద్వారా అక్కడ ప్రశాంత వాతావరణంలో వాళ్ళకు విద్య మరియు వేదాలు వంటివి నేర్పించి, ఎంతో మంది అర్చకులను అక్కడ తయారు చేయడానికి మనకు అవకాశముందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

5.10 సా. అదే విధంగా బడ్జెట్ ఆమోదం అనేది ప్రభుత్వం ద్వారా జరుగుతుంది. ఇక్కడ కూడా ప్రభుత్వం ద్వారానే YTD కి బడ్జెట్ ఆమోదం జరుగుతుంది. ఇతర సంస్థలకు ప్రతిపాదిత కేటాయింపుల దరఖాస్తులేమైనా ఉన్నాయా అని అంటే TTD వాళ్ళ దగ్గర ఏమి పేర్కొనబడలేదు. మన దగ్గర మాత్రం సంవత్సరానికి వంద కోట్ల రూపాయల ఆదాయం దాటిన ఏ దేవస్థానమైనా లేదా చారిటెబుల్ ఎండోమెంట్ కోసం ట్రస్టీ బోర్డు ఏర్పాటునకు దరఖాస్తు చేసుకోవడానికి నిబంధనలు ఇవ్వడం జరిగింది.

అదే విధంగా, కార్యనిర్వాహణాధికారి ఒక జిల్లా కలెక్టర్ పదవిని ఎవరు నిర్వహిస్తున్నారో, లేదా, నిర్వహించారో, విభాగం 107 క్రింద, ఇది TTD బోర్డు క్రింద ఉంది. అది YTD బోర్డు క్రింద 109 విభాగం క్రింద IAS అధికారి, లేదా, అదనపు కమిషనర్ స్థాయి అధికారి, ఇక్కడ E.O. స్థాయిలో ఉండడం జరుగుతుంది. విధుల నిర్వహణ, నిధులు బోర్డుచే నిర్వహించబడుతాయి. ఆలయం, విద్యా సంస్థలు, మత ప్రచారం, వేదాల అధ్యయనం, అర్చకుల శిక్షణ, సత్రాల నిర్మాణం, ఆసుపత్రుల స్థాపన మరియు నిర్వహణ, రోడ్ల నిర్మాణం మరియు నిర్వహణ మొదలైనవి TTD బోర్డు విభాగంలో చేపడుతున్నారు. అలాగనే మనం కూడా అవన్నీ తీసుకోడానికి బిల్లులో ప్రవేశపెడుతూ, ఇంకా గోశాలలు కూడా దీనిలో తీసుకోవాలనేది మేము ప్రవేశపెట్టడం జరిగింది. వాటి నిర్వహణ కోసం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయలు ఇక్కడి నుంచి కేటాయింపు జరుగుతుంది. హిందూ ధర్మాన్ని ప్రోత్సహించడం మరియు ప్రచారం చేయడం, హిందూ ధర్మంలో బోధనలందించడానికి సంస్థలను స్థాపించడం మరియు నిర్వహించడం దీని లక్ష్యం. 112వ విభాగం క్రింద TTD బోర్డులో ఇది ప్రెజంట్ ఉంది. దాని నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం ఒక కోటి రూపాయలు కేటాయించి, హిందూ ధర్మాన్ని ప్రోత్సహించడం, ప్రచారం చేయడం మరియు హిందూ ధర్మంలో బోధనలు అందించడానికి సంస్థలను స్థాపించడం మరియు నిర్వహించడం, ఇది 113వ విభాగం క్రింద మనం చేపట్టడం జరుగుతా ఉంది.

అదే విధంగా, యాదగిరిగుట్ట దేవస్థానం యొక్క నిర్మాణాత్మక పరిపాలన మరియు సమర్థవంతమైన నిర్వహణను నిర్ధారించడం, పాలన, మౌలిక సదుపాయాలు మరియు మతపరమైన ప్రచారాన్ని మెరుగుపరచడం, అదే విధంగా, తిరుపతి మాదిరిగానే యాదగిరిగుట్టను ఒక ప్రధాన ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కేంద్రంగా ఉంచడం ఈ బిల్లు యొక్క లక్ష్యం.

దీనితోబాటు, రాష్ట్రం విడిపోయిన తరువాత మొట్టమొదటిసారి మనం అమెండ్‌మెంట్ అన్నది తీసుకువస్తున్నాం. ఇప్పటివరకూ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న యాక్ట్‌లే నడుస్తున్నాయి తప్పితే, ఎక్కడా ఏ యాక్ట్ ఇప్పటి వరకూ మనం మార్చలేదు. మొదటిసారిగా ఇది మనం చేసుకోవడం జరుగుతుంది. ఎందుకంటే, ఇక్కడున్నటువంటి అవసరాలను బట్టి, భక్తుల రద్దీని బట్టి, గుడికి వస్తున్న ఆదాయాన్ని బట్టి తప్పకుండా ఈ మార్పు చేసుకోవాల్సిన అవసరం వచ్చింది కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకొని, ఈ బిల్లును ఇక్కడికి తీసుకురావడం జరిగింది.

రాబోయే రోజుల్లో ఇదే కోవ కింద వేములవాడ, కొండగట్టు.. ఇంకా రాను, రాను ఆదాయం పెరిగే కొద్ది ఇంకా కొన్ని టెంపుల్స్ కూడా తప్పకుండా ఈ యాక్ట్ కిందికి ఆటోమేటిక్‌గా యాడ్ అయిపోతాయని చెప్పి ఈ సందర్భంగా నేను విన్నవించుకుంటూ ఉన్నాను.

ఆదాయంలో ఒక కొత్త క్లాసిఫికేషన్ improve చేసి infrastructures కూడా develop చేయడానికి తీసుకొస్తున్నాం. వంద కోట్లకంటే ఎక్కువ ఆదాయం ఉన్నందున, కొత్త క్లాసిఫికేషన్ ఇస్తూ, బిల్లులో యాడ్ చేస్తున్నాం. అదే విధంగా, అంతకు ముందు మెంబర్స్ కూడా ఎంతమంది ఉంటారో చెప్పడం జరిగింది. ఫౌండర్ ట్రస్టీ కూడా అందులో ఉంటారని చెప్పి చెప్పడం జరిగింది. క్లాసిఫికేషన్ విషయానికి వచ్చినప్పుడు,

classification of templesలో 6ఎ టెంపుల్స్ అంటే రూ.25 లక్షలు అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్నవి ఉంటాయి, 6బి టెంపుల్స్ అంటే రూ.2 లక్షల నుండి రూ.25 లక్షల లోపు ఆదాయమున్నవి, 6సి టెంపుల్స్ అంటే రూ.2 లక్షల ఆదాయంలోపు ఉన్నవి, 6డి అంటే మఠాలు అటువంటివి దీని కింద వస్తాయి. Present classificationలో చిన్న మార్పు చేయడం జరిగింది. ఏదైతే వంద కోట్లకంటే ఎక్కువ ఉన్న టెంపుల్స్ ఉన్నాయో అవి 6ఎలో ఉంటది, రూ.1 కోటి నుండి వంద కోట్ల వరకూ ఉన్న టెంపుల్స్ ఉంటాయి, రూ.25 లక్షల నుండి కోటి రూపాయల ఆదాయం ఉన్న టెంపుల్స్ ఈ మూడు కూడా 6ఎ క్రింద వస్తాయి. క్లాసిఫికేషన్‌ను కూడా మేము రెక్టిఫై చేస్తా ఉన్నాం. దాని వల్ల మేము జి.ఓ. ఇష్యూ చేయడం వల్ల ఇంకా కొన్ని టెంపుల్స్‌కు వాటి సెక్షన్స్ మారే అవకాశముంటుందని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

యాదగిరిగుట్ట దేవస్థానానికి ఆదాయం మొత్తం 224కోట్లు ఉంటే, వేములవాడ దేవస్థానానికి 187 కోట్లు ఉంది, భద్రాచలం దేవస్థానానికి రూ.55 కోట్లు, బాసర దేవస్థానానికి రూ.64 కోట్లు, కొమరవెల్లి దేవస్థానానికి రూ.45 కోట్లు, కొండగట్టు దేవస్థానానికి 26 కోట్లు, గణేష్ టెంపుల్‌కు రూ.6 కోట్ల ఆదాయం వస్తా ఉంది. రాను రాను ఆదాయం పెరిగినా కొద్ది వాటి క్లాసిఫికేషన్ కూడా change అయ్యే అవకాశముంటుంది.

The details of founder trustee in the Department:

Regional Joint Commissioner cadre వాళ్ళు యాదగిరిగుట్టలో ఉంటారు, Deputy Commissioner cadre వాళ్ళు బాసరలో ఉంటారు, Assistant Commissioner cadre వారు 9 మంది వివిధ దేవాలయాల్లో E.O. లుగా ఉంటారు. 6 ఎ టెంపుల్స్ other than R.J.D. or J.C or A.C cadre వాళ్ళు 38 మంది సిబ్బంది ఉన్నారు, other temples లో 170 మెంబర్స్ ఉన్నారు మొత్తం కలిపి 219 మంది అన్ని గుళ్ళను చూసుకోవడం జరుగుతా ఉంది.

మొత్తం మనకున్న హిందూ దేవాలయాలు దాదాపు 12,434 ఉన్నాయి. అందులో 6ఎ క్రింద 156, 6బి క్రింద 397, 6సి క్రింద 11,780 దేవాలయాలు, 6డి క్రింద మఠాలు, మనకు వీటి ఇన్‌కమ్‌తో సంబంధం ఉండదు, ఇవి 101, ఇవన్నీ కలిపి 12,434 టెంపుల్స్ ఈరోజు తెలంగాణలో ఉన్నాయని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, ట్రస్ట్ బోర్డులు ఎలా ఏర్పాటు చేస్తారంటే, Temple Trust Boards are constituted by the competent authorities. Under Section 15 of Endowments Act, the term of Trustee appointed to a Board of Trustees shall be one year from the date of taking the Oath of Office and Secrecy. Details are as follows: Income limits of Institution with one crore and above 14 మంది బోర్డ్ మెంబర్స్ ఉంటారు. The Government is the appointing authority. 56 institutions అలాంటివి ఉన్నాయి. అదే విధంగా, రూ.25 లక్షల నుండి కోటి రూపాయల ఆదాయం ఉన్నటువంటి 6ఎ టెంపుల్స్ 14 ఉన్నాయి. అది ధార్మికపరిషత్ క్రింద ఉంది, అవి 118 ఉన్నాయి. రూ.2 లక్షల నుండి రూ.25 లక్షల వరకు ఆదాయం ఉన్నవి 372 టెంపుల్స్ ఉన్నాయి, ఇది కమిషనర్ వేస్తారు, అందులో ఏడు ట్రస్ట్ బోర్డ్స్, ఏడుగురు బోర్డు మెంబర్లు ఉంటారు. రూ.2 లక్షల వరకు ఆదాయమున్న టెంపుల్స్‌కి డిప్యూటీ కమిషనర్, హైదరాబాదు, డెప్యూటీ కమిషనర్, వరంగల్‌ని వేస్తారు, అవి 5 ఉన్నాయి, 318 డిప్యూటీ కమిషనర్, హైదరాబాదు పరిధిలోకి వస్తాయి, 79 డెప్యూటీ కమిషనర్, వరంగల్ పరిధిలోకి వస్తాయని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఈ విధంగా నేను మొత్తం వివరాలు, ఉన్నటువంటి పరిస్థితులను చెప్పాను, మేము ఈ యాక్ట్ ఎందుకు పెట్టావో చాలా వివరంగా చెప్పడం జరిగింది. అక్కడున్నటువంటి ఆదాయాన్ని బట్టి, వచ్చే భక్తులను బట్టి, తప్పకుండా ఈ విధమైన యాక్ట్‌ను తీసుకువచ్చి పాలక మండలిని ఏర్పాటు చేయాల్సిన అవసరముంది, అది గుర్తించమని ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఈ బిల్లును ప్రవేశపెట్టించి సభ దృష్టికి తీసుకురావడం జరిగింది.

5.20 సా. సభ్యులందరూ కూడా.. అన్ని పార్టీలకు చెందిన సభ్యులు దీన్ని ఆమోదించి, ఎందుకంటే యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రాన్ని కేవలం ఒక్క తెలంగాణా ప్రాంతానికే అంకితం చేయకుండా, ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాప్తి చెందే విధంగా మనం దాన్ని ముందుకు తీసుకువెళ్ళి, మన తెలంగాణలో ఉన్నటువంటి గుడుల ఆదాయాన్ని పెంచుకునే కార్యక్రమంలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్క పార్టీ నుంచి ఈ

బిల్లుకు మద్ధతు ఇచ్చి ఏకగ్రీవంగా ఆమోదింపచేయాలని విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

MR SPEAKER: Now, discussion on consideration of the Bill.

శ్రీ బీర్ల ఐలయ్య (గవర్నమెంట్ విప్):- ధన్యవాదాలు అధ్యక్షా. యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు విషయమే కానీ, గుట్ట అభివృద్ధిలో ఈ రాష్ట్రప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారి నాయకత్వాన మళ్ళీ మా యాదగిరి గుట్టకు పూర్వ వైభవం వస్తుందంటే చాలా సంతోషం. తెలంగాణలో మొదటి తిరుపతి అయినటువంటి యాదగిరి గుట్ట దేవాయాలయానికి దేశం నలుమూలల నుంచి, రాష్ట్రనలుమూలల నుంచి సుమారు రోజుకు 40 వేల నుంచి 50 వేల మంది భక్తులు ఆ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకుని వెళుతున్నారు. గతంలో కూడా అక్కడ ట్రస్టు బోర్డు ఉండేది. గత పది, పదిహేను సంవత్సరాల నుంచీ ఆ ట్రస్టు బోర్డును నిర్వీర్యం చేయడం వల్ల అక్కడ అభివృద్ధి కొంత నిలిచిపోయింది. గత ప్రభుత్వంలో ఆ యాదగిరిగుట్ట అభివృద్ధికి సంబంధించి వైటిడిఏ అని పెట్టి, దాని ద్వారా స్థానికంగా ఉన్న వారి ఎన్నో భూములు తీసుకున్నా గానీ దాని అభివృద్ధికి నోచుకోలేదు. ఒక ప్రణాళిక బద్ధంగా అక్కడ ట్రస్టు బోర్డు లేకపోవడంతో యాదగిరి గుట్ట గుడి నిర్మాణమే అయింది తప్ప అక్కడ ఏ రకంగా అభివృద్ధి జరగలేదు. దానివల్ల రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అక్కడ నివాసయోగ్యం లేకపోవడంతో...

(అన్నా, అన్నా దేవుడి పేరు మీద రాజకీయాలు, అబద్ధాలు చెప్పకే. దేవుడు చూస్తున్నాడు ..అంటూ బీ.ఆర్.ఎస్ సభ్యుల కామెంట్లు)

అన్నా నేను ఉన్నది ఉన్నట్టే చెపుతున్నా. వినరాదండి, వినే ఓపిక లేకపోతే ఎట్లా? నేను గత ప్రభుత్వం గుడి నిర్మించింది అన్నాగానీ, గుడికి వచ్చే భక్తులకు ఏ రకమైన సదుపాయాలు చేయలేదు. దానికి కారణం అక్కడ ట్రస్టు బోర్డు లేకపోవడం, పర్యవేక్షణ లేకపోవడం వల్ల కొంత లోపం జరిగింది అనే మాట వాస్తవం. దాన్ని ఈ ప్రభుత్వం గమనించి, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, దేవాదాయ శాఖ మంత్రి మా కొండా సురేఖ గారు గమనించి దీనికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా యాదగిరి గుట్ట వార్షిక ఆదాయం రూ. 224 కోట్లు అధ్యక్షా. గత 50, 60 సంవత్సరాల క్రిందనే కోట్లల్లో ఉన్నటువంటి ఆదాయం ఈ తెలంగాణలో యాదగిరి గుట్టకి ఉంది అధ్యక్షా. ఈ దేవాలయానికి వేల సంఖ్యలో భక్తులు నిత్యం దర్శనానికి వస్తారు కాబట్టి గతంలో కొండపైన సుమారు ఎనిమిది, తొమ్మిది ఎకరాల భూమి ఉండేది. వందల సత్రాలు ఉండేవి. నా చిన్నతనంలోనే 50 సంవత్సరాల క్రిందనే సుమారు 108 సత్రాలు ఉండేవి. రాష్ట్ర నలుమూలల నుంచీ వచ్చే భక్తులు దర్శనం చేసుకుని, అవసరమైతే ఒకటి రెండు రోజులు అక్కడనే స్వామి వారి సేవలో నిద్రించేందుకు వీలుగా సత్రాలు ఉండేవి. యాదగిరి గుట్ట అభివృద్ధి పేరుమీద అక్కడ సత్రాలు తీసేశారు. 118 నుంచి 120 షాపులు అక్కడ ఉండేవి, ఆ షాపులను కూడా తీసేశారు. ఒక్క 10 షాపులు మాత్రమే ఉన్నాయి. ఎవరైనా భక్తులు వస్తే అక్కడ నిద్ర చేయడానికి గానీ, ఏదైనా కొనుక్కోడానికి గానీ షాపులు కూడా లేకుండా పోయాయి. ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని టిటిడి తరహాలో వైటిడిఏని కూడా ఏర్పాటు చేస్తామని, అక్కడ ట్రస్టు బోర్డును కూడా ఏర్పాటు చేస్తామనడం చాలా సంతోషం అధ్యక్షా. వచ్చే భక్తులకు ఈ బోర్డు ద్వారా ఎన్నో వసతులు కల్పించి రాష్ట్రం నలుమూలల నుంచీ వచ్చే భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించడానికి దోహద పడుతుంది కాబట్టి, ఈ బిల్లును స్వాగతిస్తున్నాము.

ముఖ్యంగా అక్కడ టెంపుల్ సిటీ క్రింద1224 ఎకరాల భూమి ఉంది. దాని అభివృద్ధికి గానూ రాష్ట్రం నలుమూలల నుంచీ కూడా ఎంతోమంది భక్తులు వచ్చి డొనేట్ చేస్తున్నారు. దాతలు ముందుకు వస్తున్నారు. మేము ఇక్కడ గెస్ట్‌హౌస్‌లు కడతాము, అక్కడ అభివృద్ధి చేస్తామంటే కూడా బోర్డు లేకపోవడంతోని, దాన్ని పట్టించుకునే నాధుడు లేకపోవడంతో దాతలు కూడా వెనుకకుపోతున్నారు.

గతంలో ఒకవైద్యశాల ఉండేది. వచ్చే భక్తులకు.. గతంలో ఏర్పాటు చేసిన గోశాల ఇప్పటికీ కూడా నడుస్తుంది. కానీ మెరుగైన వసతులతోని గోశాల లేకపోవడం వల్ల గోవులను సంరక్షించలేకపోతున్నాము. అదేవిధంగా అక్కడ వేద పాఠశాల ఉండాలి. మా గౌరవ ముఖ్యమంత్రిగారంటారు అక్కడ పంతుళ్ళకు, అక్కడకు వచ్చే బ్రాహ్మణులకు అన్ని విధాలా అవకాశాలు, సౌకర్యాలు ఉండాలని వేదపాఠశాలను ఏర్పాటు చేయాలనే ఒక సంకల్పంతోటి ముందుకుపోతున్నాము అధ్యక్షా. దీనికి రాష్ట్రం నలుమూలల నుంచీ దాతలు కూడా పెద్దఎత్తున సహకరించడానికి వచ్చారు కానీ అక్కడ బోర్డు లేకపోవడంతో ఎవరిని సంప్రదించాలి? ఏ రకంగా డొనేట్ చేయాలి అనేది ఒక మీమాంసగా మిగిలిపోయింది. ఈ బోర్డు ద్వారా యాదగిరిగుట్ట ఇంకా ఎక్కువ అభివృద్ధి కావడానికి దోహద పడుతుంది. ఇదొక మంచి నిర్ణయం. ముఖ్యంగా యాదగిరి అభివృద్ధి విషయంలో స్థానికంగా ఎంతోమంది అక్కడ ఉన్నటి వంటి భూమిని కోల్పోయారు, షాపులు కోల్పోయారు. ఎక్కువ భూనిర్వాసితులు ఉన్నారు. వాళ్ళకి అక్కడ గత ప్రభుత్వం ఏ రకంగా గానీ అక్కడ ఉన్న భూ నిర్వాసితులకు గానీ, గుట్ట అభివృద్ధి విషయంలో, రోడ్డు వెడల్పు విషయంలో అక్కడ భూములు కోల్పోయిన షాపులు కోల్పోయిన వారికి ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వలేదు. ఈరోజు 1241 ఎకరాలు ఇచ్చారంటే ఆ స్థానికులు ఆ గుడి అభివృద్ధి జరిగితే మాకు ఉపాధి దొరుకుతుంది, స్వామి వారి కాళ్ల దగ్గర సేవ చేసుకోవచ్చు మాకింత అవకాశం దొరుకుతుందని ఎంతోమంది ఆ గుడి అభివృద్ధి కోసం వైటిడిఏ కి భూములు ఇచ్చారు అధ్యక్షా. ఆ భూములు ఇచ్చిన వారికి కూడా ఏ రకంగా గుట్ట పైన ఉపాధి కానీ, షాపులను కానీ ఇవ్వలేదు. గతంలో 110 షాపులు ఉండేవి. వచ్చిన భక్తులకు సేవలు చేసుకుంటూ అక్కడ బొమ్మలు కానీ, కొబ్బరికాయలు కానీ స్వామివారికి కావలసిన వస్తువులను విక్రయించి, పూలను విక్రయించి ఎంతో మంది ఉపాధిని పొందేవారు. కానీ ఈ అభివృద్ధి పేరుమీద షాపులన్నీ కోల్పోయారు. ఒక్క 10 షాపులు మాత్రమే నడుస్తున్నాయి.

ఈరోజు రాష్ట్రం నలుమూలల నుంచీ 40 నుంచి 50 వేల మంది యాదగిరి గుట్టకు వస్తుంటే.. పార్కింగ్ సమస్య అధ్యక్షా. ఇంతపెద్ద ఎత్తున మేము గుట్ట అభివృద్ధి చేశాము అంటారు. కనీసం 100 కార్లు పెట్టడానికి కూడా గుట్ట పైన పార్కింగ్ సౌకర్యం లేదు. అందుకే ఈ విషయాలన్నీ మా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి, మా దేవాదాయ శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్ళాము. సుమారు 2000 నుంచి ఒక 5000 కార్లు పార్కింగ్ చేసే విధంగా ఉంటే ఎంతో మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. గతంలో ఉన్నటువంటి ఆచారాలను అన్నిటినీ కూడా గత ప్రభుత్వం మంటకలిపింది అధ్యక్షా. ప్రతి భక్తుడు కూడా వచ్చి అక్కడ నిద్ర చేయాలి అనుకుంటాడు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే అక్కడ డార్మెట్రీ హాలుని ఏర్పాటు చేశాము. మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే ప్రతి భక్తుడూ ఒక టెంకాయ కొట్టి మొక్కు తీర్చుకునే ఆనవాయితీ తీసుకొచ్చాము. ప్రతి భక్తుడు కూడా అక్కడ తలస్నానం చేసుకుని స్వామివారి దర్శనం చేసుకునే విధంగా మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే వెసులుబాటు చేశాము.

ఎవరైనా పెద్దలు కాలం చేస్తే కూడా ఆనవాయితీగా కొండపైన నిద్ర చేసే అవకాశం ఉండేది. గత ప్రభుత్వంలో రాత్రి తొమ్మిది గంటలు దాటితే ఒక్క భక్తుడు కానీ ఇంకెవరైనా కానీ కొండపైన ఉండేవాళ్ళు కాదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత భక్తులకు డార్మెట్రీ హాలు ఓపెన్ చేశాము. 30 సంవత్సరాలుగా కొండని నమ్ముకుని 360 మంది ఆటో కార్మికులు వచ్చిపోయే భక్తులను సురక్షితంగా గుట్ట పైకి తీసుకువెళ్ళేవారు. మా శ్రీధర్‌బాబు గారు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఈ విషయమై కొట్లాడారు. ఈరోజు ఆటో కార్మికులకు కూడా మనం ఉపాధి కల్పించాము అధ్యక్షా. టెంకాయ కొట్టే సంస్కృతి తెచ్చాము, గుట్టపైన షాపులను పునరుద్ధరించాము. ఈ బోర్డు ఏర్పాటు చేయడం వల్ల, దాతల సహకారంతో ఇంకా యాదగిరి గుట్టను ప్రపంచ వ్యాప్తంగా వెలుగొందే విధంగా చేయడానికి ఇది ఒక మంచి ఆస్కారం. నిజంగా మా గౌరవ ముఖ్యమంత్రి గారు, మా దేవాదాయ శాఖ

మంత్రి గారు చాలా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. ఈ ట్రస్టులో మంచి అనుభవజ్ఞులను, ఆధ్యాత్మికత ఉన్న వాళ్ళను పరిపాలన మీద పట్టు వున్న వాళ్లను, స్థానికుల అభిప్రాయాలను కూడా తీసుకుని గుట్టతోపాటూ స్వామి వారి కాళ్ళ దగ్గర వారి సేవలో ఉండి.. వందల సంవత్సరాలుగా మా తాత, తండ్రులు స్వామి వారిని నమ్ముకుని ఉన్నారు కాబట్టి స్థానికులకు కూడా గుట్ట మీద ఉపాధి అవకాశాలు కల్పించాలి. పార్కింగ్ సమస్యను పరిష్కరించాలి. 1241 ఎకరాలు భూమి ఉన్న టెంపుల్ సిటీని అభివృద్ధి చేయడానికి చాలా మంది దాతలు ముందుకు వస్తున్నారు. అక్కడ మంచి ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేయవచ్చు. తిరుపతి తరహాలో ఇక్కడ అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉన్నాయి కాబట్టి, ఈ బోర్డును ఏర్పాటు చేయడం వల్ల ఇవన్నీ సాధ్యమవుతాయి కనుక ఈ బోర్డును మేము స్వాగతిస్తున్నాము.

తప్పకుండా యాదగిరి గుట్టకు మళ్ళీ పూర్వ వైభవం తెచ్చి పాత పద్ధతులను, సనాతన ధర్మంలో ఉన్న గత సాంప్రదాయాలను, హిందూ సాంప్రదాయాలను రక్షించుకుని మన ప్రభుత్వం యాదగిరి గుట్టకు కొత్త ఒరవడిని తీసుకువస్తుదని ఆశిస్తూ, ఈ బోర్డును స్వాగతిస్తున్నాము అధ్యక్షా.

భాతరదేశంలోనే ఎక్కడా లేని విధంగా బంగారు తాపడంతో పాటూ బంగారు గోపురాన్ని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు, కొండా సురేఖ గారి నాయకత్వాన ఈరోజు మీ అందరి చేతులమీదుగా ప్రారంభం చేసుకున్నాం. యాదగిరిగుట్ట అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అక్కడ బోర్డు ఏర్పాటు చేశాము. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనివార్య కారణాల వల్లనో, మరి దేనివల్లనో బోర్డును తీసేశారు. అక్కడ వైటిడిఏ అని పెట్టారు. ఆ వైటిడిఏ వల్ల కొన్ని నిర్ణయాలు తీసుకోలేక గుట్ట అభివృద్ధికి నోచుకోలేదు కాబట్టి ఇప్పుడు వైటిడిఏ ద్వారా అభివృద్ధి చేస్తాం కాబట్టి ఈ బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషం. యాదగిరి గుట్టకు మళ్ళీ పూర్వ వైభవం తెచ్చి ప్రపంచ వ్యాప్తంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు అందరి భక్తులకు ఉండే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటది. తప్పకుండా యాదగిరిగుట్ట అభివృద్ధి విషయంలో ఈ ప్రభుత్వం ముందుకు పోతది, వచ్చే బడ్జెట్‌లో కూడా గుట్ట అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని మా దేవాదాయ శాఖ మంత్రిగారిని కోరడం జరుగుతుంది అధ్యక్షా. థ్యాంక్యూ.

5.30 సా. | శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ) :- ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవనీయులు శ్రీమతి కొండా సురేఖ గారు దేవాదాయ శాఖకు సంబంధించిన బిల్లుని ప్రవేశపెట్టారు. వారు వివరించి చెప్పారు. అందులో చాలా విషయాలున్నాయి. అయితే నేను యాదగిరి గుట్ట దేవాలయానికి మాత్రం confine అవుతాను. యాదగిరి గుట్ట తెలగాణాకు ఒక ప్రముఖ దేవాలయాల్లో అదొకటి, లక్ష్మీ నరసింహస్వామిది. అయితే దాని యొక్క ప్రాశస్త్యం చెడిపోకుండా, శాస్త్రం చెడిపోకుండా అది పునర్నిర్మించబడింది, గత ప్రభుత్వ కాలంలో. నేనెందుకు దానికి అంత concern గా ఉన్నానంటే, మొదలు తుమ్మల నాగేశ్వర రావుగారు దానిలో భాగస్వాములైనారు. తరువాత నేను కూడా దానిలో భాగస్వామినైనాను, ఆర్ అండ్ బి మినిస్టర్‌గా. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు తలచింది ఏమిటంటే తిరుమల తిరుపతి దేవస్థానం, ఎట్లనయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధిగాంచిందో, అట్లా మన తెలంగాణ ఇలవేల్పు, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం కూడా అంత ప్రసిద్ధి కావాలి అనే ఒక గొప్ప ఉద్దేశంతో దాని పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మొదటి టర్మ్‌లో తుమ్మలగారు దానికి పనిచేసినారు. తరువాత నెక్స్ట్ టర్మ్‌లో నేను కూడా పనిచేశాను. అందులో నా concern తో పాటు, నా కష్టం కూడా ఉంది. అప్పుడు కేసీఆర్‌గారు ఎంత interest తోటి దాన్ని మానిటర్ చేసేవారంటే, ప్రతిది ఆయన్నే చూసేవారు. శిల్పులను పిలుచుకునేవారు, ఆగమ శాస్త్ర పండితులను పిలుచుకునేవారు, ఆర్కిటెక్టుని పిలిపించుకుని, దాని మీద గంటలు, గంటలు చర్చలు చేసి, పండితులను సంప్రదించి అన్నీ కూడా దానికి ప్లాన్ చేసినారు. అయితే అది ఏదో అప్పటికే అక్కడ ఉన్న దేవాలయానికి గోపురం కట్టడం కాదు అధ్యక్షా. అది మొత్తంగా, ఒక integrated గా చెయ్యాలన్న తలంపు ప్రభుత్వానిది. అయితే ఆ పునర్నిర్మాణ ప్రక్రియలో అప్పటికే అక్కడ ఉన్నటువంటి కట్టడాలు ఉండేవి. అవన్నీ కూడా

కొన్నిటిని ఉంచి, కొన్నిటిని తీసివేసి, ఒక ఇంటిగ్రేటెడ్‌గా దేవాలయాన్ని అభివృద్ధి చేయాలన్న ఒక ఉద్దేశంతోటి తీసుకున్న ప్రాజెక్టు అది. ఇంతకుముందు గౌరవ సభ్యులు ఏదో అన్నారు, సరే నేను పెద్దగా బాధ పడటం లేదు. నాకు తెలిసింది ఈ సభ ద్వారా ప్రజలకు కూడా తెలవాలని నేను ప్రయత్నం చేస్తున్నా. దాంట్లో గర్భగుడి ఉంది అధ్యక్షా. ఆ గర్భ గుడి యొక్క ప్రాశస్త్యం ఏ మాత్రం మార్చకుండా, దానికి మాడ వీధులు, గోపురాలు అవన్నీ కూడా రావాలి. సో ఆ క్రమంలో అది చేసినం. చేసే క్రమంలో దానికి రావడమెట్లా, పోవడమెట్లా , ప్రదక్షిణలు ఎట్లా, ఇవన్నీ కూడా పునర్నిర్మాణంలో కొన్ని మారినయి.

అది ఎంత గొప్ప కట్టడమంటే మెయిన్ టెంపుల్ కృష్ణ శిలతో కట్టినం అధ్యక్షా. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు కృష్ణ శిలతోనే కట్టాలి అని ఆగమ పండితులు సూచిస్తే, మొత్తం మెయిన్ టెంపుల్ అంతా ఆ ప్రకారంగానే కృష్ణ శిలతోనే కట్టబడింది. ఈ మొత్తం ప్రపంచంలోనే వంద శాతం కృష్ణ శిలతోటి కట్టబడిన ఆలయం అదొక్కటే అధ్యక్షా. యాదాద్రి దేవాలయం. ఇంకోటి సప్త తల గోపరం, సాధారణంగా గోపురాలు డంగు సున్నంతో కట్టేవారు పాతకాలంలో.ఇప్పటి కాలంలో సిమెంటుతో కడుతున్నారు. ఆ గోపురాలు కూడా కృష్ణ శిలతోనే కట్టాం. అంటే ఒక దశలో 400 మంది శిల్పుల పనిచేశారు. నేను మొదటి దశలో పర్యవేక్షించడానికి వెళుతున్నప్పుడు మీడియా, నాయకులు, వాళ్లు, వీళ్లు వస్తుంటే సార్ పని జరగడం లేదు అని మాతో చెప్పడం జరిగింది. అప్పుడు కేసీఆర్‌గారు నాతో ఏం చెప్పారంటే, అట్లయితే నువ్వొక పని చెయి, రాత్రి 11 గంటలకు అక్కడికి వెళ్లు, పండుకో. పొద్దున 5 గంటల నుండి 8 గంటలవరకు అక్కడ నీ పని చూసుకుని, మరల హైదరాబాద్‌కి వచ్చెయి అన్నారు. అట్లా నేను పాయింది, వచ్చింది బాహ్య ప్రపంచంలో ఎవరికీ తెలియదు. రాత్రి పోయి అక్కడ పండుకునేది, పొద్దున 5 గంటలకు లేచి, 8 దాకా పని చూసుకునేది. మళ్లా తిరిగివచ్చేది. సెక్యూరిటీ లేదు,ఏం లేదు. ఒక్కడినే కారులో పాయ్యేది, వచ్చేది. వెంట ఆర్కిటెక్టు, మా పి.ఏ. మాత్రమే ఉండేది. అట్లా ఇరవై, ముప్పైసార్లు వెళ్లి ఉంటా అధ్యక్షా.

అక్కడ పుష్కరిణి అని కట్టాం అధ్యక్షా. అంటే కోనేరు. ఐలయ్యగారికి నేను ఎందుకు చెబుతున్నానంటే అదొక ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు. ఇది లేదు, అది కాలేదు అంటే కొన్ని పనులు కాకపోవచ్చు. పుష్కరిణి అనేది స్నానాలు చేసే కోనేరు. అది కూడా at any given time 8 వేల మంది స్నానం చేయవచ్చు అక్కడ. ఆడవాళ్లకు, మగవాళ్లకు సపరేట్. దాంట్లో self-treatment water plant unit ని పెట్టించాము. 50 వేల మంది స్నానం చేసే దాకా మళ్లీ నీళ్లు నింపవలసిన పని లేదు. అట్లనే కళ్యాణ కట్ట. అది కూడా కంప్లీట్ అయింది. వెంట్రుకలు తీసేది. అది కూడా at any given time మూడు వేల మంది భక్తులు ఆ కళ్యాణ కట్టని వాడుకోవచ్చు. కొన్ని సత్రాలు తీసివేసినారు అని వారు చెప్పారు. నిజమే. ఇంటిగ్రేటెడ్ ప్లాన్‌లో భాగంగా కొన్ని తీయవలసి వచ్చింది. ఆలయాన్ని ముట్టుకోకుండా, సత్రాలు మాత్రం కొన్ని తొలగించాము. అలాగే బంగారు తాపడం అన్నారు. అది ఏమయిందంటే అంతా మేము చేసినం, కాని చివరికి కొన్ని మిగిలిపోయిన టైంలో మీరు వచ్చారు. మీరు వచ్చి, ఇప్పుడు మమ్మల్ని అనే స్టేజికి వచ్చింది, మా గతి గాడికి వచ్చిందిక. ఆ బంగారు తాపడం కొరకు అరవై కిలోలు మన గవర్నమెంటుకి లేదా దేవాలయానికి burden ఉండకూడదని, అప్పుడు ఆ నాటి ముఖ్యమంత్రిగారు పిలుపిస్తే, దాతలు ముందుకొచ్చారు. హరీష్‌రావు గారు రెండు కిలోలు ఇచ్చారు. వారు, ఇంకొక ఫ్యామిలీ, ఇద్దరు కలిసి. అలాగే నేను, మా వియ్యంకుడు కలిసి ఒక కిలో ఇచ్చినం. అట్లా మా మర్రి జనార్థన్ రెడ్డిగార్లు వివేకానంద్‌గారు, ఇట్లా మేము ముందుకి వస్తే, దాతలు కూడా ఇస్తారని కేసీఆర్‌గారు మాకు చెబితే మేం 60 కిలోలు జమచేసి అంతా రెడీ చేసి పెడితే, మీరు వెళ్లి, ఇనాగ్యురేషన్ చేశారు. శుభాకాంక్షలు, నాకేం బాధ లేదు.

శ్రీమతి కొండా సురేఖ:- ఎవరెవరు ఎంత బంగారం ఇచ్చారో ఆ లిస్ట్ పంపితే, మేం ప్రచారం చేస్తాం, లేదా ఆ దేవాలయం గోడల మీద రాసి పెడతాం అధ్యక్షా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- మంత్రిగారూ, నేను చెప్పింది ఏమయినా తప్పు అయితే, మీరు చెక్ చేసుకోండి, నాకేం బాధలేదు. మా బాధ్యతను మేం చేశాం, మేమేం ప్రచారం కొరకు చెయ్యలేదు. ఇప్పుడు కొన్ని విషయాలు చెప్పినారు. షాప్స్ లేవు

అన్నారు. నిజమే. అక్కడ జిగ్‌జాగ్‌గా షాపులున్నాయి. మా ఇంటిగ్రేటెడ్ ప్లానింగ్‌లో అక్కడ ఒక షాపింగ్ కాంప్లెక్స్ చేద్దామని, ఆ పనులు కూడా మొదలుపెట్టాము, 70, 80 శాతం పనులు కూడా పూర్తయినాయి. మీకు తెలుసు, అయినా ఏదో ఒకటి అనాలని ఆయన మమ్మల్ని అంటున్నాడు ఇప్పుడు అక్కడ ఇంటిగ్రేటెడ్ షాపింగ్ కాంప్లెక్స్ ఉంది. పైన లేదు. అక్కడ వద్దనే అనుకున్నాం. పైన జిగ్‌జాగ్‌గా ఉంటే బాగుండదని, జస్ట్ కింద, మరీ ఊర్లో కాకుండా, టెంపుల్‌కి జస్ట్ కింద. ఎక్కడైతే ఈ స్నానాల ఘట్టం ఉందో అక్కడే బస్టాండు, బస్టాండు పక్కన ఈ షాపింగ్ కాంప్లెక్స్ చేసినం, అది కూడా 80 శాతం అయిపోయింది. పార్కింగ్ కూడా మీకేం బాధ లేదు, ఆ రైట్ సైడ్‌లో ఉంది. మూడు వేల కార్ పార్కింగ్‌కి సరిపడా ల్యాండ్ అక్వైర్ చేసి, పెట్టినం. ఇప్పుడది పార్కింగ్ చేసుకుని, ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. ఇంటిగ్రేటెడ్ ప్లానింగ్‌లో అవన్నీ కూడా ఉన్నాయి.చాలా బ్రహ్మాండంగా గుడి కట్టబడింది. అది ఈ ప్రపంచానికంతా తెలుసు. ఎవరో చెప్పుకోవలసిన అవసరం లేదు.

5.40 సా. డెఫినేట్‌గా దానిని ముందుకు తీసుకుపోతే మేము చాల సంతోషిస్తాము. ఈ ఆలయానికి బోర్డు ఏర్పాటు చేయాలని చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు ఇది డెలవప్‌మెంట్‌కు పనికొస్తదని మేము దీనిని స్వాగతిస్తున్నాము. మేము ఉన్నప్పుడు బోర్డు తీసేసారని ఆయన అన్నారు. కొత్త ఇంటిగ్రేటేడ్ ప్లానింగ్ కోసం ఉన్న పాత ఆలయ కమిటీనే కాకుండా YTDA ని పూర్తి చేసుకొని బోర్డును ఏర్పాటు చేసుకుందామనుకున్నంతలోనే మీరు వచ్చారు, మేము ఇక్కడ ఉన్నాము. పునఃనిర్మాణం మొదలుపెట్టిన దగ్గర నుండి బోర్డును ఏర్పాటు చేయలేకపోయాము, ఏ బోర్డు అని ఉంటది? ఇదంతా ఒక ప్రాసెస్‌లో జరిగిన ప్రయత్నమిది. ఒక రోజులోనో, ఒక రాత్రిలోనో కట్టేది కాదు కదా! పునఃనిర్మాణం గొప్పగా చేయాలన్న క్రమంలో జరిగిన తంతు ఇదంతా. కాబట్టి, మీరు బోర్డు ఏర్పాటు చేయండి, దానికి ఏ విధమైన అభ్యంతరం లేదని తెలియజేస్తూ, మీకు నేను కొన్ని సూచనలు ఇవ్వదలుచుకున్నాను.

హిందూ ప్రచార పరిషత్తు ఏర్పాటు కోసం గతంలో మేము దీనికి ఎంత కేటాయించాలని, దీని ద్వారా ఏ ఏ పనులను చేయాలనే ఆలోచనలు చేశాము. రూ. 1 కోటి కేటాయిస్తున్నట్లు మంత్రిగారు తెలియజేసారు, దీనిని 5 కోట్లకు పెంచాలని, హిందూ ధర్మాన్ని ప్రచారం చేయాలని, పురాతన దేవాలయాల యొక్క పునరుద్ధణ పనుల ప్రక్రియను చేపట్టాలని, గౌరవ ముఖ్యమంత్రిగారు వేద పాఠశాలల ఏర్పాటుకు ఉత్సాహం చూపిస్తున్నందున వేద పాఠశాలలను కళాశాల, యూనివర్సిటీ స్థాయి వరకు తీసుకెళ్లాలని దానికి కావలసిన భూమి అక్కడ ఉన్నందున ఆ సమస్య ఉండదు కాబట్టి మొదలే దానికి అనుగుణంగా ప్లానింగ్ చేయాలని కోరుతున్నాను.

అక్కడ మేము కొన్ని కాటేజీలను నిర్మించాము. వారు ధర్మశాలను ఏర్పాటు చేశామన్నారు. మీరు వచ్చిన దాదాపు 6 నెలల వ్యవధిలోనే నిర్మాణం చేసింది కాదు, మీరు ప్రారంభించి ఉండవచ్చు, మేము ఉన్న డార్మిటరి హాల్‌తోపాటు ఇంకొక దానిని కూడా ఏర్పాటు చేయడంతోపాటు టెంపుల్ సిటీ ఏర్పాటు కోసం బీటీ రోడ్డుతో కూడిన ప్లానింగ్ చేసి 250 ఎకరాలతో లేఅట్‌ను కూడా చేశాము. దానిలో 1000 కాటేజీలను ఏర్పాటు చేయడం కోసం మేము డోనర్స్‌ను ఆహ్వానించగా 44 మంది దాదాపు రూ.2.50కోట్లు పెట్టి ఉన్నారు. మీరు ఆ టెంపుల్ సిటీని డెవలప్ చేసినట్లైతే వచ్చే యాత్రీకులకు బాగుంటుంది. మేము 14 విల్లాల్లో రెసిడెన్షియల్ సూట్స్‌తోపాటు, 70 సూట్స్‌ను ఒక ప్లేసులో కట్టించాము. దీనిని బ్రహ్మాండంగా ఒక గొప్ప పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉన్న స్థలం. కేసీఆర్‌గారు ముఖ్య ప్రక్రియలన్నింటిని పూర్తి చేయించి ఉన్నందున ఇప్పుడు చేయించే అడిషన్స్‌ను పూర్తి చేయడానికి బోర్డ్‌ను ఏర్పాటు చేస్తామన్నందుకు స్వాగతిస్తున్నాము. బోర్డు ఏర్పాటు చేసి శ్రీ లక్ష్మి నరసింహాస్వామి దేవస్థానం, యాదగిరి గుట్ట యొక్క అభివృద్ధి ప్రక్రియలో మీరు ముందుకు వెళ్లాలని, ఆ విషయంలో మీకు మేము సహకరిస్తామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. పాల్వాయి హరీష్‌బాబు(సిర్పూర్):- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థలు ధర్మాదాయాల చట్టం 1987ను సవరించుటకై బిల్లును ప్రతిపాదించిన మంత్రిగారికి మరియు మంత్రివర్గానికి అభినందనలు తెలియజేస్తూ, యాదగిరిగుట్ట దేవస్థానానికి బోర్డు ఆఫ్ ట్రస్టీలను నియమించే బిల్లు ఇది. T.T.D తరహాలో అదే స్థాయిలో మనకి ఒక బోర్డు ఆఫ్ ట్రస్టీ ఏర్పడాలని, ఆ స్థాయిలో

ఈ ఆధ్యాత్మిక క్షేత్రం పరిఢవిల్లాలనే సత్సంకల్పంతో ఈ బిల్లుకు శాసన సభ పక్షం తరఫున మేము మద్దతు తెల్పుతున్నాము. T.T.D అంటే తిరుమల తిరుపతి దేవస్థానము, దీనికి Y.T.D పేరు పెట్టారు. ఇది నాకు అర్థం కాలేదు. కేవలం ప్రాస కోసం పెట్టారా? సరే, ఎవరో అధికారులు ప్రాస కోసం ఆలోచన చేసి ఉంటారు. దీని గురించి నాకు ఉత్సాహం ఉండే, మా పటేల్ సాబ్ కూడా అడిగినందున రెయిజ్ చేయడం జరిగింది. యాదగిరి గుట్ట తెలంగాణ దేవస్థానం అనుకుందాము. నల్గొండ జిల్లా ప్రజా ప్రతినిధులకు దీని మీద ప్రత్యేక శ్రద్ధ ఉంటది.

ఈ అమెండ్‌మెంట్‌లో ప్రధానంగా మనం చర్చించవలసిన అంశం వంద కోట్లకు పైగా ఆదాయం ఉన్న దేవస్థానములకు ప్రత్యేకంగా బోర్డును, పారదర్శకతను పెంపొందించడానికి, నిర్మాణం మెరుగుపరచడానికి ఏర్పాటు చేస్తున్నందుకు ఈ బిల్లును ప్రవేశపెడుతున్నామని మంత్రిగారు తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యొక్క గత సంవత్సర ఆదాయం దాదాపు రూ.230 కోట్లు, వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానం ఈ సంవత్సర ఆదాయం దాదాపు రూ.180 కోట్లకు పెరిగింది. కాబట్టి అదే ఒరవడిలో ఈ దేవస్థానానికి కూడా బోర్డు ఆఫ్ ట్రస్టీలను ఏర్పాటు చేస్తారా? అని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే దీనిని ఏర్పాటు చేయడం వల్ల ట్రాన్స్‌ఫరెన్సీ పెరగడంతోపాటు నిర్వహణ కూడా మెరుగవుతుంది. అక్కడ పూర్తి స్థాయిలో కమిటీ ఉంటున్నందున మంచి సర్వీసు లభిస్తుందని ఆశిద్దాము. ఉత్తర తెలంగాణలో వేముల వాడ దేవస్థానం కూడా దక్షిణ కాశీగా, యాదగిరి గుట్ట తెలంగాణ తిరుపతిగా పేరు గాంచినందున రెండింటికి బోర్డును ఏర్పాటు చేసుకోవచ్చు. అదే విధంగా దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానమును వేద వ్యాసుడు ప్రతిష్టించిన చదువుల తల్లి దేవాలయము మా జిల్లాలోనే, మా ముథోల్ శాసనసభ పరిధిలోనే ఉంది.

అదే విధంగా భద్రాద్రి సీతారామచంద్ర దేవస్థానము, కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానములన్ని కూడా దాదాపు రూ. వంద కోట్ల ఆదాయము సమకూర్చే పరిస్థితిలో ఉన్నాయి కాబట్టి, ఈ దేవస్థానములకు కూడా పూర్తి స్థాయిలో బోర్డు ఆఫ్ ట్రస్టీలను ఏర్పాటు చేస్తారా? అని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. దేవస్థానం వంశపారం పర్యంగా వస్తున్న దేవాలయ ధర్మకర్తలను ఈ కమిటీలో ఇన్‌క్లూడ్ చేస్తూ, కొత్తగా బాధ్యత ఇచ్చే కార్యక్రమాన్ని చేసి, వారికి ఇందులో ఓటింగ్ హక్కులతోపాటు ఈసభ్యులకు ఇందులో చోటు కల్పించడం మంచి ఆలోచన అధ్యక్షా.

దేవాలయాల క్లారిఫికేషన్స్‌లో గౌరవ మంత్రిగారు 6(A), 6 (B), 6 (C) 6(D) ల గురించి చెప్పారు. దాదాపు రూ.100 కోట్ల పైగా ఆదాయం వచ్చే వాటిని సెపరేట్ కేటగిరిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పుడున్న బోర్డులో 18మంది సభ్యులుంటారని, అందులో 5గురు ఎక్స్ - అఫిషియో మెంబర్స్, దానిలో ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అని రాశారు. అది గెజిట్‌లో కొంత తప్పుగా ప్రచురితమైంది. దీనిని మనం ఒకసారి పరిశీలించాలి. గెజిట్‌లో తెలంగాణ రాజపత్రములో పేజీ నెంబర్-36లో పాయింట్ నెంబర్-7లో బోర్డు యొక్క 9 మంది ఇతర సభ్యులను ప్రభుత్వంచే నియమించబడవలెను. వారిలో కనీసం ఒకరిని రాష్ట్ర శాసన మండలి సభ్యుడి నుంచి అని ఉంది. రాష్ట్ర శాసన మండలి సభ్యుడు కాకపోవచ్చు. అది టైపోగ్రాఫికల్ ఎర్రర్ లేదా క్లరికల్ ఎర్రర్ కావచ్చు. లేదా ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ అయి ఉండవచ్చు. శాసన సభ లేదా మండలి అని రాయవలసిన చోట అధికారులు కూడా ఇక్కడే ఉన్నారు ఎందుకంటే గెజిట్ ఒకసారి వెళ్లిన తరువాత లీగల్ సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. తప్పకుండా దీనిని సవరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ఎస్సీ షెడ్యూల్డ్ కులాల నుండి ఒకరిని, వెనుకబడిన తరగతుల నుండి ఒకరిని, మహిళల నుండి ఒకరిని పెట్టినందుకు మంచిది. నేనేమంటున్నానంటే నల్గొండ జిల్లాలో ట్రైబల్ జనాభా కూడా పెద్ద ఎత్తున ఉన్నారు. ST population is a significant population in the united Nalgonda District, కాబట్టి ఒక ఎస్టీ అభ్యర్థికి కూడా ఈ బోర్డులో ఒక సభ్యత్వం ఇస్తే బాగుంటుందనేది నా సూచన. అదే విధంగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఐఏయస్ ఆఫీసర్‌ను అడిషనల్ కమిషనర్ స్థాయి అనుకుంటా, ఆ స్థాయి వ్యక్తిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించే ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగింది.

5.50 సా. చాలా సంతోషకరమైన విషయం. ఎందుకంటే, వేద పారాయణం గాని, వేద పాఠశాలలు గాని ధర్మప్రచారం కోసం అక్కరకు వస్తుంది. ఒక్క విషయం ఏమిటంటే, టీటీడీలో శ్రీనివాస కళ్యాణం జరిగిన విధంగా ప్రతిచోట జరుగుతున్నాయి. మొన్ననే అమరావతిలో కూడా జరిగింది. అక్కడి ముఖ్యమంత్రి గారు వెళ్ళి వచ్చారు. మనం కూడా అదే తరహాలో లక్ష్మీనారసింహుల కళ్యాణం కూడా దళిత వాడల్లో, ఆదివాసి గూడెంలో చేయాలి. ఆధ్యాత్మిక శోభ అనేది గ్రామీణ ప్రాంతంలోకి పోవాలి. దీనితో ఆ సనాతన ధర్మ పరిరక్షణ, వ్యాప్తి సాధ్యమవుతుంది. కాబట్టి, తప్పకుండా టీటీడీ తరహాలోనే.., టీటీడీకి కూడా ధర్మ ప్రచార పరిషత్తు ఉంది. ఇప్పుడు వైటీడీకి ధర్మ ప్రచార పరిషత్తును ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి, వారి ఆధ్వర్యంలో ఉంది. లక్ష్మీనారసింహుల కళ్యాణం ప్రతిచోట జరగాలి. తద్వారా ఆధ్యాత్మిక శోభ పరిడవిల్లుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

అదేవిధంగా బాసర సరస్వతి దేవస్థానం గురించి శాసన సభ్యులు కొంత సమాచారం ఇచ్చారు. ఫుల్ టైం ఈఓ అపాయింట్‌మెంట్ ఇప్పటివరకు నియమించలేదు. గత ప్రభుత్వం రూ.42 కోట్లు ఎస్‌డీఎఫ్ క్రింద ఇచ్చింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పనులను రద్దు చేసింది. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా రాలేదు. మా శాసన సభ్యులు వంద వినతి పత్రాలు ఇచ్చి ఉంటారు. నేనే చాలా వరకు వాటిని డ్రాఫ్ట్ చేశాను కాబట్టి, నాకు ఆ విషయం తెలుసు. మేము అక్కడికి పోయినప్పుడు దుర్భరమైన పరిస్థితి చూశాము. వసంతపంచమి నాడు 2 లక్షల మంది స్నానాలు చేస్తే, వారికి కనీస ఏర్పాట్లు కూడా లేవు. ఇంకో రెండు సంవత్సరాల్లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయి. ఉత్తరవాహినిగా ఉన్న గోదావరి బ్రహ్మాండమైనది. అది చాలా పర్యాటక ప్రాంతం, పుణ్యక్షేత్రం కాబట్టి, దేశ, విదేశాల నుండి భక్తులు వస్తున్నారు. వసంత పంచమి నాడు అడుగు పెట్టడానికి జాగ కూడా ఉండదు. ఎందుకంటే, అక్కడ పెద్ద ఎత్తున అక్షర అభ్యాసం జరుగుతోంది. కాబట్టి ఆ దేవస్థానానికి ఫుల్ టైం ఈఓను నియమించాలని, రద్దు అయినా రూ.42 కోట్లు ఎస్‌డీఎఫ్ నిధులను ఈ ప్రభుత్వం చేయాలని, కావాలంటే క్రెడిట్ మీరే తీసుకొండి. కావాలంటే కొత్త జీఓ ఇవ్వండి. కానీ, దయచేసి అక్కడి పనులు ఆపకూడదని కోరుతున్నాను. ఇంకొక 2 విషయాలు ప్రస్తావించి నా ప్రసంగాన్ని ముగిస్తాను అధ్యక్షా.

హిందూ దేవాలయాల మీద ప్రభుత్వం పెత్తనం చేయడానికి ముందుకు వస్తోంది. అదే మైనారిటీ సంస్థల జోలికి ఎవరూ పోరు. వక్ఫ్ జోలికి, మైనారిటీ సంస్థల ప్రభుత్వ ఆజమాయిషీ గురించి ఎవరూ మాట్లాడరు. దీనిపై కూడా చర్చ జరగాలి. తమిళనాడులో ఫ్రీ టెంపుల్ మూవ్‌మెంట్ ప్రభుత్వ దేవాలయాలను ప్రభుత్వం నుండి వేరు చేసి, వాటి నిర్వహణ వాటి వాటి బోర్డు ఆఫ్ ట్రస్టీసే చేయాలి. ప్రభుత్వాలకు సంబంధం లేకుండా ఫ్రీ టెంపుల్ మూవ్‌మెంట్ మొదలైంది. అటువంటి మూవ్‌మెంట్ మన ప్రాంతంలో కూడా జరగాలి. ఇది చాలా మందిలో చర్చ జరుగుతోంది. చిలుకూరులో ప్రభుత్వంతో సంబంధం లేకుండా గొప్పగా నిర్వహణ జరుగుతోంది. అక్కడ హుండీ కూడా లేదు. కొన్ని కొన్ని స్థానిక సమస్యలు అక్కడ ఉండవచ్చు. కానీ, నిర్వహణ మాత్రం భేషుగ్గా జరుగుతోంది కాబట్టి, మితిమీరిన ప్రభుత్వ అజమాయిషీ అనర్థదాయకం కాబట్టి, తప్పకుండా దీనిపై ఆలోచన చేయాలి. అదేవిధంగా కామన్‌గుడ్ ఫండ్ క్రింద గత ప్రభుత్వం రూ.300 కోట్లు నిధులను మంజూరు చేసింది. కానీ, 4 సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కాబట్టి కనీసం ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కామన్‌గుడ్ ఫండ్ క్రింద నిధులను మంజూరు చేయాలని కోరుతున్నాను. నిర్వహణకు నోచుకోలేని చిన్న చిన్న దేవాలయాలు, ధూప దీప నైవేద్యాలు లేని పురాతన దేవాలయాలకు కష్టతరంగా మారింది. కాబట్టి సీజీఎఫ్ నిధులను వెంటనే విడుదల చేయాలని సవినయంగా మంత్రి గారిని వేడుకుంటున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే, ఉత్తర తెలంగాణలోని భక్తుల పాలిట కొంగు బంగారమైన కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దేవస్థానం గురించి ఆలోచించాలని, అలాగే భద్రాచలంలోని కంచర్ల గోపన్న కట్టిన సీతా రామచంద్ర స్వామి దేవస్థానం గురించి కూడా ఆలోచించాలని తమ ద్వారా కోరుతున్నాను.

అలాగే, బీర్ల అయిలయ్య గారు చెప్పిన అంశం చాలా ప్రముఖమైనది. ప్రతి దేవాలయంలో గోశాల నిర్వహణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, పశువుల అక్రమ రవాణాను మనం అరికటుతున్నాము. కానీ, పశువులను పెట్టడానికి ఎక్కడా జాగ లేదు. వనరుల లేమి అనేది చాలా పెద్ద సమస్యగా మారింది. కాబట్టి, పెద్ద పెద్ద దేవస్థానాలకు అనుబంధంగా ఒక గోశాలను పెట్టి, దాని నిర్వహణను కూడా ఆ దేవస్థానం చూసుకోవాలి. తద్వారా దేశీ ఆవుల పరిరక్షణ కోసం ముందుకు పోవచ్చు. డెయిరీ ఫార్మింగ్ చేయాలని అనుకుంటున్న వారందరూ హైబ్రిడ్ వెరైటీలకు పోతున్నారు. దేశీ ఆవుల పరిరక్షణ అనేది కేవలం కొన్ని గోశాలల్లోనే జరుగుతున్నాయి. కాబట్టి, గోశాల నిర్వహణ కూడా విధిగా హిందు ధర్మ ప్రచార పరిషత్తు అనుబంధంగా కాకుండా దేవస్థానానికి అనుబంధంగా ఉంటే బాగుంటుందనేది నా ఆలోచన.

అలాగే, మా సిర్పూర్ నియోజకవర్గం గురించి ఒక్కటే నిమిషం చెప్తాను. ఈజ్‌గాం అనే గ్రామంలో కాకతీయుల రాజుల కాలం నాటి వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన శివ మల్లన్న స్వామి దేవస్థానం ఉంది. అక్కడ శివరాత్రి జాతర బ్రహ్మాండంగా జరుగుతోంది. ఇంకా ఫుల్ టైం బోర్డు ఆఫ్ ట్రస్టీస్ వేయలేదు. ఉత్సవ కమిటీతో నెట్టుకొస్తున్నారు. కాబట్టి, ఫుల్ టైం కమిటీ వేసి వారి ఆధ్వర్యంలో గొప్పగా కార్యక్రమాలు నిర్వహించాలని నేను ప్రభుత్వాన్ని, మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే, అక్కడ ఈజ్‌గాం అనే ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎప్పుడు కమిటీ వేసినా, వారికి స్థానం ఉండదు. కాబట్టి చదువుకున్న ఇద్దరు స్థానికులను, ఆధ్యాత్మిక అంశాల పట్ల అవగాహన ఉన్న వారిని కమిటీలో వేసి ఫుల్ టైం ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. మా బెజ్జూరు మండల కేంద్రంలో పురాతన రంగనాయకుల గుడిలో అనంతశయనుని వలె, అనంతగిరిలో ఉన్న విగ్రహం మాదిరిగా మా దగ్గర కూడా ఉంది. ఆ కాలంలో ఎవరు తీసుకొచ్చారో, ఎట్లా వచ్చిందో నాకు తెలియదు కాని, అలాగే పురాతనమైన వెయ్యి సంవత్సరాల క్రిందటి అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఉంది. దీని నిర్వహణ కొరకు గత ప్రభుత్వం కామన్ గుడ్ ఫండ్ క్రింద కొన్ని డబ్బులిచ్చింది కాని, ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కాబట్టి అభివృద్ధికి నిధులు కేటాయించాలని నేను కోరుతున్నాను.

బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ప్రశాంత్ రెడ్డి గారు చెప్పారు. అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట జరగాలి. యాదగిరిగుట్ట విగ్రహ ప్రతిష్టాపన మనం అనుకున్న స్థాయిలో జరగలేదు. కాబట్టి, వంశాధిపతులను సంప్రదించి పెద్దఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలు వంటివి చేయాలి. తద్వారా బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఏర్పాటు చేయడం వలన యాదగిరిగుట్ట దేవస్థానం ప్రభ వరిపరి విధాల పరిడవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కౌసర్ మొహియుద్దిన్ (కార్వాన్):- అధ్యక్షా, తెలంగాణ ఛారిటబుల్, హిందూ మత సంస్థలు మరియు ఎండోమెంట్స్ సవరణ బిల్లు 2025 గురించి మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు మా పార్టీ ఫ్లోర్ లీడర్ గారికి ధన్యవాదాలు. ఈ సవరణ బిల్లు రాష్ట్రంలోని ప్రసిద్ధ యాదగిరిగుట్ట ఆలయాన్ని నిర్వహించడానికి యాదగిరి గుట్ట ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు వీలు కల్పిస్తుంది. నాకు గుర్తు ఉంది. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు 2015లో యాదగిరిగుట్ట ఆలయ సముదాయం యొక్క అభివృద్ధి పనులు ప్రారంభించారు. చారిత్రక యాదగిరిగుట్ట ఆలయ సముదాయం, దాని పరిసరాల అభివృద్ధికి క్రమబద్ధమైన వృద్ధి, ప్రోత్సాహం కోసం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి అథారిటీ 2015 ఫిబ్రవరిలో ఏర్పాటు చేసింది.ఈ ఆలయ సముదాయం యొక్క పునరుద్ధరణ మరియు పునర్నిర్మాణ పనులను 2016లో చేపట్టగా, తెలంగాణ ప్రభుత్వం రూ. 1,800 కోట్లు ఖర్చు చేసింది.

2022వ సంవత్సరం మార్చి నెలలో నవీకరించిన యాదగిరిగుట్ట ఆలయ సముదాయాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఈ టౌన్‌షిప్‌ను 800 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం వార్షిక ఆదాయం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.224 కోట్లు. యాదగిరిగుట్ట ఆలయాన్ని ప్రతి రోజు 50 వేల మంది భక్తులు సందర్శిస్తున్నారు. 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ హయాంలో రూ. 82,825 ఈ ఆలయానికి ఇచ్చారు. ఫిబ్రవరి

2023లో దివంగత ముఖ్రామ్ జా భార్య నిజాం కుటుంబ యువరాణి ఈసా తరపున ఆలయానికి రూ.8 లక్షల విలువైన ఆభరణాలను బహుమతిగా ఇచ్చారు. ఈ సవరణ బిల్లుకు ఎమ్ఐఎమ్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తమ ద్వారా తెలుపుతున్నాను.

6.00 సా. | శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం):- అధ్యక్షా, చాలా సంతోషదాయకం. కేసీఆర్ గారు యాదగిరిగుట్ట టెంపుల్ నిర్మాణానికి సంబంధించి దాన్ని ఆయన brain child గా భావించారు. అది మంచి ఆదాయం సమకూరుస్తున్నది. అలాగే నాకు ఒక సందేహం ఉంది. ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ దాదాపు రూ.150 నుండి 200 కోట్లు ఈ దేవాలయంపై వస్తాయని చెప్పారు. తిరుపతి తిరుమల దేవస్థానంలాగా ఆ డబ్బులు ఆ దేవలయానికే చెందుతాయా, లేక ప్రభుత్వానికి వస్తాయా నాకు తెలియదు. అది క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

రెండవది, ఇందులో మన మిత్రులు మాట్లాడినట్లుగా తెలుగులో యాదిగిరిగుట్ట దేవస్థానం అని, బ్రాకెట్‌లో వైటిడి అని ఉంది. అందువల్ల అఫీషియల్‌గా దీన్ని బిల్లు రూపంలో పొందుపరుస్తున్నారు కాబట్టి భవిష్యత్తులో దీనికి ఒక క్లారిటీ ఉండాలి. నాకు అంత అవగాహన లేక నేను ఒక మిత్రుడిని అడిగాను. అయితే ఆయన ఇదే పద్ధతిలో వైటిడిఏ అని చెప్పారు. ఇక్కడ వైటిడి అని ఉంది. దీన్ని కొద్దిగా మారుస్తే బాగుంటుదనేది నా సూచన.

అలాగే, తెలంగాణలో 25లక్షల రూపాయలు పైన ఆదాయం వచ్చే దేవస్థానాలు అనేకం ఉన్నాయి. ప్రసిద్ధి చెందిన దేవాలయాలే కాకుండా పెద్దమ్మ తల్లి గుడి వంటి పలు రూపాల్లో పలు పేర్లతో దేవాలయాలు ఉన్నాయి. వాటిని కూడా ఆ ప్రాంతంలో ఉన్న టూరిస్ట్ సెంటర్స్‌కి లింక్ చేస్తూ అభివృద్ధి చేయడానికి మీరు ఒక ప్లాన్ తీసుకుంటే ఆదాయం మరింత పెరగడానికి అవకాశం ఉంది.

ఇవాళ, రేపు మొత్తం టూరిజం మీదే ఆదాయం ఎక్కువ వస్తుంది. అందులో గుడికి ఎంత పోవాలి, ప్రభుత్వానికి ఎంత రావాలనేది మీరొక ఆలోచన చేస్తే బాగుంటుంది. ఈ క్రమంలోనే ఏ దేవాలయం అభివృద్ధి అయినా, ఆ ప్రాంతంలో అనేక మందికి ఉపాధి కల్పించాలి. ఆ ఉపాధి కల్పించే క్రమంలో ఇప్పుడు ఏమి జరిగిందో తెలియదు కానీ, అప్పుడైతే ఒకసారి అక్కడ ఆటోలు నడిపే వాళ్ళందరూ ఆటోలని పైకి రానివ్వకుండా ఆపారని నా దగ్గరకు వచ్చారు. ఇప్పుడు ఏట్లా సరి చేశారో నాకు తెలియదు. ఆ విధంగా ఆటోలను నడిపే వాళ్ళు కానీ, దానిపై ఆధారపడి చిన్న చిన్న దుకాణాలు నడిపే వాళ్ళు కానీ వాళ్ళ భద్రతకు కూడా ఇబ్బంది కలగకుండా చూడాలని నేను కోరుతున్నాను.

ఆఖరిగా ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే మా భద్రాద్రి రామాలయానికి సంబంధించి, ఏ పరిపాలకుడికి ఏ దేవుడి మీద ఇంట్రస్ట్ ఉంటే ఆ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తారని నాకు అర్థం కాలేదు. మా భద్రాద్రి రామాలయం దక్షిణ ఆయోధ్యగా మనందరికీ తెలుసు. అంతేకాదు, ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామనవమికి తలంబ్రాలను కూడా తీసుకువెళ్ళే సాంప్రదాయం, ఆచారం ఉంది. అంటే అక్కడ కేంద్ర ప్రభుత్వం ఆయోధ్యకు ప్రాధాన్యతనిచ్చారు. కేసీఆర్ గారు యాదగిరి గుట్ట స్వామికి ప్రాధాన్యతనిచ్చారు. మీరు కొత్త ప్రభుత్వం. కేసీఆర్ గారు మొదటిసారి గెలిచి మా దగ్గరకు వచ్చినప్పుడు భద్రాద్రి దేవాలయాన్ని వంద కోట్లతో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామని ఒక మాట చెప్పారు. వంద కోట్లు ఏమయ్యాయో తెలియదు. కానీ అభివృద్ధి జరగలేదు. మా ప్రాంతానికి, మా భద్రాచలానికి వస్తే పురాణాలుగా, ఇతర ప్రాంతాల వారికి భద్రాద్రి పేరు వింటేనే వళ్ళు పులకరిస్తుంది. దానిపై ఆధారపడి అనేక కథలు, అనేక సినిమాలు కూడా వచ్చాయి. కానీ అక్కడికి వెళ్ళి చూస్తే అతి పూరాతనంగా, అభివృద్ధికి నోచుకోని పట్టణంగా ఇప్పుడు కూడా అది ఉంది.

(ఈ సందర్భంలో అక్కడ వాటర్ మేమే ఇచ్చామని బీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్ రావు అన్నారు.)

వాటర్‌తోబాటు ఇంకా చాలా ఇవ్వాల్సిన అవసరముంది. సరే ఇప్పుడు మీది అయిపోయింది కదా. వాళ్ళని అడుగుతున్నాను. అందువల్ల ఇప్పుడున్న ప్రభుత్వం యాదాద్రిగుట్టకు ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో భద్రాద్రికి అంత ప్రాధాన్యతనివ్వండి. మీకు ఖచ్చితంగా ఆయోధ్య రామాలయానికి ఎంత ఆదరణ ఉందో దక్షిణ ఆయోధ్యగా పిలవబడే భద్రాద్రికి అంత ప్రాధాన్యత ఉంటుంది. తరువాత ఆ ప్రాంతం

పెరుగుదలకు అవకాశముంటుంది. ఆదాయం వస్తుంది. ఈ విధంగా దాని పైన ఫోకస్ పెట్టాలని నేను కోరుతూ, ఏదేమైనా ఈ యాదాద్రి దేవాలయం ఎంత త్వరితగతిన అభివృద్ధి జరిగిందో మీరు మరింత అభివృద్ధికి మార్గాలు వేస్తున్నందుకు మీకు అభినందనలు. అంతకు ముందు నిర్మించిన వారికి కూడా నేను అభినందనలు తెలియజేస్తూ, భద్రాద్రి రామాలయానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి (భువనగిరి):- నమస్కారం అధ్యక్షా, ఈ రోజు కొండా సురేఖా గారు, ధర్మాదాయ, దేవాదాయ మంత్రిత్వ శాఖ క్రింద టెంపుల్స్ ఎండోవ్‌మెంట్ యాక్ట్, ఈ బిల్లు ప్రవేశపెట్టడం, ఇందులో పాలుపంచుకోవడానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. శ్రీ లక్ష్మీనరసింహస్వామి తెలంగాణ రాష్ట్ర ఇలవేల్పు. మరి అట్లాంటి ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించి, వైటిడి బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం రావడం మహాభాగ్యంగా భావిస్తున్నాను. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి అంటే రాష్ట్రంలో ఎట్లనో, మా ప్రాంతంలో ఇంకా ఎక్కువ ఉంటుంది. మా దగ్గర ప్రతి కుటుంబంలో దాదాపు ఎక్కువ మంది పుట్టిన పిల్లలకు యాదగిరి అనో, నరసింహ అనో పేరు పెట్టుకోవడం ఆనవాయితీ. అంతటి ప్రాచుర్యం పొందిన దేవుడు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి. ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి ఏ విధంగా ప్రసిద్ధి గాంచిందో, దేశంలో ప్రసిద్ధి గాంచిందో ఈ రోజు తెలంగాణలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆ స్థాయికి తీసుకువెళ్ళవల్సిన అవసరమున్నది. ఎందుకంటే, తెలంగాణ ప్రజల నమ్మకం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి. మరి అట్లాంటి ఆలయానికి సంబంధించి ఈ రోజు బిల్లు పెడుతున్నారు. పాలకులు ఏ ప్రభుత్వాలైన పట్టించుకున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఒక సంక్షేమము, అభివృద్ధి మీదనే దృష్టి పెట్టడం కాకుండా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగంగా సంక్షేమం, అభివృద్ధి మీదనే దృష్టి పెట్టడం కాకుండా అవి సమపాళ్ళల్లో తీసుకెళ్తూ, మరి మన నమ్మకాన్ని, తెలంగాణ ప్రజల నమ్మకాలు, తెలంగాణ ప్రజల దైవభక్తి వంటి వాటి మీద దృష్టి పెడుతూ, ఆలయాల మీద కూడా పూర్తిస్థాయిలో వారు కూడా నమ్ముతూ దాన్ని ముందుకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేస్తున్నారు.

అందులో భాగంగానే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేకసార్లు యాదగిరి గుట్టకు రావడం జరిగింది. వారి జన్మదినమైన నవంబర్ 8వ తారీఖు నాడు యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శనం చేసుకొని, మూసీ మీద, మూసీ ప్రక్షాళనలో భాగంగా పాదయాత్ర చేస్తూ వెళ్ళి మూసీ ప్రక్షాళనకు నడుం బిగించి ఆ కార్యక్రమాన్ని కూడా గొప్పగా చేస్తామని చెప్పారు. యాదాద్రి ఆలయానికి సంబంధించి యాదగిరి టెంపుల్ బోర్డుకు ఆరోజే అంకురార్పణ జరిగింది. మరి అప్పటి నుంచి ఆలోచన చేస్తున్నారు. అక్కడి నుంచి పాదయాత్రగా వచ్చి కూడా మూసీ మీద పాదయాత్ర చేస్తూ భీమలింగేశ్వర స్వామి పెద్ద శివలింగం ఉంటుంది. అక్కడ మూసీ రెండు పాయలుగా విభజించబడుతుంది.

6.10 సా. అక్కడ పెద్ద శివలింగం ఉంటుంది. మూసీ రెండు పాయలుగా విభజించబడి ఆరెండు పాయల మధ్య భక్తులు, పాదయాత్రలు వచ్చి ఆ శివలింగాన్ని దర్శనం చేసుకొంటారు . అక్కడ ఓపెన్‌గా ఉన్న భీమలింగేశ్వర స్వామి ప్రాంతాన్ని కూడా డెవలప్ చేయాలని రెండుకోట్ల రూపాయలు కూడా శాంక్షన్ చేసి గౌరవ ముఖ్యమంత్రిగారు వారికున్న దైవ భక్తి చాటుకున్నారు. ఆవిధంగా వైజిటి టెంపుల్ బోర్డ్‌కు ఆలోచన ఆరోజు చేశారు, అంతకుముందున్న పాలకులు చేసి ఉండవచ్చు, వైజిటీ టెంపుల్‌ను ఎవరు చేసినా ప్రజల మనోభావాల తగ్గట్టు పాలకులు పూర్తి బాధ్యత భరించాల్సిన అవసరం ఉంటుంది. అందులో భాగంగా నాడు చేసి ఉండవచ్చు మరి ఈ రోజు మా ముఖ్యమంత్రిగారు ఇంకా ఎక్కువగా చేసే కార్యక్రమం కూడా చేస్తున్నారు. ఈ మధ్యనే బహుశా రెండు నెలల క్రితం అయి ఉండవచ్చు కురుమూర్తి దేవాలయం 110 కోట్ల రూపాయలు పెట్టి ఆ దేవాలయానికి రోడ్లు ఏర్పాటు ముఖ్యమంత్రిగారు చేశారంటే వారికి దేవాలయాల మీన ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుంది. కురుమూర్తి దేవాలయం అయితే నేను పెద్దగా విన్నది లేదు మహబూబ్‌నగర్‌లో ప్రసిద్ధిగాంచిన దేవాలయం అయి ఉండవచ్చు. కొమరెల్లి మల్లన్న గానీ, ఎక్కడిక్కడ ఈ ప్రభుత్వం

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కాకుండా దేవాలయాల మీద , దైవ భక్తి మీద ప్రజలకు నమ్మకం ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వం గొప్పగా కార్యక్రమాలు చేస్తుంది. ఇదేకాదు ఎందుకంటే వైజిటి టెంపుల్ అనేది తిరుపతి దేవస్థానానికి ధీటుగా చేయాలని మంత్రిగారు చెప్పారు. అక్కడ మన సంస్కృతి సంప్రదాయాలు నిలబెట్టే విధంగా వేద పండితులకు శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. మంత్రి గారు బిల్లులో చెప్పారు. మా సొంత ఊరిలోనే రామాలయానికి సంబంధించి దాన్ని రీడెవలప్‌మెంట్ చేసే క్రమంలో కార్యక్రమం ముందుకు తీసుకువెళ్లే సందర్భంలో పూజారి ఎప్పుడూ కూడా దొరకరు హైదరాబాద్ నుండి వస్తారు పార్ట్ టైమ్ చేస్తారు, టీచింగ్ చేస్తారు. వారికి జీతాలు సరిపోక మంచిపూజారులైతే దొరకడం లేదు. మంచి వేదపాఠశాలలు పెట్టి పూజారులను తయారు చేయాల్సిన అవసరం ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది. దాని పైన ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరముందని కోరుతున్నాను. ఎందుకంటే మా సొంత ఊరిలో చూసిన పరిస్థితి.

అంతేకాకుండా మనం గోవులను కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. గోశాలలు కూడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే యాదగిరిగుట్ట 800 ఎకరాలు ల్యాండ్ ఎక్విషన్ తయారైంది ఇంకా మూడు నాలుగు వందల ఎకరాలు ఎక్వైర్ చేయడానికి కూడా అవకాశం ఉంది. దాదాపు పన్నెండొందల ఎకరాలు అయిపోయిందనికూడా చెబుతున్నారు. దాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకొని గొప్పగా యాదగిరిగుట్టను తీర్చిదిద్దే కార్యక్రమం చేయాలి. ఇదేకాకుండా వైజిటి టెంపులో ఏదైతే ఉందో హైదరాబాద్‌కు దగ్గర, రింగ్‌రోడ్డుకు దగ్గర, RRR కు పక్కనే ఉంటుంది. అందరికి రాకపోకలకు కూడా బాగుంటుంది. అక్కడ టూరిజం కూడా రాయగిరి చెరువు పక్కనే ఉంటుంది. ఇది చాలా సుందరంగా ఉంటుంది, రాయగిరి చెరువు బండ్ మీద నుండి యాదగిరి గుట్ట రోడ్ పోతుంది. అక్కడ టూరిజం కూడా డెవలప్ చేయాల్సిన అవసరం ఉన్నది. పైన రెండు కిలో మీటర్ల దూరంలో బసవాపురం ప్రాజెక్టు ఉంటుంది ఇది చాలా పెద్దగా నిర్మించారు. దానికింద ల్యాండ్ అక్విజిషన్ కూడా చేశారు అక్కడ బృందావన్ లాంటి పార్క్ చేస్తామని చెప్పి ప్రతిపాదనలు , ఎస్టిమేట్స్ కూడా ఉన్నాయి. అక్కడ టూరిజం సర్క్యూట్ లా డెవలప్ అవుతుంది. బసవాపురం ప్రాజెక్టు రాయగిరి చెరువు, భువనగిరి ఖిల్లా గానీ, భువనగిరి ఫోర్ట్‌కు రోప్‌వేకు శాంక్షన్స్ ఉన్నవి, ఎస్టిమేట్స్ ఉన్నవి. ఫండ్స్ శాంక్షన్ అయినవి. ల్యాండ్ అక్విజిషన్, మిగతావి కూడా అయినవి కాబట్టి ఆ ఏరియా అంతా ఒక టూరిస్ట్ ప్లేస్‌లా కాకుండా ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా డెవలప్ కావడానికి అవకాశం ఉంది కాబట్టి దీని మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రవ్యాప్తంగా 100కోట్ల ఆదాయం కన్నా ఎక్కువ ఉన్న టెంపుల్స్ అన్నింటికీ కూడ అనువంశిక ధర్మకర్తలను తీసివేసి టెంపుల్ బోర్డులను ఏర్పాటు చేసుకోవడం నిజంగా మంత్రి గారిని అభినందిస్తున్నాను, వారికి ధన్యవాదాలు కూడా తెలుపుతున్నాను. యాదాద్రి రెవెన్యూ కూడా రూ. 220 కోట్ల ఆదాయం ఉంది. దీన్ని ఇంకా డెవలప్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరి ఈ మధ్య కాలంలో స్వర్ణతాపడం కూడా జరిగింది ముఖ్యమంత్రిగారితో సహా మేమందరం పార్టిసిపేట్ అవ్వడం చాలా సంతోషం అనిపించింది. ఈ యాద్రాది లక్ష్మీ నరసింహాస్వామి సన్నిధికి పదేపదే ముఖ్యమంత్రి గారు రావడం జరుగుతోంది. ఆ దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకమైన దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తారని మాకు నమ్మకం ఉంది. మీద్వారా ఇక్కడున్న మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట):- అధ్యక్షా ఈ బిల్లు ప్రవేశపెట్టిన మంత్రిగారిని, ఈ బిల్లు తయారు చేసిన అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. బిల్లు చదివాను, చాలా సమగ్రంగా చాలా చక్కగా బిల్లు తయారుచేశారు. ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నాను, కొన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావలనుకుంటున్నాను. గౌరవనీయులు మంత్రిగారు చక్కగా వివరించారు. నేను చూస్తా ఉన్నాను. కేసిఆర్ గారు 1800కోట్ల రూపాయలతో ఈ దేవాలయాన్ని కట్టారు, చాలా చక్కగా నిర్మించారని గతంలో కనీసం కౌసర్ మొహియుద్దీన్ గారైనా కేసిఆర్‌గారి కృషిని గుర్తించారు. I thought మా సోదరి కొండాసురేఖ గారు కూడ కేసిఆర్ గారు ఇంత మంచి అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించారని ఎక్కడో ఒక మాట గానీ, ప్రస్తావన తెస్తారని ఆశపడ్డాను గానీ ఎక్కడ కూడా రాలేదు. సరే అది వారి విజ్ఞత.

ఈ దేవాలయాన్ని గౌరవ కేసిఆర్ గారు మన తెలంగాణ తిరుపతిగా, తెలంగాణ ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో బాధ్యతతో ఈ దేవాలయాన్ని

నిర్మించారు. సరే మనం చూస్తుంటాం కొంత మంది రాజకీయాల కోసం దేవున్ని ఉపయోగించుకుంటారు. కానీ కేసిఆర్ గారు ఎక్కడా కూడా దీన్ని రాజకీయం కోసమో, ప్రచారం కోసమో ఎక్కడా ప్రయత్నం చేయలేదు. బాధ్యతతో,భక్తితో దేవాలయాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని మనమందరం గుర్తించాల్సిన అవసరం ఉంది. దేవాలయ అభివృద్ధికి దాదాపు రెండువేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టడం జరిగింది. దేవాలయమే కాదు ఆ ముంగటికి రోడ్లు కానీ, పార్కింగ్ గానీ అన్నీ సమగ్రంగా ఆలోచించి భక్తి శ్రద్ధలతో, బాధ్యతతో ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేశారు. In fact, అప్పుడు నేను విద్య,వైద్య ఆరోగ్య శాఖా మంత్రిగా ఉన్నాను. ముఖ్యమంత్రి గారు పిలిచి అక్కడ ఒక మెడికల్ కాలేజీ కూడా శాంక్షన్ చేయండి ఇప్పటికే రోజుకు యాభైవేల మంది భక్తులు వస్తున్నారు. రాను రాను లక్షమందికి దాటే పరిస్థితి ఉంటుంది. ఏదైనా మెడికల్ ఎమర్జన్సీ వస్తే అక్కడే ట్రీట్‌మెంట్ అందించే విధంగా మెడికల్ కాలేజీ నల్లగొండ జిల్లా భువనగిరి యాదాద్రి మెడికల్ కాలేజీని అక్కడే పెట్టండి అని చెప్పగా నేను శాంక్షన్ కూడా చేశాను. స్థల పరిశీలనకు కూడా అక్కడికి వెళ్లి చూడడం జరిగింది. బహుశా అది ఇంకా ప్రారంభమైనట్లు అయితే నాకు తెలియదు. ఇటు భువనగిరిలో ఎయిమ్స్ కాలేజి వచ్చింది కాబట్టి యాదాద్రిలో మెడికల్ కాలేజి పెడితే రెండు మెడికల్ కాలేజీలు ఉంటాయి. అక్కడికి వచ్చే వేలాది భక్తులకు హెల్త్ ఎమర్జన్సీ వచ్చినా వైద్యం దొరుకుతుందనే దూరదృష్టితో నేను, అక్కడి ఎమ్మెల్యే వెళ్లి స్థల పరీక్ష కూడా చేశాము అది రానట్లుంది వస్తే మంచిదేమో భక్తుల కోసం ఒకసారి ఆలోచించండి ఎందుకంటే ముసలివారు , పేదలు, వస్తారు ఏదైనా ఎమర్జన్సీ వస్తే అక్కడ ఉండాల్సిన అవసరం ఉంది.

ఇంకా చాలా సంతోషకరమైన విషయం ఏంటంటే కోనేరు నీరు. కెసిఆర్ గారి నాయకత్వంలో మా గౌరవనీయులు ప్రశాంత్ రెడ్డి గారు చాలా కష్ట పడ్డారు. అక్కడ నిర్మించిన కోనేరుకు ఎంత సంతోషమైన విషయమంటే కాళేశ్వరం ప్రాజెక్టు జలాల ద్వారా గోదావరి జలాలను ఆ యాదాద్రిలోని కోనేరుకు తీసుకురావడం జరిగింది. వచ్చినవి నీళ్లు. కొండపోచమ్మ సాగర్ నుండి, గందమల్ల నుండి కెనాల్ ద్వారా కోనేరులోకి మన గోదావరి జలాలను అక్కడికి తీసుకు వచ్చిన గొప్ప అనుభూతి కూడా మా ప్రభుత్వానికి ఉంది. గౌరవనీయులు మంత్రిగారికి ఒక సూచన ఏంటంటే ఎమ్మెల్సీ అనే పదమే చట్టంలో వచ్చింది. నారెక్వెస్ట్ అయితే ఎమ్మెల్యే ఉండాలి, ఒక ఎమ్మెల్సీ ఉంటే మన సభ్యులు ఎవరైనా వెళ్లినా గానీ అక్కడ ఏదైనా విషయాలు సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తేవడానికి ఉపయోగపడాలంటే అందులో ఎమ్మెల్యేను విధిగా పెట్టండి. ఒక ఎమ్మెల్సీని కూడా విధిగా పెడితే బాగుంటుందని మా సూచన ఇక్కడ మంత్రిగారు చెప్పేటప్పుడు either MLA or MLC తన ఉపన్యాసంలో చెప్పారు. బిల్లులో మాత్రం ఎమ్మెల్సీ అనే పదం మాత్రమే వచ్చింది.

6.20 సా. అధ్యక్షా, నా రెక్వెస్ట్ అయితే రెండూ ఉండాలని. ఎమ్మెల్యే గారు ఉండాలి, ఎమ్మెల్సీ గారిని కూడా ఇందులో పెట్టగలిగితే బాగుంటుంది. మన రాష్ట్రంలో పది శాతానికి పైగా గిరిజన జనాభా ఉన్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. ఆంధ్రప్రదేశ్‌లో 6శాతం ఉన్నా, తెలంగాణలో ఆల్‌మోస్ట్ 11, 12శాతం గిరిజనులు ఉంటారు. అయితే మీరు ఎస్సీలకు ఇచ్చారు, బిసిలకు ఇచ్చారు, ఒక మహిళ ఉండాలని పెట్టారు. కానీ, ఎందుకో ఎస్టీలు మిస్ అయిపోయారు. తప్పకుండా గిరిజన సభ్యుడు కూడా ఇందులో ఉండేవిధంగా ఈ బిల్లులో పొందుపరచాలని నేను వారిని కోరుతున్నాను. ఇందులో నేను చూశాను. ఇందులో ధర్మకర్తల బోర్డు అని వ్రాశారు. బోర్డు అనేది మళ్లీ ఇంగ్లీష్ అయిపోయింది. మామూలుగా మేము తిరుపతిని పరిశీలిస్తే, ధర్మకర్తల మండలి అనేటువంటి పదం ఉంటుంది. ఇక్కడ ధర్మకర్తల బోర్డు అనే పదం వ్రాశారు. వీలైతే దానిని ధర్మకర్తల మండలిగా మార్చాలని చెప్పి వారిని కోరుతున్నాను.

జనరల్‌గా సెంటిమెంట్స్, భక్తి భావమే మనుషుల్ని బాగా నడిపిస్తుంది. కొన్ని సందర్భాల్లో పోలీసులు చేయలేని పని, మనం దేవాలయానికి పోతే ఎక్కడ లైను తప్పరు, క్రమశిక్షణ తప్పరు. ఆ దేవుడి మీద ఉండేటువంటి భక్తి, మనుషుల్ని చాలా సక్రమమైన మార్గంలో నడిపిస్తుంది. అప్పుడప్పుడు మనం పత్రికల్లో చూస్తూ ఉంటాం. దొంగలు పడ్డారు గానీ, దేవున్ని మాత్రం ఏం ముట్టుకోలేదు, అక్కడ ఉన్నవాటిని కూడా ఏమి టచ్ చేయలేదు అనే వార్తను చూస్తూ ఉంటాం. అంటే, అంత నమ్మకం, విశ్వాసం అనేది ప్రజల్లో ఉంటుంది. ఇక్కడ నా సూచన ఏమిటంటే, జనరల్‌గా చాలావరకు తిరుమల తిరుపతి దేవాలయాన్ని ఫాలో అయ్యామని చెబుతూ వచ్చారు. తిరుపతిలోని ఈఓ గానీ, జేఈఓ గారి జీతాలు తిరుమల తిరుపతి దేవస్థానం నుండే ఇస్తారు. అంటే, హుండీ డబ్బులు,

భక్తులు ఇచ్చిన డబ్బులు, దేవుని సొమ్ము నుండి జీతం తీసుకుంటున్నామంటే ఏమైతదీ. అరే, ఇది దేవుని సొమ్ము, తింటున్నాము, నిజాయితీగా, జాగ్రత్తగా పని చేయాలనేటువంటి భక్తి భావం ఉంటుంది. బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ బిల్లులో అది మీరు పెట్టలేదు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఈఓ, జేఈఓలకు ఎట్లయితే దేవస్థానం డబ్బులు, హుండీ డబ్బుల నుండి జీతం ఇస్తున్నామో, ఇక్కడ కూడా హుండీ డబ్బులు, దేవస్థానం డబ్బులు ఇచ్చినట్లయితే..... జీతం పెద్ద ముచ్చట కాదు. ఇప్పటికే దేవాలయానికి రూ.250కోట్ల ఆదాయం వస్తున్నది. ఆ ఇద్దరి ఉద్యోగులకు ఇవ్వడం పెద్ద ముచ్చట కాదు. మన దగ్గర ఉంటున్నది ఒకటి EO, రెండవది FA&CAO, అంటే, Chief Accounts Officer. ఇద్దరు ఉద్యోగులు బయట నుండి పనిచేస్తున్నారు. ఇద్దరు బయట నుండి, మిగతావాళ్లంతా టెంపుల్ ఉద్యోగులు. తిరుమల తిరుపతిలో ఏవిధంగానైతే E.O., J.E.O.కు దేవాలయం నుండి జీతం ఇస్తున్నామో, అదేమాదిరిగా ఇక్కడ కూడా E.O. and FA&C.A.O.కు కూడా మీరు దేవాలయం డబ్బుల నుండి జీతం ఇస్తే, భయం-భక్తి, ఆ సెంటిమెంట్ ఉంటుంది గనుక బాధ్యతతో పని చేస్తారనేది నా సూచన. దానిని బిల్లులో పొందుపరచాలని చెప్పి వారిని కోరుతున్నాను.

ఇకపోతే, మీరు ఈ బిల్లులో చాలావరకు అన్ని పెట్టారు. జీర్ణ దేవాలయాల పునరుద్ధరణకు కూడా దేవాలయం నుండి వచ్చే ఆదాయం నుండి ఖర్చు పెట్టడం. తిరుపతిలో ఒక ట్రస్ట్ పెట్టి ఉంటారు. ఇక్కడ కూడా యాక్చువల్‌గా అన్నదానం ట్రస్ట్ ఉంది. కానీ, ప్రచారం ఇంకా ఎక్కువ జరిగితే చాలామంది భక్తులు ఇంకా ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి రెడీగా ఉంటారు. దానికి కూడా ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి ఈ దేవాలయం నుండి వచ్చే ఆదాయం ద్వారా, ఆ ట్రస్ట్ ద్వారా ఈ రాష్ట్రంలోని జీర్ణ దేవాలయాల పునరుద్ధరణకు కూడా వెసులుబాటు కల్పించే విధంగా ఈ బిల్లులో ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

మంత్రి గారు ఈ బిల్లులో ఏమన్నారంటే, వంద కోట్ల రూపాయలకు పైగా ఆదాయం ఉన్నటువంటి దేవాలయాలకు ఈ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసే వెసులుబాటు కల్పించాము అని చెప్పారు. అయితే వంద కోట్లకుపైగా ఇప్పటికే మన దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలో కూడా రూ.127కోట్లకుపైగా ఆదాయం వస్తుంది. ఎట్లయితే ఈరోజు యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామికి బోర్డు ఏర్పాటు చేస్తున్నామో, రూ.100కోట్లు దాటి రూ.127కోట్లు వస్తున్న వేములవాడ టెంపుల్‌కు కూడా మీరు వెంటనే ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే, రూ.100కోట్లు దాటితే ఏర్పాటు చేయవచ్చని మనం ఈ చట్టంలోనే ఈరోజు పొందుపరిచాము. ఆల్‌రెడీ రూ.100కోట్లు దాటినటువంటి దేవాలయం వేములవాడ ఉంది. కాబట్టి, దానికి కూడా ఈ తరహాలో ట్రస్ట్‌బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పి నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఈరోజు ఈ దేవాలయం ఇంత అద్భుతంగా అభివృద్ధి జరిగిందంటే, సరే మాకు మేము చెప్పుకోవాల్సిన అవసరం లేదు. కెసిఆర్ గారు చేసిన అభివృద్ధికి ఇవాళ్ల ఆ దేవాలయానికి పెరిగిన భక్తుల సంఖ్య, పెరిగిన ఆదాయమే బీఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ గారు చేసిన కృషికి నిదర్శనమని చెప్పి చెప్పుకోవచ్చు. దాదాపు రోజూ 50 వేల మంది భక్తులు వస్తున్నారు. దాదాపు రూ. 250 కోట్ల ఆదాయం ప్రతి సంవత్సరం ఆ దేవాలయానికి వస్తుంది. అంతకుముందు దేవాలయం అభివృద్ధి జరగకముందు ఎంత వచ్చింది. ఈరోజు ఎంత వస్తుంది అని మీరు ఒకసారి పరిశీలిస్తే మా ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేసిందో మనం కొత్తగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆలయాలకు మేము పూర్వ వైభవం తెచ్చాం, పురోగమనం వైపు తీసుకుపోయాం. దురదృష్టం ఏమిటంటే, 15 నెలల కాంగ్రెస్ పాలనలో దేవాలయాల అభివృద్ధి పూర్తిగా తిరోగమనం పట్టింది. ఎందుకో ఏమో, ఆర్థిక శాఖ నుండి దేవాదాయ శాఖకు నిధులు విడుదల కావడం లేదు. అసలు ఎక్కడికక్కడ పనులు ఆగిపోయినటువంటి పరిస్థితి ఉంది.

అధ్యక్షా, గత చరిత్ర కూడా చూస్తే, గతంలో ఎప్పుడైనా దేవాలయాల నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కొరకు వాడుకున్నటువంటి చరిత్ర ఈ రాష్ట్రంలో ఉంది. ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ నిధులు దేవాలయాలకు ఇచ్చిన పాపాన పోలేదు. కానీ, మొట్టమొదటిసారిగా కెసిఆర్ గారు రాష్ట్ర ప్రభుత్వ నిధుల చేత దేవాలయాలను నిర్మించిన చరిత్ర

బీఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ గారికి ఉంది. అందులో ఒకటి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం. దేవుడు బాగుంటే, రాష్ట్రం బాగుంటుందని. రాష్ట్రం బాగుంటే, రాష్ట్ర ప్రజలందరు బాగుంటారని మేము నమ్మినాము. ఎందుకంటే, తెలంగాణలో అనేక పుణ్య క్షేత్రాలను, దేవాలయాలను అభివృద్ధి చేసే ప్రయత్నం చేశాం.

అదేవిధంగా విమాన గోపురానికి సంబంధించి ప్రశాంతన్న చెప్పారు. మా మిత్రులేమో మేము ప్రారంభించాము, మేము నిర్మించామని అన్నారు. నేను కూడా నా సిద్ధిపేట నియోజకవర్గం నుండి రెండు కిలోల బంగారం భక్తులు, మేము వెళ్లి, నా డబ్బులు కూడా కలుపుకొని వెళ్లి దేవాలయానికి సమర్పించి రావడం జరిగింది. కెసిఆర్ గారు కూడా స్వయంగా ఒక కిలో నూట పదహారు గ్రాముల బంగారాన్ని కూడా ఇచ్చారు.

(కాంగ్రెస్ పార్టీ విప్ శ్రీ బీర్ల ఐలయ్య గారి నుండి అంతరాయం)

నీవు మాట్లాడు నేను వద్దని అనడం లేదు. నరే, భాయ్ రెండువేల కోట్లు కూడా నీవే ఇచ్చావు, గుడి కూడా నీవే కట్టించావు. అంతా నీ పుణ్యమే తీయరాదు. దేవుడున్నాడు, లక్ష్మీనరసింహ స్వామి పైకెల్లి చూస్తుండు. ఎవరి నిజాయితీ ఏమిటనేది ఆ దేవుడు చూసుకుంటాడు. దేవుడు చూసుకుంటడులే, దేవుడు చూస్తడు లే. ఈ రాష్ట్రాన్ని యాభై ఏళ్లు కాంగ్రెసే పాలించింది ఎందుకు చేయలేదు? యాభై ఏండ్లు పాలిస్తే ఎందుకు చేయలేదు?

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఐలయ్య గారు కూర్చోండి.

శ్రీ టి. హరీష్ రావు:- సార్, తరువాత వారికి మైక్ ఇవ్వండి సార్. వారికి మైక్ ఇవ్వండి, వారిని మాట్లాడమనండి. గతంలో కూడా ప్రభుత్వాలు ఉన్నాయి. మరి, గత ప్రభుత్వాలు ఎందుకు చేయలేదు. కెసిఆర్ గారే ఎందుకు చేశారు. బాసర దేవాలయానికి యాభై కోట్లు, భద్రాద్రి రామాలయానికి యాభై కోట్లు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి యాభై కోట్లు, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని రూ.70కోట్లతో అభివృద్ధి చేయడం జరిగింది. అదేవిధంగా కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయానికి రూ.30కోట్లు, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.600కోట్లతో ఈ రెండింటి అభివృద్ధికి ప్రణాళికలు చేశాం. దయచేసి దానిని ముందుకు తీసుకుపోవాలని గౌరవ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Common Good Fund కింద కూడా చాలా దేవాలయాలు అభివృద్ధి చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం తక్కువలో తక్కువ రూ. 50 కోట్లు గ్రామీణ ప్రాంతంలో ఉండే దేవాలయాల అభివృద్ధికి బడ్జెట్ నుండి నిధులు ఇచ్చాం. అయితే, ఈ 15 నెలలుగా ఒక్క రూపాయి కూడా విడుదల కావడం లేదు. గతంలో సిజిఎఫ్‌లో శాంక్షన్ అయినటువంటి ఆలయాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలి, వాటికి టెండర్లు పిలవాలి. ఆ పనులను ముందుకు తీసుకుపోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నేను చెప్పేదాంట్లో తప్పుంటే, డీవియేషన్ ఉంటే మంత్రి గారి సమాధానంలో చెప్పమనండి. నేను మంచిని మంచి అన్నాను. బిల్లులు బాగా రూపొందించారు. అధికారులను, మంత్రి గారిని అభినందించాను, మాకు ఆ ఫెయిర్‌నెస్ ఉంది, మీకు ఉంటే మీ విజ్ఞత.

ఇకపోతే ఉద్యోగుల గురించి – వాస్తవంగా చెప్పాలంటే, దేవాలయాల ఉద్యోగులకు గతంలో ఎప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి జీతాలు ఇచ్చేవారు కాదు. ఆ దేవాలయాల హుండీలోకి డబ్బులు వస్తే వాళ్లు జీతాలు తీసుకొనే పరిస్థితి. సంవత్సరానికి ఒకసారి జాతరనో, కళ్యాణమో ఉంటే నాలుగైదు నెలల జీతాలు ఒక్కసారే పడేది వాళ్లకు. ఒక్కొక్కసారి మూడు నెలలు, నాలుగు నెలల దాకా జీతాలు రాని పరిస్థితి ఉండేది. కానీ, మొట్టమొదటిసారిగా గౌరవనీయులు కెసిఆర్ గారు, వారి దృష్టికి. ఎందుకంటే నాకు బాగా గుర్తు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాకు 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలని అయ్యగార్లు అందరు రోడ్లమీద ధర్నాలు చేస్తే అప్పుడు నేను కూడా ఆ ధర్నాలో పాల్గొని ఉంటిని. దూప-దీపం వేరు, ఎండోమెంట్ ఎంప్లాయిస్ వేరు. ఎందుకంటే, అర్చకో హరి సాక్షి అంటారు. ఆలయంలో ఉండే పూజారి కూడా దైవంతో సమానం. అందుకే అధ్యక్షా, మా ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి జీతాలు ఇచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం. వారికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా జీతాలు ఇచ్చి, ప్రతినెల ఎప్పటికప్పుడు జీతాలు వచ్చేటట్లు ఈ దేవాదాయ శాఖ

ఉద్యోగుల కొరకు మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో చట్టాన్ని సవరించి వారికి మేము ఉద్యోగాలు ఇచ్చాం.

6.30 సా. సరే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా మేము ఒకటో తారీఖునే జీతాలిస్తున్నామని చెప్తున్నారు. సంతోషం. ఇవాళ 18వ తారీఖు అధ్యక్షా. ఈరోజు, 18వ తారీఖు నాటికి కూడా దేవాదాయ శాఖ ఉద్యోగులకు ఇంకా జీతం పడలేదు. ఇవాళ్టికి కూడా జీతం పడలేదు అధ్యక్షా. మీరు ఒకటో తారీఖునే జీతం వస్తుందంటారు. దేవాదాయ శాఖ ఉద్యోగులకు ఇవాళ 18వ తారీఖు అయినా జీతం పడని పరిస్థితి ఉన్నది. దయచేసి, అందరికీ ఇచ్చినట్లు వీళ్ళకు కూడా 1వ తారీఖునే జీతం ఇవ్వాలి. దయచేసి, దీన్ని పరిశీలించండని కోరుతున్నాను.

అట్లే, కారుణ్య నియామకాలకు కూడా 86 మందికి, అప్పుడు నేను ఫైనాన్స్ మినిస్టరుగా ఉంటున్నప్పుడు, దేవాదాయ శాఖ ఉద్యోగులెవరైనా చనిపోతే, వారి పిల్లలకు ఉద్యోగమివ్వడానికి అవకాశమిస్తూ ఫైనాన్స్ మినిస్టరుగా నేను వాళ్ళను కూడా ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ స్కీమ్‌లో యాడ్ చేయండని చెప్పి ఆరోజు నేను ఫైల్ క్లియర్ చేశాను, చివరి రోజుల్లో. ఆ 86 మందికి ఇప్పుడు సంవత్సరం నుండి జీతమొస్తలేదు. దయచేసి, వారిని కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద పెట్టి, వారికి కూడా నెలనెలా జీతాలొచ్చేటట్లు చూడాలని నేను కోరుతున్నాను అధ్యక్షా.

ధూప దీప నైవేద్యం.. అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల్లో పూజల కోసం రూ.2000ల రూపాయలు ఇవ్వడం జరిగింది. దేవాలయాల్లో దీపం పెట్టడానికి, పూజలు చేయడానికి, అట్లే చేసిన అయ్యగారికి కూడా ఎంతో కొంత ఉండాలని. దాన్ని కేసీఆర్‌గారు వచ్చిన తరువాత, రెండు వేల రూపాయలున్న ధూప దీప నైవేద్యాన్ని రూ.10 వేల రూపాయలకు పెంచడం జరిగింది. ముందు రూ.6 వేలకు పెంచాం. తరువాత దాన్ని రూ.10 వేలకు పెంచాం.

సరే, కాంగ్రెస్ పార్టీ మొన్న ఎన్నికల మేనిఫెస్టోలో ఏమన్నారంటే, కేసీఆర్ గారు రూ.10 వేలు చేసిర్రు. మేమొస్తే రూ.12 వేలు చేస్తామన్నారు. సంతోషం. దయచేసి, ఆ రూ.12 వేలు తొందరగా ఇయ్యండి. ఇప్పుడా రూ.12 వేల సంగతేందో గానీ అధ్యక్షా, రెండు నెలల నుంచి ధూప దీప నైవేద్యానికి ఒక్క రూపాయైతే రాలేదు అధ్యక్షా. రెండు నెలలాయె, ధూప దీప నైవేద్యానికి ఒక్క రూపాయి రాలేదు. దయచేసి, ఆ డబ్బులు విడుదల చేయండి. ఆ రూ.12 వేల రూపాయలు ఏదైతే మీ మేనిఫెస్టోలో చెప్పారో, ఆ రూ.12 వేల రూపాయలు కూడా ధూప దీప నైవేద్యానికి ఇవ్వాలని నేను కోరుతున్నాను అధ్యక్షా. 3 నిమిషాలలో ముగిస్తాను అధ్యక్షా. మా శ్రీధరన్న లేరు.

(అంతరాయం)

ఎందుకు అక్కా, సీతక్కా, గట్ల చేయకు అక్కా, మీ దగ్గర కూడా సమ్మక్క సారలక్కకు ఏడాదికి రూ.100 కోట్లు ఇచ్చినం కదా అక్కా! వంద వంద కోట్లిచ్చి, సమ్మక్క దేవుని గురించి కూడా చేసినం కదా అక్కా! జర..., అక్కా, నేనేమంటలేను నిన్ను, దేవుని గురించి మాట్లాడితే, ఇంత తిప్పలు పెట్టకండి. మూడే నిమిషాలు.

అధ్యక్షా, ఇప్పుడిక్కడ మా శ్రీధర్‌బాబు గారు లేరు. మా శ్రీధర్‌బాబుగారు లేరుగానీ, మా మేడమ్ ఉన్నారు శైలజారామయ్య గారు. I hope she will bring it to the notice of Sridhar Babu Garu. ఒక చిన్న విషయం నేను చెప్పాలనుకుంటున్నా అధ్యక్షా. ఎందుకంటే, బ్రాహ్మణ సంక్షేమం కూడా భగవంతుని సంక్షేమంలో భాగమే అధ్యక్షా. బ్రాహ్మణులు ఎక్కడైతే బాగుంటారో, ఆ రాజ్యం కూడా బాగుంటుంది అని అంటుంటారు. దానిలో భాగంగా పేద బ్రాహ్మణుల కోసం ప్రతి సంవత్సరం రూ. 100 కోట్లు సంక్షేమ నిధిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బ్రాహ్మణులలో కూడా పిల్లనిస్తలేరు ఎవ్వరూ. అర్చక వృత్తిలో ఉంటే పిల్లనిస్తలేరని చెప్పి, వాళ్ళు అర్చక వృత్తిని వదులుకుంటే, ఇవాళ తెలంగాణలో ఉత్తర్‌ప్రదేశ్ నుంచి అయ్యవార్లు వచ్చి హిందీలో మంత్రాలు చదువుతున్నారు. అయ్యగార్లు కూడా దొరుకుతలేరు. అందుకే, దాన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో కష్టమయితది, వేద విద్యను అభ్యసించేవాళ్ళండాలి, వారికి కూడా ప్రోత్సాహం ఉండాలనిచెప్పి, రూ.100 కోట్లతో మేము ఒక బ్రాహ్మణ సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షా. కానీ, దురదృష్టమేమంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అసలు బ్రాహ్మణ పరిషత్తు ఉన్నదా, లేదా, అక్కడ ఒక్క రూపాయి కూడా విడుదల కావడం లేదు. మొత్తం కార్యక్రమాలన్నీ కూడా కుంటుపడ్డట్టువంటి పరిస్థితి ఉంది.

అధ్యక్షా, హైదరాబాద్‌లో రూ.10 కోట్లతో అద్భుతంగా బ్రాహ్మణ సదన్‌ను నిర్మించాం. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, ఖమ్మం, మధిర, ఈ మూడుచోట్ల కూడా బ్రాహ్మణ

సదనాలు ప్రారంభమయినాయి. ఈ 15 నెలల నుంచి పనులు ముందుకు పోతలేవు. దాన్ని కూడా పూర్తి చేయాలని కోరుతున్నాను.

చివరగా, నేను కోరేది, మా శైలజా రామయ్య గారు శ్రీధరన్న దృష్టికి తీసుకపోయి, వారిని విన్–ఓవరై, ఫైనాన్స్ మినిస్టర్ మీద ఒత్తిడి పెట్టి జర ఈ నిధులు విడుదల చేయాలి, ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి వాళ్ళందరూ కూడా చూస్తున్నారు. ఎందుకంటే, మనకు విదేశీ విద్య పథకం క్రింద 300ల మంది బ్రాహ్మణ పేద విద్యార్థులను ఎంపిక చేసి విదేశాలకు పంపినం. మొదటి సంవత్సరం పైసలిచ్చినం. రెండవ సంవత్సరం పైసలు రాక కొంతమంది వెనక్కు వస్తున్నరు. కొంతమంది చాలా ఇబ్బంది పడుతూ, నాకివాళ ఫోన్ చేసిన్రు అధ్యక్షా, ఇవాళ అసెంబ్లీలో బిల్లు వస్తుంది, జర మాట్లాడండి, మా సురేఖ గారి దృష్టికి తీసుకుపొండి, మా శ్రీధర్‌బాబు గారి దృష్టికి తీసుకుపొండని అడిగారు. ఈ 300ల మంది విద్యార్థులకు రూ. 30 కోట్లు పెండింగు ఉంది. పేద బ్రాహ్మణ విద్యార్థులు. వాళ్ళ చదువులకు ఇబ్బంది కాకుండా, రూ.30 కోట్లు విడుదల చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా బ్రాహ్మణ ఎంటర్‌ప్రెన్యూర్స్ స్కీమ్ క్రింద 497 మంది సెలక్ట్ అయ్యి, బెస్ట్ స్కీమ్ క్రింద రూ. 16 కోట్లు పెండింగున్నాయి. దాన్ని కూడా విడుదల చేయాలని నేను కోరుకుంటూ, ఈ బ్రాహ్మణ పరిషత్తును కూడా పునరుద్ధరించి, వారిని కూడా మనం ఎంకరేజ్ చేయాలని కోరుతూ, మరొక్కసారి ఈ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ, సెలవు అధ్యక్షా.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి(మునుగోడు):- అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. ఒక ఇంపార్టెంట్ పాయింట్ అధ్యక్షా. ఈ పేరు విషయంలో, పాల్వాయి హరీష్‌బాబు గారు చెప్పినట్లు వై.జి.డి.ఏ. అనే షార్ట్‌ఫామ్ ఎట్లా వచ్చిందో, మరి అంతకుముందు, యాదగిరిగుట్ట టెంపుల్ దేవస్థానమా మరి ఏవిధంగా వచ్చిందో..., కానీ, ప్రభుత్వానికి మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, కొండా సురేఖ గారికి..., టెంపుల్ డెవలప్‌మెంట్ అనేది అయిపోయింది. ఇప్పుడు మాత్రం కొత్తగా ఒక కమిటీ..., తిరుమల తిరుపతి దేవస్థానం అంటున్నాం, అట్లా, యాదగిరి గుట్ట దేవస్థానము...అంటే వై.జి.డి. అనేది కరెక్టుగా ఫిట్ అవుతుంది. నేను అధికారులతో కూడా మాట్లాడాను. వాళ్ళ మనస్సులలో కూడా అదే ఉంది. వై.జి.డి. అంటే యాదగిరి గుట్ట దేవస్థానము... షార్ట్‌గా, వై.టి.డి.ఏ. ..డెవలప్‌మెంట్ అథారిటీ అనేది హెచ్.ఎం.డి.ఏ.లాగా..., అదంతా ముందు ముచ్చట. ఇప్పుడు డెవలప్‌మెంట్ అయిపోయింది, కమిటీ అయిపోయింది. వై.జి.డి. అంటే యాదగిరి గుట్ట దేవస్థానము...

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు.. వియ్ సపోర్ట్ అని అన్నారు)

యస్. ఎందుకంటే మొదట్నుంచి కూడా, అధ్యక్షా, నా నియోజకవర్గం అంతా కూడా చౌటుప్పల్ మండలం నారాయణ్‌పూర్.., దాదాపు 50% నియోజకవర్గం యాదాద్రి జిల్లాలోనే ఉంది. మా అందరికీ కూడా చిన్నప్పటి నుండి మా కుటుంబసభ్యులం కూడా ఎడ్లబండి మీద యాదగిరి గుట్టకు పోతుంటిమి. చిన్నప్పుడు ఎడ్లబండ్ల మీద యాదగిరి గుట్టకు పోతుండేవాళ్ళం. ఎక్కడికి పోతున్నవంటే, గుట్టకు పోయొస్తమని అనేటోళ్ళం. అందుకని ముఖ్యమంత్రిగారు కూడా మొన్న గుట్టకు పోయినప్పుడు అందరి కోరిక మేరకు, యాదాద్రి అనే పేరు మార్చి మళ్ళీ యాదగిరిగుట్ట అనే పేరును పెట్టడం కూడా మంచి పరిణామం. మేమందరం కూడా దానికి ఆనందించాం. చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే, వాడుక భాషతోపాటు ఆ ప్రాంత ప్రజలందరూ కూడా యాదగిరిగుట్ట గానే దాన్ని గుర్తుపడతారు. యాదాద్రి అనగానే కొంచెం అలా అయింది కాబట్టి, యాదగిరిగుట్ట గానే ఆ పేరు పెట్టారు. అట్లనే యాదగిరిగుట్ట దేవస్థానం–వై.జి.డి. చేయాలనిచెప్పి మీద్వారా నేను ప్రభుత్వానికి సూచన చేస్తున్నా అధ్యక్షా.

అదేవిధంగా, సోదరులు హరీష్‌రావుగారు చెప్తున్నారు, మీరు ఒక్కరు కూడా మాట్లాడుతలేదు, మెచ్చుకుంటలేదు, అదీ ఇదీ అన్నారు. నిజంగా చెప్పాలంటే, ఎక్కువ మెచ్చుకునే అంశాలేమీ లేవుగానీ, ఇదొక్కటి మాత్రం కేసీఆర్ గారిని అభినందించవచ్చు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- (మైకు లేకుండా) ఓ.కే. అట్లన్నా ఫరవాలేదు. థ్యాంక్యూ.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- ఆయన చేసినవి ఎన్నో నిర్ణయాలున్నాయి, పదేళ్ళ కాలంలో. వేల కోట్లు, లక్షల కోట్లు అప్పులు చేసినా, ఏంచేసిండో ఏమీ తెలవదు గానీ, ప్రజాధనంతో ఏమి ఖర్చు పెట్టినా, గుడి కట్టినా, ప్రాజెక్టు కట్టినా ప్రజాధనంతోటి కట్టిందే.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- (మైకు లేకుండా) మరి మీరు ఎందుకు కట్టలేదు?

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- ఒక్క నిమిషం, చెప్తా. మేము ఎందుకు కట్టలేదంటే, ఈ యాదగిరి గుట్ట కట్టాలన్న ఆలోచన రావడం, భగవంతుడు కేసీఆర్‌కు కల్పించడం, అభినందనీయం. చాలా మంచి పరిణామమే అది. అది ఆయనకు ఎప్పుడొచ్చింది? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మనందరికి తిరుపతి ప్రముఖ పుణ్యక్షేత్రం. తెలంగాణ రాష్ట్రమేర్పడిన తరువాత, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను ఇచ్చిన తరువాత, ఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం ఉంటే బాగుంటదని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వచ్చింది. అది మీరు వచ్చినకు కాబట్టి, మీరు కట్టినకు. ఒకవేళ మేము అధికారంలోకి వస్తే, మేము కట్టేవాళ్ళం. దాంట్లో ఏముంది? మీరు ఇంట్లోకెల్లి తీసుకొచ్చేమీ కట్టలేదు. రూ.2000 కోట్లు ప్రజాధనం ఖర్చుపెట్టి కట్టినకు. కానీ, కట్టడం గొప్ప విషయమే. కాకపోతే, ఇది కూలిపోలే, మిగతావి కూలిపోయినయి లక్షల కోట్లు ఖర్చు పెట్టినవి..., అది దేవుడికి కాబట్టి, రూ.2000 కోట్లు పెట్టి కట్టినకు. మంచిదే. హరీష్‌రావు గారూ, మనస్ఫూర్తిగా కేసీఆర్ గారిని ఈ ఆలోచన చేసి, ఈ గుడి పునర్నిర్మాణం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ తరపున, ప్రభుత్వం తరపున అభినందిస్తున్నాను. దీనిలో రాజకీయాలేమీ లేవు. మేమేదైనా మంచి పనిచేస్తే, మీరు కూడా అభినందించండి. పొద్దున్న లేస్తే ఫైటింగ్ మోడ్‌లోకి వచ్చి ఫైటింగ్ చేయకండి.

శ్రీ టి.హరీష్ రావు:- (మైకు లేకుండా) ఇప్పుడే మంత్రి గారిని అభినందించాను, బిల్లుని బాగా చేశారని. చక్కగా చేశారని అభినందించాను.

6.40 సా. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**:- థ్యాంక్యూ. కానీ, ఇంకోటి అధ్యక్షా. ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి, ఇంత పెద్ద ఎత్తున గుడి కట్టారు కదా! గుడి ప్రారంభోత్సవం మాత్రం ముఖ్యమంత్రి గారు, వాళ్ళ పార్టీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక సైన్యంలాగా పోయి ప్రారంభోత్సవం చేసినకు గానీ, అప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉన్నా. ప్రోటోకాల్, ప్రజాస్వామ్యం, ప్రజల సొమ్ముతోటి కట్టిన గుడి. మాకు సమాచారమే లేదు.

శ్రీ టి. హరీష్ రావు (మైక్ లేకుండా):- మీ అన్నను పిలిచినాం.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- నేను ఎమ్మెల్యే..నాకు లేదు. హరీష్‌రావుగారూ, మీకు కోపం రావద్దుగానీ, ఆనాటి మీ పరిపాలన రాచరిక పాలన – రాజుల పాలన. ఆ విధంగా మీరు ఆనాడు చేశారు.

(అంతరాయం)

మీరు ఒప్పుకోవాలి. నేనే బాధపడ్డాను, చిన్నప్పటినుండి నేను ఆ గుడికిపోయేది, మునుగోడు నియోజకవర్గంలో..అంత పెద్ద కార్యక్రమానికి కనీసం నాకు invitation రాలేదు. ఆ ప్రారంభోత్సవం కూడా... నాకు తెలిసినంతవరకు ఆ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఆధ్యాత్మికంగా ఎంతో మంది గురువులను, అవసరమైతే ప్రధాన మంత్రిని మొత్తం తీసుకువచ్చి చేయాల్సిన కార్యక్రమం అది.. కానీ, మరి ఎందుకు చేశారో, మళ్ళీ రామనుకున్నారో, ఏమనుకున్నారో కానీ టకటక చేసేశారు. నేనే షాక్ అయ్యాను. అంత పెద్ద గుడి కట్టారు, ఇంత హడావిడిగా, సింపుల్‌గా ఎందుకు ఈ ప్రారంభోత్సం చేశారని అనుకున్నాను. చిన్నజీయర్ స్వామిని పిలిచి పెద్దయెత్తున చేస్తారనుకుంటే, ఆయనతో ఏవో భేదాభిప్రాయలు వచ్చాయి ఆయనను పక్కన పెట్టేశారు.

(ప్రధాన ప్రతిపక్షసభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్:- బిల్ ఇక్కడ పాస్ అయి అక్కడికి పోవాలి..

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- నాది అయిపోయాకివ్వండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- వారిది అయినంక మాట్లాడండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- ఈ యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం రాబోయే రోజుల్లో హైదరాబాదు నగరానికి మా సోదరుడు కుంభం అనీల్ రెడ్డిగారు, శాసన సభ్యులు,

ఐలయ్యగారు చెప్పారు, ఇది ఎంతోమంది త్యాగాల పునాదుల మీద నిర్మాణం జరిగింది. ఎంతమంది అంటే, నాకు తెలుసు ఐలయ్యగారు, నేను కలిసి పోయినాము, ఎంతోమంది పేదలు, చిన్న చిన్న షాపులోల్లు, రోడ్లు వెడల్పు చేస్తుంటే, ఇండ్లు, షాపులు, వేలమంది నిర్వాసితులయిపోయారు. ఈ మాట మనందరం ఒప్పుకోవాలి. వేల ఎకరాలు మనం టేకోవర్ చేసినాం. తక్కువ రేట్లకు ప్రభుత్వం తీసుకుంది. కానీ, బ్రహ్మాండంగా చేశారు. కానీ, దానిలో ఎంతోమంది ఇదైంది.. ఆ బాధ ఉన్నది. కానీ, ఇప్పటికీ రాబోయే రోజుల్లో కూడా నష్టపోయిన ప్రజలను ఏ విధంగా ఆదుకోవాలి, అదే విధంగా పుణ్యక్షేత్రం టూరిజం స్పాట్‌గా డెవలప్ చేస్తే, రేపు ఫ్యూచర్‌లో హరీష్‌రావుగారన్నట్లు దాదాపు లక్ష మంది వచ్చే అవకాశముంది. హైదరాబాదు నుంచి మెట్రో లైన్ కూడా డైరెక్టు గుట్టకు వేసినా మనకు ప్రాఫిటబుల్‌గా ఉంటుంది. ఎందుకంటే, అది సవరేటు లేదు, హైదరాబాదును ఆనుకొని ఉంది, RRR ను ఆనుకొని ఉంటుంది. కాబట్టి ఈ గుట్టను కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా ఒక టూరిజం స్పాట్‌లాగా, ఒక మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా డెవలప్ చేయాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. Thank you.

మిస్టర్ స్పీకర్:- కేవలం one minute ప్రశాంత్ రెడ్డిగారు..

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- సార్ తమరి ద్వారా రెండే రెండు విషయాలు అర్థం కావాలని చెబుతున్నాను. యాదగిరిగుట్టకు రోడ్డు ఏదైతే అవసరం ఉండేనో, ఆ ఊర్లో నుంచి ఒక రోడ్డు రావాల్సి ఉండే, అక్కడ congested గా ఉంటే భక్తులకు సౌకర్యంగా ఉండదని, ఇబ్బంది అవుతుందని, డబుల్ లైన్, ఫోర్ లైన్ చేయాలని ఆలోచన చేశాం. అక్కడ రోడ్డు వైడెనింగ్‌లో షాపులు పోయినయి. అక్కడ షాపుతోపాటు హిల్ కూడా ఉంటుంది. నేను దానిని పర్సనల్‌గా పరిశీలించాను.. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు నన్ను పర్సనల్‌గా చూడమని ఆదేశించారు. ఒక 60 sft. షాపు, వెనుకకెళ్లి ఒక 200 sft - 300 sft. ఇల్లు ఉందనుకోండి, వాళ్ళకి మూడింతలు 1000 sft. ఇప్పుడక్కడ కట్టే దగ్గర షాపు ప్లస్ రెసిడెన్స్... 300 sft. నష్టపోతే, మూడింతలు వాళ్ళకు అలాట్ చేసి కట్టి ఇచ్చినాం. 70-80 శాతం నేనున్నపుడే అయిపోయింది. ఇప్పుడేముందో నేనక్కడ చూడలేదు. అట్లా ఎవరికీ కూడా నష్టం చేయలేదు. 3 times ఎక్కువిచ్చినాం. ఇది నెంబర్ వన్.

నెం.2, inauguration సింపుల్‌గా చేశామంటే, అది మేము చేసిన పొరపాటే. ఎందుకంటే, మా కేసీఆర్‌గారి పాలనలో చాలా చేసినా, చాలా కట్టినాం, కానీ ప్రచారం చేసుకోలేదు. జనాలను పిలిచి, పెద్దగా ప్రచారం చేసి, ఇప్పుడెట్లయితే అన్ని దగ్గర చేస్తున్నారో అట్ల మేము చేసుకోలేదు. అది మా పొరపాటే, మేము అంగీకరిస్తున్నాం. కేవలం ఎందుకు ప్రజాధనం వృధా కావాలి, ఎందుకు గుడుల విషయం రాజకీయంగా పోవాలి, దీని మీద రాజకీయం చేయొద్దని చెప్పి చాలా సింపుల్‌గా చేసుకున్నాం. మేము చేసింది కూడా చాలా మందికి తెలియదు. నేనిప్పుడు చెప్పేదాకా మీకు కూడా తెలియకపోయింది.

ఆ గుడి inauguration కి లోకల్ ఎమ్మెల్యే, లోకల్ ఎం.పి.లను ప్రొటోకాల్ ప్రకారం పిలిచినాం. ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే, ఆ నియోజకవర్గం ఎం.పి.ని పిలిచినాం. దానిలో ఏమీ ఇది లేదు. కాబట్టి, దయచేసి మీ ద్వారా ఈ నిజాలు ప్రజలకు పోవాలని నేను చెబుతున్నాను. Thank you.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ.... ఒక్కనిముషం.. శ్రీహరి గారూ...

శ్రీ వాకిటి శ్రీహరి(మక్తల్):- నేను ఒకటే నిముషంలో ముగిస్తాను అధ్యక్షా. గుళ్ళకు, గోపురాలకు పెట్టిన ఇల్లు మక్తల్ నియోజకవర్గం. మక్తల్ నియోజకవర్గం పేరు మక్తల్ కాదు.. మక స్థలం. మక స్థలం అంటే యజ్ఞాలు, యాగాలు చేసే స్థలం. కృష్ణా నది తెలంగాణలో ముందు టచ్ అయ్యేది మక్తలే. యాదగిరిగుట్టకింత ప్రాచుర్యం చేయడానికి కారణం అక్కడ developments చేశారు కాబట్టి, ఆ యాదగిరిగుట్టకు ప్రాచుర్యం జరిగింది, ఇప్పుడు ఇన్‌కమ్ స్టార్ట్ అయింది. ఎంత దుర్మార్గమంటే, దాదాపు 70-80 పురాతన గ్రామాలున్నటువంటి మక్తల్ నియోజకవర్గంలో ఒక్క గుడి కూడా పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. ఇంత ఇబ్బందేంది అధ్యక్షా? ఇప్పుడు పుష్కరాలు వస్తా ఉన్నాయి. ఆ పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని కూడా... గత పుష్కరాలకు ఒక్క రూపాయి కూడా కరెక్టుగా ఇవ్వలేదు. Development కాలేదు. ఎక్కడైనా సరే మనం

ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే తప్ప డెవలప్‌మెంట్ అవ్వదు అధ్యక్షా. కేంద్ర ప్రభుత్వం కూడా మొన్న జరిగిన పుష్కరాలకు కొన్ని వందల, వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. గతంలో పుష్కరాలు గొప్పగా చేయాల్సిన అవసరముండే, ఇప్పుడా పుష్కరాలు మళ్ళీ వస్తున్నాయి.

ఇంకా ఎన్నో విషయాలున్నాయి. మీరు సమయం కొద్దిగా తక్కువిచ్చారు.

ఒక్కయాదగిరిగుట్ట మాత్రమే కాదు, పురాతనమైన గుళ్ళు, గోపురాలు చాలా దగ్గర ఉన్నాయి, మక్తల్‌లో ఉన్నట్లుగా. అన్నింటిపై దృష్టిసారించి ఉంటే మన ప్రాంతమంతా కూడా పర్యాటక కేంద్రమయ్యి ఖచ్చితంగా మనకు కూడా ప్రతి నియోజకవర్గానికి ఇన్‌కమ్‌సోర్స్ వచ్చే అవకాశముంటుండేదని తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్:- శ్రీ ఆది శ్రీనివాస్‌గారూ..

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల ధర్మాదాయముల చట్టం, ఏదైతే యాదగిరిగుట్టకు సంబంధించిన బిల్లు సవరించుటకై ప్రవేశపెట్టిన దానికి నేను కూడా నా వైపు నుంచి మద్దతును తెలియజేస్తున్నాను. దేవాదాయశాఖామాత్యులు మంత్రివర్యులు కొండా సురేఖగారు ప్రవేశపెట్టిన సందర్భంలో వంద కోట్లకు పైబడినటువంటి దేవాలయాలు కూడా తిరుమల – తిరుపతి దేవస్థానం తరహాలో బోర్డుగా మార్చాలని పలు అంశాలను చెప్పిన సందర్భంలో దక్షిణ కాశీగా పేరు గాంచినటువంటి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం కూడా.. ఈరోజు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఈ రెండూ కూడా సమానంగా తెలంగాణ ప్రాంతంలో Aఎ టెంపుల్‌గా ఉన్న క్రమంలో అభివృద్ధి జరిగేకంటే ముందు రాజన్న ఆలయదేవాలయంలోనే రాబడి ఎక్కువగా ఉండే. అక్కడ అభివృద్ధి జరిగినటువంటి సందర్భంలో కాస్త, మళ్ళీ ముందుకు పోతున్న క్రమంలో వేములవాడ దేవాలయం ఆదాయం రూ. 189 కోట్లు ఉంది కాబట్టి, ఈ వేములవాడ దేవాలయం కూడా తిరుమల – తిరుపతి దేవస్థానం బోర్డు లాగా ఇవ్వాలని చెప్పి నేనీ సందర్భంగా కోరుతున్నాను. ఇప్పటికే ప్రైవేటు సంభాషణలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్‌గారు, మా జిల్లా మంత్రి శ్రీధర్‌బాబుగారికి, సురేఖ మేడం గారు కూడా చెప్పడం జరిగింది, క్యాబినెట్‌లో చర్చకు వచ్చిందని చెప్పడం జరిగింది. అది చేయాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ అభివృద్ధి విషయంలో అక్కడ..యాదగిరిగుట్ట దేవాలయం అభివృద్ధి చేశారు, సంతోషం. అదే నోటా, మా వేములవాడ రాజన్న ఆలయానికి కూడా ఏటా 5 వందల కోట్ల రూపాయలు అభివృద్ధికి చేస్తామని చెప్పి, చేయని సందర్భం అధ్యక్షా. కానీ, ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, అప్పుడేమో ఆ ప్రభుత్వం రంగు రంగుల బ్రోచర్లలో దేవాలయాలు అభివృద్ధి జరిగినట్లు చూపించారు, మా దగ్గర మూడవ బ్రిడ్జి లేకున్నా, మూడవ బ్రిడ్జి ఉన్నట్టు, ఆ బ్రిడ్జి దగ్గర కార్లు వచ్చినట్లు చూపించి, ఆనాడు ఛైర్మన్ ఛాంబర్ల ఫోటోలోనే దేవాలయాల అభివృద్ధి చూపించారు.

2014 తెలంగాణ రాకముందు దేవాలయం ఎలా ఉందో, ప్రస్తుతం కూడా అలాగే ఉంది. కొత్త ఇటుక తీయలేదు, కొత్త ఇటుక పెట్టలేదు. చెరువులు పూడ్చారు, కొత్తగా చెరువులు తవ్వలేరు. అది కూడా మిషన్ కాకతీయ ద్వారా తీసినటువంటి సందర్భం. ఇవాళ హరీష్‌రావుగారు మాట్లాడే మాటల్లో రూ.70 కోట్లని చెప్పడం జరిగింది. చెరువులు పూడ్చడం ఏమోగానీ, కొత్తగా చెరువులు మళ్ళీ తీసుకోలేదు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు వచ్చిన తరువాత వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీకి సంబంధించి వాళ్ళ ప్రభుత్వ హయాంలో మళ్లిపోయి, వెళ్ళిపోయి ఇక రావు అనుకుంటున్న 20 కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం వచ్చిన నెల రోజుల లోపల VTDకు ఈ ప్రభుత్వం ద్వారా పంపించి, బద్దిపోచమ్మ దగ్గర పనులు కూడా ప్రారంభం చేసిన సందర్భంలో శృంగేరీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి గారిని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు నేను, సిఎంఒ ఆఫీలో ఉన్నటువంటి అధికార్లు, మేడం గారు కూడా మూడు మార్లు వెళ్ళి శ్రీనివాసులు సార్, మేడం శైలజాగారు కూడా మూడు మార్లు వారి దగ్గరకు వెళ్ళి వారి సూచనలు, సలహాలు తీసుకొని దేవాలయాన్ని అభివృద్ధిపథంలో తీసుకొనిపోవడం కోసం ఈరోజు ఈ ప్రభుత్వం ముందడుగు వేసే క్రమంలో 75 కోట్ల రూపాయలతో ఆలయ విస్తీర్ణతకు ఫౌండేషన్ వేసుకున్నాం. టెండర్ ప్రక్రియ ప్రారంభమైతుంది. 35 కోట్ల రూపాయలతో

అన్నసత్రం పొన్నం ప్రభాకర్‌గారు, మేమందరం కలిసి అడగడం జరిగింది. రోడ్లు విస్తీర్ణతకు కూడా 47 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్న మాట ఈ సందర్భంగా మీకు చెబుతున్నాను. అంటే, వారి ప్రభుత్వం హయాంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్నాలయ అభివృద్ధి చేస్తామని చేయలేదు, మేము వచ్చిన తరువాత చెస్తున్నారని చెప్పేటటువంటి కార్యక్రమంలో చెప్పడం జరిగింది. యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధి చేసినందుకు మేము అభినందిస్తున్నాం. కానీ, ఇక్కడ వీళ్ళు ఇవి మరిచిపోయారనే మాట చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

6.50 సా. గౌరవ దేవాదాయ శాఖ మంత్రిగారికి ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి పేరుమీద ఒక యూనివర్సిటీ ఉండేది. తెలంగాణలో అలాంటి యూనివర్సిటీ లేదు. వేదిక్ యూనివర్శిటీ మనకు ఉన్నట్లయితే వేములవాడ రాజన్న పరిసరాల్లో సంగీత కళాశాల, భరతనాట్యం, కూచిపూడి నాట్యం, వేదాలు– ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలని, సాంస్కృతిక దేవలిపి.. వున తెలంగాణలో యూనివర్సిటీ లేదు కాబట్టి అలాంటి యూనివర్సిటీ ఉంటే బాగుంటుందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

టిటిడి దేవాలయానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు.. ఇక్కడ తెలంగాణ భక్తులకు గౌరవ ముఖ్యమంత్రిగారు అవకాశం కల్పించడానికి అక్కడ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి లేఖలు రాయడం, రెండు రోజుల క్రితం తిరుమల తిరుపతి దేవస్థానం మండలి దానికి ఆమోదం తెలిపారు. వారానికి నాలుగు రోజులు ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలకు అవకాశం కల్పించినందుకు ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అక్కడ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, అదేవిధంగా టిటిడి బోర్డు ఛైర్మన్ గారికి, ఈ.ఓ.గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దానితోపాటూ మా వేములవాడలో అధ్యక్షా గత ప్రభుత్వం దేవాలయం నుండి 1000 మీటర్ల వరకు రెండస్థుల పైన కట్టడాల నిర్మాణాలు చేయకుండా ఉండటానికి ఒక జి.ఓని తీసుకువచ్చారు. దానివల్ల వేముల వాడ పట్టణంలో అభివృద్ధి ఆగిపోతావుంది. ఒకసారి చర్చించి దాని పరిధిని కుదించాలని, ఆ జి.ఓని ఎత్తివేయాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తూ, ఈ అవకాశం కల్పించినటువంటి మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

శ్రీమతి కొండా సురేఖ(గౌరవ పర్యావరణం మరియు అడవులు, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు):- అధ్యక్షా, ఈరోజు నేను ప్రవేశ పెట్టిన బిల్లు మీద దాదాపుగా బీర్ల ఐలయ్యగారు, వేముల ప్రశాంత్‌గారు, పాల్వాయి హరీష్‌గారు, కౌసర్ మొయినుద్దీన్ గారు, కూనంనేని సాంబశివరావు గారు, అనిల్‌కుమార్ గారు, హరీష్‌రావు గారు అదేవిధంగా శ్రీహరి గారు, ఆది శ్రీనివాస్ గారు, రాజగోపాల్‌రెడ్డి గారు.. వీళ్లందరూ మాట్లాడటం జరిగింది అధ్యక్షా. బోర్డును ఏర్పాటు చేసినందుకు ఐలయ్య గారు సంతోషాన్ని వ్యక్తం చేయడమే కాకుండా, అక్కడ భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం, షాపులు కోల్పోయిన వారికి అన్యాయం జరిగిందనే విషయం మా దృష్టిలో ఉంది అధ్యక్షా. తప్పకుండా ఆ విషయాలను పరిష్కరిస్తాము. అక్కడ పార్కింగ్ గురించి కూడా మొన్న మీటింగ్ పెట్టినపుడు సి.ఎం గారు మాకు చెప్పారు. ఆ సమస్య కూడా పరిష్కారిస్తాము. డార్మెట్రీ హాలు మేము అధికారంలోకి వచ్చాక చేశాము. ఆటోలు కూడా అంతకు ముందు రాకపోతుండేవి, మేము అధికారంలోకి వచ్చాక, ఆటోలలో భక్తులను కొండపైకి తీసుకువెళ్ళేందుకు చర్యలు తీసుకుని చాలా మంది ఆటో కార్మికులకు జీవన భృతి కల్పించాము అధ్యక్షా.

అదేవిధంగా సోదరులు ప్రశాంత్ గారు మాట్లాడుతూ, ఆ గుడి కట్టడంలో నా శ్రమ దాగి ఉంది అని అన్నారు. దానిలో మేము ఎక్కడా కూడా వెనక్కిపోయేది లేదు అధ్యక్షా. ఎప్పుడైనా కానీ చరిత్ర చరిత్రలాగానే ఉంటుంది. ఆ గుడి ఎవరు కట్టారు అంటే కె.సి.ఆర్ గారి ప్రభుత్వంలో కె.సి.ఆర్ గారు కట్టారనే ఉంటుంది. తెలంగాణ ఎవరిచ్చారు అంటే సోనియమ్మ ఇచ్చిందనే ఉంటుంది. దానిలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు అధ్యక్షా. కె.సి.ఆర్ గారు మనసుతో కట్టిన గుడి అని నేను చెప్తున్నాను. దానికి ప్రశాంత్ గారు రాత్రనక పగలనక వారియొక్క సహాయ సహకారాలు అందించారని వారు చెప్పారు. ఆ దేవునికి మీరు సేవ చేసుకునే అవకాశం వచ్చినందుకు మీరు అదృష్టంగా

భావించాలి. తప్పకుండా ఆ దేవుడు మీకు మంచి చేయాలని కోరుకుంటున్నాను.

పుష్కరిణిని వాళ్ళు క్రింద నిర్మాణం చేశారు. కరెక్టు అధ్యక్షా. కానీ మళ్ళీ మేము అధికారంలోకి వచ్చాక పైన ఇంకొక పుష్కరిణిని ప్రారంభించాము. దేవుని పూజ కోసం అక్కడ నుంచి నీళ్ళు తీసుకుపోవడం జరుగుతుంది అధ్యక్షా. కళ్యాణకట్ట కూడా వారి హయాంలో నిర్మించడం జరిగింది. హిందూ ధర్మ ప్రచార పరిషత్‌కు ప్రస్తుతానికి ఒక కోటి రూపాయలు కేటాయిస్తాము. హరీష్‌గారు, ప్రశాంత్ గారు కూడా ఐదు కోట్లు కేటాయించమని చెప్పినట్లు ఉన్నారు. అయితే ఇప్పటివరకు మేము బిల్లులో ఒక కోటి రూపాయలు పెట్టాము అధ్యక్షా. రాను రాను అవసమైతే పాలక మండలి ఏ నిర్ణయమైనా తీసుకోవచ్చు కాబట్టి అవసరమైతే అధిక నిధులు కేటాయించడానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

పురాతన దేవాలయాల పునరుద్ధరణ అనేది ఒక పెద్ద సమస్యగా ఉంది అధ్యక్షా. దాన్ని ఎట్లా పరిష్కరించాలి అనేది. మేమందరం కూడా దానిమీద దృష్టి సారిస్తూనే ఉన్నాము. ఇందులో ఆర్కియాలజీ డిపార్టుమెంటు వాళ్ళు ఇన్వాల్వ్ కావలసి వస్తుంది. దానికి ఏదో విధంగా ఒక పరిష్కారం తీసుకురావాలని.. టూరిజం, టెంపుల్, ఫారెస్టు, ఆర్కియాలజీ ఈ నాలుగు డిపార్టుమెంట్లు కలిసి కూర్చున్నప్పుడే దానికొక పరిష్కారం వస్తదని నేను అనుకుంటున్నాను అధ్యక్షా. అది కొంత సమయం అయితే తీసుకునే అవకాశం ఉంది. కానీ మాకైతే దేవాలయాలను అభివృద్ధి చేయాలనే ఒక సంకల్పం మాత్రం చాలా గట్టిగా ఉంది. ఆ దిశలోనే మేము ముందుకుపోతా వున్నాము అధ్యక్షా. నిజంగా చెప్పాలంటే గ్రామాలల్లో దేవాలయాలు చాలా దారుణమైన పరిస్థితుల్లో వున్నాయి. దీపాలు పెట్టనటువంటి పరిస్థితుల్లో కొన్ని దేవాలయాలు ఉన్నాయి. ఈ వ్యవస్థను బాగుచేయాల్సిన అవసరముందని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

వేద పాఠశాల నిర్మాణం చేసిన తరువాత దాన్ని అప్‌గ్రేడ్ చేసుకుంటూ వెళతాము. ఒకటే సారి యూనివర్సిటీ అంటే., పరిశీలిస్తాము, అవకాశం ఉన్నట్లయితే చేస్తాము, లేకపోతే దానికొక ప్రొవిజన్ పెట్టుకుని భవిష్యత్తులో తప్పకుండా నిర్ణయం తీసుకుంటాము.

అదేవిధంగా దేవాలయ ప్రాంగణాలలో అప్పుడు కట్టిన సూట్స్ పెద్దవాళ్లకే ఉపయోగపడుతున్నాయి. డార్మెట్రీ మాత్రం మేము అధికారంలోకి వచ్చినాకనే కట్టి, టాయిలెట్స్ ఏర్పాటు చేసి మిగతా సౌకర్యాలు కల్పించాము. అప్పుడు కొన్ని సౌకర్యాలు అయితే లేకుండె, భక్తులు కొంత ఇబ్బంది పడుతుండె. అంటే పిల్ల తల్లులు వస్తే కనీసం కూర్చుని పాలిచ్చుకొనడానికి కూడా కొంచెం నీడ లేకుండేది. అదేకాకుండా ఫిజికల్లీ ఛాలెంజ్‌డ్ పర్సన్స్ కొరకు సెపరేట్ లిఫ్ట్ కూడా ఏర్పాటు చేశాము. గిరి ప్రదక్షిణ దేవాలయంలోపల మేము ఏర్పాటు చేశాము. అది కూడా కొత్తగా మేము తీసుకున్నటువంటి నిర్ణయం.

పాల్వాయి హరీష్‌గారు తన నియోజకవర్గంలో వున్న కొన్ని దేవాలయాల గురించి చెప్పారు. మీరు వివరాలు ఇవ్వండి. ఎక్కడి వరకు వీలు వుంటే అక్కడి వరకు మేము తప్పకుండా పరిశీలిస్తాము. ఎందుకంటే మాకొచ్చే సి.జి.ఎఫ్ ఐదు శాతం మాత్రమే దేవాలయాల నుంచి వస్తుంది. ఆ ఐదు శాతం నుంచే మళ్ళీ మేము దేవాలయాలకు శాంక్షన్లు ఇవ్వాల్సి ఉంటది. దాన్ని అప్‌గ్రేడ్ చేస్తూ ఫైల్ పంపించాము. దాని పర్సెంటేజ్ పెంచి.. దేవాలయాకు వచ్చే ఆదాయాన్ని బట్టి ఎక్కువ పర్సెంటేజ్‌ని సి.జి.ఎఫ్‌కి యాడ్ చేయాలని ఒక ఫైలు పంపించాము. ఆ ఫైలు ఒకే అయితే ఎక్కువ డబ్బులు దేవాదాయ శాఖకు వచ్చినపుడు, ఆ శాఖ నుంచి ఎక్కువ గుడులకు శాంక్షను ఇచ్చే అవకాశం ఉంటుంది.

దళిత వాడల్లో కూడా కళ్యాణాలు చేయాలని చెప్పారు. మంచి సూచన. దాన్ని మేము పాజిటివ్‌గా తీసుకుని, ఎందుకంటే ప్రజలలో భక్తిని విస్తరింపచేయాలనే ఆలోచనలోనే ఉన్నాము, అంటే సామూహిక వివాహాలు లాంటి కార్యక్రమాలు చేయాలని చాలా ఆలోచనలు ఉన్నాయి. అందులో ఇది కూడా మంచి సలహా. తప్పకుండా దీన్ని పాటించడానికి కావలసిన నిర్ణయాలు తీసుకుంటాము. బాసర దేవస్థానం విషయంలో 42 కోట్ల రూపాయలకు సంబంధించిన అంశాన్ని సి.ఎం గారి నోటీసులో పెట్టాము. వీలైనంత త్వరలో వాటిని విడుదల చేపిస్తాము. బాసర దేవస్థానానికి ఫుల్ ఫేజ్‌లో ఈ.ఓ.అపాయింట్‌మెంట్ చేయాలన్నారు. అక్కడ కొంత సిబ్బంది కొరత వుండటం వల్ల ఇవ్వలేకపోతున్నాము. కానీ బాసర దేవస్థానానికి మాత్రం తప్పకుండా ఒక ఈ.ఓ.ను అపాయింట్ చేస్తాము.

గోదావరి పుష్కరాల గురించి దాదాపు అందరు సభ్యులు మాట్లాడారు. అయితే సి.ఎం గారు ఇప్పటికే ఈ విషయంలో ఆలోచన చేశారు. మీరు ఇప్పటినుంచే పుష్కరాలకు ఎస్టిమేషన్లు వేయించండి. ఎక్కడ నుంచి ఎక్కడ వరకు.. కృష్ణా పుష్కరాలు గానీ, గోదావరి పుష్కరాలు..ఇప్పుడు కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు నడుస్తున్నాయి. దానికొరకు సి.ఎం గారు దాదాపు 12 కోట్ల రూపాయలను శాంక్షను చేశారు. దానికి సంబంధించిన పనులు కూడా నడుస్తున్నాయి. ఎందుకంటే పుష్కరాలు జరిగే సమయంలో ఏర్పాట్లు చేయడం అంటే భక్తులకు ఇబ్బంది అవుతుంది కాబట్టి ఇప్పటి నుంచే మేము కృష్ణా, గోదావరి పుష్కరాలకి ఏమేమి అవసరమున్నాయో ఎస్టిమేషన్లు తయారు చేయమని అధికారులకు అదేశాలు ఇవ్వడం జరిగింది. చాలా బాగుండాలి, ఎక్కడా కూడా ఇబ్బంది ఉండొద్దు, దేశ విదేశాలనుంచి కూడా చాలా మంది భక్తులు వస్తారు, వారి అవసరాలకు ఇబ్బంది లేకుండా చేయాలని సి.ఎం గారు కూడా చెప్పారు. ఎంత నిధులు అవసరమైనా కూడా ఇస్తామని చెప్పారు. ఆ దిశలోనే తప్పకుండా ఈ వచ్చే పుష్కరాలను నిర్వహిస్తాము.

7.00 రా. అధ్యక్షా, మొన్న మీరు చూశారు బోనాల పండగగాని, జాతరలు గాని అదే విధంగా ఈ కాలంలో కొన్ని దేవాలయాల్లో బ్రహ్మోత్సవాలు జరుగుతా ఉన్నాయి. ప్రతి దేవాలయంలో కూడా ఎక్కడా ఇబ్బందులు లేకుండా మేము ప్రత్యేకంగా అధికారులకి ఆదేశాలిచ్చి, కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నాము. వీలైన చోట సాంస్కృతి కార్యక్రమాలను పెట్టి, వచ్చిన భక్తులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా దేవుడికి సంబంధించిన కథలు చెప్పడం గాని, కల్చరల్ ప్రోగ్రాంలు పెట్టి, వారికి వినోదంగా ఉండేటట్లు చేయడం జరుగుతుంది. ఎందుకంటే ఆ రకంగా కళాకారులను కూడా ప్రోత్సహించినట్లు ఉంటుంది, కళలను కూడా బతికించినట్లు ఉంటుంది అనే ఉద్దేశంతో చేస్తున్నాము. మేము ఎక్కడా కూడా కాంప్రమైజ్ కావడం లేదు.

భద్రాచలం గురించి కూడా గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ విషయంలో ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు ఆదేశాలిచ్చి ఉన్నారు. అక్కడ భూసేకరణ కొంత సమస్యగా ఉంది. ఇందుకొరకు రూ.70 కోట్లు రిలీజ్ చేసి ఉన్నారు. అక్కడ ఒక అయ్యగారి ఇల్లు ఉంది, దానిని ఖాళీ చేయమంటే, ప్రాబ్లం చేస్తున్నాడు. అక్కడ ఒక చిన్న టెంపుల్ కూడా ఉంది. అక్కడ ఏ పని చేసినా కూడా, ఆ పాత టెంపుల్ పడిపోయే ప్రమాదం ఉంది. మొన్న వర్షంలో అది కొంచెం కూలింది, అది పడిపోతే మళ్లీ అనుమానాలు వస్తాయి భక్తులకు అనే ఉద్దేశంతో కొంత ఆలోచిస్తున్నాము. కాని మాకు మాత్రం హండ్రెడ్ పర్సెంట్ భద్రాచలాన్ని, అలాగే వేములవాడని కూడా యాదగిరి గుట్ట టైప్‌లోనే, పెద్ద ఎత్తున డెవలప్ చేయాలనే ఆలోచన ఉంది.

అలాగే హరీష్‌రావు గారు పద్మనాభస్వామి టెంపుల్ గురించి చెప్పారు. అదే విధంగా కౌసర్ భాయిగారు నిజాం కాలంలో యాదగిరి గుట్ట టెంపుల్‌కి బంగారు ఆభరణాలు ఇచ్చారు అని చెప్పారు. ఇందుకు మేము హర్షిస్తూ, వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ మతాలకు అతీతంగా వారు ఇవ్వడం అనేది మెచ్చుకోదగిన విషయం అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తా ఉన్నాను.

అలాగే కొందరు గౌరవ సభ్యులు యాదగిరి గుట్ట గుడిలో వచ్చే ఆదాయం గురించి అడిగారు. ఆ గుడికి వచ్చే ఆదాయం ఆ గుడిలోనే ఉంటుంది, అది ఎక్కడికి పోదు, ఇప్పటివరకూ అలాంటి నిర్ణయాలేమీ తీసుకోలేదు. రేపు బోర్డు ఏర్పడిన తరువాత బోర్డు నిర్ణయాలను బట్టి చేయడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటివరకైతే ఆ డబ్బులు బయట ఎక్కడికీ, ఏ గుడికి ఇవ్వడం గాని చేయడం లేదు. అదే విధంగా చిన్న చిన్న దేవాలయాలకి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి అందించే సహాయం గురించి ఇప్పటికే మేము తిరుపతి అడిషనల్ ఈ.ఓ.గారితో మాట్లాడాము. గతంలో చిన్న చిన్న టెంపుల్స్‌కి వారు సహాయం చేసేవారు. శ్రీవాణి పథకం క్రింద అటువంటి ఏర్పాటు ఉంది. ఎక్కువగా కళ్యాణ మంటపాలు, చిన్న చిన్న దేవాలయాలను డెవలప్ చేయడం గురించి, ఒక లిస్ట్ వారికి పంపించి, సహాయం అందించవలసిందిగా వారిని కోరనున్నాము. టెంపుల్‌కి సంబంధించి భూమి ఖాళీగా ఉంటే అక్కడ కళ్యాణ మంటపం నిర్మించినట్లయితే ప్రజలకు ఉపయోగకరంగా ఉండటమే కాకుండా, దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కూడా ఉంటుంది. ప్రజలకు కూడా ఉపయోగపడుతుందనే ఆలోచన మేము చేశాము.

అదే విధంగా కురుమూర్తి దేవాలయం గురించి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఈ దేవాలయాన్ని చాలా పెద్ద ఎత్తున డెవలప్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అలాగే చుట్టుపక్కల ఉండే టెంపుల్స్‌ని కూడా డెవలప్ చేసి, పర్యాటకంగా కూడా తీర్చిదిద్దాలనే ఆలోచనలో ఉన్నాము.

టూరిజం విషయంలో మేము ఇప్పటికే ఒక పాలసీని రూపొందించాము. ఇకో టూరిజం పాలసీ, అలాగే టెంపుల్ టూరిజం పాలసీని కూడా డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. ఇది కూడా డెవలప్ చేసి, అన్నింటిని కలపి ఒక సర్క్యూట్‌లాగా ఏర్పాటుచేసి, తెలంగాణాను ఒక టూరిజం హబ్‌గా మార్చాలనే ఒక ఆలోచనతో ముఖ్యమంత్రిగారున్నారు. ఈ విషయంలో టెంపుల్స్‌ను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే విషయంలో ఒక మాస్టర్ ప్లాన్ ద్వారా మేము ముందుకు పోతామని తెలియజేస్తూ.

అదే విధంగా సోదరులు హరీష్‌రావు గారు చెప్పినట్లుగా కేసీఆర్‌గారి పేరు చిరస్థాయిగా ఉంటదన్నా, అందులో ఎవరూ కూడా అభ్యంతరం చెప్పేది లేదు. మెడికల్ కాలేజి గురించి అడిగారు. పరిశీలిస్తాము, మా నోటీస్‌లో అయితే లేదు. ఈ విషయం ముఖ్యమంత్రిగారితో చర్చించి, ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నా. గిరిజన సభ్యుల గురించి అడిగారు, నలుగురు సభ్యులకు అవకాశం ఉంటుంది, అందులో ఒకరిని పెట్టుకుంటే పెట్టుకోవచ్చు. Other 4 Members అనే దానిలో మనం కావాలనుకుంటే గిరిజన సభ్యుడిని పెట్టుకోవచ్చు. అందులో no problem అన్నా.

అలాగే శాలరీస్ కొరకు ఎందులో నుండి తీసుకుంటున్నారని అడిగారు. Temple employees Salaries మామూలుగా గవర్నమెంట్ పే చేస్తుంది, గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద. కాని major temples 8 ఉన్నాయి. యాదగిరి గుట్ట, బాసర, భద్రాచలం, ఇంకా ఒక 5 దేవాలయాలు ఏవో ఉన్నాయి. వాటికి మాత్రం టెంపుల్ నుండే వాళ్లు డబ్బులు తీసుకుంటున్నారు, జీతాల కొరకు. ఇప్పుడు యాదగిరి గుట్ట సిబ్బంది జీతాల కొరకు టెంపుల్ నుండే తీసుకుంటున్నారు.

శ్రీ టి. హరీష్ రావు:- నేను శాలరీస్ ఎక్కడ నుండి తీసుకుంటారని అడగలేదు, ఈ బిల్లులో ఏమయిందంటే, యాదాద్రి టెంపుల్‌లో E.O. గా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ని వేస్తున్నామని చెప్పారు. అట్లనే CAO ని Audit Department నుండి వేస్తామని చెప్పారు. ఆ ఇద్దరికీ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి జీతం పోతుంది. తిరుపతిలో ఏమయిందంటే, E.O. కు J.E.O. కు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా, తిరుపతి హుండీ డబ్బుల నుండి ఇస్తున్నరు. ఆ హుండీ డబ్బులు, దేవుడి డబ్బులు అంటే భయం, భక్తితో పనిచేస్తారేమోనని. ఇక్కడ కూడా ఆ ఇద్దరికీ హుండీ ఆదాయం నుండి జీతాలు చెల్లించాలని..

శ్రీమతి కొండా సురేఖ:- ఈ అంశం బిల్లులో పెట్టకుండా, తరువాత ఇచ్చే ఉత్తర్వులలో పెడతాం.

శ్రీ టి. హరీష్ రావు:- సరే, సరే.

శ్రీమతి కొండా సురేఖ:- తప్పకుండా ఆ విషయం పరిగణనలోకి తీసుకుంటామని తెలియజేస్తూ, మీరు జీర్ణ దేవాలయాల గురించి కూడా చెప్పారు. ఆ లిస్టులు అన్నీ కూడా జిల్లాల నుండి తెప్పించుకుంటున్నామన్నా. వాస్తవం చెప్పాలంటే కొంత స్తబ్దత ఉంది మా ఎండోమెంట్ డిపార్టుమెంట్‌లో. అడిగిన సమాచారం త్వరగా రావడం లేదు. పదేపదే వెంటపడుతున్నాము. ఎక్కడ మా దృష్టికి వచ్చినా, వెంటనే ఫండ్స్ శాంక్షన్ చేస్తున్నాము. జీర్ణ దేవాలయాలను డెవలప్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. రూ.వంద కోట్లు దాటిన వాటికి, అందులో వేములవాడ కూడా కవర్ అవుతుంది. పాలకమండలి ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అలాగే శ్రీహరి గారు చెప్పిన దేవాలయం.. నేను మక్తల్‌కి వెళ్లాను. అక్కడి నుండే కృష్ణా నది స్టార్టవు తుంది. ఆ నది ఒడ్డున 12, 13 వరకు గుళ్లు ఉన్నాయి. నేను ఆరోజే అన్నను లెటర్ అడిగాను. దానికి ఎస్టిమేషన్ వేయిద్దామని చెప్పాను. కృష్ణా పుష్కరాలకు ముందే ఆ టెంపుల్స్ డెవలప్‌మెంట్ ప్లస్ అక్కడ ఘాట్ డెవలప్‌మెంట్ చేద్దామని చెప్పాను. ఆ లెటర్ ఇస్తే, మేము త్వరలో ఎస్టిమేషన్ వేయించి, ముఖ్యమంత్రి గారి నుండి మనం నిధులు తీసుకోవలసిన అవసరం ఉంది.

అదే విధంగా సోదరులు హరీష్‌రావు గారు చెప్పినట్లు బ్రాహ్మణ నిధికి మేము ఫండ్స్ కేటాయించే ఆలోచనలో ఉన్నాము. ఇప్పటికే CGF క్రింద 1693 రకాల పనులు జరుగుతున్నాయి,

అందుకొరకు రూ.497.70 కోట్లు మంజూరు చేయబడినాయి, పనులు పురోగతిలో ఉన్నాయి. అలాగే ధూపదీప నైవేద్యం క్రింద ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నాము. ఎటువంటి ఆదాయం లేని టెంపుల్స్‌కి. ఈ నెల జీతాలు పడలేదనే విషయం కూడా చెప్పారు. మా అధికారులతో మాట్లాడి, అలాంటి సమస్య ఉంటే, వచ్చే నెల నుండి తంచన్‌గా 1వ తారీఖుకి వాళ్లకు శాలరీస్ పడే విధంగా మేము ట్రై చేస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా బ్రాహ్మణ సదన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అది కూడా నేను సమాచారం తెప్పించుకుంటాను. మీరు మూడు గ్రామాల గురించి చెప్పారు. అదే విధంగా విదేశీ విద్యా పథకం క్రింద కూడా కొంతమంది వెనక్కు వస్తున్నారని చెప్పారు. దాని రిపోర్టు కూడా నేను తెప్పించుకుని, అటువంటి ఇబ్బంది ఏదైనా ఉంటే, హెల్ప్ చేయడం జరుగుతుంది. అది మంచి కార్యక్రమం, ఎందుకు అంటే రానురాను ఆ వృత్తి నుండి తప్పుకుంటూ ఉన్నారు.

7.10 రా. చెప్పాలంటే దేవాలయాల్లో అయ్యగార్లు లేని పరిస్థితి ఉన్నందున వారిని ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉన్నందున మేము ఎక్కువగా వేద పాఠశాలల ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నాము. ఇబ్బందుల్లో ఉన్న వారి లిస్ట్‌ను తీసుకొచ్చి గతంలో ఏ విధంగా జరిగిందో దానిని చేయడానికి ప్రయత్నిస్తాము. ఇటువంటి వారికి కూడా ఊతం ఇవ్వవలసిన అవసరం ఉంది.

గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, టూరిజం స్పాట్‌గా ఏర్పాటు చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. మొత్తం తెలంగాణ రాష్ట్రాన్నే ఒక టూరిజం హబ్‌గా డెవలప్ చేయాలనే ఆలోచనలో మేము ఉన్నాము కాబట్టి, తప్పకుండా యాదాద్రి దేవాలయాన్ని కూడా ఒక మంచి హబ్‌గా డెవలప్ చేసి ఇంకా ఎక్కువ మంది భక్తులు అక్కడికి వచ్చే విధంగా మేము కృషి చేస్తాము.

మేము సిఎం ఆఫీసుకు అదే పెట్టి పంపించగా అటునుండి మాకు వచ్చినప్పుడు ఇది వచ్చింది. సిఎం గారి క్లారిఫికేషన్ లేకుండా నేను మార్చడం సరికాదు. తరువాత అవసరం అనుకుంటే మరలా మనం ఇందులో మార్పు చేసుకోవడంలో ఎటువంటి సమస్యా లేదు. ఎందుకంటే ఇప్పుడు సిఎం గారు లేనందున వారితో తరువాత మాట్లాడడానికి ట్రై చేసాను. ఇప్పుడు నేను ప్రవేశపెట్టిన బిల్లును ఆమోదించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is considered.

CLAUSES 2 TO 6

I shall now put the clauses to vote.

There are no amendments to Clauses 2 to 6 and they are before the House.

The question is that:

Those who are for Clauses 2 to 6.

Please say 'Aye'

Those who are against, pleas say 'No'

Ayes' have it, 'Ayes' have it.

Clauses 2 to 6 do stand part of the Bill.

CLAUSE 7

MR.SPEAKER:- There is 1 Non-official Amendment to Clause 7.

The question is, that the Amendment given notice of by Dr.Palvai Harish Babu.

Delete the words in "whose income exceeds Rupees One Hundred Crores per annum" in Chapter-XIV-A (127) of Clause 7.

Is before the House.

The question is that:

Those who are for the Amendment.

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Amendment is lost.

MR.SPEAKER:- The question is:

Those who are for Clause 7,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it.

Clause 7 do stand part of the Bill.

CLAUSES 8 and 9, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:-There are no Amendments to Clauses 8 and 9, Clause 1, enacting Formula and Long Title and they are before the House.

The Question is that:

Those who are for Clauses 8 to 9, Clause 1, enacting Formula and Long Title Please say 'Aye'.

Those who are against, pleas say 'No'.

'Ayes' have it, 'Ayes' have it.

Clauses 8 and 9, Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill.

MR.SPEAKER:- I shall now request the Minister for Endowment to move the Motion for passing the Bill.

SMT. KONDA SUREKHA (HON'BLE MINISTER FOR ENDOWMENTS):- Speaker Sir, I beg to move:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2025, be passed.

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2025, be passed.

Those who are for the Motion.

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bills is passed.

MR.SPEAKER:- Now, the House is adjourned to meet again tomorrow at 11-00 A.M. on Wednesday, the 19th March, 2025.

(The House, then adjourned at 7-15 P.M. to meet again at 11-00 A.M on Wednesday, the 19th March, 2025.)

***

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."